# అంగహీనుల ఔన్నత్యం

సమకూర్పు :
దైవజనులు సజ్జా బర్నబాస్

సేకరణ :
శ్రీమతి గ్రేస్ విజయ

**ANGA HEANULA OUNATHYAM**

FIRST PRINTING 2014
COPYS 1000

Published by:
Smt Grace Vijaya
vijayawada, USA

for Copies :

Gospel Prayer Temple
Grace Gardens
Gudivada- 521 301



# పరిచయము

ప్రభుని పాదాలకు సవినయంగా నమస్కరించి, ఆయన ఘన నామాన్ని కీర్తించి, స్తుతించుటకు నాకీ అవకాశం లభించినందులకు పరమానందంతో పరవశిస్తున్నాను. ఎందుకనగా సృష్టికర్త సంపూర్ణ అవయవాల పొందికతో నన్ను మలచారు. ఎందరో అభాగ్యులు అవయువ లోపాలతో, అంగవైకల్యముతో, మానసిక వికలాంగులుగా నిలిచి నా ముందు జీవించు రీతిని గమనించగా నేను కృతజ్ఞతా భావముతో సన్నుతించక మౌనంగా ఎలా వుండగలను?

యిటీవల అమెరికాలో దైవజనులైన బ్రదర్ సజ్జా బర్నబాస్ గారితో నా పరిచయం వల్ల గొప్ప దీవెన కరమైన పుస్తకాలను ప్రచురించే ధన్యత లభించింది. వీరి ముందుమాట ఎంతో ఘనమైంది. వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞత.

నేను చదివిన నిక్ జీవితం వ్రాయాలని పబ్లిషర్ల అనుమతి పొందాను. గొప్ప విశ్వాసుల కుటుంబంలో కాళ్ళు చేతులు లేని నిక్ జన్మించి, ఎంతో మానసిక క్షోభ, ఆత్మ నూన్యతా భావాలతో కృంగిపోయి ఆత్మహత్యా ప్రయత్నం చేసాడు. దేవుడిచ్చిన మంచి తల్లి దండ్రుల హెచ్చరికలు, ఆప్యాయతతో కూడిన ప్రేమ గల స్పర్శ నిక్‌లో నిరీక్షణను కల్గించగా ప్రపంచంలో గొప్ప సాక్షిగా మనందరికీ ఆదర్శ వ్యక్తిగా నిలిచాడు. నిక్ డిసెంబర్ 4 వతేది 1982 సం॥లో ఆస్ట్రేలియాలో మెల్‌బోర్న్ ప్రాంతములో జన్మించాడు. బాల్యములో చేతులు, కాళ్ళు లేక జీవిస్తూ నిరాశకు గురైన తన అనుభవాలను వివరించాడు. అతనిలోని ప్రతిభను, ఆత్మస్థైర్యముతో ధైర్యంగా జీవించే విధానాన్ని, విధ్యావంతుడై ప్రపంచ అనేక ప్రాంతములలో అనేకులకు అశావాదంతో అందించే ప్రసంగాలకు ప్రభావితురాలై కానే అనే యువతి 2012వ సం॥లో నిక్‌ని వివాహము చేసుకుంది. వారికి సంపూర్ణ ఆరోగ్యంగల బాబు జన్మించాడు. నిక్ పేర ఎన్నోపుస్తకాలు రచించబడ్డాయి. విడియోలు అనేకులకు స్ఫూర్తినిస్తున్నాయి.

నిక్ జీవితం మనకు ఆత్మీయంగా మేలుకొల్పునిచ్చి దేవునిని మరింతగా స్తుతించి సేవించే ధన్యతనిస్తాయి. జోనీ జీవితం నా యవ్వనంలో చదవగా ఆమె సంపూర్ణ జీవితం గూర్చి తెలుసుకోవాలన్న తపన నాలుగు దశాబ్ధాలుగా నాలో నిలిచింది. (www.sidroth.org) ద్వారా వీరి సాక్ష్యం, వారి భావాలు తెలిసికోగల పుస్తకాలు చదువగా, నేను మాత్రమే కాదు అందరూ చదవాలనే ఆశతో యీ సాహసం చేస్తున్నాను. ఈ సేకరణకు సిద్‌రాత్ గారి సమ్మతి, ప్రోత్సాహం, అంగీకారం పొందాను. వీరిద్దరి జీవితాలు చదివిన వారంతా విశ్వాసంతో కొన్ని మెట్లెక్కి దేవుని ఘనపర్చాలని నా అభిలాష. ఈ పుస్తకము ముద్రించుటకై సహకరించిన దైవజనులైన బ్రదర్ సజ్జా బర్నబాస్ గారికి నా నిండు కృతజ్ఞతలు.

సదా మీ సేవలో

**గ్రేస్ విజయ**



# స్ఫూర్తి ప్రధాతలు

అన్ని అవయవాలు సక్రమంగా వున్నా, మనో నిబ్బరం లేకపోతే మనిషి సాధించ గలిగేది ఏదిలేదు. మనోనిబ్బరం, సంకల్పసిద్ధి వున్న మనుష్యుడు అవయవ లోపాలను అధిగమించి అద్భుతాలు సృష్టిస్తాడు. చేయగలను, సాధించగలను అనే ధృఢ భావన మనిషి పురోగమనానికి ఉపకరిస్తుంది. అలా కాకుండా నావల్ల కాదు, నేను చేయలేను, నాకు ఏమీ రాదు అనే భావన మనిషిని ఎల్లప్పుడు చేతకాని వానిగానే వుంచి వేస్తుంది. లోకంలో అవయవ లోపాలు వున్న మనుష్యులెందరో వున్నారు కానీ వారిలో నిక్షిప్తమై వున్న తలాంతులు అమోఘం. వారి జీవితాలను చూచి నేర్చుకోవలసిన పాఠాలు ఎన్నో ఉన్నాయి. కళ్ళులేని కబోధులు ఎందరో శ్రావ్యంగా గానాలాపనలు చేయడం, కాళ్ళులేని వాళ్ళు రోడ్లపై అందమైన చిత్రలేఖనాలు చేయడం చూచాను. వారిలోని జ్ఞాపకశక్తికి అచ్చెరువొందాను. కొన్ని అవయవాలు లేకున్నా వున్నవాటిని వాడుకోవడం వారికి తెలుసు. గనుక వారు నిరుపయోగకరంగా మిగలక ప్రయోజకులుగా మారారు.

సోదరి గ్రేస్ విజయగారు అంగవైకల్యం గల వ్యక్తుల సామర్థ్యాన్ని గుర్తించి వారి విజయాలకు గల కారణాలను సేకరించింది. గతంలో అనేక మంది జీవితాలలోని చీకటి వెలుగులను విశ్లేషించి పాఠకులకు అందించిన ఈ మన సోదరి ఈ పుస్తకం ద్వారా నిక్ మరియు జోనీల యధార్థ గాధలను మన ముందుకు తెచ్చారు. వీరి దయనీయ స్థితికి మనం అయ్యో! పాపం అని వాపోతామేమోగాని వీరు మాత్రం ప్రేమ మూర్తి యేసును స్తుతించి బలం పొందారు. తమ సాక్ష్యాల ద్వారా నిర్లక్ష్యంతో, సోమరితనంతో మరియు ఆత్మన్యూనత భావంతో నిరాశావలయాల్లో చిక్కి శల్య మౌతున్న మనకు స్ఫూర్తి ప్రధాతలుగా నిలిచారు. క్రీస్తుయేసునందు నిక్ మరియు జోనీలకున్న విశ్వాసం వారిని జీవన పోరాటంలో, పరుగు పందెంలో అందరికన్నా ముందు నిలబెట్టింది. నన్ను బలపరచువాని బట్టియే సమస్తము చేయగలననే అపో. పౌలు ధీమా వీరిలో స్పష్టంగా గోచరిస్తుంది. సకల అవయవాలు కలిగిన వారికంటే వీరు ఎక్కువ దూరాలు ప్రపంచ వ్యాప్తంగా పయనించ గలుగుచున్నారు. ఎక్కువగా సాక్ష్యమిచ్చి ప్రభువును ఘనపరచ గలుగుచున్నారు. లక్షలాది మందిని లక్ష్యానికి చేరేలా పురికొల్పుతున్నారు. ఈ పుస్తకాన్ని వ్యయ ప్రయాసలకోర్చి మన ముందుంచుచున్న గ్రేస్ విజయగారిని మనసార మనసార అభినందిస్తూ వీరికి సర్వోన్నతుడు మరింత శక్తి నివ్వాలని ప్రార్థిస్తున్నాను శ్రద్ధగా ఈ పుస్తకాన్ని చదవండి. నిరాశ నిస్పృహలను వీడి శక్తివంతులై ముందుకు సాగండి. సర్వశక్తుని సామర్థ్యం పాఠకులందరిలో పనిచేయాలని కాంక్షిస్తూ, ప్రార్థిస్తూ ప్రభువు దాసుడు.

**- బర్నబాస్ సజ్జా.**

# విషయచూచిక

## విభాగము - 1

## అవధులు లేని జీవితం


దేవునికి అసాధ్యమైనది ఏమైనా కలదా?.................................. 9

1. నిక్ స్వగతం.......................................................... 13

2. శక్తివంతమైన బహుమానం............................................ 16

3. కల కొరకై సాహసం.................................................. 17

4. తరంగాలు అలలుగా మారడం......................................... 18

5. నిరీక్షణ కలిగిన జీవితంతో జీవించు.................................. 20

6. ఉత్తమమైన దానిపై నమ్మికయుంచు.................................. 21

7. కృత్రిమ అవయవ బాలుడు.......................................... 23

8. అనుభవ జ్ఞాపము................................................... 25

9. తలంపులను గమనిస్తూ ఉండు....................................... 26

10. నిరాశల వలయాలు.................................................. 27

11. ముగింపు పలికే పిలుపు............................................ 31

12. నేను ఈ పని చేయలేను............................................ 31

13. నిరీక్షణను హత్తుకొని యుండుట.................................... 33

14. నీవు కూడా ఇలాంటి పొరపాటునే చేశావా?.........................34

విభాగము - 2

# జోనీ ఎరిక్సన్ స్వీయ గాధ

జోనీ ఎరిక్సన్ జీవితం - పరిచయం.....................................36

జోని తన స్వీయగాధలో వ్రాసిన ముందు మాట.........................41

1.స్వీయ గాధ - అధ్యాయం - 1.......................................42

2. స్వీయ గాధ - అధ్యాయం - 2......................................45

3. స్వీయ గాధ - అధ్యాయం - 3......................................49

4. స్వీయ గాధ - అధ్యాయం - 4......................................54

5. స్వీయ గాధ - అధ్యాయం - 5......................................56

6. స్వీయ గాధ - అధ్యాయం - 6......................................58

7. స్వీయ గాధ - అధ్యాయం - 7......................................63

8. స్వీయ గాధ - అధ్యాయం - 8......................................65

9. స్వీయ గాధ - అధ్యాయం - 9......................................67

10. స్వీయ గాధ - అధ్యాయం - 10..................................70

11. స్వీయ గాధ - అధ్యాయం - 11..................................72

12. స్వీయ గాధ - అధ్యాయం - 12..................................74

13. స్వీయ గాధ - అధ్యాయం - 13..................................76

14. స్వీయ గాధ - అధ్యాయం - 14..................................84

15. స్వీయ గాధ - అధ్యాయం - 15..................................94

17. 2001లో జోనీ వ్రాసిన సందేశాలు..................................96

18 జోనీ జారెడు కుర్చీ ఆమె జీవితం ప్రభావితం చేసిన అనుభవాలు.... ..98

## — — - జోనీ స్వీయగాధ - — —
## విభాగము - 3

### దేవుడు దుఃఖించినప్పుడు [When God Wept]

## జోనీ ఎరిక్సన్, జీవిత సంగ్రహము


1. జోనీ తెలిపిన జీవిత పాఠములు - అధ్యాయం - 1...............102

2. శ్రమలో దేవుని చిత్తము గ్రహించుట - అధ్యాయం - 2...............109

3. మంచివారికి శ్రమలా? కారణము చెప్పగలమా? అధ్యాయము - 3 ..........114

4. మన జీవితములు ఇతరులను ఆదరించుటకే - అధ్యాయము - 4.............119

5. బాల్య స్నేహితులతో జోనీ ఆనందించుట - అధ్యాయము - 5............126

6. బాధలో నున్న వారికి ఊరటనిచ్చుట - అధ్యాయము - 6.............128

7. జోనీ ఆమె స్నేహితులు శ్రమల ద్వారా నేర్చుకున్న పాఠములు - అధ్యాయము - 7...131

8. శ్రమలలో దేవుని ప్రముఖ సంకల్పం - అధ్యాయము - 8............135

బైబిలు పరంగా శ్రమలో దేవుని ప్రాముఖ్య ఉద్దేశములు...........................145

# విభాగము - 1

# అవధులు లేని జీవితం

(Life with out Limits)

**నిక్ స్వీయ జీవితానుభవము**

# దేవునికి అసాధ్యమైనది ఏమైనా కలదా ?

"దుఃఖమంటే తెలియని వారుంటారా, బాధలలో నుండి కన్నీళ్ళలో నుండి ఆనంద సంతోషాలను సృష్టించే దేవుడే కాళ్ళు, చేతులు లేని ఒక చంటిబిడ్డను నిర్మించడం ఊహించగలమా ? అర్హత లేని (లోకానుసారముగా) ఆ వ్యక్తి సంతోషముతో జీవితాన్ని కొనసాగిస్తూ సాక్షిగా ఉండడం కూడా అసాధ్యమే.

దేవుని కష్టాల పాఠశాలలో ప్రతి వ్యక్తి పాఠాలు నేర్చుకొనవలసిందే. అప్పుడే దుఃఖములో ఆదరణ లభిస్తుంది" అంటూ తన జీవిత సాక్ష్యాన్ని పంచుకుంటున్న నిక్ ఎంతైన అభినందనీయుడు. నిక్ పుట్టినప్పుడు పసిగుడ్డుగా డాక్టర్ల చేతిలో ఒక వింతగా తోచాడు. తన శరీర ఆకృతి డాక్టర్లకు జవాబు లేని ప్రశ్నగా మిగిలింది. చేతులు లేవు, కాళ్ళు తొడల వరకు లేవు. కేవలం మొండెము మాత్రమే కనబడుతుంది. ముఖము ఎంతో స్వచ్ఛముగా ఉంది. తన విద్యాభ్యాసాన్ని సులువుగా ముగించాడు. ఎదురైన ఎన్నో సవాళ్ళు కష్టాలు ఎదుర్కొన్నాడు. అయినాగాని దేవుని మహిమపరచే సాధనంగా ఆయనకు సాక్షిగా నేటికి నిలిచియున్నాడు. సాధారణంగా ఎదురు కాని విచిత్రమైన బాధలగానుగలో నలగకుండా ఎవరికీ విజయమురాదని నిరూపించాడు. ఈ జీవితాన్ని అనుగ్రహించిన దేవుడే బలహీనతలు భరించే సత్తువ, దుఃఖములో నిబ్బరాన్ని ఇస్తాడన్న దానికి రుజువు ఈ నిక్ జీవితం. ఇలాంటి నిరీక్షణ కలిగిన నిక్ జీవితం నేడు అనేకులకు ఉత్తేజం మరియు స్ఫూర్తి నిక్ తల్లిదండ్రులు భక్తిగలవారు. తండ్రి ఆస్ట్రేలియాలోని ఒక సంఘానికి కాపరి ఆయనకు వాక్యము బాగా తెలుసు శరీరక అంగవైకల్యముతో జన్మించిన నిక్‌ను చూచిన సంఘ విశ్వాసులు "దేవునికి స్తోత్రము" అని పలికారు.

నిక్ తరువాత ఒక బాబు, ఒక పాప తల్లిదండ్రులకు జన్మించారు వారికి ఏ లోపము లేదు. నిక్ పరిస్థితిని చూచిన ప్రతి ఒక్కరూ కన్నీరు కార్చకుండా ఉండలేరు. సంపూర్ణ సమర్పణతో అంకిత భావముతో దేవుని సేవించే సంఘ కాపరికి ఎందుకు ఇలాంటి బాధలను దేవుడు కలిగిస్తాడు ? ఇదే ప్రశ్న యోబుకు కూడా ఎదురయింది. పుట్టుకతో గ్రుడ్డివాడైన డాక్టర్ మూన్ దేవునికి చేసిన ప్రార్థన ఎంతో విలువైనది. " దేవా, గ్రుడ్డితనము అనే ఈ తలాంతును స్వీకరిస్తున్నాను. నీరాకడలో నీకు మహిమకరముగా అప్పగించేలా సహాయం చేయండి" ప్రార్థన ఫలితంగా చూపులేని వాళ్ళకు అక్షరమాలను కనిపెట్టి ఎందరికో

దేవుని వాక్యాన్ని చదివే భాగ్యాన్నిచ్చాడు. మూన్‌నిక్ తన అంగవైకల్యమే స్ఫూర్తిగా స్వీకరించి అంగవైకల్యం విద్యార్జనకు, దేవునికి సాక్షిగా ఉండడానికి ఏ మాత్రము ఆటంకం కాదని నిరూపించాడు. తాను సాధించిన విజయాన్ని ప్రపంచమంతా చాటి చెప్తున్నాడు.

నిక్ ఆరోగ్యవంతంగా ఉండేవాడు దీనికి డాక్టర్లు, తల్లిదండ్రులు చాలా ఆశ్చర్యపడేవాళ్ళు. స్కూల్ చేరే సమయానికి నిక్‌లాంటి వారికి ఏ పాఠశాలలోను ప్రవేశం దొరకదు. కాని నిక్ తల్లి మాత్రమే అలుపెరగకుండా ప్రయాసపడి ఎందరికో విన్నవించి స్కూల్ చేర్పించడానికి అనుమతిని సంపాదించింది. నిక్‌లాంటి అంగవైకల్యం కలిగి పాఠశాలలో చేర్చబడిన మొట్టమొదటి విద్యార్థి నిక్ మాత్రమే. నిక్ శరీర పరిస్థితిని బట్టి తోటి విద్యార్థులు చేసే హేళన, నిరాదరణ తనను బాధించేవిగాని చివరికి ప్రతి పరిస్థితిని అధిగమించి ఓర్పుతో సాగిపోవాలి అనే సామర్థ్యతను నిక్‌కు అవి కలుగచేశాయి. కొన్నిసార్లు తోటివారు తన సమీపానికి వచ్చేవరు కాదు. స్నేహంగా ఉండేవారు కాదు అందును బట్టి కొన్నిసార్లు నిక్ స్కూల్‌కి వెళ్ళేవాడు కాదు. ఇలాంటి పరిస్థితులలో తల్లిదండ్రులు ఎంతో ఆదరించి ప్రోత్సహించేవారు. నిక్‌తానే ఇతరుల దగ్గరకు వెళ్ళి మాట్లాడేవాడు. అప్పుడు వారు నిక్ బాగా మాట్లాడుతున్నాడని అతనితో స్నేహం చేయసాగారు. అనేక అడ్డంకులు, అవమానాలు తల్లిదండ్రుల ఆప్యాయత, అనురాగాలు చివరికి తనలో నిబ్బరాన్ని కలుగజేశాయి. తనను పట్టించుకోని వారిని గూర్చి బాధపడడం మానివేశాడు. భవిష్యత్తు ఆశీర్వాదకరముగా ఉండడం కోసం దేవుడు "శిక్షణ నిస్తున్నాడని" నిక్ దేవునితో గడిపిన అనుభవంతో గ్రహించాడు. ఒకొకసారి తనమీద తనకే జాలి కలిగేది. కృంగిపోయి మౌనంగా ఎడ్చేవాడు. " దేవా, అందరిలా నన్నెందుకు పుట్టించలేదు. అందరికి కాళ్ళు చేతులున్నాయి అందరు నడువగలరు, చేతితో తినగలరు కాని ఇవన్ని నేను చేయలేనే ! నీవు ప్రేమించే దేవుడవని, సంరక్షిస్తావని సండే స్కూల్‌లో నీ గురించి గొప్పగా వింటున్నాను. నేను బ్రతకటానికి ఇతరులపై పూర్తిగా ఆధారపడవలసివస్తుంది. ఇది నేను భరించలేకపోతున్నా, నన్ను నీ సన్నిధికి చేర్చుకో అంటూ ప్రార్థన చేసేవాడు. నిక్ పడుతున్న బాధను గమనించిన తల్లి అక్కున చేర్చుకొని "బాబు నిక్, దేవునికి నీ పట్ల ప్రత్యేకమైన ప్రణాళిక ఉండి ఉంటుంది కాబట్టి ఓర్పుగా ఎదురుచూడు" అంటూ ధైర్చపరచేది నిక్ ఒక మంచి నిర్ణయాన్ని తీసుకున్నాడు. "నిరాశపడకుండ ధైర్యముగా ఉంటాను. నాలా నిరాశపడేవారిని ధైర్యపరుస్తాను నాకు దేవుడిచ్చిన తలాంతులను శక్తిని సరియైన పద్ధతిలో ఇతరులకు ఉపయోగపడేలా సమర్థవంతంగా జీవిస్తాను ఎందరికో మాదిరిగా నిలుస్తా విజయవంతమైన జీవితాన్ని పొందుతాను". అని నిర్ణయించుకున్నాడు.

(రోమా 8:28)లో ఉన్న వాక్యాన్ని గ్రహించి తన జీవితంలో చేదు అనుభవాలను, దుర్ఘటనలను ఎదుర్కొనడానికి కారణం అదృష్టం అని కాని, అనుకోకుండా ఎదురయిన సంఘటన అని కాని అనుకోలేదు కాని ఇది దేవుని సంకల్పము చొప్పున జరుగుతున్నాయని బాధల వెంబడి శుద్ధ సువర్ణము ఏర్పడుతుందని అర్థం చేసుకున్నాడు. దేవుని హస్తాలు నిక్‌ని నిర్మించడం మాత్రమే కాదు అతని జీవితంలో మధురానుభావాన్ని కూడా నింపగలవు. ఉన్నవాటితో తృప్తిపొంది, విడువను ఎడబాయను అని ప్రభువు చెప్పిన వాగ్ధానాన్ని స్వీకరించాడు. తన 15వ యేట వాక్యధ్యానము చేస్తుండగా యోహాను సువార్తలోని 9వ అధ్యాయము తనను ఆకర్షించింది. వెంటనే క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాడు. పుట్టు గుడ్డివాడిని దేవుని కార్యాలు మహిమపరచబడడానికే దేవుడు సృజించాడు. అనే ప్రభువు యొక్క సమాధానాన్ని బట్టి తన జీవితాన్ని కూడా దేవుని మహిమ పరచడానికి నిర్ణయించాడు.

దేవుని అసామాన్యమైన శక్తికి ప్రత్యక్షసాక్షిగా నిలవాలని, సువార్తను ప్రకటించాలని మరియు అంతము వరకు దేవుని ఘనపరచాలని ఆశించాడు. నలుమూలల నుండి వస్తున్న ఆహ్వానాలను బట్టి దేవుని కృపను, సువార్త యొక్క సత్యాన్ని తన జీవితానికి అన్వయించి సాక్ష్యమిచ్చేవాడు. సువార్త సత్యాన్ని అందరికి అర్థమయ్యే రీతిలో చెప్పేవాడు. నిక్ సాక్ష్యాన్ని విన్నవాళ్ళు కన్నీటి బాష్పాలతో కదిలించబడేవారు. విద్యాభ్యాసములో రాణించాడు. కామర్స్, డిగ్రీ అందులోని ఆర్థిక సూత్రాల విభాగములో నేర్పు సంపాధించాడు. మంచి వాగ్ధాటితో, సమర్థవంతమైన ప్రసంగికుడిగా పేరు సంపాధించుకున్నాడు. తన సొంత అనుభవాలను, తనకున్న ఉన్నత ఆశయాలను విడమర్చి వివరిస్తూ యువకులలో ఉత్సాహాన్ని నింపుతున్నాడు. దేవుడు నాకు అందరిలాగే కలలు కనే మనస్సును, వినే చెవులను, మాట్లాడే నోరును అనుగ్రహించాడు. వీటితో నేను దేవుని ఘనపరచగలను అని నిర్ణయించుకున్నాడు. నేడు తన పర్యటనలతో దేవుని ప్రేమ మరియు నిరీక్షణకు సాక్షిగా ఉంటూ తనలాంటి అభాగ్యులపట్ల దేవుని సంకల్పం ఎంత గొప్పదో తెలియజేయాలని నిక్ యొక్క కోరిక మరియు ఆశ.

స్వయం కృషితో కొంత సంపాదించి, మంచి వ్యాపారము చేసి సొంతగా కారు కొనుక్కొని ప్రయాణం చేయాలని, తన జీవిత సాక్ష్యం ఎంతో మందికి పుస్తక రూపంలో అందుబాటులో ఉండాలని ఎదురుచూస్తున్నాడు. చేతులు లేవు, కాళ్ళు లేవు, చింత, దుఃఖం మరియు కన్నీరు అసలే లేవు. దేవుని చిత్తము చొప్పున తగిన సమయమందు విశ్వాసికున్న ఆశలు, నిరీక్షణ తప్పక నెరవేరతాయని నమ్మి దేవుని వాగ్ధానాలపై ఆనుకున్నాడు. దేవుని బట్టి సమస్తము చేయగలను అనే క్రైస్తవ నిరీక్షణ శ్రేష్టమైనది. దేవుని శక్తిని, ఆయన చేసే

ఆశ్చర్యకార్యాలను చూడడానికి నమ్మకం అనే తాళాన్ని ఉపయోగించాలి. సర్వశక్తిమంతుని కొరకు మనమేమైన చేయాలంటే మన స్వశక్తిపై ఆధారపడుటకు బదులు ఆయనకు మనలను అందుబాటులో ఉంచుకొవడమే మేలైన పని అని గుర్తించాలి నిక్ అదే పనిచేశాడు.

కలలు సాకారమవ్వాలన్నా ఏ పనియైన సవ్యంగా జరగాలన్నా అది కేవలం దేవుని ద్వారానే అని నమ్మి ఆయనపైనే ఆధారపడాలన్నది నిక్ ధృడ సంకల్పము. పరమ కుమ్మరియైన దేవుడు ఏ రూపంలో పాత్రను మలిచినా అది తాను కోరిన పాత్ర అనేకులకు ఉపకారిగా నిలిచేపాత్ర. అందుకే నిక్ జయశీలిగా అనేకులకు ఆదర్శప్రాయంగా ప్రోత్సాహంగా ఉన్నాడు. అసాధ్యాలను అధిగమించి అవరోధాన్ని అడ్డుతొలగించుకోగలిగిన నేర్పరితనం అతనికి లభించింది. నిక్ నమ్మిన దేవునికి అసాధ్యమైనది ఏదైనా ఉందా ? నిక్ అంతరంగములోనికి క్రీస్తుయేసు జీవం ప్రవేశించిన తరువాత దేవుని కృపాకార్యము అతని నుండి ఇతరుల జీవితాలలో జరగడం ఆరంభమయింది. నిక్ జీవితం అంతంవరకు దేవునికి నమ్మకంగాను, మహిమకరంగాను, ఇతరులకు జీవము నింపేదిగా ఉండాలని ప్రార్థిద్దాం.

# అవధులు లేని జీవితం

అసాధారణ పరిస్థితులలో నెమ్మదితో, సమాధానముతో జీవించడం అందరికి సాధ్యము కాదు. చేతులు, కాళ్ళు లేకుండా కేవలం మొండెముతో ఈ లోకయాత్రను ఆరంభించి విద్యావంతుడై యేసుక్రీస్తే ప్రభువని ఇతరులకు సాక్ష్యమివ్వగలిగిన ధన్యత కలిగినవాడు 'నిక్‌వోయ్ చిచ్' ఇతని సొంత అనుభవం అన్ని అవయవములు కలిగిన వారికి గొప్ప మేలుకొలుపుగా ఉంటుంది.

## నిక్ స్వగతం

నా పేరు నిక్ నా వయస్సు ఇరువై తొమ్మిది సంవత్సరాలు. నేను కాళ్ళు, చేతులు లేకుండ పుట్టాను. కాని నా జీవితాన్ని నేను ఎదుర్కొనే పరిస్థితులను బట్టి దుఃఖముతో నింపుకోను. ప్రపంచవ్యాప్తముగా నేను చేసే ప్రయాణాలు లక్షలాది ప్రజలకు శ్రమలను అధిగమించడానికి కావలసిన స్ఫూర్తిని కలుగజేస్తూ విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ మరియు ధైర్యాన్ని కలుగజేస్తున్నాయి. నా స్వీయ అనుభవము ద్వారా విశ్వాసము చూపుటలో వచ్చే దుష్ఫలితాలు, ఆటంకాలు, అందులో నాకు మాత్రమే ఎదురయినవి కొన్ని మిగతావి అందరికి సహజమైనవి. ఎలా ఎదుర్కొవాలో తెలియజేయడానికి ఇష్టపడుతున్నాను. మనమెదుర్కొనే సవాళ్ళు కష్టనష్టాలు ఇవన్నీ భవిష్యత్తులో సమర్థవంతమైన జీవిత రహదారులుగా ఉంటాయి. వీటివలన మన మానసిక ధృడ విశ్వాసము మరింతగా స్థిరపరచబడుతుంది. అనుభవం నాకు మాత్రమే పరిమితం కాకూడదని ఇది అందరూ అనుసరించాలనే ఉద్దేశమే నేను బోధకునిగా మారటానికి ప్రధాన కారణమయింది.

అలా చేయాలి అంటే మనకు నిరీక్షణ కావాలి. నిరీక్షణ ఎందుకు ప్రాముఖ్యమైనది ? అది ఎక్కడ లభిస్తుంది ? జీవితంలో ఎదురయ్యే కష్టపరిస్థితులలో నిరీక్షణను నిలుపుకోవడం సాధ్యమేనా ? కాలగమనంలో ప్రయాణాల ద్వారా మానవుని ఆత్మకు లభ్యమయ్యే శక్తిని గూర్చి నేను సాక్ష్యమిచ్చాను. కొంతమంది జీవితాలలో వారికి కలిగియున్న నిరీక్షణను బట్టి అద్భుతాలు జరగడం నాకు తెలుసు.

నిరీక్షణ అంటే ఏమిటి ? అది కలలు ఆరంభం కావడం. నీ జీవిత ఉద్దేశాన్ని గూర్చిన స్వరం అది. నీకేమి సంభవించినాగాని అది నీతో మాట్లాడుతూ నిన్ను బలపరుస్తూ, స్థిరపరుస్తుంది. జీవితగమనంలో ఎదురయ్యేవాటినన్నిటిని అదుపు చేయలేదుకాని, వాటి

విషయమై ప్రతి స్పందించే విధానమును అదుపు చేసుకోవచ్చు. మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ ఇలా అన్నాడు. " ప్రపంచములో  జరిగిన సమస్తము నిరీక్షణ ద్వారానే సాధ్యమయింది" నీవు ఊపిరి పీల్చినంత కాలము నీకు నిరీక్షణ అందుబాటులో ఉంటుంది. నీవు, నేను మానవులమే. మనము భవిష్యత్తును చూడలేము, కాని అందులోని అవకాశాలను మనం వీక్షించగలము. దేవునికి మాత్రమే మన జీవితాలను గూర్చి తెలుసు, అందులోని విషయాలను తేటతెల్లము చేయగలడు. నిరీక్షణ అనేది దేవుడు మనకు అనుగ్రహించిన బహుమానం. ఆ కిటికి గుండా మనము అసాధ్యమైనవాటిని చూడవచ్చు. మన కొరకు ఆయన చేసిన ప్రణాళిక తెలియదు. ఆయనను పరిపూర్ణంగా నమ్మడం, మనస్సులో నిరీక్షణ కలిగి యుండడం, అననుకూల పరిస్థితులు ఎదురయినప్పటికి సాధ్యమైనంత వరకు సరియైనది చేయడానికి నిన్ను, నీవు సిద్ధపరచుకో.

కొన్నిసార్లు, నిజంగా మన ప్రార్థనలకు జవాబు లభించదు. మనకున్న విశ్వాసము, మనం చేసే ప్రార్థనలకు బదులుగా ఒకొకసారి విషాద సంగతులు సంభవిస్తాయి. మంచి మనస్సుతో ఉన్న గొప్ప వ్యక్తులకు కూడా ఒకొకసారి భయంకరమైన బాధలు మరియు కొందరిని కోల్పోవడం జరుగుతుంది. ఇటీవల ఐతే, చిలీ, మెక్సికో మరియు చైనాలో మరణకరమైన భూకంపాలు సంభవించాయి. ఇవి భయంకరమైన వేదన మరియు విషాదానికి గుర్తుగా ఉన్నవి. ప్రకృతి వైపరీత్యాలకు ఎన్నో వేలమంది చనిపోతున్నారు. వారి ఆశలు మరియు కలలు వారితోనే అంతమయిపోయినవి. చాలా మంది పిల్లలు తల్లులను కోల్పోయారు. అలానే చాలా మంది తల్లులు పిల్లలను కోల్పోయారు. ఇటువంటి గొప్ప ఉపద్రవములలో మనం నిరీక్షణను ఎలా కొనసాగించుకోగలము ? ఇలాంటి గొప్ప ఉపద్రవాలు సంభవించినప్పుడు మనకు ఇతరుల నుండి సహాయం లభిస్తుంది. ఇలాంటి పరిస్థితులలో ఆశ్చర్యం కలిగించేది ఏమంటే ఎందుకు వచ్చిందో అర్థము కాని ఈ బాధలలో ప్రజలు నిరీక్షణ కలిగియుండడం, నిస్వార్థపరులైన పరిచారకులు, విద్యార్థులు, డాక్టర్లు, ఇంజనీర్లు మరియు ఇతర రెస్క్యూ టీమ్ వారు ఆయా ప్రాంతముల నుండి వచ్చి వారి తలాంతులను ఉపయోగించి సహాయం చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

క్లిష్టపరిస్థితులలో కూడా నిరీక్షణ కలిగియుండడమనేది దేవుని సన్నిధికి గుర్తుగా ఉన్నది. నేను కలుసుకున్న చాలా మందితో పోల్చుకుంటే నేను ఎదుర్కొన్న శ్రమలు కొంచెం మాత్రమే తేడా కనబడుతుంది. నేను కూడా ఆప్తులను కోల్పోయినప్పుడు విషాదాన్ని అనుభవించాను. మా కుటుంబం రాయ్, 27 సంవత్సరాలు కేన్సర్‌తో మరణించినప్పుడు ఎంతో బాధకు గురిఅయ్యాము. ఆ సోదరుని నిమిత్తమై మా బంధువులు, సంఘస్తులు మరియు

అనేకమంది వేదనతో ప్రార్థించినప్పటికి అతను మాకు దక్కలేదు. మనకు సన్నిహితంగా ఉండే ఆప్తులను కోల్పోయినప్పుడు గుండె బద్దలయిపోతుంది, అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. అందుకనే నిరీక్షణ అనేది ఎంత విలువైనదో, ఎందుకు కలిగియుండాలో అర్థమయింది. నా నిరీక్షణ ప్రపంచానికి ఆవలి వైపునకు వ్యాప్తి చెందుట మీరు ఎరుగుదురు. తిరుగులేని నిరీక్షణ పరలోకములోనే ఉంది. మా కుటుంబం సహోదరుని కోల్పోయినప్పుడు గొప్ప ఆదరణ పొందాము, ఎందుకంటే అతను యేసు ప్రభువును నమ్మాడు ఆయనతో పాటు పరలోకములో ఉన్నాడని, భూసంబంధమైన బాధలు ఏవి అతనికి లేవని నిరీక్షణ మాకు తెలియపరచింది. మనం భరించగలిగిన స్థాయికి మించి పరిస్థితులు కనబడుతున్నప్పుడు, మన హృదయములు ఎంత వరకు తట్టుకోగలవో దేవునికి మాత్రమే తెలుసు అనే సత్యాన్ని మనం గ్రహించాలి. మన జీవితాలు ఆశ్చర్యమని, మనం నిత్యత్వం కొరకు సిద్ధపడాలని నేను ఖచ్చితంగా నమ్ముతాను. ఇక్కడ నివసించే మనము మంచి వాళ్లమైన లేక చెడ్డవారమైనగాని పరలోకపు వాగ్ధానము మన కొరకు ఎదురుచూస్తుంది. ఎంతో కష్టతరమైన పరిస్థితులలో నా శక్తిని, సవాళ్ళను ఎదుర్కొనగలిగే స్థితిని అనుగ్రహించగలిగిన దేవుని యందే నిరీక్షణను కలిగియుంటాను. తద్వారా మనస్సులోని భారాన్ని తొలగించుకొని దేవుడు మనకు అనుగ్రహించే మంచి దినముల కొరకు ఎదురుచూస్తూ అవి ఈ భూమి మీద మనకు దొరకకపోయినా పరలోకమందు లభిస్తాయి అనే ఆశను కలిగియుంటాను.

మన ప్రార్థనలకు జవాబు దొరకనప్పుడు నేను కొనుగొన్న ఒక మంచి మార్గమేమంటే ఇతరుల యొద్ద సహాయం కొరకు ఎదురుచూడడం శ్రమలు భారభరితంగా ఉన్నప్పుడు, సన్నిహితుల దగ్గరకు వెళితే వారు దేవుని యందు నిరీక్షణను మరల మనకు లభ్యమయేటట్టు సహాయపడగలరు. అలాంటి వారిని బట్టి, మన శ్రమలను బట్టి, మనం ఒంటరివారము కావని వారు మనకు తోడుగా ఉన్నారని అర్థమవుతుంది. నీకు కనికరము కావాలని కోరుకున్నప్పుడు మొదటిగా నీవే ఇతరుల పట్ల కనికరమును చూపించు నీకు స్నేహం అవసరమైతే మొదటిగా నీవు స్నేహితుడుగా ఉండు, నీకు నిరీక్షణ అవసరమైనప్పుడు ఇతరులలో నిరీక్షణను కలుగజేయి.

నేను యౌవనస్థుడ్ని, నా దగ్గర అన్నిటికి జవాబు దొరకదు. నిరీక్షణ లేని పరిస్థితులు ఎదురయినప్పుడు, ఇలాంటి సమయంలో ప్రార్థనలకు జవాబులు లభ్యమవ్వవు. ఇలాంటి సమయాలలో సాటి క్రైస్తవులతో అనుబంధాన్ని కలిగియుండడం ద్వారా దేవుని యందు నమ్మిక మరల కలుగుతుంది. తద్వారా ఆయన ప్రేమ, ఆయన జ్ఞానం పట్ల నమ్మకం ఏర్పడుతుంది.

# శక్తివంతమైన బహుమానం

మొట్టమొదట నా ప్రయాణం 2008లో చైనాకు వెళ్ళటం జరిగింది. నిరీక్షణలో ఇమిడియున్న శక్తిపట్ల నా నమ్మకం ఆశ్చర్యంగా పెరిగింది. ప్రపంచ వింతలలో ఒకటైన చైనా గోడను దర్శించాను. అద్భుతమైన ఆ కట్టడాలను చూసి ఆశ్చర్యాన్ని పొందాను. అన్నిటికన్నా ముఖ్యంగా నా ప్రయాణంలో నాకు లభించిన గొప్ప సంఘటన ఏమిటంటే ఒక యౌవనస్థురాలి కళ్ళలో మెరుపును చూశాను. ఆమె చూపించిన నైపుణ్యం ఒలింపిక్స్‌లో ప్రదర్శించదగినదిగా ఉంది. ఆమె వ్యక్తం చేసిన భావాలు నన్ను చూపు మరల్చకుండా చేసినవి. ఆమె ఇతర నటులతో కలిసి నాట్యము చేస్తున్నప్పుడు తనను తాను బ్యాలెన్స్ చేసుకుంటూ తలపై తిరుగుతున్న ప్లేటును నిలపడం జరిగింది. ఆమె ఏకాగ్రతను నిలుపుతూ దేనివైపు తన దృష్టిని నిలపకుండా తాను చేస్తున్న పనిపట్ల నిమగ్నమవ్వడం నా కళ్ళలో కన్నీటిని తెప్పించింది.

చూడండీ! ఈ అమ్మాయి,  నాట్యము చేస్తున్న మిగతా పిల్లలు కొన్ని నెలల క్రితం సంభవించిన భూకంపములో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథలు, నా సంరక్షకుడు, నా ప్రయాణ సౌకర్యాలను చూసే అతను మరియు నేను ఆ అనాథాశ్రమానికి వెళ్ళాము. వారికి సహాయార్థమై కొన్నింటిని తీసుకుని వెళ్ళాం. వారిమనస్సులోని దుఃఖాన్ని తొలగించడానికి వారితో మాట్లాడామని అక్కడ నిర్వాహకులు నన్ను అడిగారు. ఆ స్థలములో వెళ్తుండగా భూకంపము వలన వచ్చిన శ్రమలు మరియు కలిగిన నష్టమును చూచినప్పుడు నేను కదిలించబడ్డాను. ఇలాంటి పరిస్థితులలో నష్టపోయిన ఆ పిల్లలతో ఏమి మాట్లాడాలో తెలియక కలత చెందాను. భూమి నెరలు విడిచి వారి ఆప్తులను, సమస్తాన్ని మ్రింగివేసింది. ఇంత భయానకమైన సంఘటన నేనెప్పుడు చూడలేదు వారికి నేనేమి చెప్పగలను. మేము ఒంటిని కప్పుకోవడానికి కొన్ని బట్టలు మరియు చలికి తట్టుకునే ఉన్ని వస్త్రాలు వారికి తెచ్చాం. ఇవి వారిలో భవిష్యత్తు పట్ల ఆశను, నిరీక్షణను ఎలా కలుగజేయగలవు. శరణాలయములోనికి నేను ప్రవేశించగానే అందరూ నన్ను చుట్టుముట్టారు. ఒక పిల్లవాని వెంట మరొకరు నన్ను కౌగలించుకున్నారు. వారి భాషలో నేను మాట్లాడలేదు. అది ఇప్పుడు ఆటంకం కాదు అదే విషయాన్ని వారి ముఖాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వారి ముఖాలు ఆ బాధాకరమైన పరిస్థితులకు అతీతంగా వెలిగిపోతున్నాయి. ఇప్పుడు నేను వారికి ఏ విధంగా సహాయపడగలనో దానికి సంబంధించిన పదాల కోసం వెతుకవలసిన పని

లేకపోయింది. దానికి బదులుగా ఆ రోజు వారు ప్రదర్శించిన నాట్యము ద్వారా నాకు స్ఫూర్తిని కలుగజేశారు. వారు తమ తల్లిదండ్రులను, వారి ఇళ్ళను, వారికి కలియున్నవాటినన్నిటిని పోగొట్టుకున్నారు, అయినను వారు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రోత్సాహపరిచే వారి మనస్సులను చూసి నేనెంతో స్ఫూర్తిని పొందానని వారితోచెప్పాను. ఇలాంటి ధృక్పథంతోటే ముందుకు కొనసాగాలని వారిని నేను అర్థించాను. ఇదే వారికున్న శక్తి, దానితో వారి కలలను సాకారం చేసుకుంటూ మంచి జీవితాలను జీవించాలని వారిని కోరాను.

## కల కొరకై సాహసం

నీ జీవిత పయనంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనడానికి నీవు అశక్తుడవని ఎన్నడు అనుమానించకు, కలలను కలిగియుండడానికి నిన్ను నీవు ఎప్పుడు ప్రోత్సహించుకో. చైనా అనాధాశ్రయములోను, ముంబై మురికి వాడలలోను మరియు రొమేనియా జైళ్ళలోను ఉండే ప్రజలు వారి పరిస్థితులకు అతీతంగా ఆశ్చర్యం కలిగించే విధంగా వారి సామర్థ్యాన్ని పెంచుకోవడం నేను చూశాను. ఈ మధ్యకాలంలో దక్షిణ కొరియాలోని సాంఘిక సంక్షేమ కేంద్రంలో మాట్లాడటానికి వెళ్ళాను. అందులో నివసించేవారు అంగవైకల్యము పొందినవారు, మరికొంతమంది ఒంటరి తల్లులు, వారికున్నటువంటి ఆత్మనిగ్రహం నన్ను ఆశ్చర్యపరచింది. దక్షిణాఫ్రికాలోని ఒక జైలును నేను సందర్శించాను. ఆ జైలు గోడలు దృఢమైనవిగాను, ఇనుపకమ్మెలతోను నిర్మించబడ్డాయి. అక్కడ క్రూరమైన నేరస్థులను ఆదివార సంఘ కార్యక్రమానికి అనుమతించారు. ఆ జైలు అంతట సువార్త సంగీతానికి అనుగుణంగా అందరూ గొంతెత్తి పాడడం. ఆ జైలు అంతా వినిపించింది. అక్కడున్న ప్రజలందరి హృదయాలలో పరిశుద్ధాత్మ దేవుడు కలిగించిన దేవుని ఆనందాన్ని నేను గమనించాను. వారందరు బాహ్యముగా ఖైదీలేగాని అంతరంగంలో కలిగియున్న విశ్వాసమునుబట్టి, నిరీక్షణను బట్టి స్వతంత్రులు, ఆ జైలు నుండి బయటకు వెళ్తున్నప్పుడు జైలు బయట బంధకాలలో ఉన్న వారి కంటే జైలులో ఉన్నవారు స్వేచ్ఛా జీవులు అని నాకు అనిపించింది. నీవు కూడా నీ హృదయంలో నిరీక్షణను నివసించుటకు అనుమతించు.

విచారము ఒక ఉద్దేశము కొరకై ఏర్పరచబడిందని ఎల్లప్పుడు గుర్తుంచుకో. ఇలాంటి అనుభవము సహజమే కాని విచారమనేది పగలు, రాత్రి నీకువచ్చే ఆలోచనలను నియంత్రించకుండ చూసుకో. మంచి భావాలను, మంచి చర్యలను నీవు కలిగియుండుట ద్వారా విచారము పట్ల చెడుగా స్పందించే విధానాన్ని నీవు నియంత్రించవచ్చు. తద్వారా నీ

ఆత్మను సంతోషం వైపు పురికొల్పవచ్చు. ఎందుకంటే నేను ఆత్మ సంబంధమైన వ్యక్తిని గనుక దుఃఖకరమైన సమయాలలో నేను కలిగియున్న విశ్వాసము వైపు చూస్తాను. వీటన్నింటిని చూస్తున్న నాకు ఇలాంటి అభాగ్యులపట్ల నేనెలా ప్రవర్తించాలో తర్ఫీదు పొందుతున్నట్లుంది. ఒక వేళ నీవు నిరీక్షణ లేనివానిగా ఉంటే నీ జీవితంలో మంచి జరిగే అవకాశం శూన్యం అని చెప్పవచ్చు.

సున్న ? ఇది ఒక విపరీతం, నీవు ఎప్పుడైన ఆలోచించావా ? మంచి రోజులు వస్తాయనే నమ్మకం వలన వచ్చే శక్తి ఆదినాలలో మరింత మంచిగా నీవు మారతావని అనుకోవచ్చు. విశ్వాసము మరియు ప్రేమతో కలిసిన నిరీక్షణ ఆత్మీయ జీవితానికి మూల స్థంభాలు. నీ నమ్మకం ఎటువంటిదైన నిరీక్షణ లేనివానిగా ఉండకు. ఎందుకంటే జీవితంలో జరిగే ప్రతి సంఘటన మంచి కొరకె. అంత మాత్రమే కాదు జీవితం మంచి కొరకే ఆరంభించబడింది. నీకు నిరీక్షణ లేనట్లయితే కుటుంబాన్ని ఆరంభించడానికి నీవు ప్రణాళిక వేసుకోగలవా ? అలాగే నిరీక్షణ లేకుండా ఏదైనా క్రొత్తదాన్ని నేర్చుకోగలవా ? నిరీక్షణ అనేది నీవు వేసే ప్రతి అడుగును ముందుకు నడిపిస్తుంది. ఈ పుస్తకాన్ని రచించడంలో మీరు మంచి జీవితాన్ని కనుగొనగలరని నా ఆశ మరియు నిరీక్షణ.

యెషయా 40 : 31లో దేవుని వాక్యము ఇలా చెప్పుచున్నది..... మొట్ట మొదటిసారి ఈ వచన భాగాన్ని నేను విన్నప్పుడు నాకు కాళ్ళు, చేతులు అవసరం లేదనే విషయం నాకు అవగతమైనది. దేవుడు దేన్నైన చేయగలడని దేనిని సంపూర్ణంగా చేయకుండ వదిలి వేయడని ఎల్లప్పుడు గుర్తుంచుకొవాలి. ఎల్లప్పుడు ముందుకు వెళ్తూ ఉండు, నీ ప్రతి చర్య ఒక గమనాన్ని కలిగిస్తుంది అది చివరకు అవధులు లేని అవకాశాన్ని కలిగిస్తుంది.

## తరంగాలు అలలుగా మారడం

ఐతే 2010లో సంభవించిన బీభత్సమైన భూకంపప్రభావానికి ప్రపంచంలోని ప్రజలు చాలా విచారాన్ని వ్యక్తం చేశారు. ఘోరమైన విపత్తువలన సంభవించే విషాదకరమైన పరిస్థితులలో మానవులు కలిగియుండే అత్యుత్తమమైన లక్షణాలు బయటపడతాయి. మేరీ కుమారుడైన ఇమ్మానుయేలు సజీవంగా శిథిలాల అడుగున సమాధి చేయబడ్డాడని అందరు తలంచారు. 21 సంవత్సరముల బట్టలు కుట్టే తను తన తల్లితో ఆ గృహ సముదాయంలో నివాసముంటున్నాడు. తల్లి తప్పించుకుందిగాని ఆమెకు తన కుమారుడు కనబడలేదు ఆ నివాసమంతటిని భూకంపం నేలమట్టం చేసేసింది. మేరీ అత్యవసర సహాయాన్ని అందించే క్యాంప్‌లో తన కుమారుని కొరకు వెదికింది. ఆపదలో చిక్కుకొని రక్షించబడిన వారి గుంపులో

ఆమె తన కుమారుని కనుగొనలేకపోయింది తన కుమారుడు ఎలాగొలా తన దగ్గరకు వస్తాడని ఎదురుచూస్తూ ఉంది.

కొన్ని దినములు గడిచిన తరువాత కుప్పగా మిగిలియున్న తన నివాస ప్రాంతంలో తన కుమారుని మరల వెదకడం ఆరంభించింది. భారీ యంత్రాలు పనిచేస్తున్నందువల్ల అవి కలిగించే శబ్ధానికి మేరీ ఏమి గ్రహించలేకపోయింది. కాని ఒకానొక సమయానికి ఇమ్మానియేల్ తనను పిలుస్తున్నట్లుగా మేరికి అనిపించింది. “ అదే సమయం”, వార్తలు అందించే వ్యక్తితో ఆమె, “ ఇమ్మానుయేలును రక్షించడం సాధ్యమేనని నాకు తెలిసింది. మేరి అందరికి తన కుమారుడు శిథిలాలలో నుంచి తనను పిలిచాడని తెలియజేసింది. కానీ ఎవరు ఆమెకు సహాయం చేయడానికి ముందుకు రాలేదు. అదే సమయానికి అంతర్జాతీయ రెస్క్యూ టీమ్ వాళ్ళు అక్కడికి రావడం సంభవించింది. అప్పుడు మేరీ అనుభవశాలురైన ఇంజనీరులను వెదికి కనుగొంది. ఆమె నా కుమారుడు బ్రతికి ఉన్నాడని ఒప్పించింది. వారి పరికాలను ఉ పయోగించి వారి జ్ఞానంతో ఇనుపరాడ్లను, కాంక్రీటును మరియు చెత్తను తొలగించి, ఎక్కడ నుండి అయితే మేరి తన కుమారుని స్వరం విన్నదో ఆ ప్రాంతాన్ని వారు గుర్తించారు. ఇంకా లోతుగా ఆ చోటును తొలగించి ఇమ్మానియేల్ యొక్క చేతులు కనబడేటంత వరకు తొలగించారు. అతడు వారిని చేరుకునేందుకు ప్రయత్నించాడు. ఆ టీమ్ వారు అతని భుజాలు కనబడేటంతవరకు ఇంకా అడ్డంకులు తొలగించారు. తరువాత అతనిని బయటకు లాగారు. ఇమ్మానియేల్ 10 దినాలు చెత్తలో కూరుకుపోయి కనబడకుండ ఉండిపోయాడు. శరీరంలో నీటిశాతం తగ్గిపోయి, మట్టిచేత శరీరమంత కప్పబడి చాలా ఆకలిగా ఉన్నట్టు కనబడ్డాడు. అతను కాపాడబడ్డాడు. కొన్నిసార్లు మీరందరు ఎదైన సంభవించవచ్చని నమ్ముతారు. అద్భుతాలు జరుగవచ్చు అని కూడా అనుకుంటారు. అయితే మేరీ తన బయటి ప్రపంచమంతా విషాదంలో ఉన్నప్పటికి తాను నిరాశ చెందక పట్టువిడువక తన కుమారుని విషయమై నిరీక్షణ కలిగియుంది. ఎన్నటికి నిరాశ చెందలేదు. ఆమె ఏమైతే కోల్పోయిందో దానిని దేవుడు అనుగ్రహించే వరకు నిరీక్షణ కోల్పోనిదిగా ఉంది. ఆమె యొక్క చర్యలు తన కుమారుని స్వరం వినేటట్లు చేశాయి. మేరీ యొక్క నిరీక్షణ తన కుమారుడు జీవించియుండడానికి కారణమయింది, అవునా, కాదా ?

నీ జీవితం బాగా కొనసాగుతుండవచ్చు, ఈ నిరీక్షణలో నీవు కొనసాగుతున్నట్లయితే నీవు ఎప్పటికి ముందుకు వెళ్తున్నట్లయితే దేవునికి ఏదైనా సాధ్యమే.

# నిరీక్షణ కలిగిన హృదయంతో జీవించు

ప్రతి దానికి నిరీక్షణ చాలని, అన్ని సాధించగలమని గుడ్డిగా తలంచరాదు లేక ఒకొకసారి నిరాశ, నిస్పృహల ఊబిలో నుండి పైకి ఎగబ్రాకడానికి కావలసిన శక్తి దొరకడం సాధ్యం కాకపోవచ్చు. నాకు కూడా జీవితంలో అలాంటి సమయాలే ఎదురయినవి. నా జీవితం ఏ మాత్రము విలువలేనిదని, నేను కేవలం ఇతరులకు భారం అయ్యానని ఖచ్చితంగా నమ్మాను. నాలాంటి బిడ్డకు జన్మనివ్వటానికి నా తల్లిదండ్రులు ఎంత మాత్రము సిద్ధంగా లేరు కాని ఫలితం వేరే విధంగా ఉంది. దీనికి వీరిని బాధ్యులుగా చేయగలవారెవరు ? ప్రతి తల్లిదండ్రులు ఈ లోకంలోకి అడుగుపెట్టబోతున్న తమ పిల్లలకు బంగారు భవిష్యత్తుని ఇవ్వాలని చూస్తారు. నా తల్లిదండ్రులకు నా భవిష్యత్తు విషయంలో అలాంటి భవిష్యత్తును ఇవ్వగల అవకాశం లేదు. ఇప్పటికి, నేను పెద్దవాడనయ్యే కొద్ది కూడా మన అందరి జీవితాలలో ఏదో ఒక సమయంలో మన జీవితం పట్ల కలిగియున్న కలలు భగ్నమై క్రూరమైన వాస్తవాలుగా కనబడతాయి. వేగంతో వెళుతున్న కారు గోడకు గుద్దుకున్నంతగా ఉంటుంది. నీ అనుభవం ఒక వేళ ప్రత్యేకంగా ఉండవచ్చు. కాని పరిస్థితులు అసహనంగా మారటం అనేది అందరి విషయాలలోను జరుగుతుంది. యౌవనస్తులు అనేక మంది వారి కుటుంబాలలో తాము ఎలా తృణీకరించబడుతున్నారో, అణచివేయబడుతున్నారో వారి గాథలను నాకు ఇ-మెయిల్స్ ద్వారా తెలియజేస్తున్నారు. పెద్దవాళ్ళు మాదకద్రవ్యాలు, మద్యము మరియు అశ్లీల దృశ్యాలు వారిని ఎలా కుంటివారిగా చేశాయో వారి అనుభవాలను తెలియజేశారు. కొన్ని రోజులు నేను మాట్లాడిన వారిలో సగం మంది కేన్సర్ వ్యాధితో బాధపడడం లేక మరణకరమైన అనారోగ్యపరిస్థితిలో ఉన్నవారిగా కనబడ్డారు.

ఇలాంటి పరిస్థితులలో నిరీక్షణ గలవాడివిగా ఎలా ఉండగలవు ? దేవునిపై నమ్మకముంచు నీవు ఇక్కడ కొద్దికాలమే ఉంటావని గుర్తించు మరియు నీ జీవితంలో దేవుని ఉద్దేశం నెరవేర్చబడడానికి సమర్పించుకో. నీవు ఎలాంటి సవాళ్ళను ఎదుర్కొంటున్న, నీవు నడిచే రహదారి నీకు సహాయ పడేదిగాను మరియు ఆశీర్వాదకరమైనదిగా ఉంటుంది. ఒకప్పుడు నిరీక్షణ లేని మీ తల్లిదండ్రులను గూర్చి ఆలోచించు.

# ఉత్తమమైన దానిపై నమ్మికయుంచు

నీకున్నటువంటి భారము, సందేహము లేకుండా, కష్టసాధ్యమైనా, భరించలేనిదైనా ఆశావాదిగా నిన్ను నీవే ప్రోత్సాహపరుచుకో, నేను పెద్దవాడనైనప్పుడు నా కోసం ఎదురు చూస్తున్న సవాళ్ళను తలచుకున్నప్పుడు నిరాశచేత తరమబడుతున్నట్లు అనిపించి చివరికి నా కోసం ఆశాజనకమైనది ఏది దాచబడని భవిష్యత్తు కనబడింది. నా చిన్నతనములోని జ్ఞాపకాలు పొగమంచులా నన్ను ముసురుతూనే వున్నాయి. అలాంటి సమయాలలో చాలా కఠినమైన పరిస్థితుల గుండా వెళ్లవలసి వచ్చింది. వ్యక్తిగత సందేహాలతో కూడిన అనుభవం తప్పక మీకు కూడా ఉండి ఉంటుంది. ఆ పరిస్థితులలో మనమందరం అందులో ఇమిడియుండాలని అనుకుంటాం, కాని అప్పుడు మనం పరాయివారిలా మనకు మనం అనిపిస్తాం.

నా శరీరక పరమైన సవాళ్ళు, అందున కాళ్ళు, చేతులు లేనందువల్ల నేను ఎక్కువగా అనుమానానికి మరియు అభద్రత భావానికి గురవుతుండేవాడిని. మీకు నా పట్ల ఎలాంటి పట్టింపు ఉందో నాకు తెలియదు గాని నేనైతే నిరీక్షణపై ఆధారపడడం వల్ల నాకు సహాయం లభించింది. నా ప్రపంచంలో అలాంటి అనుభవం ఆరంభంలో ఎలా ఎదురయ్యిందో ఇక్కడ మీతో పంచుకుంటాను.

నేను తప్పటడుగులు వేసే కాలంలో నా ఆరోగ్య పరిరక్షక బృందం వారు నన్ను "వికలాంగుడు" అని స్టిక్కర్ తగిలించుకున్న మిగతా పిల్లలతో ఆడుకోనిమ్మని నా తల్లిదండ్రులకు సలహాఇచ్చారు. అలా వికలాంగులైనవారిలో కొంతమంది అవయవాలు లేవు మరి కొంత మంది మానసిక వికలాంగులు కూడా ఉన్నారు. మా తల్లిదండ్రులకు అమితమైన ప్రేమ మరియు అవసరత కలిగినవారిలో మమేకమై సహృదయం గలవారు అవుటను బట్టి ఒక గుంపునకు మాత్రమే చెందినవారిగా ఉండకూడదని తలంచారు. నా జీవితం అవధులు లేనిదని వారికి రూఢియైన నమ్మకం కలిగియుండి అటువంటి ఆలోచన ఎల్లప్పుడు సజీవంగా ఉంచుకొనే విధంగా ప్రయాసపడ్డారు. నా జీవిత ప్రథమ భాగంలో మా అమ్మ చాలా ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. "నికొలస్, నువ్వు మామూలుగా ఉండే పిల్లలతో కలిసి ఆడుకోవాలి ఎందుకంటే నీవు కూడా అందరిలాంటివాడవే. నీవేమి వేరు కాదు. నీ శరీరానికి చెందినవి కొన్ని లేవు అంతే" అదేవిధంగా కొన్ని సంవత్సరాలు పదే పదే నాతో నా తల్లి చెప్పుకుంటువచ్చింది. మామూలుగా ఉండే పిల్లల కన్న నేను వేరు అని నేను భావించడం ఆమెకు ఇష్టం లేదు. నేను లోలోపల కృంగిపోయేవానిగా, సిగ్గుపడేవానిగా లేక అభద్రత కలిగినవానిగా ఉండడమనేది నా తల్లికి ఏమాత్రం ఇష్టం లేదు. అలాంటి భావము నాలో కలుగకుండా చాలా జాగ్రత్తపడేది.

నీకు కూడా హక్కులున్నాయి ఇతరులు నిన్ను శరీరలోపాలు గల వ్యక్తిగా ప్రత్యేకించి చూపడానికి ప్రయత్నం చేసిన వాటన్నింటి నుండి స్వేచ్ఛగా ఉండడానికి ఆశపడు. కొంతమంది ప్రజలు నా గురించి ఇతరులు ఏమని అనుకుంటారో దాని విషయమై అంగీకరించి తమను తాము అదుపులో ఉంచుకుంటారు. అనేది ఎంతైన నా సున్నిత హృదయానికి గుచ్చుకునేది. వారంత నన్ను గూర్చి ఎలా అలోచిస్తున్నారనే భావన నన్ను వెంటాడేది. డాక్టర్ల దగ్గరకు పరీక్ష నిమిత్తమై వెళ్ళడం లేక చదువుకోవడానికి స్కూల్‌కి వెళ్ళడం అనేది నాకు ఎంతో అసౌకర్యంగా ఉండేది. కాని నా తల్లిదండ్రులు నేనెలా ప్రవర్తిస్తున్నానో జాగ్రత్తగా గమనిస్తూ, ప్రతి క్షణం ఉత్తేజపరుస్తు నేను ప్రశాంతంగా ఉండడానికి సకల ప్రయత్నాలు చేసేవారు. ఎవరైన ఒక వ్యక్తి ఇలాంటివాడు అని ముద్ర వేయటం వలన దానిని దాచాలనే ప్రయత్నం జరుగుతుంది. వీటి విషయమై కొంతమంది అవకాశంగా తీసుకుని వారు పైకి రావాలనుకుంటారు. చాలా మంది జీవితాలలో అంగవైకల్యము గలవారిగా ముద్రవేయబడియుంటారు. కొంతమంది ఇది వంకగా తీసుకుని బాధ్యతలనుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. నీలో ఉన్న తలాంతుల విషయమై ఎవైతే ఆటంకపరుస్తున్నాయో వాటిని అధిగమించడానికి నిన్ను నీవు ప్రోత్సాహపరచుకొని అభివృద్ధి పథంలోనికి నడువు.

మనమెంత భరించగలమో ! ఒక దేవుని బిడ్డగా నేను ఎంతవరకు భరించగలననే విషయం ఆయన ఎరుగునని, ఆయన నాతో ఎల్లప్పుడు ఉంటాడని గ్రహించి నేను ఆదరించబడ్డాను. ఇతరులు వారి గాథలను నాతో పంచుకున్నప్పుడు వారు ఎదుర్కొనే సవాళ్ళు మరియు శ్రమలను విన్నప్పుడు నేను తరచుగా దుఃఖముతో కన్నీరు కార్చేవాడిని. దేవుని హస్తాలు బాధించబడేవారిని అందుకోలేనంత కురచకావు ఎక్కడికైన ఆ చేతులు చాచి ఆ వ్యక్తిని అందుకోగలవు ఆ హస్తాలలో నుండి అపారమైన శక్తిని స్వీకరించు, ఆశక్తితో ఎంత ఎత్తయితే చేరుకోవాలని ఊహించుకొన్నావో అక్కడికి చేరడానికి సాహసం చేయి. సవాళ్ళను ఎదుర్కొనుటకు సిద్ధపడు నీ వ్యక్తిత్వాన్ని గుణపరచేదిగా వాటిని స్వీకరించు వాటి నుండి నేర్చుకో మరియు ఎదుగు. అద్భుతమైన స్వప్నం నీకుండవచ్చు కాని నీ దేవునికి నీకున్న స్వప్నానికి మించి గొప్ప ప్రణాళిక ఉన్నదని అంగీకరించు. నీ కలను సాకారం చేసుకోవడానికి చాలా దారులుండవచ్చు ఆ దారులను నీకు నీవుగా చూడలేకపోయినట్లయితే నిరుత్సాహపడకు.

# కృత్రిమ అవయవ బాలుడు

నిరీక్షణ ఒక ఉత్ప్రేరకం. కదలకుండ అడ్డుపడే ఆటంకాలను కూడా కదిలించగలిగిన శక్తిదానికి ఉంది. దానిని కదిలించడానికి నీవు ఒత్తిడి చేసినప్పుడు ఓటమిని అంగీకరించక ప్రయత్నిస్తూ ఉంటే నీవు ఒక చలనాన్ని సృష్టించినవాడవౌతావు. నిరీక్షణ నీవు ఊహించని అవకాశాన్ని కలుగజేస్తుంది. సహాయపడే వ్యక్తులు నీ దగ్గరకు వస్తారు. ద్వారాలు తెరువబడతాయి. రహదారులు తేటతెల్లమవుతాయి.

చర్య ప్రతి చర్యను కలుగజేస్తుందని జ్ఞాపకముంచుకో. నీ కలలను అడ్డుకునే శోధనకు గురి అయినప్పుడు రెండవ దినములోనికి నిన్ను నీవు నడిపించుకో, మరొకవారము, మరొక నెల మరియు మరొక సంవత్సరం ఆ స్వప్నంలో నుంచి బయటకు వెళ్ళాలన్ని అనిపించినప్పుడు నిన్ను నీవు ఎలా ముందుకు నడిపించుకున్నావో వెనుకకు తిరిగి చూసుకున్నప్పుడు ఆశ్చర్యపడడం నీవంతు అవుతుంది.

నా ఎలిమెంటరీ విద్య ఆరంభమయే సమయానికి నా తల్లిదండ్రులు మరల ఎప్పటికి గుర్తుండిపోయేలా విద్యాధికారులతో చర్చించి అందరితో సమానంగా విద్యను పొందే అవకాశం కల్పించారు. దీనిఫలితంగా అకుంటిత దీక్షతో చదవడాన్ని బట్టి అంగవైకల్యము కలిగి ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణమయిన మొట్టమొదటి వ్యక్తిగా, దేశములోనే ప్రథముడుగా నిలిచాను. మామూలు విద్య అభ్యసించే పాఠశాలలో సాధించిన విజయాన్ని ప్రశంశిస్తూ స్థానిక వార్తా పత్రికలలో ప్రచురించారు. "ప్రతిభకు అంగవైకల్యం ఆటంకం కానేరదు" అని అనేకుల అభినందనలు తెలిపారు. ఈ వార్తతో పాటుగా నా మోటర్ కూర్చిపై నాతో పాటు ఉన్న నా సోదరి ఉన్న ఫోటోను ప్రచురించారు. జాతీయ పత్రికల వాళ్ళు నన్ను సంప్రదించడం మొదలు పెట్టారు. ప్రభుత్వ అధికారులు నన్ను సంప్రదించారు. ఉత్తరాలు, అభినందనలను తెలిపెకార్డులు, బహుమానాలు మరియు ఆహ్వానాలు దేశము నలుమూలల నుండి నాకు చేరాయి.

వెంట వెంటనే అనేక మంది పంపించిన కానుకలు మా తల్లిదండ్రులకు నాకు కృత్రిమ అవయవములను సమకూర్చుకొనుటకు సహాయపడ్డాయి. నేను 18 నెలల బాలుడుగా ఉన్నప్పుడే నా తల్లిదండ్రులు వాటి కోసం ప్రయత్నించి సమకూర్చడానికి ప్రయాసపడ్డారు.

నా మొట్టమొదటి కృత్రిమ అవయవమేదంటే ఒక చెయ్యి. అది నాకు సరిగా పనిచేయలేదు. కప్పీల ద్వారా  చేతిని కదిలించే ప్రయత్నం చేశారు. కాని దాని బరువు అధికంగా ఉన్నందువల్ల నేను మోయలేకపోయాను. నేనున్న పరిస్థితికి ఎదురయ్యే సవాళ్ళకు మించి దీనిని మోసేభారం సవాలయింది. అప్పటికే నాకున్న చిన్న పాదముతో నా చిరుగడ్డముతో నా పళ్ళతో చిన్న చిన్న వస్తువులను పట్టుకోవడం ఆరంభించాను. అయితే ఈ కృత్రిమ అవయవం నా అనుదిన కార్యక్రమాలు చేసుకోవడానికి మరింత భారంగా మారింది.

నా తల్లిదండ్రులు ఈ విషయమై కొంచెం నిరాశపడ్డారు కాని నాలో ఆత్మవిశ్వాసం పెరిగినందువల్ల నా పనులు నేను చేసుకోవడానికి సులువైంది. నేనే నా తల్లిదండ్రులను ప్రోత్సహించి నా విషయమై వారికి కృతజ్ఞతలు తెలిపాను. స్థిరంగా ఉండడంలో శక్తిదాగి ఉంది. మా మొట్టమొదటి కృత్రిమ అవయవ ప్రయత్నంలో నిరాశ కలిగిన నా జీవితం ఉత్తమమైనదిగా చేయడానికి సిద్ధంగా ఉన్నదనే నమ్మికను కొనసాగించాను. నాలో ఉన్న ఆశావాదం మరియు ఆత్మస్థైర్యాన్ని బట్టి నేను ఉన్న ప్రాంతంలో ఉన్న లయన్స్ క్లబ్ వారు నా వైద్య పరిచర్య కొరకు మరియు క్రొత్త వీల్ చైర్ కొరకు 2 లక్షల డాలర్లపైనే ద్రవ్యాన్ని నా కొరకు సమకూర్చారు. అందులోని కొంత ద్రవ్యాన్ని కెనడాలో ఉన్న ఎలక్ట్రానిక్ చేతులను తయారు చేసే చిన్న పిల్లల ఆసుపత్రికి వెళ్ళటానికి ఉపయోగించాను. చివరికి ఏది ఏమైనా వైద్య నిపుణులు తేల్చినదేమంటే, కృత్రిమ అవయవములతో పనిచేసుకోవడం కన్నా అది లేకుండానే నా అంతట నేను ఉత్తమముగా పనిచేసుకోగలుగుతున్నానని ధృవీకరించారు.

ఎదో ఒక రోజు శాస్త్రవేత్తలు తన కొరకు మంచి అవయములను సిద్ధపరచి తెలియపరుస్తారని ఆశపడుతున్నాను. ఎవరో వచ్చి నా జీవితంలో మంచి కొరకు ఎదో చేస్తారని అనుకునే కన్నా నేనెంత చేయగలనో అది చేయడం మంచిదనిపిస్తుంది. నా ప్రశ్నకు నేనే జవాబును వెతుక్కోవాలి. ఈ రోజుకి కూడా నాకు సహాయం చేయడానికి ఆహ్వానిస్తాను. అది తలుపు తెరవడమైన లేక గ్లాసులో నీటిని త్రాగించడానికైన మన వ్యక్తిగత సంతోషానికి మరియు విజయానికి మనమే బాధ్యత వహించవలసి వస్తుంది.

నీ యొక్క అవసర సమయాలలో నీ స్నేహితులు, నీ కుటుంబ సభ్యులు, సహాయపడడానికి నీ యొద్దకు వస్తారు. దానికి నీవు కృతజ్ఞతలు వారికి చెల్లించాలి.

వారి ప్రయాసను కొనసాగిస్తుండగా వారితో నీవును కలిసి పని జరిగించాలి. నీవు ఎంత ఎక్కువ ప్రయాసపడతావో అన్ని ఎక్కువ అవకాశాలు నీకు లభిస్తాయి.

కొన్నిసార్లు నీ గమ్యము నీకళ్ళముందే పడిపోతున్నట్టు నీకు అనిపిస్తుంది దాని నుంచి తప్పించుకోవటానికి నీకు కారణం లేకపోవచ్చు. ఎవరైతే తిరిగి ప్రయత్నం చేయరో

వారికి అపజయం కలుగుతుంది. మామూలు మనిషిలాగే ఎదో ఒక రోజు మామూలుగా నడవ కలిగి పరికరాలను లేపి వడుపుగా పట్టుకోగల సామర్థ్యం నాకు లభిస్తుందని నమ్మకముంది. దేవుడు ఈ అద్భుతాన్ని ఆయనైన చేయగలడు లేదా ఆయన దూతల ద్వారానైన జరిగించగలడు. సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్ సహాయంతో ముస్ముందుకు దూసుకువెళ్తూ ఉంది. ఒకానొక రోజున ఈ కృత్రిమ అవయవములను ధరించుకొని పని నమ్మకంగా చేయగలనని ఆశపడుతున్నాను, ఇప్పుడైతే నేనేమైయున్నానో అందును బట్టి సంతోషించుచున్నాను.

తరచుగా ఎదురయే కొన్ని సవాళ్ళు మనలను వెనుకపట్టి లాగుతాయి కాని అవి మనలను శక్తివంతంగా మలచుతాయి. ఈ రోజు ఈ వైకల్యము రేపటి దినాన శక్తివంతంగా ఉండడానికి మలచబడే అవకాశముందని నమ్మాలి. నాకు అవయవములు లేకపోవడం అనేదే నాకున్న ఆ గొప్ప ఆధిక్యత. పురుషులు, స్త్రీలు పిల్లలు నా మాతృభాష మాట్లాడలేని వారికి నేను తెలియజేసేదేమిటంటే నేను అనేక సవాళ్ళను అధిగమించాను. నేను పొందిన అనుభవపాఠాలు సుళువుగా లభ్యమవ్వలేదు.

# అనుభవ జ్ఞానము

నేను వేదికపై ప్రసంగించేటటువంటి సమయాలలో అనుభవం ద్వారా ముందున్న మంచిదినముల కొరకు ఎదురుచూడమని ప్రస్తావిస్తాను. నేను కూడా ఆ అనుభవము గుండా వెళ్ళియున్నాను గనుక నీవు నేను చెప్పిన వాటి యందు నమ్మిక మరియు విశ్వాసముంచాలి. నా జీవితంలో ఒక సమయాన నిరీక్షణను కోల్పోయాను.

ఇలాంటి దిగజారిన పరిస్థితులు గడిపే బాల్యదినాలలో ఇంచుమించు 10 సంవత్సరాల వయసులో పూర్తిగా వ్యతిరేకమైన ఆలోచనలు నను చుట్టుముట్టేవి. ఎంత ఆశావాదముగా, ఉండడానికి ప్రయత్నం చేసిన కొన్ని పనులు నన్ను చేతకానివాడిని చేసేవి. అలాంటి పనులలో కొన్ని చాలా తేలికవైనవి, ప్రతి దినము చేసే అనుదిన చర్యలు అది నన్ను ఎంతో బాధకు గురిచేసేవి. ఉదా :- అందరు చిన్న పిల్లలలాగానే ఫ్రిజ్‌లలో నుంచి త్రాగడానికి డ్రింక్ సీసా తీయలేకపోయేవాడిని నాకు నేనుగా ఆహారము పుచ్చుకోలేకపోయేవాడిని నా కొరకు ఇతరులను ఆ పనిచేసి పెట్టమని అడగడానికి ఏ మాత్రము ఇష్టముండేది కాదు వారు భోజనము చేస్తుండగా మధ్యలో నేను అడ్డుకోవడంలా ఉండేది. ఈ వయస్సు నాకు ఇంకొక పెద్ద సమస్య నన్ను ఎదురయింది. నన్ను ప్రేమించే భార్యను కనుగొనగలనా మరియు పిల్లలను పోషించగలనా, వారికి ఆపద సంభవించినప్పుడు వారిని కాపాడగలనా ?

చాలా మందికి ఇలాంటి ఆలోచనలు వస్తాయి. ఒకానొక సమయం వచ్చేటప్పటికి ఇతరులతో ఉన్న సహవాసము కొనసాగించడం ఒక స్థిరమైన నివాసం కలిగియుండడం అనేది సాధ్యమేనా ? అని ఆశ్చర్యపడేవాడిని. ఇది ఈ విధమైన ఆరోగ్యవంతమైన ఆలోచనలు, ఆశలు కలిగియుండుట ద్వారా భవిష్యత్తు పట్ల ఓ మంచి దృశ్యాన్ని కలిగియుండడం సహజమే. చెడ్డ ఆలోచనలు భవిష్యత్తు స్వప్నాన్ని భగ్నం చేస్తాయి మరియు మనసంతటిని పాడు చేస్తాయి. అయితే నేను ప్రార్థించి దేవుని వాక్యములో నిలిచియుండడం ద్వారా, దేవుడు నాతో ఉన్నాడని, ఆయన సమస్తము ఎరిగి నాకు సహాయం చేస్తాడని విశ్వసించాను. ఆయన నన్ను ఎన్నడు విడనాడలేదు, ఆయన నన్ను మరచిపోలేదు. నా జీవితంలో మంచి కొరకు చెడ్డవాటిని కూడా అనుమతిస్తారు. బయట పరిస్థితులు ఎంత అననుకూలముగా ఉన్న నేను మాత్రము దేవుని వాగ్ధానాలను హత్తుకొనియుంటాను. దేవుడు మంచివాడని నాకు తెలుసు ఒక వేళ ఆయన చెడ్డవాటిని నా జీవితంలో అనుమతిస్తే నాకు అర్థం కాకపొవచ్చు. అయితే ఆయన మంచితనాన్ని మాత్రం హత్తుకొంటాను.

# తలంపులను గమనిస్తూ ఉండు

నా 11వ పుట్టినరోజు సమీపించేటప్పటికి నేను వింతైన యౌవనదశలోనికి ప్రవేశించాను. ఈ కాలంలో శరీరంలో వచ్చే మార్పులు, రసాయనికి చర్యల వలన మెదడు కలిగించే వివిధ రకాలైన కోరికలు ఆరంభమయ్యాయి. ఈ కాలంలోనే మానవాళికి జంటలుగా ఉండడం ఆరంభమౌతుంది. కాని ఈ వయస్సు నన్ను ఎవరికి చెందని పరాయివాన్ని చేసింది. ఏ అమ్మాయియైన తన చేతులు పట్టుకొని తనతో కలిసి నాట్యము చేయలేనివానిని స్నేహితునిగా కోరుకుంటుందా ?

నేను ఎదిగే కొద్ది చెడ్డ భావాలు మరియు వ్యతిరేక ఆలోచనలు నా ఆత్మను కృంగదీశాయి. తరచుగా నా మనస్సులో రాత్రంతా నిద్రలేకుండా ఆలోచనలు చుట్టుముట్టేవి. ప్రపంచంలోని భారమంతా తన భుజాలపై మోపబడినట్లు ఆ ఆలోచనలు ఎంతో భారముగా ఉండేవి మనకందరికి ఇలాంటి చీకటి సమయాలు, ముఖ్యంగా నిద్రలేమి, అనారోగ్యం, మరియు ఇతర సవాళ్ళు ఎంతో భయానకంగా ఉంటాయి.

నూటికి నూరుశాతం మంది ఇలాంటి సమయాలలో సంతోషంగా ఉండడం జరగదు. కలత చెందినట్లుగా ఉండే ఈ భావాలు ఈ వయస్సులో సాధ్యం ఇవి ఒక ఉద్దేశపూర్వకమైనవిగా ఉంటాయి. మానసిక తత్వ నిపుణుల పరిశీలన ప్రకారం ఇలాంటి వ్యాకులము చెంది నిన్ను నీ పనిపట్ల సునిశిత మరియు పరిశీలనాత్మక వ్యక్తిగా తీర్చిదిద్దబడడం జరుగుతుందని తేల్చి

చెప్పారు. ఈ విధమైన బాహ్య పరమైన ఆలోచన విధానం ముందు ముందు బాగా ఉపయోగపడుతుంది. డబ్బులు ఆదా చేయడం కుటుంబ వనరులు సమకూర్చుకోవడం లేక పుస్తకాలను పరిశీలించడం ముఖ్యమైన పనులలో కొన్ని ఎంత కాలమైతే నీ భావోద్రేకాల మీద నీకు అవగాహన మరియు పట్టు ఉంటుందో అంతకాలం నీలో కలిగే వ్యతిరేక ఆలోచనలకు తగ్గట్టుగా మంచి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. నీలో కలిగే భావోద్రేకాలు నీ ప్రతిచర్యను ఆధీనంలో నుంచుకొంటున్నట్లయితే నీవు మానసిక ఒత్తిడికి గురై నిన్ను నీవే పాడు చేసుకునే వాడుగా మారిపోతావు. ఇలాంటి ఒత్తిడికి గురిచేసే ఆలోచనలను లేక వ్యతిరేక భావాలను త్యజించడం ఒకటే దీని పరిష్కారానికి ఏకైక సూత్రం. అదృష్టం కొద్ది నీ దృక్పథానికి అనుగుణంగా మారగల శక్తి నీకున్నది. నీలో వస్తున్న వ్యతిరేక ఆలోచనలు నీవు కనుగొన్నట్లయితే, వెంటనే వాటిని అదుపులో ఉంచే ప్రయత్నం చేయి వెనువెంటనే వాటిని అర్థం చేసుకొని అవి ఎక్కడ నుండి వస్తున్నాయో వాటిని గుర్తించి సమస్యపైకన్న, పరిష్కారంపై నీ దృష్టిని నిలుపు.

నేను పాల్గొన బైబిల్ తరగతులలో నేర్చుకున్న పాఠం నాకు ఇప్పుడు గుర్తొస్తుంది. అదే " దేవుడిచ్చు సర్వాంగకవచము", ఇందులో నీతి అనే మైమరుపు, సత్యమనే దట్టి, విశ్వాసమనే డాలు, ఆత్మీయ ఖడ్గము మరియు రక్షణయనే శిరస్త్రాణం. ఇవన్నీ గొప్ప ఆయుధములుగా క్రైస్తవ బాలుడు కలిగియుండాలని నేను నేర్చుకొనియున్నాను. దేవుని వాక్యం ఖడ్గము వలె వచ్చే ప్రతి వ్యతిరేక ఆలోచనను అడ్డుకోగలదు. ఆ ఖడ్గమే దేవుని వాక్యము. నీవు కూడా విశ్వాసమనే డాలును ఉపయోగించి నిన్ను నీవు కాపాడుకోవచ్చు.

# నిరాశల వలయాలు

యౌవన దశలో అడుగుపెట్టే క్లిష్ట సమయాలలో ఆత్మ విశ్వాసము మరియు ఆత్మ గౌరవము చాలా ప్రాముఖ్యమైనవి, నేను గా బాధలను మరియు భయాలను నా జీవితంలో అనుమతించాను చెడ్డగా ఉన్న ప్రతీది నాకు మంచిగా ఉన్నట్లుగా తోచేది. మామూలు ఉద్యోగముతో నేను జీవితాన్ని కొనసాగించగలనా ? భార్య పిల్లలను నేను కలిగి ఉండే జీవితం నాకు లభించగలదా ? నేను ఇలాంటి ఆలోచనలతో నా చుట్టూ ఉండేవారికి భారంగా ఉంటున్నాను అని అనిపించేది.

నేను ఎప్పుడు కుంటివానిగా అనుకోలేదు, నాలో నిరీక్షణను కోల్పోయినప్పుడు తప్ప నన్ను నమ్మండి, అవయవములను కోల్పోవడము కంటే నిరీక్షణను కోల్పోవటమనేది బహుఘోరమైనది. నీవు ఒక వేళ బాధలకు మరియు ఒత్తిళ్ళకు గురిఅయినట్లయితే, నిరాశ

అనేది ఎంతచెడ్డదో నీకు అర్థమౌతుంది. అది నాలో ఉండే కోపము, గాయము మరియు అయోమయముకన్నా మరింత భయానకమైనది.

అందరికి ఇచ్చినట్టే నీవు నాకు ఎందుకివ్వలేదని దేవుని ప్రార్థించాను. నేనేమన్నా తప్పుచేశానా ? మరెందుకు చేతులు, కాళ్ళు లేని వానికి జవాబు చెప్పవు, మరెందుకు సహాయం చేయవు ? ఎందుకు నన్ను బాధపడేటట్లు చేస్తావు. దేవుడుగాని, డాక్టర్లుగాని నేనెందుకు ఇలా పుట్టానో చెప్పలేకపోయారు. వివరించలేకపోవడాన్ని బట్టి సాంకేతికంగా ఎందుకిలా జరిగిందో వివరణ లేకపోవడాన్ని బట్టి నేనింక సుడిగుండాల లోతులలోనికి జారిపోయినట్లు అనిపించింది. ఒకవేళ ఆత్మీయమైన కారణం లేక వైద్యపరమైన కారణం లేక మరి ఇతర కారణాలు ఉన్నట్లయితే పరిస్థితులను చక్కపరచవచ్చు అని ఆలోచిస్తుఉండే వాడిని ఈ పరిస్థితి మరింతగాయపరచింది.

చాలాసార్లు నేను స్కూల్‌కి వెళ్ళడానికి నిరాకరించేవాడిని. ఇంతకు ముందెప్పుడు నా మీద నాకు జాలి కలిగేది కాదు నేను నా వైకల్యాన్ని బట్టి పరిస్థితులను అధిగమించడానికి ఎల్లప్పుడు ప్రయాసపడేవాడిని, సహజంగా నా పనులన్ని చక్కపెట్టుకునేవాడిని, మిగతా పిల్లలు ఆడుకునేటట్లు ఆడుకునేవాడిని. ఎక్కువ సార్లు నా తల్లిదండ్రులను, నా ఉపాధ్యాయులను మరియు నా తోటి విద్యార్థులను పనిలో నేను చూపించే శ్రద్ధ మరియు సంతృప్తిలో ఆశ్చర్యచకితులను చేసేవాడను. కాని నా అంతరంగములో గాయం అలానే ఉంది.

నా తల్లిదండ్రులు నన్ను ఆత్మీయ బిడ్డగానే పెంచారు. నేనెల్లప్పుడు చర్చికి వెళ్లేవాడిని, ప్రార్థించేవాడిని. దేవునికి ప్రార్థించేవాడిని, దేవునికి స్వస్థపరచగలశక్తి ఉంది అని నమ్మేవాడిని. నేనెల్లప్పుడు భోజనం చేసే బల్ల దగ్గర ఆయన ఉన్నారని నమ్మేవాడిని, చిరునవ్వుతో ఆయన గురించి ఆలోచిస్తు ఉండేవాడిని అక్కడ ఉన్న ఖాళీ కూర్చిలో ఆయన కూర్చొన్నాడని గమనించేవాడిని. నాకు కాళ్ళు, చేతులిమ్మని ప్రార్థించేవాడిని కొన్నిసార్లు నేను ఊహించినట్లు ఉదయం లేచి నా చేతులు, కాళ్ళ కోసం చూసేవాడిని. కనీసం ఒక చెయి లేక ఒక కాలు సమకూర్చబడుతుందేమో అని కోరుకునేవాడిని. అలా జరగకపోయేటప్పటికి, నాలో దేవునిపై కోపము పెరిగిపోయింది.

నన్ను దేవుడు ఎందుకు సృష్టించాడో దాని వెనుక ఆయన ఉద్దేశమేమిటో మరియు ఆయన చేతిపనిని అద్భుతం చేత క్రమపరచగలడని అందరూ తెలుసుకునేటట్లు చేస్తాడని అనుకునేవాడిని. అలాంటప్పుడు ఇలా ప్రార్థిస్తాను “దేవా, ఒక వేళ నాకు చేతులు, కాళ్ళు ఇచ్చినట్లయితే ప్రపంచమంత తిరిగి అద్భుతమును గూర్చి తెలియపరుస్తాను. టి.వి.ల ద్వారా ప్రతి ఒక్కరికి నాకేమి జరిగిందో వివరిస్తాను తద్వారా ప్రపంచమంత దేవుని యొక్క అద్వితీయ

శక్తిని గూర్చి తెలుసుకుంటారు.” నా వైపు నుండి నేను, ఆయన చెప్పిన మాటను బట్టి పొందియున్నానని నమ్మి ఆయనను అనుసరించడానికి ఇష్టపడ్డాను. “ దేవా నన్ను ఈ విధంగా సృష్టించావు, నాకు కాళ్ళను, చేతులను ఇవ్వగలవు మరియు అద్భుతమును జరిగించడం ద్వారా నీ ప్రేమను మరియు అపారమైన శక్తిని ప్రజలకు తెలియపరుస్తావు” అని ప్రార్థించడం నాకు జ్ఞాపకముంది.

చిన్నప్లిలవానిగా దేవుడు అనేక విధములుగా మాట్లాడతాడని నేర్చుకున్నాను. నా హృదయంలో ఆయన జవాబిస్తాడనే భావాన్ని ఉంచాడని నమ్మాను. కానీ కేవలం మౌనం మాత్రమే. ఏ విధమైన భావాలు నాలో కలుగలేదు.

“దేవునికి మాత్రమే తెలుసు నీవు ఎందుకు జన్మించావో” అని నా తల్లిదండ్రులు నాతో చెప్పేవారు. వెంటనే నేను దేవుని అడిగేవాడిని కాని ఆయన నాకు చెప్పేవాడు కాదు. ఇంతకముందు కన్న దేవునితో సన్నిహితంగా ఉండబట్టి జవాబు దొరకని ప్రశ్నలు మరియు నేరవేర్చబడని కోరికలు నన్ను మరింత గాయపరిచేవి. మరిన్ని సవాళ్ళు నా ముందు ఉన్నాయి. ఆస్ట్రేలియాలోని పీన్స్‌లాండ్ నుండి 1500 కీ.మీ దూరానికి నేను వెళ్ళవలసివచ్చింది. నన్ను పట్టించుకునే మా ఆంటీలు మరియు అంకుల్స్ 26 మంది సోదరులను వదిలి మేము వెళ్ళబోతున్నాము. మేము వెళ్ళిపోతున్నామనే ఒత్తిడి మా తల్లిదండ్రుల ముఖము మీద ప్రస్ఫుటంగా కనిపించింది. వారందరి వలన దొరికే నిశ్చయత మరియు వారి ప్రేమ, వారి సహాయ సహకారాలు ఇవన్నిటిని ప్రక్కన పెడితే నేను వారికి ఎంతో భారమయ్యాననే భావం నన్ను కదల్చలేకపోయింది. నా జీవితంలో వెలుగును చూడకుండ నా కళ్ళకు గంతలు కట్టినట్లు అనిపించింది. నేనెవరికి ఉపయోగపడతానని నాకు అనిపించలేదు. నేను ఒక చిన్న పొరపాటు, ప్రకృతి యొక్క ఆటంకం, మరియు దేవుడు మరిచిపోయిన బిడ్డను నేను అని అనుకున్నాను. మా అమ్మ, నాన్న సాధ్యమైనంత వరకు నన్ను నిరుత్సాహపడకుండా చూసేవారు. వారు నన్ను తీసుకుని వెళ్ళేవారు. నా సండే స్కూల్ టీచర్స్ నా దేవుడు ఎంతో గొప్పవాడు ఆయన తన ప్రేమను అందరిపై చూపిస్తాడని బోధించేవారు. నేనైతే నా బాధను మరియు కోపాన్ని దిగమ్రింగుకునేవాడిని కాదు.

నా జీవితంలో కొన్ని మంచి సంఘటనలు కూడా ఉన్నాయి. సండే స్కూల్‌లో నా తోటి విద్యార్థులు “ యేసు చిన్న పిల్లలను ప్రేమిస్తాడు, ప్రపంచంలోని పిల్లలందరిని, ఎరుపు మరియు పసుపు, నలుపు మరియు తెలుపు, అందరు ఆయన దృష్టికి ప్రశస్తమైనవారు, యేసు చిన్న పిల్లలందరిని ప్రేమిస్తాడు” అని పాడుతున్నప్పుడల్లా నా హృదయం సంతోషంతో నిండేది. నా చుట్టూ అనేకమంది చుట్టుముట్టేవారు. వారు నన్ను పట్టించుకునే వాళ్ళు

మరియు నా పట్ల ప్రేమగా ఉండేవారు. నేను ఆ పాటను నా హృదయంలోకి తీసుకుని అనేక విధాలుగా ఆదరించబడ్డాను. నన్ను చాలా లోతుగా దేవుడు పట్టించుకుంటున్నాడని నమ్మికయుంచాలని అనుకునే వాడిని కాని నేను అలసిపోయినప్పుడు, బాగోలేనప్పుడు వెంటనే చెడ్డ తలంపులు నను చుట్టుముట్టి నా సంతోషాన్ని హరించి వేసేవి. నేను వీల్ చెయిర్‌లో కూర్చొని ఆటలు ఆడుకునే స్థలాన్ని చూసినప్పుడు ఆశ్చర్యపడేవాడిని, ఒక వేళ దేవుడు నన్ను నిజంగా ప్రేమిస్తే అందరిలాగా, నన్ను వేరుగా ఎందుకు పుట్టిస్తాడు ?

ఇలాంటి ఆలోచనలు రోజులో ఏదో సమయంలోను మరియు సంతోష సమయాలలో కూడా వచ్చేవి. నా జీవితం క్లిష్ట పరిస్థితుల గుండా వెళ్లిపోతున్నట్టు భావాలు నన్ను వెంటాడేవి. దేవుడు నా ప్రార్థనలకు జవాబు ఇచ్చేవాడు కాదు. ఒక రోజు వంటగదిలో కూర్చొని ఉ న్నాను నన్ను అమితంగా ప్రేమించే అమ్మ సాయంకాలపు భోజనం సిద్ధపరుస్తుంది. ఆమెను చూసినప్పుడల్లా నేను మనస్సుకు ప్రశాంతత పొందుతాను మరియు నిశ్చయత మరల లభిస్తుంది. వెనువెంటనే నాకు చెడ్డతలంపులు ఆక్రమించి అయ్యో నెనేందుకు అమ్మకు భారంగా ఉన్నాను అని అనిపించేది. వెంటనే నన్ను నేను క్రిందకు పడద్రోసుకోవాలని అనుకునేవాడిని ఏ విధంగా ఒక్కసారిగా నా మెడను విరగగొట్టుకొని చనిపోగలనని ఆలోచిస్తుండేవాడను. నేను వెంటనే నాలో నేను మాట్లాడుకునే వాడిని, ఒక వేళ ఒక్కసారిగా చనిపోకపోతే అలాంటి నిస్పృహలోనికి ఎందుకు వెళ్ళానో అందరికి జవాబు చెప్పాలి. వాస్తవానికి నన్ను నేను గాయపరచుకోవడం అనేది నన్ను భయపెట్టింది. ఈ విషయము, నా ఆలోచనలు అమ్మతో పంచుకోవాలనుకున్నాను, కాని అది కలవరానికి గురిచేస్తుంది. అమ్మ ఆ విధంగా భయపడడం నాకిష్టం లేదు. నేను యౌవనస్తుడుగా ఉన్నప్పుడు నన్ను ప్రేమించేవారు ఎల్లప్పుడు నా చుట్టూ ఉండేవారు. కానీ నేను మానసికంగా దగ్గర చేర్చుకొనేవాడిని కాదు మరియు నా భావాలను వారితో పంచుకునేవాడిని కాదు. నాకు వనరులు ఉన్న నేను వాటిని ఉపయోగించకపోవడాన్నిబట్టి అది యొక పొరబాటుగా మారింది. ఇలాంటి చీకటి భావాలను నీవు కలిగియున్నట్లయితే నీకు నీవుగా వాటిని ఎదుర్కొనలేవు. నీవు ప్రేమించే వారికి నీ పట్ల భారముండదు. వారికి నీకు సహాయపడాలనే అనిపిస్తుంది. నీవు వారిపట్ల నమ్మకం గనుక కోల్పోయినట్లయితే నీ పాఠశాలలో ఉన్న కౌన్సిలర్లనుగాని, పని చేసేచోటగాని, వేరే ఎక్కడైన కలవడానికి ప్రయత్నించు నీవు ఒంటరివాడవు కావు, నేను ఒంటరివాడను కాను నేను చేసినంత ఘోరమైన తప్పిదము నీవు చేయకూడదని నేను కొరుకుంటున్నాను.

నిరాశపథంలోనికి ఈడ్వబడిన సమయంలో నేను, నా నొప్పిని, బాధను నా జీవితాన్ని తుద ముట్టించడం ద్వారా ముగింపు పలకాలనుకున్నాను.

# ముగింపు పలికే పిలుపు

ఒక రోజు మధ్యాహ్నం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తరువాత బాత్‌టబ్‌లో కొంచెం సేపు సేదతీరతానని మా అమ్మను అడిగాను బయటకు వెళ్ళిపొయేటప్పుడు స్నానాల గది తలుపుమూయమని చెప్పాను. తరువాత నా చెవులను నీటిలోనికి ముంచాను ఈ మౌనంలో వెనువెంటనే భారభరితమైన ఆలోచనలు నా మనస్సులో నుండి పరుగులు పెట్టాయి. నేనేమి చేయాలనుకున్నానో దాని గురించి ముందుగానే ఆలోచించాను.

"ఒక వేళ దేవుడు నా బాధను తోలగించనట్లయితే, ఈ జీవితంలో ఉద్దేశమేది లేకపోయినట్లయితే నేనిక్కడ ఉండటమనేది ఇతరుల తృణీకారానికి, ఒంటరితనం అనుభవించడానికి మాత్రమే. నేను అందరికి భారంగా ఉన్నాను. నాకు భవిష్యత్తు లేదు... కేవలం నా జీవితమును ఇప్పుడు ముగిస్తాను"

నేను ఈతకొట్టడం నేర్చుకుంటునప్పుడు ఊపిరితిత్తులలో గాలిని నింపుకొని వీపు వెనుకభాగముతో నీటిమీద తేలియాడేవాడిని. ఇప్పుడు ఎంతగాలి పీలిస్తే మునిగిపోతామో లెక్కవేశాను. ఊపిరి ఆగిపొయేటంత వరకు ఊపిరిపీల్చకుండా ఆగగలనా ? పూర్తి గాలి ఇప్పుడు పీల్చినా లేక సగము వరకు పీల్చినా ? గాలి మొత్తము బయటకు వదిలివేసి మునిగిపోనా ?

చివరికి నా తలత్రిప్పి నీటిలో మునిగిపొయేటట్లు పెట్టాను ఊపిరి పీల్చడం ఆపివేశాను. నా ఊపిరితిత్తులు శక్తివంతనమైనవి కాబట్టి చాలా సేపు నీటి మీద తేలియాడాను. అలా బిగబట్టి ఉంచడం చేయలేక తలపైకి ఎత్తివేశాను.

# " నేను ఈ పని చేయలేను"

కానీ చీకటి ఆలోచనలు ముసురుకున్నాయి. ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోవాలి. నేను కనుమరుగైపోవాలి. ఊపిరిని బయటకు వదిలివేసి, మరల తలను నీటిలో ముంచివేశాను. నేను కనీసం 10 సెకన్లపాటు ఊపిరి బిగబట్టగలనని నాకు తెలుసు, లెక్కపెట్టడం

ప్రారంభించాను.  10....9....8....7.....6.....5........4.....3.....

లెక్కపెడుతున్నప్పుడు నా కళ్ళముందు ఒక దృశ్యం ఏర్పడింది. అమ్మ, నాన్న నా సమాధి దగ్గర నిలబడి ఏడుస్తున్నారు. నా ఏడు సంవత్సరాల సొదరుడు "ఆరోన్" కూడా ఏడుస్తున్నాడు. అది వారి తప్పిదమని, వారింకా నిక్ కొరకు ఏదైనా చేసి ఉంటే బాగుండేదని అంటూ అందరు ఏడుస్తున్నారు. వారి జీవితకాలమంత నా మరణం పట్ల అపరాధ భావముతో బాధ్యులుగా చేయడమనేది నేను తట్టుకోలేకపోయాను.

" నేను స్వార్థపరుడను"

వెంటనే నేను పైకి తేలి గట్టిగా గాలి పీల్చాను. నేను ఇది చేయలేను నా కుటుంం కోల్పోయిన భారముతోను, అపరాధభావముతోను వదిలి వెళ్ళలేను నా పరితాపము మాత్రము తట్టుకోలేకపోయాను. ఆ రోజు రాత్రి నా ప్రక్కన పడకపైనున్న తమ్ముడు " ఆరోన్"తో " నేను ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాను." అని చెప్పాను. హైస్కూల్ నుండి కాలేజికి వెళ్లేటంత వరకు అదే భావము నాలో ఉండిపోయింది. ఏ మాత్రము మార్పులేదు. నా ఆలోచనశైలి మారలేదు అవే ప్రశ్నలు అందరిలా ఉద్యోగము చేయలేనా ? అందరిలా నాకు వివాహమవుతుందా ఎలాంటి అమ్మాయి నన్ను వివాహం చేసుకోవడానికి ఇష్టపడుతుంది. ఈ 21 సంవత్సరాల వయస్సులో చాలా దూరం ప్రయాణం చేశాననిపించింది.

నీవు చెప్పిన విషయాన్ని నేను నాన్నతో చెప్తాను" నా చిన్న తమ్ముడు అన్నాడు. దయచేసి ఎవరితో చెప్పవద్దని నా కళ్లుమూసుకున్నాను. తరువాత నాకు తెలిసిన విషయమేమిటంటే నా తండ్రి నా ప్రక్కన కూర్చున్నట్లు నాకు అనిపించింది.

"ఏమిటి ఇది నిన్ను నీవు అంతం చేసుకోవాలనిపించిందా"? అని నాతో అన్నాడు బరువైన మరియు నిశ్చయత కలిగించే స్వరముతో నా కొరకు చాలా మంచి భవిష్యత్తు ఎదురుచూస్తుందని చెప్పాడు. అలా మాట్లాడుతూ తన చేతివ్రేళ్ళతో నా జుట్టును నిమిరాడు. ప్రేమతో నాన్న అలా చేయడం నాకెంతో ఇష్టం.

"మేము ఎల్లప్పుడు ఇక్కడ నీ కోసం ఉన్నాం" అంటూ నిశ్చయిత కలిగించాడు. సమస్తము చక్కబడతాయి. " మేము ఎల్లప్పుడు నీ కోసం కనిపెట్టుకుని ఇక్కడే ఉంటాము.కుమారుడా అన్నీ మంచిగా మారతాయి " ప్రేమించే హస్తాలు, మరియు శ్రద్ధ కనుపరచే మనస్సు కొన్నిసార్లు కలత చెందిన మనస్సును, అయోమయ పరిస్థితిని చక్కపరుస్తాయి. మా నాన్న ఆ నిశ్చయత కలుగ జేయడం వలన ఆ సమయానికి అది చాలు అనిపించింది. ఆదరించే స్వరముతో తాను తప్పని సరిగా మంచి మార్గాన్ని కనిపెడతానని నా కొరకు వాగ్ధానం చేసి ఒప్పించాడు. కుమారులందరు వాళ్ళ నాన్నపై నమ్మికయుంచాలని కోరుకుంటారు.

ఆ రోజు రాత్రి పట్టుకొనియుండేటట్లు నా హృదయానికి మా నాన్న ధైర్యాన్ని అందించాడు. మా నాన్న ఇలాంటి విషయాలలో ప్రేమను వ్యక్తం చేసేవానిగా, మమ్మును బలపరిచేవానిగా ఉండడం మాకు తెలుసు. నాకు ఇప్పటికి అర్థంకాని విషయమేమిటంటే నా పరిస్థితులు ఎలా చక్కబడతాయో అనే సందేహం, కాని మా నాన్న అది జరుగుతుందని చెప్పాడు కాబట్టి అది జరుగుతుందని నమ్ముతాను.

నాన్నతో మాట్లాడిన తరువాత చక్కగా నిద్రపోయాను. ఇప్పటికి అప్పుడప్పుడు చీకటి రాత్రులు నాకు ఎదురవుతూనే ఉన్నాయి. నా తల్లిదండ్రులపై నేను నమ్మికయుంచాను. మరియు నా జీవిత గమ్యం ఏర్పడేవరకు నిరీక్షణను పట్టుకొనియుండాలని నిర్ణయించుకున్నాను. అనుమానము మరియు భయము నా జీవితంలో ఎదురయినా, అదృష్టం కొద్ది అవి చాలా అల్పమైనవిగా తోచినవి.

ఈ రోజుకి కూడా అందరిలాగే వేదన భరితమైన, నిరాశలతో కూడిన సమయాలు ఎదురయినప్పటికి ఆత్మహత్య అనే ఆలోచనకు తావివ్వలేదు. నా జీవితంలో వెనుదిరిగి చూచినప్పుడు ఆయా సంఘటనలు నిరాశకు గురిచేసినా, అక్కడ దేవుని హస్తాన్ని ఇప్పుడు చూడగలుగుతున్నాను అందుకు దేవునికి కృతజ్ఞుడను.

# నిరీక్షణను హత్తుకొనియుండుట

24 దేశాలలో నేను వేదికపై మాట్లాడడానికి పిలువబడ్డాను. డివిడిల ద్వారా “యూ ట్యూబ్” ద్వారా కొన్ని లక్షల మంది నా కార్యక్రమాలను వీక్షించారు. నా సందేశాల ద్వారా నిరీక్షణను ఎలా కలిగియుండాలో తెలియజేయడం జరిగింది. నా 10 సంవత్సరాల వయస్సులో ఆత్మహత్య చేసుకున్నట్లయితే, ఇంతటి ఆనందాన్ని కోల్పోయేవాడినే గదా !. నేను తప్పని సరిగా అనన్య సామాన్యమైన అవకాశాలను కోల్పోయేవాడను, నా జీవిత గాధను ఇంత మందితో పంచుకునే అవకాశము నాకు దక్కేది కాదు. భారతదేశములో 1,20,000 మంది, కొలంబియాలో 18,000 మంది మరియు ఉక్రెయిన్ తుఫానులో చిక్కుకున్న 9,000 మంది అభాగ్యులతో నా నిరీక్షణ గాధను పంచుకునే అవకాశం దొరికేది కాదు.

ఒక సమయానికి నా జీవితాన్ని నేను తీసివేసుకొవడానికి ఆ చీకటి దినాన ప్రయత్నం చేసినా దేవుడు తీసుకోలేదని నాకు అర్థమయింది. ఇప్పుడు నా జీవితాన్ని దేవుడు తీసుకొని

దానికి అర్థాన్ని మరియు మంచి ఉద్దేశాన్ని, మరింత ఆనందాన్ని జతపర్చాడు. దీనిని 10సంవత్సరాల బాలుడు ఎన్నటికీ అర్థం చేసుకోలేడు.

## " నీవు కూడా ఇలాంటి పొరపాటునే చేశావా ?"

1993లో నా ముఖాన్ని 6 అంగుళాల లోతుకు నీటిలో ముంచివేసినప్పుడు నేను చనిపోయినట్లయితే, తాత్కాలికంగా నా హృదయవేదనను తప్పించుకొనేవాడిని, కాని దాని ఖరీదెంత ? నిరాశ చెందిన ఒక బిడ్డగా సంతోషముతో "హవాయి" తీరప్రాంతములో ఈత కొట్టడం "కాలిఫోర్నియా" తీర ప్రాంతములో, మరియు కొలంబియాలో "సర్ఫింగ్" మరియు "స్కూబా" చేయడాన్ని ఊహించుకోగలనా ?

ఈ సాహస కార్యములకన్నా ఎంతో ముఖ్యమైన అనేక మంది జీవితాలను నేను స్పృశించేవాడినా ? ఎంత మాత్రము కాదు. ఇందుకు నేను ఒక చిన్న ఉదాహరణను మాత్రమే. నిజ జీవిత హీరోలు, అది మదర్‌థెరిస్సా, మహాత్మా గాంధీ లేక మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్, లేదా ఇంకా ఎందరో కావచ్చు ఇలాంటి కష్టాలలో, జైలు గోడల మధ్య, హింసల మధ్య లేక మరణకరమైన అపాయాలగుండా వెళ్ళినవారు తమ స్వప్నాల నెరవేర్పుకై ఎంత ప్రయాసపడ్డారో.

వ్యతిరేక ఆలోచనలు లేక చీకటి భావాలు చుట్టుముట్టినప్పుడు, నీకొక అవకాశం ఉందని గుర్తించుకో, నీకు సహాయం కావలసి వచ్చినప్పుడు ఆ సహాయమును అందుకోవడానికి ప్రయాసపడు. నీవు ఒంటరివాడవు కావు. నీవు ఒక మంచి దృశ్యాన్ని ఊహించుకొని అది(అవి) రాబోయే దినాలలో జరుగుతాయని, అది వాస్తవ రూపం దాల్చుతుందని నమ్ము.

నేను బాలుడుగా ఉన్నప్పుడు మరియు ఇప్పుడు నా జీవితాన్ని ఈ రెండిటిని చూడటానికి ప్రయత్నం చేయి. గొప్ప దినములు మరియు అద్భుతమైన సాధించబోయే కార్యాలు నీ కోసం ఎదురుచూస్తున్నాయని ఎవరు చెప్పగలరు ? నీ జీవితం ఎంతో మందిని ప్రోత్సాహపరచబడటానికి మరియు అనుసరించడానికి కారణమవుతుందేమో ఎవరికి తెలుసు ? మరొక వ్యక్తి జీవితంలో అద్భుతం జరిగే విధంగా నీ జీవితం మాదిరినివ్వాలి.

## విభాగము - 2

# జోనీ ఎరిక్సన్

# స్వీయ గాధ

# జోనీ ఎరిక్సన్ జీవితం - పరిచయం

## 1. జోనీ ఎరిక్సన్ ఎవరనుకుంటున్నారు?

మనవలె తృళ్ళుచూ, కేరింతలు కొడుతూ వినోదాలతో ఆటపాటలతో, సరదాగా, ఆనందంగా గడపాలనుకునే ఓ అమ్మాయి. ఆమెకు ఈత కొట్టడమంటే భలే సరదా! అమెరికా అమ్మాయి. ఈత కోసం స్నేహితులతో సముద్ర ప్రాంతానికి వెళ్లింది. అలవాటు ప్రకారము కొంత ఎత్తు నుండి నీటిలో దూకింది. అంతే, ప్రమాదానికి గురియైంది. ఆమె జీవితం తారుమారైంది. అంగవైకల్యమేర్పడింది. మన ప్రభువు అద్భుతాలు చేసే దేవుడు గదా! అవిటితనంలో కూడ ఆమెనొక గొప్ప చిత్రకారిణిగా తీర్చిదిద్దాడు. ఆమె 1950వ సంవత్సరములో జన్మించింది.

## 2. కుటుంబము - బాల్య జీవితము

జోనీ ఎరిక్సన్ ఒక సాధారణ కుటుంబానికి చెందిన బాలిక. తండ్రి పేరు  ఎరెక్సన్ మంచి కళాకారుడు. సాంకేతిక పరిణామాలతో పరిచయ మున్నవాడు. ఓడలో నావికుడు. తన స్వంత ఫాంలో పశువులను పెంచేవాడు. గుర్రపుస్వారి, శిల్పకళ, బొమ్మలు గీయడం, ఇళ్ళు కట్టడం ఆయన హాబీలు. ఆయన చేతి పనులు అందంగా వాళ్ళ యింట్లో వ్రేలాడుతుండేవి. జోనీ అక్కలు లిండా, కేతి, జేలు. వారిది అనురాగ పూరితమైన కుటుంబము. వారి నాన్నగారు పలుచోట్లకు వారిని తీసికొని వెళ్లేవాడు. ఎడారులలో కొండలలో నడిచి వెళ్ళేటప్పుడు భూగోళ శాస్త్రాన్ని బోధించేవాడు. వివిధ రకాలైన జంతువులు నడిచిన అడుగు జాడలను, గుర్తించే విషయాలను వివరించే వాడు. పిల్లలకు చిన్ననాటి నుండే గుర్రపు స్వారిని అలవాటు చేశాడు.

## 3. జోనీ తల్లికి తండ్రివలె మంచి అభిరుచులున్నాయి

ఆట పాటలంటే యిష్టం. పిల్లలకు టెన్నిస్ ఆట నేర్పింది. అందరూ కలిసి ఈతకు వెళ్లేవారు. దేవుని యందలి భయభక్తులతో పెంచారు. "యంగ్‌లైఫ్ రిట్రీట్"లో పాల్గొనేవారు. ఆ రిట్రీట్‌లో జోనీ 15 సం॥ వయస్సున్నప్పుడు యేసు పాపుల కొరకు మరణించాడని తనను రక్షించటానికి, ఈ లోకానికి వచ్చాడని తెలుసుకొన్నది. యోహాను 10:10 యేసు మనకు సమృద్ధి జీవితాన్నివ్వడానికి వచ్చాడని తెలిసుకుంది. కొంతమంది యవ్వనస్థులు ఆ రిట్రీట్‌లో పరిచయమయ్యారు. కాలేజీలో సీటు వచ్చిన సమయంలో ఆమెకీ ప్రమాదము సంభవించింది.

## 4. ప్రమాదము – హాస్పిటల్ జీవితము

1967వ సంవత్సరములో ఎండవేళ జోనీ ఈతకోసం నీళ్లలోకి దూకగానే తల నీటి అడుగు భాగముననున్న నేలకు బలంగా కొట్టుకుంది. శరీరం అదుపు తప్పింది. కాళ్ళు, చేతులు కదలుట లేదు. లేవడానికి ప్రయత్నిస్తుంది. భుజముల క్రింద నుండి శరీరం యొక్క క్రింది భాగాలను కదల్చ లేకపోతున్నది. హాస్పిటల్లో చేర్చారు. డాక్టర్లు ఆమె వెన్నెముకలలో నాలుగైదు వెన్ను పూసలు విరిగాయని తెలిపారు. అందువలన ఆమె జీవితకాలమంతా నడువలేదని డాక్టర్లు చెప్పారు. ఆపరేషన్ చేసినా ప్రయోజనము లేకపోయింది. ఆహారము నోటిగుండా కాకుండ, నరాల ద్వారా ఎక్కిస్తున్నారు. చాల బలహీనురాలై పచ్చటి పలుచటి తోలు కప్పిన అస్థి పంజరమువలె ఉన్నది. ఆమెను స్ట్రెక్చర్ ఫ్రేములో ఉంచారు. డిక్ అను స్నేహితుడు "అంతా మనమేలు కొరకే సమకూడి జరుగుతాయనే" బైబిలు వాక్యముతో ఓదార్చాడు. దేవుని వాగ్దానాన్ని కీర్తన 23 గుర్తు తెచ్చుకోమంటాడు. ఆ విధంగా ఆమె డిక్ సహాయంతో దేవుని వాక్యముతో, ప్రార్థనతోను ప్రోత్సహించబడుతుంది. "నా యాక్సిడెంట్ నా విశ్వాసానికి పరీక్ష, నన్ను బాగు చేయడం నీకు నిజంగా ఇష్టమనుకుంటాను, కృతజ్ఞతలు" అని జోనీ ప్రభువును ప్రార్థించింది.

## 5. రిహబిలిటేషన్‌కు తరలింపు

అవయవాలను తిరిగి అదుపులోనికి తీసికొని వచ్చే ఫిజియోథెరపీ చేయిస్తున్నారు. అక్కడి నుండి ఆమెను "గ్రీన్ ఓక్స్ రిహబిలిటేషన్ సెంటర్"కు తరలించారు. అక్కడున్న వారంతా, చక్రాల బండిమీదనో, స్ట్రెక్చర్ ఫ్రేమ్‌లోనో, లేక మంచము మీదనో జీవం లేనట్టు పడియున్నారు. ఎంతో ఆశ, నిరీక్షణతో వచ్చినామె వారిని చూడగానే నిరుత్సాహపడి పోయింది. జోసఫ్ అనే ఫిజియోథెరపిస్టు మిక్కిలి ఓపికతో ఆమె కాళ్లను. చేతులను త్రిప్పుతూ వ్యాయామం చేయించేవాడు. ఉదయ, మధ్యాహ్నము లందు టీవీ ప్రోగ్రామ్సు – ఆటల పోటీలు, నాటకాలు, చూస్తూ కాలం గడిపేది.

## 6. స్నేహితులు – దైవవాక్యముతో ప్రోత్సాహము

చర్చిలో అందరూ జోనీ కొరకు ప్రార్థిస్తున్నారు. వచ్చిన స్నేహితులతో దేవుడు నన్ను తప్పక స్వస్థపరుస్తాడని ధైర్యంగా నమ్మకంగా చెప్పేది. ఫిజయోథెరపిలో చేసిన వ్యాయామం వల్ల కూర్చోవడం అలవాటైంది. డయానా అను స్నేహితురాలు దేవుని గ్రంథములో నుండి దైవజనుల శ్రమలను (యిర్మీయా, యోబు) గూర్చి చదివి వినిపించేది. స్వతహాగా పనులు చేసికోవడం నేర్పే వైద్యాన్ని, థెరపీలో పాల్గొని సహకరించాలని వారామెకు

తెలిపారు. నోట్లో పెన్సిల్ పెట్టుకొని రాయడం నేర్చుకోమన్నారు. నీ పట్ల దేవుని ఉద్దేశ్యం, పారమార్థం, నీలోని తలాంతుల ప్రయోజనం, అవిటి జీవితానికి కూడ అర్థం ఉంటుందని డయానా ప్రోత్సహించింది.

**7. జోనీ – బొమ్మలు వేయుట**

జోనీ డయానా మాటలను మొదట తిరస్కరించినా నోటితో పనులు చేయడానికి ఒప్పుకుంది. పెన్సిలును నోట్లో పెట్టుకొని, పళ్ల మధ్య బిగించి పట్టుకొని వ్రాయడం కష్టమే. మొదట్లో గీతలు గీయడం, సున్నాలు చుట్టడం నేర్చుకుంది. క్రమంగా అక్షరాలు వ్రాయడం నేర్చుకుంది. క్రిస్‌బ్రోన్ జోనీలోని కళను వెలికి తీయడానికి ప్రయత్నించాడు. ఆమె చిన్నతనములో గీసిన బొమ్మలను చూపాడు. సృజనాత్మకత నీలో ఉంది. పింగాణీ బిళ్లలపై అందమైన రంగులు వేయించి మంచి ప్రజెంటేషన్ వస్తువులను తయారు చేయించాడు. తన స్నేహితులకు బంధువులకు జోనీ క్రిస్మస్ బహుమానాలు తయారు చేసి ఇచ్చింది.

విహార యాత్రకు వెళ్లక ముందు వాళ్ల నాన్నగారు, జోనీకి బొమ్మలను గీయడం నేర్పారు. అది గుర్తు తెచ్చుకొని క్రిస్ తెచ్చిన మట్టిముద్ద మీద గీతలు గీసి బొమ్మను తయారు చేసింది. అది "గుర్రం మీద కూర్చున్న వేటగాడి బొమ్మ" క్రిస్ దానిని చూచి, ఆమెలోని అద్భుతమైన నిపుణతను మెచ్చుకున్నాడు. ఆ విధంగా చిత్రకళను మెరుగు పరచుకుంటూ గీసిన బొమ్మల మీద "పి.టి.యల్" (Praise the Lord) అని సంతకం చేయసాగింది. ఆమె స్వరూపంలో కూడ జే, డయానాల శ్రద్ధ వలన మార్పు వచ్చింది. జుట్టు దువ్వి, మంచి బట్టలు తొడిగి, అందంగా కళ కళ లాడేలా చేసారు.

**8. ఆధ్యాత్మిక జీవితం**

స్టీవ్ఎస్టేన్ అనే యవ్వనస్థుడు దేవుని వాక్యములోని ఆధ్యాత్మిక విషయాలను, క్రీస్తుపై విశ్వాసం, జీవితంలో ప్రభువు యిచ్చే శక్తిని గూర్చి ఆమెకు వివరించాడు. యంగ్ లైఫ్ – సంస్థ చేయు పనులకు సహజంగా నమ్మకం కుదిరేలా, బైబిలు స్టడీ ప్రారంభించాడు. (1) దేవుని మహోత్త్వం (2) క్రీస్తు దైవత్వం (3) పాపం (4) పశ్చాత్తాపం (5) రక్షణ – ఈ బైబిలు స్టడీలోని అంశాలు. మన యెడల దేవుని దృష్టి, ఆలోచనలు, మన ఆలోచనలకు భిన్నంగా ఉంటాయని, అవి ఉన్నతమైనవని, బైబిలులోని వాక్యాలతో ఋజువులు చూపాడు.

1) హెబ్రీ 12:1 జీవితాన్ని ఓర్పుతో సహించాలనే హెచ్చరిక

2) 1 కొరింధి 5:15 మన శరీరాలు, మన ఆత్మలకు తాత్కాలిక నివాస స్థానాలు.

3) ఫిలప్పీ 1:29 – ప్రభువు కోసం శ్రమలననుభవించడానికి కొందరినే పిలుస్తారని
4) 1 పేతురు 4:12-13 – క్రీస్తు మహిమ – బాధలలో పాలివారైనట్లు ఆనందించుటం.

5) రెండవ రాకడను గూర్చిన విషయాలు వారి చర్చ్యలోని భాగాలు. కొలస్సీ 3వ అధ్యాయం పైనున్న వాటి మీద మనస్సు లగ్నం చేయండి. జోనీ బైబిలు వాక్యాలను ధ్యానిస్తూ కంఠస్థం చేసేది. స్టీవ్ ప్రోత్సాహంతో జోనీ తన సాక్ష్యాన్ని చర్చిలోని యువజనుల మధ్య పంచుకుంది. స్టీవ్ ప్రోత్సాహముతో "గోథార్డ్ సెమినార్"కు డయానా, జేలతో ఫిలదెల్ఫియా వెళ్లింది.

2 సం॥ల తరువాత చక్రాల కుర్చీపై తిరుగుతూనే "Mary Land University" లో కాలేజ్ చదువుకై చేరింది. జీ, డయానా ఆమెతో వెళ్లి నోట్సు రాసి పెట్టేవారు. జోనీ – "పబ్లిక్ స్పీకింగ్, ఓరల్ ఇంటర్ ప్రెటెషన్. వాయిస్ డిక్షన్" అనే సబ్జక్టులు చదివింది.

జోనీకి సంగీతంలో అభిరుచి ఉంది. తన స్నేహితులతో పాటలు పాడే బృందంలో చేరింది; స్టీవ్ ఆమెకు ఆధ్యాత్మిక మార్గదర్శి. ఆత్మీయంగా బలపరుస్తూ, శ్రమలను స్నేహితులుగా భావించి ఆహ్వానించాలని (యాకోబు) ప్రతి విషయంలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించండి – నీ కృప నాకు చాలును – అను పౌలు మాటలను గుర్తుకు తెచ్చి ప్రభువు ప్రేమను జ్ఞప్తికి తెచ్చేవాడు.

**9. చిత్రకళ ప్రదర్శనము**

చిత్రకళలో జోనీ అనుభవం కనపడసాగింది. తను గీసిన బొమ్మలు కళలోను, నిపుణతలోను మిగతావాళ్ళు గీసిన బొమ్మలతో పోటి పడాలని ఆశించింది. ఆ విధంగానే ఆమె బొమ్మల్ని ఒక ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించినపుడు గర్వపడింది. "మిల్లర్" తండ్రికి పరిచయమైన వ్యక్తి – బాల్టిమోర్ నగరంలో చిన్న రెస్టారెంటులో జోనీ బొమ్మలను ప్రదర్శించడానికి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

'జోనీ ఎరెక్సిన్ డే' అనే పెద్ద బానర్‌తో ఏర్పాటు చేయబడింది. అంతే టెలివిజన్ వాళ్ళు, పత్రికా విలేఖరులు చుట్టు ముట్టి, చిత్రకళ, బొమ్మలను గూర్చిన ప్రశ్నలడుగసాగారు. యేసుతో తనకున్న సంబంధం, దేవుని శక్తి మానవుని ఎలా మార్చుతుందో దేవుడు తన బ్రతుకులో చేసిన కార్యాలను, యంగ్‌లైఫ్ కాంప్‌లో నేర్చుకున్న సువార్తను వినిపించింది.

మిల్లర్ గారు ఏర్పాటు చేసిన యీ ఎగ్జిబిషన్ వల్ల ఆమె జీవనోపాదికి నాంది పలికింది. సాయంత్రానికల్లా డ్రాయింగ్‌లన్నీ అమ్ముడైనాయి. వేయి డాలర్ల వరకు డబ్బు

సమకూరింది. పి.టి.యల్. అని ఎందుకు సంతకము చేస్తారని వారడిగిన ప్రశ్నకు (Praise the Lord) అని దేవుడు మనల్ని ప్రేమిస్తున్నాడు. ఆయన ప్రేమించే వారికి అన్ని మేళ్ళే జరుగుతాయని ఆనందంగా చెప్పింది. ఈ విధంగా జోనీకి స్త్రీల సమాజాల్లోను స్కూళ్ళలోను చర్చి గ్రూపుల్లో డ్రాయింగ్స్ ప్రదర్శించడమే కాక, వారితో తన సాక్షాన్ని పంచుకొనే అవకాశం కలిగింది.

టెలివిజన్, రేడియోలలో ప్రోగ్రాము లెక్కువైనాయి. గ్రీటింగ్ కార్డులు తయారుచేసి అమ్మేది. కొందరి స్నేహితులతో లోగోస్ బుక్‌స్టోరును ప్రారంభించారు. జోనీ డ్రాయింగ్స్ అమ్మడానికిది కేంద్రంగా ఉపయోగపడింది. క్రీస్తు నందలి విశ్వాసము, దేవుని శక్తిని తెలుపుచూ, తన సాక్ష్యాన్ని క్లుప్తంగా వ్రాసి పత్రికలు ప్రింటు చేసి ఎగ్జిబిషన్‌కు వచ్చే వారికి పంచింది.

న్యూయార్క్ టెలివిజన్ వారు ఒక ప్రోగ్రామునకు జోనీని ఆహ్వానించారు. ఆమె తన జీవిత కథను వినిపించి, డ్రాయింగ్స్ చూపాలని కోరారు. లక్షల మంది ఆ టి.వి. ప్రోగ్రాము ద్వారా ఆమె ఇంటర్‌వ్యూను, ఆమెరికా దేశమంతా ఒకే సమయంలో విన్నారు. దేవుడు ఆమె సేవాపరిధిని సాక్షమిచ్చే అవకాశాన్ని విశాల పరచారు. అమెరికాలోని అనేక నగరాలనుండి కూడా ఆమెకు ఆహ్వానాలు వచ్చాయి.

దేవుడు ప్రతి వారిని ప్రేమిస్తాడు. ఆయనకు ఏ భేదమును లేదు. అవిటితనము ఒక కారణము కాదు. అందరిలో ఉన్న తలాంతులను వెలికి తీసి, ఆయన మహిమార్థము వాడుకునేలా చేస్తాడు. శ్రమల్లో సంతోషించడం పౌలుకి ఎలా సాధ్యమయ్యేదో, జోనీకి అవిటితనమువలన వచ్చిన వత్తుడులు, కష్టాలు, బాధలు క్రీస్తుకు మహిమ ఘనత స్తుతి కలుగడానికే దారి తీసాయి. ఆమె యేసు ప్రభువును నమ్మింది. కాబట్టి, ఆ ప్రభువు తన మహిమ రాజ్యములో కిరీటం ధరింపజేసి, మంచి బహుమానాలను అనుగ్రహిస్తాడు. దేవునిపై ఆధారపడిన వారిని ఆయన ఎన్నడును విడువడు ఎడబాయడు. దేవుడు మనలను ఆశీర్వదించి దీవించును గాక.

## జోని తన స్వీయగాధలో వ్రాసిన ముందుమాట

నా జీవితం ఒక్క క్షణం అనగా ఒక్క సెకనులో తారుమారైంది. నా సుదీర్ఘ 17 సంవత్సరాల యుక్త వయస్సునాటికి 1 గంటకు 60 సెకన్లు ఒక రోజుకు 1440 సెకన్లు 17 సంవత్సరాలకు 90,00,000 90 లక్షల సెకన్ల కాలంలో ఒక్క క్షణం నా జీవితంలో కాలము  నిలిచిపోయింది.

నేడు 44 సంవత్సరాల్లో ఎన్ని మిలియన్ల సెకన్లు బ్రతికానంటే అది దేవుని కృప. ఆ క్షణంలో నా ప్రమాదాన్ని ఎదుర్కొని నా శరీరము మెడ నుండి క్రింది భాగము అచంచలమైన క్షణం నా స్పర్శ, నా కదలికలు, నా తలంపులు, నాభావాలు అన్నీ ఒక సారి గుంపుగా నిలిచాయి. ఆ క్షణాన్ని ఎలా వర్ణించగలను? ఎక్కడ ఆరంభించి ఎట్లు ముగించగలను?

నేను పదేపదే గుర్తుంచుకోగల ఆ క్షణాలు వివరాలుగా కొన్ని డజన్ల సెకన్లు మాత్రమే. నా జీవితం పూర్తిగా తారుమారైంది. అది శాశ్వతమైన నిర్ణయము. అది 1967వ సంవత్సరము జూలై 30. అది వేసవికాలము ఆ రోజు నుండి నేను నేర్చుకున్న జీవిత సత్యాలెన్నో గణనీయమైనవి.

(Oscar) ఆస్కారు గారు ఏమన్నారంటే యీ ప్రపంచంలో రెండే రెండు విషాదాలున్నాయి. ఒకటేమనగా మనము కోరుకున్నది మనకు లభించదు. మరొకటి కోరుకున్నది లభించుట. అదే రీతిగా రెండు రకాల సంతోషాలున్నాయి. ఒకటే మనగా దేవుడు మన ప్రార్థన లన్నిటికీ జవాబులిచ్చుట మరొకటి మన ప్రార్థనలకు జవాబు పొందక పోవుట – నా నమ్మకమేమనగా నా కోరికలు ఏమున్న(Countless) లెక్కించలేని నా అవసరాలన్నీ దేవునికి తెలుసును అనే భావం పూర్తిగా అర్థం చేసికున్నాను. మనము పూర్తిగా ఆధారపడగల్గిన గొప్ప దేవుడు. మనలను పరిస్థితులన్నీ ఎన్ని క్లిష్టమైన అనుభవాల గుండా నడిపించిననూ దేవుడే మన గైడ్, కాపరి, సంరక్షకుడు. సరిగ్గా నా ప్రమాదం తర్వాత 9 సంవత్సరాల తర్వాత నేను వ్రాస్తున్న ముందు మాట జోనీ 1976.

నేను యిష్టపడిన దైవ వాక్య భాగము పౌలు అనుభవాలే

2కొరింథి 4 : 8–10,15,16

## అధ్యాయము - 1

నేను మధ్యతరగతి కుటుంబంలో జన్మించాను. ఆనందంగా కేరింతలు కొట్టే వయస్సులో ఒక వేసవివేళ ఈతకై నా సోదరితో బీచ్‌కి వెళ్ళాను. అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు నా తల రాయికి గట్టిగా తగిలింది. నా శరీరము కూడా గాయమైంది. నా శరీరము నా స్వాధీనంలో లేదని అర్థమైంది. ఒక ఎలక్ట్రిక్ తీగను తాకిన అనుభవము వలె కంపనాల తాకిడి ద్వారా ఆ క్షణం నొప్పి తెలియలేదు. నేలలో యిసుక తాగిన అనుభూతి. ఒక్కసారిగా నేనెక్కడున్నాను? ఎందుకీ స్థానం చేరాను? నా చేతులు నా గుండెలపై ఉంచానెందుకు? అయ్యో అని కేక వేసాను.

యింతలో నీటి ఒత్తిడి ద్వారా నేను కాస్త పైకి తేలాను. నా కంటి ముందు ఒకింత వెలుగు కన్పించింది. కాస్త గాబరా తగ్గింది. నేను చేపల వాని వలలో చిక్కుకున్నానా? అని భావించాను. నా కాళ్ళనెవరో కట్టేసిన భావం కల్గింది. మరొక అల నన్ను తాకింది. బాధతో దీనంగా అరిచాను. ఏం జరిగింది? కలలాగ ఉంది నేను మునిగి వున్నాను. ఎవరైనా నన్ను చూడగలరా? నేను అపస్మారక స్థితిలో లేను. సజీవంగా ఉన్నాను. నేను మరణిస్తున్నానా? అని ఆలోచించే సమయంలో ఒక్కసారిగా నా పేరు ఎలుగెత్తి పిలిచినట్లు విన్నాను. జోనీ, జోనీ. ప్రభూ, నన్ను బ్రతికించు అని దీనంగా ప్రార్థించాను. జోనీ, నీవు క్షేమంగా ఉన్నావా? నా సోదరి కాథీ పిలుపు గుర్తించి వెంటనే “నేను” యిరుక్కుపోయాను



రక్షించు అని జవాబిచ్చాను. పెద్ద అల నన్ను పైకి తెచ్చింది. అది దేవుని అద్భుత కృపయే. నా ఒంటినిండా సముద్రంలో గుల్లలు నా భుజముపై నిలిస్తే "జోనీ, నీవు గుల్లలకై వెదుకు చున్నావా? అని కాథీ అడిగింది. నేను యిరుక్కుపోయి లేవలేని స్థితిలో నున్నాను. నన్ను పట్టుకొని లేపు అని గట్టిగా అరిచాను. చీకటిగా ఉంది, ఊపిరి అందేలా లేదు. మెల్లగా నాభుజాన్ని అందుకున్న కాథీ నన్ను లేపే ప్రయత్నంలో ఉంది.

"ఓ దేవా, నన్ను మరణించనీయకు" దీనంగా ప్రార్థించాను. నాకు మూర్ఛ వచ్చినట్లు నీర్సంగా ఉండగా ఒక్కసారిగా నీటి పైకి వచ్చేసాను. ప్రకృతి ఎంత అద్భుతమైనది. ఒక్కసారిగా ఆక్సిజన్ అందింది, ఊపిరి పీల్చుకున్నాను. ఒక్కసారిగా గట్టిగా "ఓ ప్రభువా నీకు వందనాలు, వందనాలు" నా చేయి కదలిక లేక గుండెపై నిలిచే ఉంది. నా చేతులు కట్టేసినట్లున్నాయి. నా యిష్టతతో నేను చేతుల్ని కదిలించలేక పోతున్నాను. కేథీ కంగారు పడింది. దగ్గరున్న ఈతగాడ్ని పిలిచింది. అతి కష్టంతో నన్ను ఈడ్చుకొని ఒడ్డు చేర్చారు. నా చేతులు అచేతనంగా ఉన్నాయి. అంతలో సమీపంలో జనాలు గుంపుగా చేరారు. ఆత్రంగా జనమంతా పోగయ్యారు. నా ముఖంలో ముఖం పెట్టి చూస్తున్నారు. వారి గుసగుసలు, ఆశ్చర్యంగా వింతగా చూసే చూపులు నాకు చాల బాధ యిబ్బంది కల్గించాయి. గాబరాగా ఉంది. వెంటనే అంబులెన్స్ తెప్పించారు. అందరూ కాస్త కదలి స్థలమియ్యండి అంటూ కేథీ వేసిన కేకలకు అంతా వెనుదిరిగారు. కేథీ బాయ్ ఫ్రండ్ (Butch) బుచ్ సహాయంతో నన్ను అంబులెన్సుకి తరలించారు. ఎపుడూ నవ్వే అతను చాల బాధగా చూచాడు. త్వరలో వారంతా నాలో కదలిక లేని స్థితిని గ్రహించ గల్గారు. నాకయితే డాక్టర్లు నన్ను పరీక్షించాక నా కాళ్ళతో నేను నడిచి యిల్లు చేరగలనని చాల ఆశపడ్డాను.

వ్యానులో వెళ్ళే సమయంలో మెల్లగా 23వ దావీదు కీర్తనలో నేర్చుకున్న నేను చాల యిష్టపడే మాటలన్నీ వల్లించాను. యెహోవా నా కాపరి, గాడాంధకారపు లోయలో సంచరించినను ఏ అపాయానికి భయపడను. ఎమర్జెన్సీ ద్వారము ద్వారా వెహికల్‌కి దారి ఇవ్వడం. చూచాను. ఆస్పత్రిలో నా కళ్ళ ముందు బల్లపై కత్తులు, ట్రేలు, దూది, గాజ్ యివన్నీ వున్నాయి. అదొక వింతైన వాసన అనుభవంలోకి వచ్చింది. నేను చాల అసహాయంగా ఉన్నాను. చాల జబ్బుగా ఉన్నానా? చాల భయంగా ఉన్నాను. "దయ చేసి నాకు ఏమి సంభవించిందో చెప్పగలరా?" అని ప్రాధేయపడ్డాను. ఎంత కాలము నేనిక్కడ ఉండాలి? యిదే నాలోపల ఆవేదన. నర్స్ మాట్లాడ వద్దని హెచ్చరిస్తూ నీ పేరేమి? అని అడిగింది. జోనీ ఎరిక్సన్ అన్నాను. ఏవో యితర ప్రశ్నలన్నీ వినిపించగా నా సోదరి కేథీని అడగండి అన్నాను. నేను క్రొత్త స్విమింగ్ సూట్ వేసికున్నాను. తీసివేయాలని ప్రయత్నిస్తే నాకు కుదరలేదు నిర్ధాక్షణ్యంగా అది కత్తిరించగా బాధపడ్డాను. నాకీ పరిస్థితి చాలా

ప్రమాదకరంగా వుందని గ్రహించాను కన్నీళ్ళు ఆగలేదు. కేథీ అమ్మ నాన్నకు, నా బోయ్ ఫ్రెండ్ డిక్‌కు చెప్పడానికి వెళ్ళిందా? ఒక డాక్టరు వచ్చి పరిచయం చేసికున్నారు. పేరు డాక్టర్ షెరిల్ (Sherrill)

జోనీ, నీకేమి జరిగిందో వివరంగా కనుక్కోవలసి వుంది."నేనెపుడు యింటికి వెళ్ళగలను? ఒక పిన్నుతో కాళ్ళను పాదాలను గుచ్చి, నొప్పి వుందా అని అడిగాడు. ఆ తర్వాతే నా చేతిపై గుండెపై పిన్నులతో ప్రయోగాలు చేసాడు. నాకేమీ చలనం కన్పించలేదు. ఏ నొప్పి తెలియలేదు. వెంటనే డాక్టరు ఏదేదో వ్రాసేస్తూ కన్పించారు. అంతే స్టాఫ్ ఏదో మాట్లాడేసారు చివరకు (Fracture dislocation) విరుగుట ద్వారా అవయవాలు స్థానభ్రంశమైనవన్నారు . వెంటనే ఎక్స్‌రేలు తీసారు. నా తల వెంట్రుకలను డాక్టరు తాకుట వలన నాకు బాధ కల్గింది. అరిచి వద్దన్నాను నా తల కత్తిరించి బోడి చేయదలిచారని గ్రహించాక చాల దుఃఖం కల్గింది. నా తలలో ఏదో దూర్చిన భావం కల్గింది నాకు మత్తు వచ్చేసింది.

నేను లేవలేకపోతే ఎలా? నేను నా తల్లి దండ్రులను తోబుట్టువులు, స్నేహితులను తిరిగి చూడగలనా? యిదే ఆలోచన కల్గింది. మెల్లగా చీకటి ఆవరించింది శబ్దాలన్నీ సద్దుమణిగాయి. నా శరీరంపై బట్టలు లేవనియు నా శరీరము పక్షవాతంతో బాధ పడుతున్నదని నాకు గ్రహింపు లేదు గానీ ప్రశాంతంగా ఉంది మెల్లగా పరిసరాలన్నీ గమనించాను. నా పుర్రెలో పిన్నులు పెట్టారని గ్రహించాను.

కలలు, భావాలు, జ్ఞాపకాలు నా తలలో మెదిలాయి. తర్వాత ది కాన్వాస్ ఫ్రేములో నన్నుంచారు. నా తలకు కాస్త సందు ఉంచారు. కాస్త భాగము చూడగలను నా కాళ్ళు బూట్లతో చూచాను. నర్స్, "నీవు (ICU) ఎమర్జెన్సీలో ఉన్నావు నిద్రపో జోనీ" అంది.

నన్ను అమర్చిన పరికరాన్ని (Stryker Frame) స్ట్రయికర్ ఫ్రేమ్ అంటారు. యిద్దరు నర్సులు నన్ను వెన్నంటి వంతులు వారీ గమనించేవారు. నేను చూడగల్గింది నేల, పై సీలింగు మాత్రమే. మా తల్లి దండ్రులకు నన్ను చూచే అనుమతి వుంది. నాకీ ఆస్పత్రిలో గడిపేకాలం ఒక్కొక్కగంట ఒక్కొక్క రోజుగా మారింది. నా పడక ప్రక్కనున్న బెడ్ నుండి మెల్లగా ఏడుస్తూ బాధతో అరుస్తున్న వ్యక్తిని చూచాను. ఏం జరిగిందని నర్సును పశ్నించగా అతను భార్యను చంపి అతను ఆత్మహత్య చేసి కోదలచినపుడు మరణం రానందున గాయాలతో చేతికి సంకెళ్ళతో పండుకొని వున్నాడు. మరొక ప్రక్కనున్న జూడీ నా వయస్సులో ఉంది. కారు ప్రమాదంలో గాయపడి కోమా చేరింది. మరొక ప్రక్క టామ్ ఉన్నాడు. అతని మెడ కారు ప్రమాదంలో విరిగి మంచానికి పరిమితమయ్యాడు. కనీసం ఊపిరి పీల్చుకోని

స్థితిలో అతనికి పరికరాల ద్వారా కృత్రిమ పద్ధతుల్లో సహకరిస్తున్నారు. టామ్, నేను నర్సుల ద్వారా చీటీలలో సందేశాలు పంపించుకొనేవారం. .ఇద్దరము మెడ విరిగిన రోగులమే. ఒక రోజు టామ్ ఫోటో చూడాలనిపించి అడిగాను. నర్సు సహాయపడలేనంది. అదేరోజు ప్రమాదము వల్ల ఊపిరి ఆగి టామ్ మరణించాడు. చాల గట్టిగా అరిచి బాధతో మూల్గాను. అతని మరణవార్త భరించరానిదైంది. రాత్రివేళ నిద్రరాలేదు. నాకు ఊపిరి కొరకు మిషన్ అవసరత టామ్ వలె లేదు. "మరేదైనా ప్రమాదం నాకు వస్తుందా!" మరొక రోజు మరొక వ్యక్తి నా వలె ఫ్రేమ్‌లో అమర్చబడిన స్థితి చూచాను. ఒక్క రోజులో అతనికి ఊపిరి అందక మరణించాడు. నా కన్నీరు ధారాపాతమైంది. వెచ్చని కన్నీరుతో పాటు నిరాశ, భయం నాలో ఆవరించాయి. ఎమర్జన్సీ వార్డులో మరణాలెక్కువని తెలిసికున్నాను. చివరికి నా మెడ విరిగిపోయిందని నా శరీరము మెడ నుండి క్రిందికి ఏ మాత్రం చలనం లేని స్థితిలో చచ్చు పడిపోయిందని మెల్లగా అర్థమవుతుంది. నేను అందరిలానే చనిపోలేనా అన్న భయం ఆవరించింది. నన్ను సంరక్షించే డాక్టర్లు అతి ప్రేమతో ఆప్యాయముగ నన్ను చూడడం ప్రభుని దయ.

## అధ్యాయము - 2

రోజులు భారంగా గడుస్తున్నాయి. నాకు చెక్క ఫ్రేములో జీవితం చాల దుర్భరంగా ఉంది. ఆరోగ్యం మెరుగు పడలేదు క్షీణించనూలేదు. అదే స్థితిలోనే రోజులు గడిపేస్తున్నాను. మా కుటుంబాల్లో ఇట్టి ప్రమాదాలు ఎవరికీ సంభవించలేదు. ఎంతో ప్రేమ గల స్వకీయుల మధ్య స్నేహితుల మధ్య ఆహ్లాదంగా గడిపే యవ్వనంలో ఉన్నాను. 1900 సంవత్సరంలో జన్మించిన మా తాత (Johnny) జానీ ఎరిక్సన్ పేరు నాకు పెట్టారు. ఆయనకు బొగ్గుల వ్యాపారముండేది. చాల మంచి చిత్రకళాకారుడట. అతని బాల్యంలో గుఱ్ఱాల పెంపకంలో ఆనందపడేవారు. మానాన్న చాల జీవితానుభవాలు కలవాడు. అతని మంచి విలువైన మాటలు, ఉత్తమ వ్యక్తిత్వము, ఆహ్లాదకరంగా గడిపే మంచి నడవడిక, ఆత్మీయత ఆధ్యాత్మిక కల్గినవాడై అతని గొప్ప ఆశయాలన్నీ బిడ్డలకందించారు. అవే నాలో నిలిచాయి. సమర్ధవంతంగా తమ ఆశయాలను బిడ్డల కందించే తండ్రి నిజముగా విజేతగా నిలుస్తారు.

మా నాన్నకు గుఱ్ఱాల పెంపకము శిల్పకళ, చిత్ర కళ చేతి పనులంటే ఎంతో యిష్టము. మా నాన్న ఒక నావికుడుగా ఉండేవారు. మా నాన్నను ఒకసారి అడిగాను. "నాన్నా, మీరీ పనులన్నీ చేయాలంటే సమయము ఎలా ఉంటుంది?"

జోనీ డియర్, ఎవరైనా నిరాశలో ఉంటే ఏపనీ చేయలేరు. అందరూ సానుభూతి కోరుతూ సాకులు చెప్తూ బద్ధకంగా గడిపేస్తారు. నాచేతులతో పని చేయగలను. అందరూ

పడవేసే మట్టితో శిల్పాలు చేయగలను. ఒలింపిక్స్‌లో ఆడుట నాకిష్టం అన్నారు. ఆయన కుస్తీ పోటీలో చాంపియన్ అయ్యారు. చర్చి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. పిల్లలను క్యాంపులకు తీసికెళ్ళేవారు. ఎంతో ఉత్సాహంగా శక్తి వంతంగా పనులు చేస్తూ ఎందరో మన్ననలు పొందేవారు. మా నాన్న తన సమర్థతతో, ప్రేమలో మేమెలా జీవించాలో చాలా విషయాల్లో తర్ఫీదు నిచ్చారు. నన్ను ఆస్పత్రిలో దర్శించేవారు ఆశావాదం పెంపొందించారు. మెరిసే కళ్ళతో ప్రేమతో ఆయన చేసే హెచ్చరికలన్నీ నాకు నిరీక్షణతో ఆశావాదంతో జీవించే స్ఫూర్తి నిచ్చాయి. కొన్ని సార్లు చాల ఒంటరిగా బాధలో "ప్రభూ, నాకే



యీ బాధనిచ్చా వెందుకు? అని దుఃఖంతో ప్రార్థించేదాన్ని. మా అమ్మనాన్న తోబుట్టువులతో ప్రేమ బంధం బలీయమైంది. మా అమ్మ కూడా నాన్న ఆటలు చూడడానికి బయట ప్రపంచాన్ని చూడాలని యిష్టపడేది అమ్మ ప్రోత్సాహంతో టెన్నిస్ నేర్చుకున్నాను. స్మిమింగ్ నాకు ప్రాణం. స్విమ్మింగ్ హైకింగ్ యింట్లో వారి వల్ల నేర్చుకోగల్గాను. అమ్మ తన సృజనాత్మక శక్తి వల్ల, బలీయమైన ఉత్తమ వ్యక్తిత్వముల్లో మమ్ములను ఉత్తమ ఆదర్శాలలో నేర్పరులుగా తీర్చిదిద్దింది. మా కుటుంబీకులో విభిన్న అభిప్రాయాలుండేవి కావు. నా ప్రమాద సమయములో మా రెండవ అక్క జే, (Jay) వయస్సు 23 సంవత్సరాలు చాల మౌనంగా అందంగా ఉంటుంది. చక్కని పొడుగైన జుట్టుతో సొగసులు విరజిమ్మేది. చిన్నక్క కేథీ, వయస్సు 20 సంవత్సరాలు చక్కని కళ్ళు సిగ్గుతో ఉండేది. నా ప్రమాద సమయంలో కాపాడింది ఆమెనే. పెద్దక్క పెండ్లయింది పాప పేరు (Kay) కే. అమ్మ అక్క లిద్దరూ వారు సమయం పంచుకొంటూ సర్వ సమయాల్లో నాకు సకల పరిచర్యలు చేసేవారు.

పెద్దక్క నన్ను చూడడానికి క్రిందికి వంగి చెక్కఫ్రేములో నున్న నాకు పుస్తకాలు మ్యాగజేన్లు తెరచి చదివే అవకాశమిచ్చేది. నన్ను ఎల్లవేళలా సంతోషంగా ఉండేలా చూచేది. పూలు, మొక్కలు తెచ్చి ఆనందపర్చేది. అందరికంటె పెద్దక్క లిండాకు ముగ్గురు పిల్లలు. లిండక్క నాకన్నా 10 సంవత్సరాలు పెద్ద గనుక చిన్నక్కలతో నున్న పరిచయం కన్నా తక్కువ. మా స్వకీయుల ప్రేమ వల్ల నా బాధలు మౌనంగా సహించగల్గాను. హైస్కూలు రోజుల్లో స్నేహితుల జ్ఞాపకాలెంతో ఆనందాన్నిచ్చేవి. Wood Lawn Senior High School

ఉడ్ లాన్ సీనియర్ హైస్కూలు నాకిష్టమైన ప్రాంతం. అందమైన చెట్లతో నున్న ప్రకృతి సౌందర్యం నన్ను ఉత్తేజపర్చేది. నాకళల మీద ఆసక్తి వల్ల నేను ఆ దృశ్యం చిత్రించేసాను.

అది బాల్టిమోర్ అమెరికా ప్రాంతం హైస్కూల్ చదివే రోజుల్లో గతంలో కార్ల్ నెల్సన్ (Car Nelson) యవ్వనస్తుల మీటింగులో మంచి స్పీకరు. ఆయన మాటల్లో దేవుని మహిమ ఆయన నీతి గూర్చి వివరించారు. నీతికి నిలయమైన పది ఆజ్ఞలు ద్వారా సందేశం సఫలమైంది. ఆయన సందేశం నా హృదయాన్ని తాకింది. నేను పాపినని నీతికి దూరమయ్యానని గుర్తించాను. ఒక చెట్టును ఆనుకొని స్వయంగా దేవుని గూర్చి పాప క్షమ, రక్షణ, క్రీస్తు త్యాగం గూర్చి ఆలోచించసాగాను. "ప్రభూ నేను పాపిని నా పాపం గ్రహించాను. నీ దయ క్షమ నాకు కావాలి. క్రీస్తును నాకై ఈ లోకానికి పంపినందుకై వందనాలు. నేను నా జీవితాన్ని నేనే స్వంతంగా గడిపాను. నేడు నా హృదయ సింహాసనములో నీవే వుండాలి నాకు నిత్య జీవము అనే అర్థాల నిచ్చినందుకై వందనాలు. ఎంతైనా ఆనందం శాంతి నాలో నిలిచింది. నేను రక్షణ పొంది స్థిరత్వం కల్గి నా స్నేహితుడు జాకీతో చెప్పాలనుకున్నాను. నేను పెరిగే కొలదీ క్రీస్తు ప్రేమను మరింత స్పష్టంగా తెలిసికోగల్గాను.

గతంలో నేను వెళ్ళిన చర్చిలో రక్షణకై నేను సమయం వెచ్చించలేదు. నా అన్వేషణ ఫలించి క్రీస్తు నా రక్షకుడయ్యారు. నేను సంపూర్ణ వ్యక్తిగా భావించాను. చెప్పన శక్యమైన పరమానందం నాలో నిలిచింది. ఈ క్రొత్త అనుభవంలో క్రీస్తు నాకు ఓర్పు ప్రేమ క్షమ పొరపాట్లు గ్రహించు సమర్థత ప్రభువిచ్చారు.

యెహోవా 10:10

**క్రీస్తు సమృద్ధ జీవమును అందించారు.**

ఆ రోజుల్లో జేసన్ (Jason) అనే అందమైన వ్యక్తితో నేను పరిచయం పెంచుకున్నాను. స్కూలులో సాంఘిక కార్యక్రమాల్లో తరుచుగా కలిసుకున్నాము. మా నాన్నకు కూడా జేసన్ (Jason) అంటే యిష్టం. కుస్తీ పోటీలు అంటే జేసన్ యిష్టపడే వాడు. మేమిద్దరము కలిసి కాలేజీలో చేరాలని కలలు కనేవారం. ఏదో ఒక రోజు పెండ్లి చేసి కోవాలని కోరుకున్నాము. ఆత్మీయత ఆధ్యాత్మిక యిష్టపడే వ్యక్తి జేసన్‌తో పార్కులో తిరిగేవారం. కలిసి దేవుని విషయాలు సంప్రదించే వారం. ప్రార్థన చేసి కొనే వారం. మేమిద్దరము గుర్రం స్వారీకి వెళ్ళేవారం. ప్రకృతి సౌందర్యం ఆస్వాదించేవారం. చాల అన్యోన్యంగా స్నేహం చేసాము మా స్నేహం ప్రేమగా మారి అవధులు దాటి పాపం చేస్తామని యిద్దరం ఏకాంతంలో శోధన ఎదుర్కొన లేని బలహీనత స్పష్టంగా తెలిసికొని దేవుని రక్షణలో నున్నందున శోధన జయించాలని యిద్దరం నిర్ణయించు కున్నాము. జేసన్ మరొక స్నేహితుడైన

డిక్ Dick ను పరిచయం చేసాడు. డిక్ చాల మంచి విశ్వాసి. మంచి పరిపక్వత గల



క్రైస్తవుడు. ఎత్తుగా అందంగా నున్న డిక్ మెల్లని స్వరం నన్ను ప్రశాంతతో నింపేది. డిక్ నన్ను తరుచుగా కలిసేవాడు అతని సాహచర్యం నా కంగారు తగ్గించి తెలియని బలమైన దుర్గంగా ఆశ్రయం దొరికిన అనుభూతిలో ఆహ్లాదించేదాన్ని. నా సమయం నా స్నేహితులిద్దరితో గడిపి ఆనందించేదాన్ని మెల్లగా యిద్దరిలో ప్రేమ వ్యవహారాన్నీ కట్టి పెట్టి యిద్దరిని మంచి స్నేహితులుగా చూడసాగాను. అందంగా గిటార్ వాయించే దాన్ని. రక్షణ పొందుటకు సహకరించిన (Young life Bible Study) యవ్వనస్తుల క్రైస్తవ బైబిలు స్టడీ సహవాసంలో దివ్యంగా కొనసాగాను. నా ప్రార్థనా జీవితము సరియైన గురికల్గి గణనీయమైన ఆధ్యాత్మికతను పొందగల్గాను. కుటుంబ సభ్యులలో గుర్రం స్వారీ వివిధ రకాల స్పోర్ట్సు ఆడుతూ ఎంతో ఆనందించేవారం – ప్రకృతి పట్ల ఆందరికీ ఎంతో ప్రశంస ఉండేది. ఎంతో అందమైన వేసవి కాలంలో ఆకాశం ప్రశాంతంగా కన్పించిన వేళల్లో ప్రభువా నేను చేస్తున్నదేమి? తృప్తిగా ఎందుకు లేను? నీవు యిచ్చిన అనుభవాలకై కృతజ్ఞత లేదేమి? ఏదో ఒక మూల నా హృదయాన్ని నీ దృక్పథంలో సరిచేసికోవాలని ఆశ తపన ఉంది ప్రభూ అని ప్రార్థించు కున్నాను. నేను లోతైన భక్తిలో దిగే సరికి జేసన్ నాతో ప్రేమ వ్యవహారం పూర్తిగా విరమించేసాడు. రెండవ స్నేహితుడు డిక్ మిగిలాడు. శారీరకమైన పాపం చేయకపోయినా ఆవేశపూరిత పాపపు తలంపులు నాలో చెలరేగేవి. కోపము, అసూయ, స్వార్థము యితరులను ద్వేషించే స్వభావం నాలో వున్నట్లు గుర్తించాను. చదువులో వెనుకబడ్డాను. మార్కులు సరిగ్గా రాలేదు. నా తల్లి దండ్రులతో గొడవ పెట్టు కోసాగాను. నాది గమ్యం, గురిలేని జీవితంగా కొనసాగింది. దీనితో పాటు ఆత్మీయంగా దిగజారిపోయా. ఈ రీతిగా 2 సంవత్సరాలు కొనసాగింది. శరీరముతో నున్న విశ్వాసినే గనుక శోధనలు తప్పవని సరిపెట్టుకొనేదాన్ని, “ప్రభూ, నేను జేసన్ ఆలోచనల్తో కాస్త బలహీనురాలినయ్యాను. డిక్ దూరమగుననే భయముంది. వేషధారి జీవితం నాకొద్దు విసిగిపోయాను. ఏదో రీతిగా ప్రభువా, నీవు నాలో మార్పునిచ్చి శాంతి నివ్వండి. నన్ను మార్చండి. “యీ రీతిగా ప్రార్థించాను. సరిగ్గా యీ ప్రార్థన చేసిన కొద్ది సమయంలోనే యీ ప్రమాదము సంభవించింది. 1967వ సంవత్సరం నా గతిని మతిని మార్చేసింది. నేను దీన ప్రార్థన ద్వారా నా జీవితాన్ని మార్చమని అడిగితే పూర్తిగా రిక్తురాల్ని చేసేశాడు యిదేనా దేవుని జవాబు!

## అధ్యాయము - 3

నేను ఆస్పత్రిలో చెక్క ఫ్రేములో బందీగా నా జీవితాన్ని కొనసాగిస్తున్న రోజుల్లో నా స్నేహితుడు డిక్ ఎన్నో ఆదరణ వాక్యాలు చెప్పేవాడు రోమా 8:28 "చూడు జోనీ, దేవుని చిత్తంలో ఆయన కిష్టమైన వారి పట్ల సమస్తము సమ కూడి జరుగుతుందని పౌలు చెప్పారు కదా!" డిక్ మాట లేమీ పట్టించుకోలేదు. ఈ స్టుపిడ్ ఆస్పత్రిలో నెల రోజులుగా పడివున్నాను కదా! ఏ మంచీ నాకు సంభవించలేదని సణిగాను. నేను మందుల ప్రభావంతో పిచ్చి కలలు, భయంకర భావాలు ఊహలతో పిచ్చెక్కి పోయేదాన్ని. ఏమాత్రం కదలలేని స్థితి. దేవుడు ఏమి మంచి చూపించారు? "నాకేమీ అర్థం కాదు, దేవుని వాగ్దానాలు నమ్ముకోవాలి కేవలము షరతులు లేని ప్రేమతో ప్రేమించే దేవుని పూర్తిగా నమ్ముకుంటే ఆయనే నీకు సహాయం చేస్తారనిపిస్తుంది" డిక్ మాటలు ఊరట నిచ్చాయి.

"జోనీ నీ కొరకేదైనా చదివి పెట్టనా? "నాకిప్పుడేమీ మూడ్ లేదు అన్నాను" నా ఫ్రేము క్రింద నిలచి నాకళ్ళల్లోకి సూటిగా చూస్తూ కంటి నిండా నీళ్ళు పెట్టుకొని వెళ్తాను పనుందని వెళ్ళిపోయాడు. నా స్నేహితులు స్వకీయులు గంటకు 5 నిమిషాలు నన్ను చూడాలంటే నా ఫ్రేము అడుగున చేరాలి వారి శ్రమను చూస్తూ, నాలో బాధను దిగ మ్రింగుకొని ఆనందంగా పలుకరించేదాన్ని నేను సంతోషంగా కన్పించక పోతే వారు తరుచుగా నా దగ్గరకు రారని నా భయం. నన్ను అనిత అనే నర్స్ చాల ఆప్యాయంగా కనిపెట్టి చూచేది. నాకిష్టమైన పద్యాలు చదివి విన్పించేది. (Robert Frost's Poetry) ఒక సారి జేసన్ నా స్నేహితుడు నన్ను దర్శించాడు.



"అయ్యో చాల దీనస్థితిలో ఉన్నావు. బయటికి ఎపుడు వస్తావు" అన్నాడు. నేనీ స్థితిలో చాల నేర్చుకోగల్గుచున్నాను. డిక్ నాకు ఎంతో ఆదరణ మాటలు చెప్తూ దేవుడే తన చిత్తాన్ని నెరవేర్చగలడని ధైర్యం చెప్పాడు" అని జవాబిచ్చాను. "జోనీ, దేవుని చిత్తం వదిలిపెట్టు, నీవు పట్టుదలగా యీ పరిస్థితిలో పోరాడాలి" అతని కళ్ళలో నా స్థితిని బట్టి చాల దుః ఖం సానుభూతి కన్పించింది. ఆ తర్వాత డాక్టరు హారీస్ Harris కన్పించి Lassie లెస్సీ అని పిలిచాడు. నేను ఆస్పత్రి చేరినప్పటి నుండి నన్ను క్రొత్త పేరుతో పిలుస్తూ చాల ప్రేమగా చూస్తారు.

డాక్టరు దేరీగార్ని నిలదీసి అడిగాను దయచేసి నిజం చెప్పండి అసలు

నాకేమయింది? ఎంత కాలముండాలి? "అమ్మా పెద్ద డాక్టరు గార్కి తెలుసు చాల విషయాలు ఇంగ్లీషులో వ్రాసారు నేను ఆయనను అడిగి నీకు చెప్పగలను" ప్రియమైన బిడ్డా ధైర్యంగా ఉండి ఓర్చుకో తల్లీ అని ఓదార్చారు. నా స్నేహితుడు డిక్ రొప్పుతూ నా ముందు నిలిచాడు. డిక్ కోటు చాటున చిన్న కుక్క పిల్ల పప్పీని తెచ్చాడు. ఆస్పత్రిలో కుక్కలు తేరాదని 12 అంతస్తులు నడిచి వచ్చి జోనీ ముఖానికి దగ్గరగా ఉంచగా, ఎంతో ముద్దుగా జోనీ ముఖాన్ని నాలుకను నాకుట కారంభించింది. "అబ్బ, డిక్, ఎంత మంచి పని చేసావు నాకు చాల ముద్దు వస్తుంది. దీనిని తాకుట వల్ల ఎంతో ఆహ్లాదంగా ఉంది" అన్నాను. నర్స్ వచ్చి చిరాకుపడగా డిక్ కోటు జేబులో దానిని దాచి వెంటనె వెళ్ళిపోయాడు. ఆ తర్వాత రోజు బోన్ స్కాన్ (bone scan) ఎముకల ఎక్స్‌రే తీశారు. నా వెన్నును కూడా స్కాన్ చేసారు. రెండు పెద్ద సూదులు వాడారు. నా వెన్నుముక నుండి ద్రవాన్ని తీసారు. ఎన్నో క్రొత్త పరీక్షలు చేసారు. నా పరీక్షల ద్వారా లోపల ద్రవాలన్నీ ఎండి పోయాయి. దీనికి మందు లేదు. నా నిద్రకై మందులిచ్చారు. నా ప్రమాదం జరిగిన రోజు నుండి పరీక్షించే పెద్ద డాక్టరు గారు (Dr.Sherrill) డాక్టరు షెరిల్ గారు వచ్చారు. "నాకేమయిందండి? నీ ప్రమాదంలో నేను వ్రాసిన పదమేమనగా ఎముకలు విరిగాయి గాడి తప్పాయి. నీ వెన్నెముకలో 4వ 5వ పూసలో లోపము జరిగింది. అవి పూర్తిగా చితికిపోయాయి. నాకు మెడ విరిగిందన్నారు కదా! నేను ఇక మరణించుట తప్పదా? అని అడిగాను. "అమ్మా జోనీ నీకు జరిగినది చాల గొప్ప ప్రమాదము. ఒక నెల పాటు బ్రతికే వున్నావు గనుక నీవు మరణం తప్పించుకున్నావు. నీ వలె బ్రతికినవారు అరుదు. నిజమే నా ముందే టామ్ మరొక యిద్దరు చనిపోవుట స్వయంగా చూచాను. జోనీ నీకు చాల స్థైర్యం "Will Power" ఉంది. మరింత మెరుగ్గా ఉండాలని కోరుకో అంతే అన్నారు. నా వెన్నెముకలో పూసలు సరిచేసే ఆపరేషన్ చేస్తానన్నారు. డిక్ చెప్పినట్లు దేవుని చిత్తం నా పట్ల జరుగుతుందని నా కాళ్ళు చేతులు పనిచేస్తాయని ఎందుకో చాల నమ్మాను. ఏదో రీతిగా త్వరగా ఆపరేషన్ పూర్తి కావాలని నేను మామూలు మనిషిని కావాలని ఆశించాను చివరకు ఆపరేషన్ పూర్తయింది. డాక్టరు ఆపరేషన్ బాగా జరిగిందని అందరితో చెప్పి, చాటుగా అమ్మ నాన్నతో "జోనీ ఆపరేషన్ పూర్తయినా తను జీవితంలో నడిచే యోగ్యత లేదు చేతులు బాగయి పనులు చేసికోగలదని నిరీక్షిద్దాము అని చెప్పినది అందరిని దుఃఖపరచింది. తను కాలేజీకి వెళ్ళలేదు. తరవాత సెమెస్టరుకు డబ్బు కట్టాలనే మీ ఆలోచన మానుకోవాలి. ఆమె ఎన్నటికీ కాళ్ళను కదపలేదు. అమ్మనాన్న నా పరిస్థితి డాక్టరు గారి ద్వారా తెలిసికొనగా అమ్మ చాల రోదించగా డాక్టరు ఆమె భుజముపై చేతి నుంచి ఆదరించారు. వారు ప్రక్కగా నుండగా నేను కంటి నీరు పెట్టుకొని ఏడ్చుట చూచిన నర్స్ ఆలీస్ నా కళ్ళు టిష్యుతో తుడిచి ముక్కులో తడిని కూడా తుడిచి ధైర్యం చెప్పి ఆదరించింది. ఆమె ఉనికి ఆమె ప్రేమ

నాకు ఎంతో ధైర్యాన్నిచ్చింది. "ఆలీస్ నేనీ స్థలం నుండి వెళ్ళి పోవాలని ఉంది" అన్నాను. మౌనంగా ప్రార్థించాను ప్రభువు సహాయపడ్తాడనే ధైర్యం తెచ్చుకున్నాను.

నాకెందుకో ఆహారం తీసికోవాలనే ఆశలేక బరువు కోల్పోయాను అంతలో ఒక అపరిచిత డాక్టరు నన్ను చేరారు. పరిచయం చేసికున్నారు. "జోనీ, నేనీ ఆస్పత్రికి అధికారిని నా పేరు విల్లీ (Wellie) నేను అందించే ఆహారం నీకెందుకిష్టం లేదు? నీవు ప్రమాదం ముందు రోజుల్లో యిష్టపడే ఆహారమేమిటి?" అని డాక్టరు ప్రశ్నించగా, నాకిష్టమైన పదార్థాలన్నీ చెప్పాను. ఒక ట్రేలో వాటిని పంపగా నాకు వాంతి వచ్చినట్లై. ఆ ట్రే తిరిగి పంపంగా చాల విచారపడ్డారు.

నా స్నేహితులు నన్ను దర్శించడానికి వచ్చి ఏవో ప్రశ్నలు వేసేవారు. జోనీ నీకు బాధగా ఉందా? నీవు కాల కృత్యాలు ఎలా తీర్చుకో గలవు? నాకయితే చాల చిరాకు కల్గేది. క్రొత్తగా నన్ను చూచిన కొందరు స్నేహితులు ఫ్రేములో నన్ను చూచి అయ్యో అని అరిచారు. ఓ దేవా అన్నారు. విచిత్రమైన మౌనం కల్గింది. ఒకామె నన్ను చూచి భయపడి వాంతి చేసికోగా మరొక స్నేహితురాలు అవధులు లేని దుఃఖంతో ఏడ్చేసింది. వారు నా నుండి దాదాపు పరుగెత్తి వెనక్కు వెళ్ళిపోయారు నాకేమీ బాధ గాలేదు. ఒక సారి అద్దం చూపండని మా అక్క నడిగాను తర్వాత చూడవచ్చులె మరలా వచ్చేటపుడు తెస్తానంది. వెంటనే ప్రక్కనున్న నర్సును అడిగాను. ఒక నర్స్ భయంగా తెచ్చి పెట్టింది. ఒక్క సారిగా ఎలుగెత్తి పిచ్చికేకలు వేయగా అక్క, నర్స్ భయపడ్డారు.

"ఓ దేవా, నాకెందుకింత అన్యాయం చేసావు. కన్నీరు అవిరామంగా కారసాగింది. నా ఆకారం నాకే వింతగా తోచింది. మామూలు మనిషి పోలిక లేమాత్రం లేవు. నా కళ్ళు చుట్టూ నల్లని వలయా లేర్పడ్డాయి. నా బరువు 125 నుండి 80 పౌన్లు వున్నది. అస్థి పంజరానికి పసుపు కామెర్ల వస్త్రము కప్పినట్లు ఆకారముంది నా తల గుండుగా చేసారు.



నా పండ్లు నల్లగా మారాయి. అది మందుల ప్రభావమే. నా ఆకారం నాకే వాంతి వచ్చిన అనుభవం కల్గింది. వెంటనే అద్దం తీసివేసి మా అక్క ఏడ్వసాగింది. "నన్ను క్షమించు జోనీ, నీవు అద్దం చూచి బాధ పడ్తావని వద్దని చెప్పాను." "నేను చనిపోవాలని నాకిష్టంగా ఉంది. నన్ను చనిపోనీయి"

అని బిగ్గరగా ఏడ్చాను. “ఎక్కువగా నిద్రమాత్రలున్నాయి యివ్వు లేదా నా చేయి చాకుతో కోసెయి అని అరిచి ఏడ్చాను. నేనలా చేయను అంటూ జాకీ చాలా ఏడ్చింది. నాకు నిరాశ నిస్పృహ ఆవరించాయి. నీవు తప్పక బాగవుతావు జోనీ అని చెప్పి మా అక్క ఓదార్చింది. బైబిలు వాక్యం స్పష్టంగా చెప్పింది కద! మనము భరించ తగిన దాని కంటె ఎక్కువ శ్రమలను మనకు ప్రభువు యివ్వరు. నా శరీరక క్షీణత వల్ల వెలుగు శబ్దం భరించరానిదయినది నరాలు శక్తి పొందుటకు గుర్తని డాక్టరు చెప్పారు.

జాకీ వేసవిలో ఫ్యాను పెట్టుటకు నాకు సమీపిస్తున్న సమయంలో చేయి జారింది. ఆ శబ్ధం సహించ లేక బిగ్గరగా అరిచి బాగా తిట్టాను. తర్వాత సారీ చెప్పాను. నా స్నేహితుడు డిక్ వచ్చి మాట్లాడితే నాకు కొంత ధైర్యం ఆదరణ లభిస్తాయని పిలువమన్నాను. జాకీ నా ప్రియ స్నేహితురాలు కానీ అక్క వంటి ప్రేమ చూపేది. చాల థ్యాంక్స్ చెప్పాను. డిక్ వచ్చాడు యాకోబు పత్రిక 1:2-4 చదివాడు.

జోనీ, నీ విశ్వాసమును పరీక్షించుకొని నీ ఆత్మీయత, ఆధ్యాత్మిక జీవితాన్ని పెంచుకో అన్నాడు. నీవే నా కోసం ప్రార్థించు అన్నాను. తలవంచి చక్కని ప్రార్థన చేసాడు. నేను కూడా ప్రార్థించాను ప్రభువైన క్రీస్తూ, నేను నా చిరాకు బలహీనతకై చింతిస్తున్నాను. నీ సహాయం మెండుగా కావాలి. నా విశ్వాసం నీవు పరీక్షిస్తూన్నావని నేను గ్రహించలేక పోయాను. ప్రభువా, నీవు నన్ను స్వస్థపరుస్తావని నిరీక్షిస్తున్నాను. ఈ పాపముకై వందనాలు నేను నిన్నే నమ్ముతున్నాను. నాలో నీ స్వరూపాన్ని యితరులు చూచే రీతిగా నన్ను దీవించు ఆమెన్.

నేను ఆ తర్వాత చాల ధైర్యంగా ఆనందంగా అందరితో చక్కగా ఆశావాదంతో దేవుడు నన్ను బాగు చేస్తాడని చెప్పుకున్నాను. అప్పటికి ఆస్పత్రి బిల్లు 30వేల డాలర్లు అయింది. ప్రభువే అవసరాలన్నీ తీర్చగలరన్నాను. “నీవు ధైర్యంగా నీ బాధ ఎదుర్కో జోనీ, నిరాశ వస్తే కష్టం” అని డాక్టర్ చెప్పారు. మెడవిరిగిన స్థలంలో ఒక్క అంగుళము తేడా వుంటే మరణించే దాన్నని నర్సు తెల్పింది. దేవునికి ఉత్తమమైనదేదో తెలుసు అన్నాను. ఎందరో పూలు పండ్లు, బహుమతులందించగా గది నిండిపోయింది. డిక్ మంచి స్టడీ బైబిలిచ్చాడు. నా ఫ్రేము నుండి క్రింద పెట్టిన బైబిలు అచ్చు పెద్దగా నున్నందున నేను చదువగలను. ఎవరైనా క్రింద నిలిచి పేజీలు తిరగెయ్యాలంతే. డిక్ చిన్న ఉత్తరము వ్రాసి పెట్టాడు.

**ప్రియమైన జోనీ,**

క్రీస్తు మన మధ్య ఎల్లపుడూ నిలిచి ఉండాలని నా ఆకాంక్ష. ఒకరి కొరకు ఒకరము ఓర్పుతో కనిపెట్టి చూద్దాము. అన్ని విధాల ప్రేమతో డిక్. సెప్టెంబరు 9, 1967, రోమా 8:28. డిక్ తరచుగా వచ్చేవాడు. ఒకసారి 2గంటలు ఆలస్యంగా వస్తే చిరాగ్గ అలిగాను. ఎంతో బ్రతిమలాడి నేను నిన్ను ప్రేమిస్తున్నానని వంగి ముద్దుపెట్టుకుని పదేపదే ఆమాట చెప్పి నన్ను సంతోష పెట్టాడు. నన్ను ఎప్పటికీ విడిచివెళ్ళనని మరొక అమ్మాయిని పెండ్లి చేసుకోనని చెప్పవా? నాకు కల వచ్చిందని బాధపడ్డాను. ఎన్నటికీ నిన్ను విడిచివెళ్ళను. నీవు బాగవవుతావు అని నన్ను నొప్పించుట కిష్టంలేక ప్రేమగా మాట్లాడి వెళ్ళాడు. నా చేతులు కాళ్ళకు ఫిజికల్ థెరఫీ (Physical Theraphy) చేయుటకు నిర్ణయించారు. డాక్టరు నర్సులకు వివరంగా నా పనులు నేర్పించారు. నా చేతులను కట్టి బంధించారు. నాకు జరిగిన ప్రమాదం వెన్నెముకలో 4,5 లెవిల్స్‌లో ఉందన్నారు. మొదటి లెవిల్ నరాలకు, గుండెకు, ఉపిరితిత్తులకు చెందినది. ఈ గాయం వల్ల మరణం తప్పదు. వెన్నుపూసల గాయం రెండు మూడు లెవిల్స్‌లో నరాల తల కదలిక ఉంటుంది. 4,5 పూసల గాయమే నీది. ఆ లెవిల్‌లో చేయి కండరాలు పనిచేస్తాయి. నీ భుజాల దగ్గర స్పర్శ ఉన్నట్లు తెలిసింది. పైచేయి భాగము నీ రొమ్ము పై భాగములో చలనముంది. నీవు నీ కండరాలను శ్రమలో కదిలించే కృషి చేయాలి నీవు పొగుట్టుకొన్న నరాల శక్తి తిరిగి పొందాలి. అతి కష్టము మీద నాకృషి వల్ల అరగంట శ్రమించాక నా చేయి 2 సార్లు ఒక అంగుళము మాత్రమే పైకి లేపగల్గాను. నేను పొందిన శిక్షణ కేంద్రం పేరు (Green oak Rehablitation Center) గ్రీన్‌ఓక్‌సెంటరు.




ఇక నేను అదే సెంటరులో నడచుట నేర్చుకొని నడిచేస్తానని సంబరపడ్డాను. నేర్పించే నర్స్ నవ్వింది. గుడ్‌లక్ జోనీ సిద్ధంగా ఉండు, ధైర్యంగా ఉండు అని తెల్పింది.

# అధ్యాయము - 4

ఎంతో భారంగా ఆస్పత్రిలో మూడున్నరనెలలు గడిపాక నన్ను మరొక ఆస్పత్రికి తరలించారు. అది రీహాబిటేషన్ (Rehabtation) సెంటరు ఆ ప్రాంతం సుందరమైన దృశ్యాలు గలది. నామనస్సు బయట ప్రపంచాన్ని, తాజా గాలి ప్రకృతి చూస్తూ పరవశించింది. అనిత, ఆలీస్ నర్సులు నన్ను ముద్దాడి వీడ్కోలు తెల్పారు. డాక్టర్లు ఎంతో దయ ప్రేమ కనపరచి తప్పక జోనీ నీవు బాగయిపోతావు అంటూ శుభాకాంక్షలు తెల్పారు. దేవుని కృప నాపై ఉంది. అది వేసవి కాలమే గానీ నేడు ఆకురాలు కాలం గనుక పొడవైన ఓక్ వృక్షాల సందడి, తెల్లని స్థంబాల భవనాలు, వెచ్చని గాలి నాకు ఆహ్లాదాన్ని కల్గించాయి. ఏది ఏమైనా నేను కాళ్ళు చేతులు కదపలేని అసహాయురాల్నయితేనేమి? మంచి తలంపులు తలంచుకోగల స్వేచ్ఛ నామనస్సులో మిగిల్చిన దేవునికి ధన్యవాదాలర్పించాను.

క్రొత్త ఆస్పత్రి ఆవరణం చేరాను. అమ్మ నాన్న నాకై వేచి స్వాగతం పలికారు. నాకెందుకో చాల దుఃఖం నిరాశ మరల వచ్చేసాయి. కాసేపు ఏడ్చాను. మరలా వస్తామని వెళ్ళిపోయారు. క్రొత్త స్నేహితులు క్రొత్త రూము, క్రొత్త డాక్టరు వాతావరణమంతా క్రొత్తగా ఉంది. నాకు పరిచయమయిన నాప్రక్క పేషెంట్స్‌లో ఒకరు చిట్టీ జేక్‌సన్ ఆమె ఒక చేతికి చలనములేదు. నల్లమ్మాయి. నాకన్నా చిన్నది ఆమెకు మెడ విరిగింది వెన్నులో రక్తం గడ్డ కట్టింది. మరొక అమ్మాయి పేరు డెనిస్ జబ్బు (Multiple Sclerosis) మూర్ఛలరోగం. ఆమెకు 20 ఏళ్ళు వచ్చే సరికి మరణం తప్పదని చెప్పారు. నన్ను సంరక్షించే నర్సే ఏన్ (Ann) ఎపుడూ సిగరెట్లు కాల్చేది. నాకెంతో చిరాకు కల్గేది.

నేనున్న ఆస్పత్రిలో దాదాపు 15 మంది మెడ విరిగినవారున్నారని తెల్పారు. వేసవిలో ఈత కొట్టే ప్రమాదంలో జరిగిన సంఘటనలే. బెట్టి దాదాపు 2 సంవత్సరాలుగా ఈ రీహేబిటేషన్ ఆస్పత్రిలోనే ఉంటుంది. నావలె అంగవైకల్యంతో బెడ్ మీద పడి ఉంది. అది చూచి నాకు నిరాశతో నీరసమొచ్చింది. ప్రార్థించలేనంత బాధ. నా ఫ్రేములోనే నిద్రలేక చాలయాతన పడ్డాను. నా ప్రక్క బెడ్‌వారంత శ్రమకు అలవాటయి పోయినట్లు ప్రశాంతంగా ఉన్నారు. నాకీ దుఃఖ పరిస్థితుల్లో నా స్వకీయులు స్నేహితులు కావాలనిపించింది.

క్రొత్త ఆస్పత్రిలో నర్సులు చాలా యాంత్రికంగా పనులు చేసేవారు. సమయానికి భోజనం నా ముందుంచేవారు. విజటర్స్ సమయాలు చాలా కఠినంగా అమలు చేసేవారు. నాఅక్క జే, స్నేహితులతో వచ్చేది. నాతల జుట్టు పెరిగి మురికి వాసనతో బాధించింది. అక్క బేసిన్ తెచ్చి సబ్బుతో శుభ్రపరిచింది. క్రొత్త స్నేహితులు చాల మంచివారు ధైర్య పరిచేవారు. నేను రక్షణ పొందిన (Young life) యువత బైబిలు స్టడీవారు చాల మంచివారు.

డయానా అనే స్నేహితురాలు నన్ను దర్శించింది. ఎల్లప్పుడు ఆనందంగా ఉండేది. అందమైన జుట్టుతో ఎపుడూ నవ్వుతూ ఉండేది. పాత స్నేహితురాలు జాకీ ఎప్పుడు వస్తూనే ఉండేది. జేసెన్ నన్ను పూర్తిగా మర్చిపోయి మరొక అమ్మాయితో డేట్ చేస్తుండగా డిక్‌కు సమయము లేక నన్ను చూడ లేక పోయేవాడు. నా ఈ క్రొత్త జీవితం ఆనందంగానే ఉంది.



నాఫిజియో థెరపి చేయించే నర్స్ పేరు బార్టరా. ఆ గదిలో పెద్ద పెద్ద మిషన్లున్నాయి. పని చేయని చేతులకు కాళ్ళకు పని నేర్పు పరికరాలు అనేకం విభిన్నంగా వున్నాయి. వాకర్లు, చంక కర్రలతో నన్ను నడిపించాలని ఆశించారు. నన్ను ఫ్రేమునుండి తొలగించి బెడ్‌పై నుంచారు. నన్ను కూర్చున్న పొజిషన్‌లో వుంచుటకు ప్రయత్నించారు. చాలా తల దిమ్మయి మూర్చ వచ్చినంత పనయింది. డాక్టర్ల పరిశోధనలో గ్రహించిన దేమనగా నా తల పూర్తిగా పని చేస్తుంది. మెడ, భుజాలు కాలర్ బోన్ మంచి స్థితిలో నున్నాయి. మిగిలిన భాగము నిద్రిస్తున్నాయి. నా భక్తి గల స్నేహితురాలు డయానా ప్రోత్సాహం నాకు క్రొత్త శక్తిని ప్రసాదించేది.

యోహా 16:21

ఎంత గొప్ప వాగ్దానం! జోనీ నీవు దేవుని మాటల్ని నమ్ముకో రాత్రంతా మన చర్చిలో నీ కోసం ప్రార్థనలు చేస్తున్నారని తెల్పింది. ఈ చికిత్స ద్వారా నా వ్రేళ్ళలో చలనం కల్గింది. దేవుడు నన్ను స్వస్థతతో సంతోష పెడ్తున్నాడని ఆశ కల్గింది. చర్చి వారంతా చేసే ప్రార్థనల వల్ల నేను నిద్ర లేచే సరికి పూర్తిగా స్వస్థతతో నుంటానని ఆశించాను. కానీ నేను అలాగే అచేతనంగా బెడ్‌పై పడి వుండి ఆలోచించాను. పోని నెమ్మదిగా దేవుడు నాకు స్వస్థతనిస్తారని ఆశించి అమ్మ నాన్న అక్కలు స్నేహితులు వచ్చినపుడు నా హృదయంలోని నిరీక్షణ పంచుకోగా, అహ! నీ విశ్వాసం నాకుంటే బాగుండునని చాల ప్రశంసించి నా నిబ్బరాన్ని ధైర్యాన్ని చూచి ఆనందించారు.

## అధ్యాయము - 5

నాకు కొన్ని నెలలు భారంగా గడిచాయి. క్రిస్మస్ కాలము డిసెంబరు వచ్చేసింది. కొంచెము సేపు కుర్చీలో కూర్చునే ధన్యత లభించగా ఒక్కరోజు మా స్వంత యింటికి వెళ్ళే అనుమతి లభించింది. నా హృదయము ఆనందంతో ఉప్పొంగింది.



ఒక్కసారిగా 1966 క్రిస్మస్ కాలంలో గడిపిన మధుర స్మృతులన్నీ గిర్రున తలలో తిరిగాయి. అహా! ఎంత అందమైన రోజులవి! డిక్ స్నేహితుని సంచిలో దూతల బొమ్మల్ని వేసేదాన్ని, వేడి పానీయాలు త్రాగుట, క్రిస్మస్ కారల్స్‌లో గొంతెత్తి పాడుతూ, నా గిటార్ చేతితో అందంగా వాయిస్తూ గడిపాను. అందమైన సూట్ నా ప్రమాదానికి ముందు నేను కొనుక్కున్నది యిపుడు వేసికోగా అస్థిపంజరానికి తగిలించినట్లు నా శరీరం సన్నగా ఉండగా ఎక్కువ బాధ కల్గించింది. అక్క తలకు విగ్ తెచ్చి తగిలించింది. నన్ను ఎత్తుకొని కార్లో పెట్టారు. కదలికలో ప్రమాదాల్ని గూర్చి జాగ్రత్తలు అందాయి. యిల్లు చేరాను. దారిలో నేను దాటే ప్రతి స్థలము నాకు సుపరిచితాలే. నాన్న అక్క నన్ను యింట్లోకి మోసికొచ్చారు. నన్నొక అందమైన అలంకరించిన గదిలో ఉంచారు. నా అసలు గది కాదది. నా రహస్యాలు, ప్రార్థన, నిరీక్షణ వున్న గది కాదు. యిరుగ్గా పైన వున్న గది నాకు కుదరదు కదా! పెద్ద భోజనం బల్ల 18' × 25' 14 మంది కూర్చుండే చోటుగలది నాముందుంది.

నా కాళ్ళు అసహ్యంగా నీరసంగా వ్రేలాడగా దుప్పటి కప్పమని అడిగాను. చాలసేపు నేను కూర్చోలేను. గతం కంటె క్రిస్మస్ అలంకరణ చాల అందంగా ఉంది. పాత స్నేహితుడు డిక్ వచ్చాడు. అతని స్నేహితులు కాలేజీలో నున్న వారంతా నన్ను దర్శించారు. గత జ్ఞాపకాలు చుట్టుముట్టి నాకు నిరాశ కల్గించాయి. డిక్‌ను చూచాక నా పరిస్థితిని బట్టి నేను మామూలు వ్యక్తిని కాలేనని, పెండ్లికి అర్హత లేని దాన్నని నిరాశ కలిగి మరణించాలనిపించింది. నేను ఒక్క రోజు యింటికి వెళ్ళి కూర్చున్నందుకే నా వీపుపై కురుపులు చితికాయి. నాకు మరలా ఆపరేషన్ చేయాలని పాత సిటీ ఆస్పత్రికి తరలించారు.

నేను నా దినచర్య ప్రతిరోజూ తినడం, నిద్రపోవడం, టి.వి. చూడడం యిదేనా అని బాధ కల్గేది. పగ, కోపంతో కన్నీళ్ళు వచ్చేవి. భయం, నిరాశ, ఒత్తిడితో నలిగి పోయేదాన్ని. ఆపరేషన్ చేయడానికి మత్తు మందు అవసరత రాలేదు. ఎందు కంటే క్రింద శరీరములో చలనము లేదు, బాధ తెలీదు. అయితే రంపాల ధ్వని వినిపించేది. ఆపరేషన్ సమయంలో దేవుని స్మరిస్తూ పాటలు పాడేదాన్ని. నిరాశతో పాడే పాటలు వద్దు ఉత్సాహంతో పాడాలని హెచ్చరించారు. వీపుపై పుండ్లు తగ్గాక నన్ను కూర్చోబెట్టారు. ఆపరేషన్ తర్వాత కూడా నేను నడవలేనని అర్థమయింది. అద్భుతంగా థెరఫీ నేర్పే క్రిస్ బ్రౌన్స్ (Chris Brown) అను వ్యక్తి నీవు నీ నోటితో కొన్ని పనులు చేయుట నేర్చుకోమని హెచ్చరించాడు. నోటిలో పెన్సిల్ పెట్టి టైప్ చేయుట వ్రాయుట నాకు తెలుసు. నీవు ప్రయత్నించు అంటూ హెచ్చరించి ప్రోత్సాహమిచ్చారు. మరొక రోజు నీవు చేయగలవు అన్నారు. నన్ను అత్యంత ప్రేమతో కనిపెట్టి చూచే అక్క జే, తన బిడ్డ కేతో భర్తతో విడాకులు తీసికున్నానని అతి భారంతో నాకు చెప్పింది. నీవు వచ్చాక మనమంతా కలిసి జీవిద్దాం అని కన్నీటితో తెల్పింది. సరేనన్నాను. నా బుగ్గపై ముద్దు పెట్టింది.

నా స్నేహితుడు డిక్ వస్తూనే వున్నాడు. విలాపవాక్యాలు 1:2,5 12-14, 2:11, 3:11-17 వాక్యాలన్నీ చదివి విన్పించారు. నా ప్రార్థన పెడ చెవిన పెడుతున్న దేవునికి ఎందుకు ప్రార్థన చేయాలి అని తలంచేదాన్ని. నిరీక్షణ, నమ్మకం నాలో నెలకొల్పాలని డిక్, డయానా చాల ప్రయత్నించేవారు. గత సంవత్సరం నుండి ఏదో మంచి జరుగుతుందని ప్రతి రాత్రి ఆశతో ప్రార్థించే నాకు ఏమి ఒరిగింది? ఏమి ప్రయోజనం ఉంది? ఎప్పుడు నాకు విముక్తి? మీ ప్రసంగాలు కట్టిపెట్టండి అంటూ గట్టిగా అరిచాను. నా కోపము చూచిన బార్బరా కోపంతో నా ఫ్రేమ్ వూపుచూ నా చేతిని కదుపుచూ చాల తీవ్రంగా గద్దించింది. నా చేయి వాచింది. నాకు చాల ఏడ్పు వచ్చింది. ఒక టీచరు చిన్న పిల్లకు బోధించినట్లుంది. నీవు ప్రేమించే డిక్ నీకు దక్కడులె అని కూడ బాధించగా, ప్రక్కనున్న బెట్టీ ఓదార్చి ఈ నర్స్ గూర్చి రిపోర్టు యివ్వాలని హెచ్చరించింది. ఆమె నన్ను యింకా బాధించవచ్చునని భయపడ్డాను.

ఆ తర్వాత అమ్మ వచ్చి నా వాచిన చేయి చూచి ఏడ్చింది. బార్బరా నా ముఖంలో ముఖం పెట్టి నా మీద చాడీలు చెప్పావా చూచుకో నిన్ను ఏం చేస్తానో అంటూ బెదిరించింది. యివన్నీ నన్ను చాల చాల నిరాశకు గురి చేయగా ఒక క్రొత్త రోగి జిమ్ ఆస్పత్రికి రావడం వలన నాలో నిరీక్షణను పెరిగింది. జిమ్ నావలె బాధతో మెడ ప్రక్కకు తిరిగిన అంగ వైకల్యంతో నున్ననూ అతని మాట చాల బలంగా దృఢంగా ఆకర్షణీయంగా ఉండేది.

నేను ఒక ప్రశ్న అడిగాను. మన అవసరాలు తీర్చలేని దేవుడెందుకు? మనమెన్నో పుస్తకాలు ఫిలాసఫీ చదివాము. జవాబు లేనపుడు మరణించుట తప్పదనిపిస్తుందని చెప్పాను. ఎందరో భక్తులు జన్మించారు. ఏదో గమ్యంలో జీవించారు. నా పుస్తకాలు కరపత్రాలు చదువు జోనీ, నీ మనస్సు మారగలదన్నాడు. జీవితానికి గురి గమ్యం కావాలి అర్థవంతంగా జీవించాలి. దేవుడు లేని జీవితం శూన్యమే. పూర్తిగా వాస్తవాన్ని అంగీకరించుట నేర్చుకో, తాత్కాలిక ఉద్యోగాలు, విజయాలు, స్నేహితులు, కుటుంబము తాత్కాలికమైనది. కొంతకాలమే ఈ లోకంలో జీవిస్తాము. మన అవతల గడిపే నిత్య జీవం గూర్చి ఆలోచించు అన్నాడు. శాశ్వతమైన జీవితముంది తెలుసా? జిమ్ చాల మంచి పుస్తకాలు యిచ్చాడు. దేవుడనేవాడు వున్నాడు. అవివేకంగా నేను ఎందుకిలా నిరాశతో ఆలోచిస్తున్నాను? గతంలో ఉన్న భక్తి ఏమయింది? "ప్రభువా, నా గత రక్షణానందం మరలా నాకీయండి. సమ్మతి గల మనస్సునిచ్చి నన్ను ధృఢపర్చండి. నేను తిరిగి నిన్ను నమ్మాలని ఉంది. ప్రభువా నీ వునికి నాకు తెలియాలి. నీవు నీ శక్తితో నాకు కనపర్చుకో ప్రభూ అని ఏడుస్తూ ప్రార్థించాను.

నా శరీరం క్షీణించినట్లే నా మనస్సు మొద్దు బారిపోతుందా?

యోషయా 26:3

ఒక్కసారిగా దైవవాక్యం నాకు నిద్రలో జ్ఞాపకం వచ్చింది. దేవుడు నమ్మదగిన వాడు. ఎవరి మనస్సు నీ మీద పూర్తిగా ఆనుకుంటుందో వానిని పూర్ణ శాంతితో నింపుతాను. ఎందుకో గొప్ప శాంతి నాలో చేరింది హల్లెలూయా.

## అధ్యాయము - 6

నేను ఒక సంవత్సరం నుండి ఫ్రేమ్‌లోనె వున్నాను గానీ దేవుడు అంచలంచలుగా నాలో విశ్వాసాన్ని అభివృద్ధి చేస్తూనే వున్నాడు.

యిర్మియా 29:11 దేవుని తలంపులు మన తలంపుల వంటివి ఎప్పటికీ కావు. గొప్ప చిత్తము మనపట్ల వుంది యీ మాట నా కొరకు ప్రభువు సిద్ధపరచిన నా హైస్కూలు బైబిలు స్టడీ స్నేహితురాలి ద్వారా నాకు పూర్తిగా అవగాహన కల్గింది. ఆమె, డయానా ఒక రోజు నన్ను సమీపించి, "జోనీ నా చదువును ఒక సెమిస్టరు వదిలేస్తున్నాను. ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. నీ కోసం నీవంటి రోగుల కొరకై వాలంటీరుగా నేను నిలుస్తాను" అంది. అయ్యో, చదువు పోగొట్టుకొనుట బాధగా లేదా అన్నాను. దేవుడు లేడు అని చెప్పిన వారి ఆలోచనలు చదివాను. Sartre, Hasse, Marx, వీరి రచనలన్నీ శూన్యం నేను క్రమంగా డయానా ప్రేమగల దైవ పరిచర్యలో వాస్తవాన్ని గ్రహించి నా

జీవితం అర్థవంతంగా వుండాలని అది ప్రత్యేక ఉద్దేశ్యము ఆశయాలు గలది కావాలని కోరాను. దేవుని మహిమ పరచినపుడే నాకది సాధ్యము. దయానా మాటల్లో దేవుని చిత్తాన్ని దైవ వాక్యంలోనె చూడగలము. మన సమస్యలకు ప్రశ్నలన్నిటికీ జవాబు బైబిలు మాత్రమే అని చెప్పింది. ఆమె మరలా చెప్పింది. నీ ప్రమాదానికి జవాబు తెలిసికోవాలని తపించవద్దు ఆలోచించుకో అంది. ప్రభువు కృప వల్ల థెరఫీ వల్ల నా ఆరోగ్యం మెరుగైంది. "నీ చేతులు సరిగ్గా రాకపోతే ఏం చేస్తావు? అని దయానా ప్రశ్నించింది. నా మనసు దేవునిపై పూర్తిగా ఆనుకొని వుంది కదా! చాల నిబ్బరంగా ధైర్యంగా దయానాతో నా మనస్సు విప్పి చెప్పసాగాను.



ప్రియమైన దయానా, నా మనస్సు యిపుడు ప్రశాంతంగా ఉంది సుమా, భ్రమతో చెప్పడం లేదు గమనించు. నేను సణుగుతూ ఒక్క సంవత్సరం నుండి నేను మంచమునకు పరిమితమై కాళ్ళు చేతులు చలనము లేని స్థితిలో బ్రతికాను కదా! కానీ ఇప్పుడు నా శేష జీవితం యీ రీతిగా కొనసాగినను నేను సణుగుకోను. దేవుడు నీవలె సహజ జీవితానికి నన్ను పరిమితం చేయకపోయినా పర్వాలేదు. దయానా, నీవు నన్ను వదిలి వెళ్ళిపోవు కదూ! సరే జోనీ, ఒక్కసారిగా జీవిత మంతటి గూర్చి ఆలోచించే బదులుగా ఒక్కొక్క అడుగు ఒక్కొక్కసారి వేస్తూ ఆలోచిద్దాం అని దయానా పలికింది. దేవుడు తన చిత్తంలో మనం క్లిష్ట పరిస్థితులనెదుర్కొనే సమయంలో సమయోచిత సహాయమందించుటకు ఆత్మీయత నిండిన వ్యక్తులను మన జీవితంలో ప్రవేశపెట్టి కర్తవ్యాన్ని బోధిస్తూ తన సంపూర్ణ చిత్తము గ్రహించే ధన్యత నిస్తారని నాకు బాగా తెలిసింది. నా జీవితాన్ని ప్రభావితం చేస్తూ నాకు థెరఫీ ద్వారా ధైర్యము నిచ్చి నా ఆరోగ్యం బాగు చేసిన యిద్దరి వ్యక్తులను నేనెన్నడూ మరువలేను. జో మరియు ఎర్ల్, (Joe and Earl). ముఖ్యంగా క్రిస్ ప్రశాంత వదనంతో, ఆహ్లాదం, ఉత్సాహం కల్గించే ప్రత్యేక వ్యక్తిత్వం గల వ్యక్తి. ఇతడు ప్రప్రథమంగా నేను నోటితో ఎన్నో వ్రాతలు, చిత్రపటాలతో నేర్పరిగా నేడు ప్రపంచఖ్యాతిని పొంది అవార్డులు పొందడానికి పునాది వేసింది క్రిస్ కృషియే. నా నోటిలో పెన్ను నుంచి చిన్న గీతలు, గుండ్రాలు గీయడం గంటల తరబడి నేర్పాడు. ఆ తర్వాత నోటితో పెన్సిల్ పట్టుకొనె పట్టు లభించింది. క్రమంగా వ్రాయుట నేర్చుకోగల్గాను. మెల్లగా అమ్మకు

నాన్నకు ఉత్తరాలు వ్రాయసాగాను. చిన్న సందేశం వంకర గీతలతో అసహ్యంగా ఉంది కానీ చాల ఆనందించేవారం. నా ఉత్సాహాన్ని గమనించి ఆస్పత్రి స్టాఫ్ అంతా అత్యానంద భరితులయ్యారు. ఆ తర్వాత మరొక ఆపరేషన్ (Kernans) కెర్నాన్స్ ఆస్పత్రిలో చేయాలన్నారు. నా వెనుక భాగాన పుండ్లున్నాయి. నొప్పి తెలియదు. ఏదో రీతిగా ఆపరేషన్ విజయవంతమై నేను జారెడు కుర్చీలో బ్రతికే అవకాశమొచ్చింది కానీ ఆ ఆస్పత్రి మా స్వంత యింటికి ఒక మైలు దూరంలోకి ఉంది. నా యిల్లు జ్ఞాపకాలు బాగా బాధించేవి. నాతో పాటు రోగులు కొందరు ఆస్పత్రి వదిలి వెళ్ళి పోయేవారు. ఆ తర్వాత నా ఉత్సాహాన్ని తపనను గుర్తించిన క్రిస్ నన్ను చిత్రలేఖనం కూడా చేయమని ప్రోత్సహించాడు. "సిరామిక్ డిస్కులపై గతంలో అందంగా వేసిన పటాలు చూచాను. నీవు పెయింట్ చేయగలవు ప్రయత్నించు" అన్నారు. స్వయంగా క్రిస్మస్ గ్రీటింగ్ వేసాను. నా స్వకీయులకు స్నేహితులకిచ్చాను. ఎంతో సంబరంతో అందుకొని ఆనందించారు. మరొక రోజు మట్టి ముద్ద క్రిస్ తెచ్చి దానిపై పెన్సిల్‌తో చిత్రపటం గీయమన్నాడు. "అవును నీ మనస్సులో కదిలే భావాలు చిత్రించు, వ్రాయి నీ మనస్సు నెమ్మదిగా ఉంటుందని తెల్పాడు. గతంలో మా నాన్న నేర్పిన చిత్రలేఖనం బొగ్గుతో గీసాను. అవే చిత్రాలు నేడు నోటితో చిత్రించగల్గాను. గుఱ్ఱాలు, జంతువులు, మనుష్యులు ప్రకృతి దృశ్యాలన్నీ గీసేసాను. కౌబాయ్ (cowboy)గుర్రంపై స్వారీ చేస్తున్నట్లు గీయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసికున్నాను. క్రిస్ పరమానంద భరితుడై నన్ను కౌగిలించుకొని చాల అభినందించాడు. నీలో చాల గొప్ప ప్రతిభ దాగివుంది. నీ శక్తి నీకు తెలియుట లేదన్నాడు. చేతులు ముఖ్యం కాదు. నీ మెదడులో తలంపులు నీ ప్రత్యేక తలాంతు, నీ నేర్పు మాత్రమే నాకు ముఖ్యమన్నాడు. యీ పరిచర్య ద్వారా నాకు నిరీక్షణ పునరుద్ధీకరించబడింది. సృజనాత్మకంగా నా మనస్సులో భావాలన్నీ బహిర్గతం చేయగల్గాను. నాలో క్రీస్తు పట్ల ప్రేమ ఆధ్యాత్మిక జీవిత గమనంలో గణనీయంగా మార్పు చూచాను. నాకీ గతి దేవుడెందుకిచ్చాడు? ఒక్కొక్కసారి నిరాశ ఆవరించగానే బైబిలు చదివేదాన్ని నీ వాక్యమే నన్ను బ్రతికించెను. బాధలలో నెమ్మదినిచ్చెను. అన్న దావీదు మాటలు నిత్య సత్యాలు. నా కోపం బాధ సమసిపోతుంది. ఒక్కొక్కసారి నా జీవితం కేవలము తినడానికి, ఊపిరి పీల్చుటకు, నిద్ర పోవుటకేనా పరిమితం అంటూ ఏకాంతంలో ఏడ్చేదాన్ని. నేనే కాదు నావలె ఎందరో అన్ని అవయవాలుండీ కూడా ఆలోచనలలో మార్పు లేని సంకుచిత భావాలతో నలిగిపోవుట గుర్తించాను. వారికి ఉద్యోగాలు, కుటుంబాలు ఎన్ని వ్యాపకాలున్ననూ వారు చేసేది చివరకు నావలెనే అని నమ్మాను.

దేవుడు నాపై ఆసక్తి కల్గి యున్నాడని నెమ్మదిగా గ్రహించగల్గాను. డాక్టరు ప్రయోగం చేసే పంది వలె నున్నానా? చివరకు నా ఆలోచనలతో నా జీవితంలో నేనేమి చేయాలి?

నేనొక అనామకురాల్ని. కానీ నేనొక వ్యక్తిని. నా జీవితానికి అర్థము గమ్యము గురి కావాలి. ఏదో తాత్కాలిక తృప్తితో రాజీ పడే జీవితం నాకు వద్దనిపించింది.



నా ఆలోచనలన్నీ దయానాతో చెప్పాను. క్రమంగా నా సందేహాలన్నీ సమసిపోగా కాస్త నమ్మకం కలిగింది. గతంలో రక్షణ పొందిన వెంటనే నా జీవితం అర్థవంతంగా ఒక ఆశయంతో నిలుపుమని ప్రార్థించిన కొద్ది రోజులకే ఈ ప్రమాదం జరిగింది గనుక నా ఈ అనుభవం ఆ ప్రశ్నకు జవాబునిచ్చిందా? అని దయానా హెచ్చరికతో నెమ్మదిగా నమ్మాను. "నీ ప్రార్థనలో ప్రభూ నన్ను మార్చు, నన్ను తల్లక్రిందులు చేసే మార్పునీయి" అన్న Lewis గారి రచనలు నాలో క్రొత్త ఉత్సాహాన్నీ నూతన జ్ఞానమును కల్గించాయి. క్రొత్త గాలి పీల్చిన భావం కల్గింది.

కీర్తనలు 41:3

నా ఒంటరితనంలో బార్టరా నన్ను బాధించిన ఘట్టం జ్ఞాపకము వచ్చి ఏడుద్దామంటే నా కన్నీరు తుడుచుకోవాలంటే ఎవరైనా కావాలి. అట్టి సమయాలలో క్రీస్తు నా ఫ్రేము పక్కన నిలిచిన భావం కలిగేది.

మత్తయి : 11:28

ఇదిగో సదాకాలము నీతో ఉంటానన్న మాట నా దగ్గర నిలిచి నిబ్బరంగా సూటిగా నా కళ్ళల్లోకి చూస్తూ పలికిన అనుభవం కలిగేది. దేవుని సన్నిధి స్పష్టంగా అనుభవిస్తున్నాను.

క్రీస్తు సిలువలో బాధపడిన సందర్భంలో కాళ్ళు చేతులు బంధింపబడి నా వలె అసహాయంగా శ్రమ అనుభవించారు. ఆయన అనుభవంలో నన్ను ఆదరించు సమర్థుడు. క్రీస్తే, నాకు చాలినవాడు క్రీస్తే. హల్లెలూయ. క్రీస్తు సిలువపై, అతి హృదయ విదారకంగా భయంకర ఘడియలు మరణము సమీపిస్తూ గడిపిన కదలలేని అసహాయుడిగా నా రక్షకుడి అసహాయతను జ్ఞాపకము చేసికోగల్గాను.

ఒక వ్యక్తి చేతులు కాళ్ళు కదలలేని స్థితి ఎట్టిదో క్రీస్తుకు తెలుసు. కనీసము కన్నీళ్ళు తుడుచుకోలేము. ముక్కులో తడి తుడిచుకోలేము. కాళ్ళు చేతులు కదుపలేము కదా! క్రీస్తు నా వలె అన్ని బాధలను అనుభవించారు. హెబ్రీ 4:14,15

నా ప్రమాదానికి ముందు నాకు క్రీస్తు అవసరం లేదు. నాకిపుడు చాల అవసరంగా కావాలి. నాకు నా కాళ్ళు సరిగా వున్నపుడు నా నిర్ణయాలు తీసికొనే సమయాల్లో క్రీస్తును కోరుకోలేదు. ఏదైనా పార్టీకి వెళ్ళాలో లేదో సంప్రదించలేదు, స్నేహితులింటికి వెళ్ళాలా, ఫుట్‌బాల్ గేముకు వెళ్ళాలా నాకు యిష్టం వచ్చిన నిర్ణయాలు చేసికోగలిగాను.

నా భావాలు నా అక్క బాధగల విడాకుల సమయంలో స్పష్టంగా మనస్సు విప్పి చెప్పుకోగలిగాను. నేను గీయగలిగిన చిత్రపటాలన్నిటికి చివర PTL వ్రాస్తాను. Praise the Lord దేవునికే స్తుతి మహిమ చెల్లును గాక! యిదేనా భావం.

నా దగ్గరకు అక్క జే, స్నేహితుడు డిక్ స్నేహితురాలు డయానా తరుచుగా వచ్చేవారు. నేను అతి కష్టంగా జారుడు కుర్చీలో కదలలేని కాళ్ళను పెట్టుటకు తల నిలుపుటకు అలవాటు లేని నరాల కదలిక వస్తే యిబ్బంది బాధలు ఎదుర్కొంటూనే అలవాటుపడ్డాను. నా తలజుట్టు పెరిగింది. కాస్త ఆడపిల్ల రూపం వచ్చింది. అక్క డయానా నా అందము యినుమడించే రీతిగా తలదువ్వి సోకు చేసేవారు.

కూర్చొనుటకు అలవాటు పడిన తర్వాత నా బోయ్‌ఫ్రెండ్ డిక్ నన్ను సినిమాకి తీసికొని వెళ్ళాడు. నన్ను భుజంపై నొక్కాడు నాకు స్పర్శ తెలియలేదు. నుదుటిపై ముద్దుపెట్టగా నాకు తెలిసి ఆనందించాను. కారు ఊపులో తగిలిన దెబ్బలకు డిక్ చింతించాడు నాకు నొప్పి తెలియలేదు. సహజంగా యవ్వనంలో ఆనందం యిద్దరమూ అనుభవించలేదని నేను దిగులు పడ్డాను. నేను మమూలు వ్యక్తిగా మారగలనా లేదా అని చింతించాను. క్రిస్మస్ కాలం వచ్చింది.

మా అమ్మానాన్న వచ్చారు. 1968వ సంవత్సరం క్రిస్మస్ సమయానికి ఒకటిన్నర సంవత్సరకాలం నా జీవితం జారెడు కుర్చీ వరకు జరిగింది. క్రిస్మస్ బహుమతిగా కాలిఫోర్నియాలో ప్రత్యేక థెరఫీ శిక్షణనిచ్చే సంస్థ నుండి ఆహ్వానం వచ్చింది. త్వరగా నేను నడిచేస్తానన్న ఆశనాలో చిగురించింది. నేనిక తిరిగి పాత థెరఫీ ఆస్పత్రి దర్శించే అవసరతలేదని గ్రహించాను. (Rancho Los Anigos) రాంచో లాస్ అమిగొస్ ప్రాంతంలో క్రొత్త సంవత్సరంలో గది దొరికిందని తెలిసి క్రొత్త సంవత్సరము 1969లో వెళ్ళాలని నిర్ణయించుకున్నాము. నా చేతులు పని చేసే సమయం వచ్చేసిందని సంబరపడ్డాను.

# అధ్యాయము - 7

నేను కోరిన కాలిఫోర్నియా ఆస్పత్రి చేరాము. అక్కడ వాతావరణం చాల ఆహ్లాదకరంగా ఉంది. వేడిగా హాయిగా ఆనందంగా చేరిన స్థలంలో దేవుడు నాకు మంచి జరిగిస్తాడనే గొప్ప నిరీక్షణ, గుండెల్ని నింపేసింది. నేను మామూలుగా ఆరోగ్యం పొంది డిక్‌ను వివాహమాడి హాయిగానే జీవిస్తానని  ఆశించాను. అయితే నా ప్రాంతంలో స్టాఫ్‌లో చాలమంది చిన్న వయస్సు విద్యార్థులే. జీతాలెక్కువ, ఆప్యాయంగా పలుకరించే నావయస్సున్న వ్యక్తులతో నాకు ఆనందంగా కాలం గడిచేది. నేను 3018 మైళ్ళ దూరంలో వున్నాను. అమ్మనాన్న తిరిగి వెళ్ళిపోయారు. నా అక్క జే, వాళ్ల పాప కే, నాతో చిన్న అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నాము. నేను చాల కాలం ఆస్పత్రిలోనే ట్రయినింగ్‌లో క్రొత్త పద్ధతిలో $45^0$ కోణములో స్పూన్(spoon) నా చేతికి అమర్చగా ఎలా ఆహారాన్ని స్వయంగా తినగలనో చాల స్పష్టంగా ఆధునిక పద్ధతిలో నేర్పించసాగారు. ఇక 3నెలలలో ఏప్రిల్ 15నాటికెల్లా క్రొత్త పద్దతులన్నీ నేర్పుతామన్నారు.  ఒకరోజు అకస్మాత్తుగా నా ప్రభువు చిత్తంలో నా కిష్టమైన ప్రియమైన స్నేహితులు ముగ్గురు జాకీ, దయానా, డిక్ కారులో ఎక్కడ ఆగకుండా డ్రైవ్ చేస్తూ నన్ను చేరి ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఆశ్చర్యంలో ఆనందంతో కేరింతలుకొడ్తూ ఆనందించాను. వీరి ప్రేమ ఎంత అపురూపమోనని దేవుని స్తుతించాను. నా జీవితంలో గుర్తుంచుకోగల మరోక గొప్ప విశ్వాసి జూడీ (Judy) మంచి విశ్వాసి ఒక కాలేజీ స్టూడెంటుగా, ఆస్పత్రిలో నాకు సహాయపడేది. ఆధ్యాత్మికంగా నాకన్నా ఎక్కువ స్థాయిలో ఉండి దేవుని విషయాలు నాతో ముచ్చటించేది. మరొక ఖాళీ జారెడు కుర్చీ తెచ్చి, కొన్ని ఎలక్ట్రిక్ పద్ధతులలో నా చేయి పూర్తిగా కదిలించి, నా కుర్చీని నేనే ఆధునిక



పరికరాలతో కదిలించే సమర్ధత పొందు ప్రాక్టీసు నాతో చేయించుటకు చాల ప్రయాసపడేది. నాకు శ్రమ కల్గిననూ, నా ఆత్మ స్థైర్యము ఎక్కువ గనుక పట్టుదలతో చేసే అభ్యాసం చూచి జూడీ ఆశ్చర్యపడి ప్రశంసించేది. ఎట్టకేలకు నేను స్వయముగా చేతికున్న పట్టీ (Arm braee) లో నా కుర్చీలో నేను స్వయంగా జీవించే ధన్యత పొందాను. అనుకోని రీతిలో రిక్ (Rick) అనే నావంటి జారెడు కుర్చీలో ప్రయాణం చేసే స్నేహితుడు లభించాడు. యిద్దరము ప్రక్కప్రక్కగా స్పీడుగా ప్రయాణం చేసే ధన్యత పొందాను.

ఎలక్ట్రిక్ జారెడు కుర్చీని నా కుడిచేతిని పరికరాల కదలికలో నడిపించేస్తున్నాను. రిక్ నేను పోటీలు పడి స్పీడ్‌గా జారెడు కుర్చీలు నడిపించగా ఎదురుగా ట్రేలో వస్తున్న నర్స్‌ను ఢీ కొన్నాము. అన్ని వస్తువులు పడిపోయాయి. నన్ను స్పీడు తగ్గించుకోమని నిర్ధేశించారు. నా స్నేహితులు ముగ్గురు నవ్వారు. ఆ తర్వాత నేను జారెడు కుర్చీలో బయట రోడ్డు పై ప్రయాణిస్తూ చిన్న టీ దుకాణానికి వెళ్ళగా దారిలో కొందరు నవ్వి ఎగతాళిగా మాటలు విసిరేవారు, కొన్నిసార్లు బాధ కలిగింది. టీ కొట్టు యజమాని నాపట్ల చాల దయతో ఒడిలో పర్స్‌తీసి అవసరమైన డబ్బు తీసుకొని చిల్లర వుంచేసేవాడు. హాయిగా నవ్వేవాడు. యిలా ఆనందంగా నా జీవితం సాగిపోతూ. డిక్ నన్ను దగ్గరకు తీసికొని ఆప్యాయంగా మాట్లాడి వీడ్కోలు తీసికొన్నపుడు మరలా భవిషత్తుపై కోరికలు చెలరేగేవి. ఏది ఏమైనా నా జీవితం దేవుని చేతిలో ఉంచాను. అంతా ఆయన దయ, ఆస్పత్రిలో నా కొరకు నిర్ధేశించిన తారీఖు ఏప్రిల్ 15 రానే వచ్చింది. నేను డాక్టర్‌ని సంప్రదించాను. ఆ డాక్టర్ మాటలు నన్ను నిలువుగా కూలిపోయేలా చేసాయి. “జోనీ నీకు చేయి మామూలుగా వచ్చే అవకాశం లేదు యిలా జీవించాలి అంతే” నేను ఎన్నో కలలు కన్నాను. ఏదో మూల అనుమానం కల్గినా ఆశాభావంతోనే ఉన్నాను.

డాక్టర్ మాటలతో గుండెల్లో బాకులు దిగిన భావం కలిగింది. నాకతి ప్రియంగా భావించే భావి భర్తగా ఊహించుకున్న డిక్‌కు ఉత్తరము వ్రాసేసాను. నా కన్నీరు ధారాపాతంగా కారింది.

ప్రియమైన డిక్,

ఏదో ఒక సకారణంగా దేవుడు మన ప్రార్ధనలకు వ్యతిరేకంగా జవాబునిచ్చారు. నా జీవితంలో నా చేతులను తిరిగి ఉపయోగించలేనని డాక్టర్ సూటిగా చెప్పేసారు అనగా నేనెన్నటికీ యితరులపై ఆధారపడే వ్యక్తిగా అసహాయురాలిగా బ్రతకాలని దేవుని చిత్తంగా అర్ధమయింది. నేను నీ భార్యను ఎన్నటికీ కాలేను. నేను నిన్ను ప్రేమించినట్లే నీవు కూడా నన్ను ప్రేమిస్తున్నావని నాకు తెలుసు. మనపట్ల దేవునికి కేదో ప్రత్యేక ఉద్ధేశ్యముందని నా తలంపు. మనము మంచి స్నేహితులుగానే మిగిలిపోదాము.

డిక్, నీవు వేరే అమ్మాయితో స్నేహం కలుపుకోవాలని నా కోరిక. సరియైన అమ్మాయిని ప్రేమించడానికి దేవుని చిత్తం కనుగొని సాగిపో, నీవు కోరిన స్త్రీని నేను కాలేను. నేను చాల విచారిస్తున్నాను. మనము మంచి స్నేహితులుగానే మిగిలిపోదాం. నేను నీకు దక్కలేని అసహాయురాలైన సన్నిహితురాల్ని. నిన్ను ఏ కోరికా కోరలేని అభాగ్యురాల్ని. నీ జోనీ, అని వ్రాయలేని జోనీ. నేను ముగింపు వ్రాయడానికి చాల

శ్రమపడి దుఃఖించాను. నేను నిజంగా ప్రేమించాను. చాల ఆశించాను. స్పష్టంగా ప్రేమలో పడ్డాను. నేను అతనిని వదులుకోవాలనుకోలేదు. నేనిపుడు పెండ్లి చేసుకోలేను. నా అంగవైకల్యం అతి దారుణంగా అతనికి బాధించేంత భారం కారాదు. పెండ్లి కాకుండా అతనితో నిబంధన చేసికొనుట సభ్యతకాదు. ఇక నేను పెండ్లి చేసికోనని నిర్ణయించుకున్నాను. గతంలో డిక్‌తో చేసికున్న ప్రేమ బాసలన్నీ అడియాసలయ్యాయి. నా ఖర్మను నా గత పరిస్థితులను అవగాహన చేసికున్నాను.



అంగవైకల్యులు అనిపించుకోనే వారిలో నేను ఒకరినయ్యాను. కొందరు అభాగ్యులు కారు నడిపిస్తున్నారు. వంట చేస్తున్నారు. పనులన్నీ చేసికో గల్గుతున్నారు. వారికిష్టమైన వారిని ఆలింగనము చేతులు చాచి యివ్వగలరు. నేను యికనుండి మంచి నీళ్ళు త్రాగగలను. స్నానం చేసికోగలను, తలదువ్వుకోగలను, నాముఖానికి మేకప్ చేసికోగలను. యీ పనులన్నీ చేసేయగలనని నమ్మాను. కానీ నిజానికి అంగవైకల్యం గలవారు పూర్తిగా యితరులపై ఆధారపడగలరు.

నిజానికి నా ప్రమాద గాయం నన్ను కృంగదీస్తుంది. నేను పూర్తిగా యితరులపై ఆధారపడే అంగవైకల్యం కల్గి జీవితాంతం గడపాలని దేవుని చిత్తంగా అంగీకరించాను నా జీవితం యింతేనా?

## అధ్యాయము - 8

నా జీవితాన్ని దేవుడు స్పష్టంగా నిర్దేశించింది ఏమనగా, నా చేతులు పని చేయవు, అవి ఎన్నటికీ అదే అసహాయస్థితిలో వుండవచ్చు. డిక్ చెప్పిన వాక్యము నిజమైనదని తోచి నిబ్బరంగా మౌనంగా అంగీకరించుటకు నేర్చుకున్నాను. కాలిఫోర్నియా నుండి యిల్లు చేరాను. అమ్మ నాన్న, అక్కలు ఆనందపడ్డారు. నేను కష్టాల్లో ఉండగా నిలిచిన డయానా నన్ను చాల ఆదరించి ఊరడించి ధైర్యపరిచి ఉత్తేజపర్చింది. ప్రియమైన జోనీ, నీవు యింకా సమర్థవంతంగా జీవించగలవు. నీవలె నున్నవారు, గ్రుడ్డి వారు, మూగ చెవిటివారు తలలో మంచి తెలివిలేని వారుకూడా ధైర్యంగా బ్రతుకుతున్నారు. నీకు మంచి జ్ఞానముంది, మంచి స్వరముంది, కళ్ళున్నాయి, చెవులున్నాయి. అవన్నీ దేవుని కొరకు చాల సమర్థవంతంగా ఉపయోగించే నేర్పు ప్రభువిస్తారు నమ్ము. అని చెప్పిన డయానా మాటలు నాకు వింత

స్ఫూర్తి నిచ్చాయి. సరేలే అన్నాను. డిక్ నన్ను ఏ స్థితిలో నేనున్ననూ నేనే తనకు భార్యనని ఊహించు కున్నాడు గనుక ఏ స్థితిలోవున్నా పెండ్లి చేసికొని అది ఆశీర్వాదమని ఆశించి నన్ను కోరాడు.



నేను స్పష్టంగా నిరాకరించాను, ఒప్పించాను. చివరకు అసహాయతలో సరే అన్నాడు. ఇక క్రొత్త అమ్మాయిలను స్నేహం చేస్తే వారిని వెంట బెట్టుకొని నన్ను దర్శించేవాడు. నేను జారెడు కుర్చీకి పరిమితమయ్యానని గ్రహించాక చాల నిరాశ కల్గింది. కొండంత కోరికలతో కాలిఫోర్నియా వెళ్ళినను అద్భుతమేమి అనుభవంలోకి రాలేదని దిగులుగా నిద్రపట్టక చాల దిగులుగా నున్న నన్ను గమనించి జోనీ, నేవేమీ విచారపడకు నరకం నుండి మనల్ని తప్పించిన క్రీస్తును నమ్ము. నీవు నీచేతుల్తో నీ సృజనాత్మక శక్తితో గొప్ప పనులు చేయగలవు నమ్ము అని ధైర్య పర్చారు. నాన్న సరే మన కుటుంబంలో నీవు నీ చేతులు పనితనంలో ఎన్నో కార్యాలు చేసి ఈ తరానికి మంచి గుర్తులు జ్ఞాపకాలు మిగిల్చావు. నేనేమో పనికిరానిదానిగా నున్నాను. నావల్ల ఎవరికీ ఉపయోగం లేదు. దేవుడీ శిక్షనాకు ఎందుకిచ్చారు? మన కుటుంబంలో అక్కకు విడాకులెందుకు? ఆమె ఒకే ఒక కొడుకుకు మెదడు కేన్సర్ ఎందుకు దేవుడను మతించాడు? ఈ ప్రశ్నలన్నీ విని "అమ్మా జోనీ, దేవుడు సర్వము చూస్తున్న దేవుడు, మన మంచి కొరకే అనుమ తించాడని నమ్మాలి. ఆయన సర్వాజ్ఞాని, సృష్టికర్త. అంతే".

నేను నా పరిస్థితికి దేవుడే కారణమని నాలో కోపంపెంచుకొని నిరాశతో దిగులుగా ఎన్నో గత స్మృతులతో గడిపేదాన్ని నా స్నేహితులు స్విమ్మింగ్, గుర్రపు స్వారీకి వెళ్తూ నన్ను పలుకరించేవారు. నా బాయ్‌ఫ్రెండ్ జే సన్‌తో ఏకాంతంగా గడిపిన మధుర జ్ఞాపకాలు కేరింతలు కొడ్తూ నేను ఆడిన ఆటపాటలన్నీ నాకు సినిమా రీళ్ళలా నా మనస్సును కృంగదీసాయి. ప్రతిసారి నేను అసహాయస్థితిలో పాపపు తలంపులలో నలిగి సతమతమయ్యే సమయంలో దేవుని దూతవలె డయానా నాముందు నిలిచిదేవుని అపార ప్రేమను ఆయన చిత్తాన్ని సూటిగా జ్ఞాపకం చేసేది. జోనీ, నీవు చనిపోయి బ్రతికావని గుర్తించు. దేవుని చిత్తాన్ని వ్యతిరేకించకు. నా ఆలోచనలో పాపము దాగి వుండగా పైకి నవ్వుతూ లోపల బాధతో సుడులు తిరిగే దుఃఖాన్ని దాచేదాన్ని పాపపు తలంపులు కూడా చేసినంత

పాపమేకదా ! నాలో కోపం, వ్యభిచార తలంపులు ఎదురాడే మనస్సు యివన్నీ పాపాలు రోమా 8:38

ఇదంతా పాపపు తలపు ఫలితమే నాలో అలజడికి కారణమని గుర్తించాను. కృంగిన హృదయంతో మౌనంగా ప్రార్థించాను.

ప్రభూ, నా జీవితానికి ప్రత్యేక ప్రణాళిక నిర్దేశించావని నేను గ్రహించాను. నీ చిత్తం గ్రహించడానికి నీశక్తి నీయండి. నీ వాక్య శక్తిని గ్రహించేకృపనీయండి. ప్రియమైన నన్ను నా జీవితంలో నీ కొరకు సేవ చేయడానికి సహాయము చేయండి. నీ వాక్యాన్ని గ్రహించే ధన్యత నీయండి ఆమెన్

## అధ్యాయము - 9

1967లో నా ఘోర ప్రమాదం తర్వాత 2 సుదీర్ఘ సంవత్సరాలు జరిగాయి. అప్పటి బాధకంటే నేను మామూలు జీవితంతో జారెడు కుర్చీకి పరిమితమయ్యేగతి కల్గిన బాధ మరింత తీవ్రంగా బాధించసాగింది. కొన్నిసార్లు నిబ్బరంగా ఉన్నాను. కొన్నిసారు తీవ్రమైన నిరాశ, ఆదరించేది. నాకోసము సమయోచిత ఆత్మీయ హెచ్చరికలు డయానా, నాన్నగారి మాటలు ప్రోత్సాహం లేనిచో నేనెంతో దిగజారిపోయేదాన్నే.

నా స్వంత పనులకై జీవితాంతం యితరులపై ఆధారపడే జీవితాన్ని తలస్తే దుఃఖము కల్గేది. డయానా నా ప్రాణ స్నేహితురాలితో నాభయాలు భావాలు పంచుకొనేదాన్ని "డయానా, దేవుడు నా జీవితాన్ని సరిగ్గా వినియోగించు కోవాలని నా కోరిక" అన్నాను. నన్నో స్టీవ్ అనే మంచి స్నేహితునికి పరిచయము చేసింది. చిన్న వయసులో ఆత్మీయ పరిజ్ఞానంతో గొప్ప మనస్సున్న స్టీవ్ ఆప్యాయంగా పలుకరించాడు. విభిన్న వ్యక్తులపట్ల దేవుడు చేసే గొప్ప కార్యాలు గొప్పగా ఉంటాయి కదా! జోనీ అన్న మాటలలో పలుకరించాడు. ఏంటి చెప్తున్నావు అని? ప్రశ్నించగా నా చర్చిలో జరిగిన కార్యాలు చెప్పనా? ఒక దపంతులు సరిగ్గా విడాకులు తీసికొదలచారు. ప్రభువు ప్రేమ గుర్తించి మానుకున్నారు. ఒక త్రాగుబోతు క్రీస్తు ప్రేమ కనుగొని రక్షింపబడ్డాడు. ఒక అమ్మాయి వ్యభిచార పాపంలో నుండి తప్పించబడి విశ్వాసిగా మారింది. దేవుని అపారశక్తి వ్యక్తులను మార్చగలదని నేను కూడా గ్రహించాను.

స్టీవ్ ఆకర్షణీయులుగా ఆధ్యాత్మిక లోతుల్లో అనుభావం గల మంచి వ్యక్తిగా నన్ను తన మంచి మాటలతో ప్రభావితం చేసాడు. ఆ చిన్న వ్యక్తి స్టీవ్‌లో నున్న క్రీస్తుపట్ల ఉత్సాహం విశ్వాసము ఉరకలు వేసే ఉత్సాహకరంగానే సంభాషించేనేర్పు నాకు భిన్నంగా

వున్నాయని గ్రహించాను.

సరిగ్గా 16 సంవత్సరాల వయస్సులో ఎంతో ఆత్మీయ ఎత్తులో ఎదిగిన పరిపక్వ క్రైస్తవ విశ్వాసిగా జీవించే వ్యక్తులు అరుదుగా ఉంటారు. ప్రకాశవంతమైన నిబ్బరము, అధికార పూర్వకంగా ఒప్పింపజేయగల దృఢంగా మాట్లాడగల్గిన తీరుకై అవాక్కయ్యాను. దేవుని ప్రేమను స్పష్టంగా కనుపర్చగల నేర్పు స్టీవ్‌లో ఉంది. నీవు నాతో మరికొంత స్పష్టంగా మాట్లాడగలవా? అని అడిగాను. నేను మీ మధ్య ప్రతి బుధవారం వచ్చి వివరంగా బైబిలు స్టడీ చేయనా? అన్నాడు. నేను సరే అన్నాను. చిన్న వాడైన స్టీవ్ పెద్దవారికి దైవ సందేశాలందించ గల నాయకత్వ లక్షణాలకై ముగ్ధురాలయ్యాను. ఎంతో మంది బబిలు సత్యాల పట్ల సరియైన అవగాహనలేని వారైయున్నారు. దైవ వాక్యం కంఠతగా నేర్చుకున్న యువకుడు స్టీవ్, నిజమైన క్రైస్తవత్వ మనగా తెలిసిన బైబిలు జ్ఞానాన్ని క్రియాచరణలో అవలంబించారు. మంచి స్థాయిలో వాక్యం అర్ధవంతంకావాలి. స్టీవ్ వాక్యం చెప్పే కొలది నాలో ఖాళీగా నున్న ఆధ్యాత్మికత బహిర్గతమైంది. నా విశ్వాసం భక్తి లోతుల్లో లోటు నాకర్థమయింది. నా శరీరక మార్పులతో పాటు ఆత్మీయత పెంచుకోగల్గాను. ఒక మంచి మార్పుకోసం నా జీవితం ఆత్మీయ నమ్మకాల చుట్టు పరిభ్రమించసాగింది. నా ఒంటరితనంలో నా లోపాల్ని ఒప్పుకొని దేవుని ముందు క్షమాపణ అడిగాను, ప్రార్థించాను. ప్రభువా, నేను చాల తప్పుగా ఆలోచించాను. నీకు దూరంగా నున్నాను. నన్ను క్షమించు నీ వాక్యంలో నున్న మధురిమను స్టీవ్ నేర్పించి చూపించాడు. నాకు నీ సహాయంతో నీతో స్థిరంగా నిలిచే ధన్యత నీయండి ఆమెన్.

పరిశుద్ధాత్మ సహాయంతో నాకు ఆత్మీయ సత్యాలన్నీ వాస్తవంగా నిరూపణ కల్గింది. సకారణాలు లేకుండా దేవుడు హెచ్చరిక లందించడని అర్ధమయింది. ఉదాహరణకు పెండ్లికిముందు సెక్స్ అనుభవం కేవలం పాపం. అదేకాదు ముసలమ్మ ముచ్చట్లు అసూయ, అబద్ధము కోపం పాపమే. దేవునిచిత్తానికి వ్యతిరేకంగా చేసే పాపాలు సైతాను ప్రేరణ గనుక దాని నెదిరించాలి.




1కొరింధి 6:18

పాపము ఆరని అగ్ని. ఆ తపనను ఆర్పాలి. జే సన్‌తో కొన్ని పాపపు ఆలోచన్లున్నాయని తలంచానని పశ్చాత్తాపపడ్డాను. దేవుని క్షమాపణ అడిగాను. నిజాయితీగా ఆత్మన్యూనతా

భావాల్ని, వ్యభిచార ఆలోచనలకు దూరంగా జీవించాలని నిర్ణయించాను
కీర్తనలు 103:12

గతంలో నన్ను ఆత్మన్యూనతా భావాలు నేరభావం కల్గించిన జ్ఞాపకాలన్ని దూరపరిచాను. గుర్రాన్ని అమ్మేసాను హాకీకర్రలు విసిరేసాను. పాత ఆలోచనలన్నీ చంపుకున్నాను. నేనిక దేవునే నమ్మాలని నిశ్చయించాను. తరుచుగా ప్రార్థించాను ప్రభువా, నీ చిత్తం నెరవేర్చాలని ఆశిస్తున్నాను! ఆమెన్

**గతంలో నా పాప ఆలోచనలకై పశ్చాత్తాప పడ్డాను, స్టీవ్ వాక్యంలోని భావాలు వివరించాడు.**

1 హెబ్రీ 12:1
2 కొరింధీ 5:1-5
3 ఫిలిప్పీ 1:29

**దేవుని కొరకు శ్రమపడుటలో ఆనందం వున్నదని నమ్మాను.**

1పేతురు 4:12,13

శ్రమపడేవారు దేవునికి సన్నిహితులు. మంచిచేస్తున్నామనే నిశ్చయంతో భరిస్తారు. దేవుని భద్రతకై వారి శారీరాత్మలను అప్పగించుకుంటారు. సత్యమైనది విశ్వాసం. ఆ విశ్వాసం వాస్తవమైనది. స్టీవ్ రాత్రి పాఠాలు ఆసక్తికరంగా సాగాయి. అతను కాలేజికీ వెళ్ళవలసి వచ్చింది. కొన్నిసార్లు దయానా నాజారెడు కురీరచలో కూర్చుంటే నేను నా కుర్చీలో ఉండేదాన్ని.

మానసికంగా బలహీనముకానివారు అంగవైకల్యం గలవారిగా ఉన్నారు. నేను అసహాయిస్థితిలో ప్రార్థించిన ప్రార్ధనకు ఫలితమే స్టీవ్‌తోనా పరిచయం. అతని మాటలు నన్ను క్రొత్తగా క్రీస్తు ప్రేమలో కొనసాగే ధన్యత నిచ్చింది. నా అక్క కుమార్తె, కె ఆరోగ్యం క్షీణించుట నాకు దుఃఖంగా మారింది. ప్రభువు వైపే అందరం చూస్తూన్నాము.

మీ తలంపులన్నీ దేవుని వైపుకే మరల్చాలన్న స్టీవ్ మాటలు ఆచరిస్తున్నాము. నాన్న చెప్పిన మాటలు పదే పదే గుర్తుకు వస్తాయి. “మనపట్ల దేవుడేమి చేస్తున్నాడో ఆయనకు తెలుసమ్మా” దైవ వాక్యాలు కంఠత పెట్టేకొలది నాలో ధైర్యం పెరిగింది. బైబిలు చెప్పినట్లు శ్రమల ద్వారా క్రీస్తుతో సహవాసం అర్ధం కాసాగింది. నా శ్రమ నా బాధ నాజీవితాంతం ఉండేది. దీని అంతము నిత్య జీవము. స్టీవ్ నన్ను బహిరంగ సభల్లో

సాక్ష్యం చెప్పు ధైర్య పడగలవని కోరాడు. నాకు భయంగా ఉండేది. ఒకసారి యవనస్తుల కూటంలో సాక్షం చెప్పాలని వెళ్ళాను. ఆరంభించాక మాటలు తడబడ్డాయి. "క్రీస్తు నాకేమై వున్నాడో చెప్పాలని ఉంది. ఆయన చాల వాస్తవమైనవాడు. నాకు చాల శ్రమలు వచ్చాయి. ఆయన నమ్మదగినవాడు నా వలె మీరు తెలిసికోవాలని నా నిరీక్షణ నా చూపు శావ్యమై గొంతు తడారిపోగా ఆపేసాను. నేను సాక్ష్యమిచ్చే సమయంలో నా నోరు వాచిన భావం కల్గేది. నేనిక చెప్పలేనని స్టీవ్‌తో అన్నాను. అనుభవం నేర్పుతుందిలే అన్నాడు. నేను నేర్చుకోగల్గింది చెప్పుటకు తర్ఫీదుకావాలని స్టీవ్ ప్రోత్సాహంతో సెప్టెంబరు 15 నుండి జే, డయానా సహాయతో కాలేజీలో చేరాను. వారిద్దరూ నోట్స్ వ్రాసిపెట్టేవారు. భాష తర్జుమా, బహిరంగంగా మాట్లాడు ప్రతిభ నేర్చుకోగల్గాను. బయట ప్రపంచంలో గాలి, సూర్యుని వర్షం తాకిచూస్తూ ఆనందించేదాన్ని. నేను నోటితో వ్రాసినమాటలు పుస్తకంలో ముద్రించారు. దేవుని వాగ్ధానాలన్నీ నమ్మాలి. రోమా 8:20

యీ వాక్యం ఆయన ప్రేమించువారికే అర్ధంకాగలదు. అంతేకాదు దేవుని కుటుంబంలో రక్షణ పొందిన కుటుంబం వారికి చెందుతుంది. మన తిరుగుబాటు పాపం వల్ల దేవునికి దూరమవుతున్నాము. శిక్షకు పాత్రుల మగుచున్నాము. మన తీర్పుకు బదులుగా క్రీస్తు సిలువలో మరణించాడు. నీ నా పాపాలకు మరణం పొందాడు. ఎవరైన క్రీస్తు త్రాగ్యాన్ని నమ్మితే ఆయనకు లోబడితే నిత్యజీవం పొందు భాగ్యం లభిస్తుంది. ఈ పుస్తకము చదువుట ద్వారా పరిశుద్ధాత్మ మాహృదయాల్ని తలంపులను, ఈ సత్యాలను గ్రహింపజేస్తుంది. నిత్యజీవితంలో నిరూపణిస్తుంది. యింకా ఏమి చేయాలి? దేవుని కుటుంబంలో సభ్యుడవేనా తప్పదు మహిమలో ఆయనతో ఉంటాము.

## అధ్యాయము - 10

అది 1970 ఫిబ్రవరి నెల కెల్లీకి 5 సంవత్సరాల వయస్సు. మా పెద్దక్క లిండా కుమార్తై లిండా భర్త ముగ్గురు పిల్లల తల్లిని వదిలేసాడు. యిద్దరు బాబులను పోషించే బాధ్యతతోపాటు కుమార్తె మరణం అందరినీ కృంగదీసింది. ఆమె బయటప్రపంచాన్ని చూడ లేకపోయింది. చిన్నవయస్సు గలకెల్లీ నాతో చాల సన్నిహితంగా ఉండేది. మెదడులో కణితతో శ్రమపడి ఆమె చనిపోయింది దేవా ఎందుకు ఈ స్థితి కల్గింది? కెల్లీ చనిపోయిందెందుకు? యితర ప్రజలంతా బ్రతికి బాగా బ్రతుకుతుంటే మాకే శ్రమలు రావాలా?



ఆవేదనతో ప్రార్థించాను. ప్రతిదీ ఆధీనంలో ఉంచుకొనువాడే దేవుడు.

2 కొరింధి 3:18

అన్ని పరిస్థితులను శాసించేవాడు దేవుడే. నేను క్రొత్తగా పొందిన అనుభవంలో పరిస్థితి గ్రహించాను. దేవుని చిత్తంలో నా అంగవైకల్యం నన్ను నెమ్మదిగా నుంచి క్రీస్తు స్వరూపం నాలో నుంచగలదని నమ్మాను. నా జీవితాన్ని పౌలు జీవితం తోపోల్చి స్టీవ్ వివరించాడు.

నీకు సంభవించిన దుస్థితి దేవుని కార్యంకొరకే. పౌలు జైలులో సంకెళ్ళలో బందీగా నున్నాడు. కాళ్ళు చేతులు బందీగా నున్నాయి. నేను దేవుని దృఢంగా నమ్మాను. ఆంద్రూము భక్తుని మాటలు నాకునచ్చాయి. దేవుడు నిర్ణయా సమయాల్లో ఆయన కాపుదలతో, ఆయన తర్ఫీదులో, ఆయన సమయంలో ఆయన భరించినదానికంటే ఎక్కువ శ్రమనాకీయదు.

ప్రతి విషయంలో కృతజ్ఞత తెల్పమని పౌలు చెప్తూ వుంటారు. నేను ఆస్పత్రిలో లేనందుకు దేవునికి కృతజ్ఞత తెల్పాను. నా పక్షవాతం నాకు ఆశీర్వాదకరమని స్టీవ్ చెప్పగా నాకింకా గ్రహింపు లేదన్నాను. దైవ వాక్యాన్ని బాగా చదివి దేవుని సార్వభౌమత్యాన్ని గ్రహించుటకాశించాను. ఒక విద్యార్థి అతని తెలివిని బట్టి అతని చూపులను బట్టి గ్రహిస్తాము. ఒక ఆటగాడు అతడి ఆటలో విజయాన్ని బట్టి తన సామర్థ్యం గ్రహిస్తాము. యితరుల అభిప్రాయాలను, వారి ఆలోచనలను బట్టికాక, దేవుడు వ్యక్తిగతంగా భళా నమ్మకమైన మంచి దాసుడా, దాసురాలా అని మన సామర్థ్యాన్ని ఎంచినపుడే నిజమైన తృప్తి వుంటుంది. నాకు చేతులు కాళ్ళు పని చేయవని దేవునికి బాగా తెలుసు. నేనెలా కన్పిస్తానో, ఏమి ఆలోచిస్తున్నానో గ్రహించగలరు. ఆయన స్వరూపంలోకి నన్ను మార్చుకున్నారు. నాలో యింకా పని పూర్తి చేయలేదు.

ఎఫెస్సీ 2:10

బిల్ (Bill) అనే ఒక భక్తుడు ఒక మాట చెప్పారు. మన జీవితము దేవుడు గీసే చిత్రపటము. అదేమాట స్టీవ్ కూడా చెప్పాడు. దేవుని చిత్రపటంలో ఫ్రేమునీ జారెడు కుర్చీ ఫ్రేములను దేవుడిష్టపడడు. పటము నాణ్యతను చూస్తాడు. దేవుడే నాలో ఆయన చిత్త స్వరూపం ఏర్పరచుచున్నారు. నేనొక పాత్రగానె ఉన్నాను. నాలో దేవుడు దాచిన దీవెన నేనింకా గుర్తించలేదు.

మొదటిసారిగా నా అనుభవంలో కొన్ని సంవత్సరాల మానసికక్షోభ తర్వాత నాకు నిర్దేశింపబడిన జారెడు కుర్చీ నాకొక గొప్ప ఆశీర్వాదకరమైన సాధనమని స్పష్టంగా గ్రహించి దేవుని స్తుతించాను.

## అధ్యాయము - 11

దేవుని మహాకృపలో నా జారెడు కుర్చీతో జీవనంలో ఏదో ఆశీర్వాదాన్ని ఆయన చిత్తంలో దాగివుందని గ్రహించిన తర్వాత ఆశావాదంలో నాభావాలు మారినందున, నా అక్క నా స్నేహితురాలు జే, డయానా, నా అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసికొనేవారు. నాకు సరిపోయిన పొడుగు ప్యాంటు మంచి చొక్కాలు కొన్నారు. నా పరిస్థితి పట్ల నాకు చిరాకు బదులు సంతృప్తి కల్గింది. నా జారెడు కుర్చీ నాకు సుఖంగానే ఉంటుంది. దూర ప్రాంతాలు తిరగడానికి ఆశించేదాన్ని. 1970 వేసవిలో అనగా అప్పటికే నా ప్రమాదం తర్వాత 8 సంవత్సరాల తర్వాత అక్క జే, యింటిపక్కమ్మాయి నేను పాటల మీటింగ్‌లకు ఫిలడల్ఫియా వెళ్ళాము. (Gothard seman) ఆ సెమీనార్ అంటే యిష్టముండేది. పరిస్థితుల ద్వారా దేవుడు గరుకుగా నున్న ప్రాంతాలను చెక్క పను చేస్తూ విలువైన వజ్రాలను పొందవచ్చు. మనము ఎదుర్కొనె పరిస్థితులు సంఘటనలతో చాలాసార్లు చిరాకులు కల్గుతూనేవుంటాయి. పరిస్థితులన్ని దైవిక స్ఫూర్తితోనే ఎదుర్కొవాలి. నాలో నిబ్బరము రావడానికి చాల వ్యవధికావలసి వచ్చింది. నా పరిస్థితి దేవుని మహిమార్ధమే అని అనాలంటే చాల ధైర్యం విశ్వాసంకావాలి. నేనయితే క్రీస్తు స్వరూపము నాలో ఏర్పడుటకు యిష్టపడ్తూ నా శ్రమ భరించుటకు సంసిద్ధమయ్యాను. అది అంత సులభము కానిది. మా అక్క జే చెప్పింది. చిరాకు కల్గించే పరిస్థితులు ఎదుర్కొని దాన్ని జయించడానికి దేవుడు నాకొక అవకాశాన్నిచ్చారు.



నేను స్వయంగా ఏపని చేసుకొలేను నేను మూత్రం విడుదలకై ప్రత్యేక సంచి ఉంటుంది. ప్రతికొన్ని గంటలకు ఎవరో ఒకరు ఖాళీ చేసేవారు. ఆ రోజు నాదగ్గర ఎవరూ లేరు. నా ప్రక్కన మీటింగులో కూర్చున్న వ్యక్తి ఏదో వాసనవుందని గమనించి చిరాకు పడుటవల్ల నేను సిగ్గుపడ్డాను. ఈ అవమానం గూర్చి అది తీయలేదని చిరాకు పడే అవకాశముంది. దేవుడు నన్ను ముందుగానే

ఆధ్యాత్మికంగా కోపం చిరాకుపై జయమిస్తారని ప్రార్థించినందున ఓర్చుకున్నాను. ఆ సమయంలో నాకు సహాయపడే నా అక్కలపై ప్రత్యేక ప్రేమ పొంగి పారింది. కళ్ళనిండా నీళ్ళు నిండాయి. నా పట్ల ఎంతో సహనంతో నా పనులన్నీ చేస్తూ ఎంతో సమయాన్ని కేటాయిస్తూ చూపిన గొప్ప శ్రద్ధకై కృతజ్ఞతతో నేను ఆలింగనము చేసికొని ప్రేమ కనపర్చి కృతజ్ఞత తెల్పాను. జే అందుకున్న నా అభినందన ప్రేమకై చాల సంతోషించింది. మనం చేసే పని ప్రేమతో చేస్తే దేవుడు దానికి తగ్గ విజయాన్ని అందిస్తారు. భార్య భర్తల మధ్య సంబంధాలల్లో కూడా యిదే సూత్రం వర్తిస్తుంది. నా శ్రమలో నా దృక్పధమంతా నా చుట్టూ తిరిగేదికాని నేడు నేను యితరుల అవసరతల పట్ల నాపై ప్రతి ఒక్కరు చూపిస్తున్న ప్రేమపట్ల ప్రత్యేక శ్రద్ధ కన్పించసాగింది. ఎక్కువ అభినందించే మనస్సు ప్రభువిచ్చారు. వారి ప్రేమ శ్రద్ధ గొప్పది.

నేను నా చిత్ర లేఖన అభ్యాసాన్ని సంగీత కాంక్షను జ్ఞాపకం చేసికున్నాను. 1970 తర్వాత మరలా మేమంతా బైబిలు స్టడీ గ్రూపు పాటల గుంపుగా ఏర్పడ్డాము. (Young life, youth for church) యవ్వనస్తుల గుంపుగా ఆనందంగా ఆరంభించిన కార్యక్రమాలు ఆహ్లాదాన్నిచ్చాయి. నేను నేర్చుకున్న ఆధ్యాత్మిక పాఠాలు చదవరులందరికీ మేల్కొలుపు కావాలని నాఆశ. ఈ యవ్వనస్తులంతా నేర్చుకోవాలి. గతంలో నేను చాల అసహనంగా అస్థిరంగా, ఉండేదాన్ని ప్రతి ఒక్కరిలో నన్ను సిగ్గు, బిడియము, బరువెక్కువైన స్థితి, పళ్ళకు పట్టీ, విడాకులు తీసుకున్న తల్లిదండ్రులు ఎన్నో అంగవైకల్యాలున్నాయి. దేవుని వాక్యం సత్యమైనది. నాలో అంతర్గతంగా దాగిన ఎన్నో అనుభవాలన్నీ, అపజయాలు విజయాలన్నీ వారందరితో పంచుకున్నాను.

ఎన్నో ఎత్తైన ప్రదేశాల్లో తిరిగే యవ్వనస్తులంతా జోనీ నీకు ఈ అనుభవాన్నీ కావాలని లేదా? జవాబుగా సరిగ్గా కాదు. ఇక్కడ కూడా నాకు ఆనందంగానే ఉంది. దేవుని మంచితనాన్ని గొప్పతనాన్ని ప్రేమను తలపోస్తూ ప్రార్థించుటలో నాకు నిజంగా ఆనందంగా ఉంది. చాలమంది ఆనందంగా గ్రహించారు. క్రీస్తు కొరకు జీవించాలని చిన్న బిడ్డలందరినీ ప్రోత్సహించాను. మన తలాంతులను యితరుల ప్రయోజనార్థం వాడాలని తెల్పాను. నాకు గతంలో ప్రప్రధమంగా స్టీవ్ బైబిలు స్టడీ చేసాడు అతను బైబిలు కాలేజికీ వెళ్ళుట నాకు చాల ఆనందం కల్గించింది. నాతో దేవుని విషయాలు పంచుకోడానికి దూరమగుట బాధకల్గింది. ఈలోకానికి దేవుని బిడ్డ చనిపోగల్గితే దేవుని విషయా లేమీ చనిపోవు. ఎంత గొప్ప నిజము! నేను కాదు క్రీస్తు అన్నాడు స్టీవ్.

నాకు గొప్ప సత్యాలను పౌలు పత్రికలు నేర్పించావు అన్నాను. నిన్ను దూరం

చేసికోవడం నాకు కష్టమే అన్నాను. నీవు చిన్నవాడవయినా ఆత్మీయ గైడ్‌గా ఒక సంవత్సరం నన్ను ఆత్మీయంగా నడిపించావు. నీకు నా కృతజ్ఞతలు అన్నాను. జోనీ, దేవుడే నిన్ను వాడుకున్నాడు. నీకు పరిశుద్ధాత్మయే గొప్ప గైడ్. క్రీస్తులో నీపయనం సుఖంగా సాగాలి. దైవ వాక్యాన్ని బాగా కంఠతపెట్టు అది చాల ఉపయోగిస్తుంది. దేవుడు నమ్మకస్తుడని నమ్ము జోనీ అన్నాడు స్టీవ్.

స్టీవ్ దేవుడు అనుమతించిన మంచి విశ్వాసంగల స్నేహితుడు. నా జారెడు కుర్చీ జీవితంలో ధైర్యంగా దైవభక్తి నిలిపింది అతనే. చాలాసార్లు ఉత్తరాలు వ్రాసేవాడు. అతను తర్వాత దైవ చిత్తంలో పరిశుద్ధాత్మలో నన్ను సర్వ సత్యంలోకి నడిపిస్తు ఉచ్చరింప శక్యం కాని మూల్గులతో నన్ను ప్రార్థించ నేర్పిస్తున్నారు హల్లెలూయ.

## అధ్యాయము - 12

అది 1970 సంవత్సరం ఆకురాలు కాలము అనగా అక్టోబరు నెల నుండి నా జీవితం కొత్త మార్గంలో పయనించింది. దేవుడు ఎంచలేదు గనుక డిక్‌ను పూర్తిగా మరచిపోయి ఒంటరి జీవితానికి సిద్ధపడ్డాను. ఒంటరి ఆడవాళ్ళ జీవితం గూర్చి పుస్తకాలు చదివాను. ఒంటరిగా ఉంటూ తగిన భర్త దొరికితే పెండ్లిచేసికొనుట పొరపాటుకాదని పుస్తకాల్లో ఉంది. నా బైబిలు స్టడీ దివ్యంగా సాగుతుంది. నా స్నేహితుల పెండ్లికి నేను హాజరయ్యాను. కొందరికి తోడు పెండ్లికూతురుగా ముందు కూర్చునేదాన్ని, ఎన్నడూ గత ఆవేశ పూరిత సెక్స్ తలంపులు జేసన్ గానీ డిక్‌గానీ దూరమయ్యారన్న బాధ నాలో లేదు.

సరే ప్రభువా, నా మంచికోరి నామంచి జీవితానికి జారుడు కుర్చీని అంగీకరించే మంచి భర్త దొరికితే నేను అంగీకరించగలను అని ప్రార్థించి మౌనంగా ఊరుకున్నాను. అది నాజీవితంలో జరిగితే అద్భుతమే అని ఆలోచించేదాన్ని. నీ చిత్తమైతే నాతో తన జీవితాన్ని యిష్టంగా నడపగలిగే భర్తను నాకివ్వండి. నా భావోద్రేకాలకు భద్రతనిచ్చి తోడుగా నిలిచి నా కన్నీరు ముక్కు తడిని తుడిచేందుకు ఆదరణనిచ్చేందుకు ఆప్యాయత పంచేందుకు నేనున్నానని నిండుగ పలికే తోడుగావుంటే అదే భాగ్యము అని భావించాను. అద్భుతంగా 1982 సంవత్సరంలో అన్ని కోరికలకు సరిపడిన భర్త కెన్ లభించాడు. అది నా దీన ప్రార్థనల ఫలితమే. ఆ రోజుల్లో నా కృప నీకు చాలునని అభియమిచ్చి ధైర్యపరిచారు. నా ఒంటరి తనంలో నా శూన్యంలో నాకిపుడు తోడు కెన్ ఉన్నాడు గానీ గతంలో దేవుడే నాతోడు నీడ అండగా నుండి నన్ను నడిపించారు. ఆ తర్వాత డిక్ స్నేహితుడు బైబిలు స్టడీలో పరిచయమయ్యాడు. అతని పేరు డోనాల్డ్ (Donald) డాన్ అని పిలిచేవారము

అతని పని చాల వింతైనది రోడ్డుపై అనాధలు చెత్త పేపర్లు ఏరుకొనేవారి మధ్య సేవ చేసేవాడు. నా అధికారులు నాకీ ప్రాంతంలో పని యిప్పించారని తెలిపాడు. అతని ఆకారం చాల అందమైనది ఎత్తుగా చక్కని బ్రౌవున్ రంగు కండ్లతో అస్సీరియన్ ఇటాలియన్ జాతికి చెందిన విశ్వాసి అతి చురుకైనవాడు. చాక చక్యం గలవాడు. అతని వయసు 27 సంవత్సరాలు మా అందరి కంటె పెద్దవాడయిననూ మా స్నేహాన్ని చాల యిష్టపడేవాడు రోడ్డుపై నివసించే పిల్లలవలె అతని మాటలు నవ్వుకల్గించి వింతగా వుండేది. అతను కాస్త గుట్టుగా ఉండేవాడు. అతని లోపలి భావాలన్నీ త్వరపడి బయట పెట్టేవాడే కాదు. అతను చెప్పేమాటలు యితరులకు స్పష్టంగా అర్ధమయ్యే రీతిగా పట్టుదలగా ఉండేవాడు. అతని అపురూప భక్తి విశ్వాసాలు బలీయంగా వున్నందున నాకిష్టంగా ఉండేవాడు. నాతో చాల సూటిగా ఆప్యాయంగా మాట్లాడి, అతని అభిరుచులన్నీ తేటగా తెల్పాడు. ఆటల విషయాలు దేవుని గూర్చి, దైవ పరిచర్య గూర్చి వివరించాడు.

ఆ తర్వాత రోజు ఉదయాన్నే నన్ను చూడడానికి వచ్చినడాన్‌తో జే మాట్లాడింది. నేను వెంటనే జే సహాయంతో బట్టలుమార్చుకొని సిద్దమయ్యాను. డాన్ చాల సర్దాగా ఎన్నో అనుభవాలు, రక్షణ పొందిన అనుభవం, అతని సేవ దేవుని ప్రేమ, వాగ్ధానాలు గూర్చి హాయిగా మాట్లాడసాగాడు. అతను యింటికి వెళ్ళే ప్రయత్నం చేయనందున మధ్యాహ్నభోజనం రాత్రి డిన్నరు వరకు ఉండి వెళ్ళిపోతూ మరలా వస్తానన్నాడు. నాకెందుకో అతనంటే చాల యిష్టత కల్గింది. ఆ తర్వాత ఒకరోజు బైబిలు స్టడీలో డాన్ నన్ను పిలిచి 2తిమోతి 2:14 చదువు అని తెల్పాడు. అది సరియైన జవాబు గల్గినందున నేను ఆనందించాను. అతని సమయస్ఫూర్తి, దైవిక జ్ఞానానికి ఆశ్చర్యపడ్డాను. చాల సున్నితమైన మనస్సు, పరిపక్వత చేరుకున్న విశ్వాసి ఆ తర్వాత బైబిలు స్టడీలో మరలా కలిసి పలుకరించుకున్నాము. ఆ తర్వాత నేను ఒంటరిగా నున్నప్పుడు నన్ను సమీపించి జోనీ, నేను రక్షణ పొందక మునుపు ఆ తర్వాత ఎందరో అమ్మాయిలతో పరిచయం ఉంది గానీ,



నీవు నీమాట నీమనస్సు నాకెంతో నచ్చాయి. వేషధారణ గా చెప్పుటలేదన్నాడు. నా జీవితంలో ప్రవేశించి అలజడిరేపిన మూడవ వ్యక్తి డాన్ నేను కూడా నా భావాలు దాచకుండా నాయిష్టత తెల్పాను. ఒక రోజు సముద్ర తీరానికి నా జారుడు కుర్చీ కారులో నుంచి నన్ను ఒక సముద్ర తీరానికి తీసికెళ్ళాడు. నేను ప్రమాదానికి గురైన దినాలు

గిర్రున తిరిగాయి. అందమైన ప్రకృతి, మంచి తాజా గాలి, అలల అందాన్ని చూస్తూ చాల ఆనందిస్తూ వుండగానే నా జారెడు కుర్చీని నీళ్ళలోనికి తీసికొని వెళ్ళాడు. నాకు కాస్త భయం కాస్త ఆనందం కలబోసి ఏంచేస్తున్నావో డాన్ అంటూ అరిచే సరికి చుట్టు ప్రక్కనున్న జనాలు అయ్యోపాపం అంగవైకల్యంతో నున్న అమ్మాయితో యిలాగేనా చేసేది అంటూ వింతగా చూస్తూ జాలిపడేసరికి నేను ఆనందంగా నున్నందున తప్పుకున్నారు. ఆరోజుచాల ఆనందంగా గడిచింది. యిక బైబిలు స్టడీ ఎంతో ఆకర్షణీయంగా భక్తితో జరుగుతూనే ఉంది. యింతలో ఋతువుల మార్పుకూడా జరిగిపోయింది. నన్ను డాన్ ఎంతో ఆనందంగా పిక్నిక్‌లకు బయటప్రపంచం చూపించే మంచి స్థలాలకు తీసికొని వెళ్ళేవాడు. ఒక్కొక్కసారి కుర్చీ మడిచి నన్ను ఎత్తుకొని ఎత్తైన స్థలాలకు తీసికొని దుప్పటి పరిచి నన్ను కూర్చొన బెట్టి ఆనుకోనెలా ఉంచి ఆహారం పంచుకొని కబుర్లు చెప్పుకొనే వారం కొన్ని ప్రేమ ఊసులు కొన్ని భక్తి కబుర్లు, మరికొన్ని ప్రకృతి వర్ణన, యీ రీతిగా రోజులు ఆహ్లాదంగా గడిపే వారం. ఎక్కువ క్రైస్తవ విశ్వాసంలో అనుభవాలు మాట్లాడుట నాకిష్టతగా ఉండేది. నేను నా ఆలోచనలతో చాల పరిమితంగా ఉంటూ, విపరీత పరిస్థితులు ఎదుర్కోకుండా జాగ్రత్తపడేదాన్ని.

1971లో వసంతకాలం ప్రవేశించింది. రోడ్డుమీద పిల్లల పరిచర్య డాన్ నమ్మకంగా చేసేవాడు. ఒక్కొక్క సారి అతని పనిని గమనిస్తూ చాల ముచ్చట పడేదాన్ని ఒకరోజు నన్ను సమీపించి “జోనీ, నిన్ను ప్రేమిస్తూన్నాను” అన్నాడు. నీవు నన్ను ప్రేమిస్తున్నావు సరే నీవు నాకు మంచి స్నేహితుడవు నేను కూడా నిన్ను ప్రేమిస్తున్నాను. కళ్ళల్లోకి చూస్తూ “జోనీ, నిజంగా నీతో నేను ప్రేమలో పడ్డాను” అన్నాడు. నేను వెంటనే యిష్టపడలేదు. నా పరిధిలో జాగ్రత్తగా ఉన్నాను. నేను యిద్దరి ప్రేమికులను దూరం చేసుకున్నాను. నా అనుభవాలన్నీ డాన్‌తో చెప్పాను. నా ప్రియమైన స్నేహితురాలితో నా అనుభవం చెప్పగా, జోనీ చాల జాగ్రత్తగా మెలుగు అని సలహాయిచ్చింది.

## అధ్యాయము - 13

నేను ఎంతో ఆశతో మూడవ స్నేహితుడి స్నేహం కోరి ప్రార్థనా పూర్వకంగా దేవుని వాక్యం గూర్చి చర్చిస్తూ దగ్గరవుతూనే ఉన్నాము. ఎంతో ఆహ్లాదకరంగా జీవితం సాగిపోతుంది. నా స్నేహితురాలు డయానా కూడా ప్రేమలో పడింది. అతని పేరు (Frank) ఫ్రాంక్. 1971 జూన్ నెలలో వారి వివాహం ఘనంగా జరిగింది. మా యింటికి దగ్గరగా (Sykesvella) యిల్లు తీసికొని సామాను సర్దుకొని హాయిగా వివాహ జీవితం ఆరంభించారు. నా పట్ల ప్రేమ ఏ మాత్రము తగ్గలేదు. తరుచుగా నా దగ్గరకు వస్తూ పరిచర్య చేస్తుంది.

నా అక్క "జే" కూడా చాల పాత యిల్లు కొనుక్కుంది. నేను జే తో డయాన, ఫ్రేంక్, మరొక అక్క కాథీ భర్తతో దగ్గరగా యిళ్ళుండుట వల్ల అందరూ నాకు తగిన సహాయం చేస్తూ నన్ను సంతోష పెడ్తున్నారు. అక్క జే యింటికి మరొక అందమైన గది నా కొరకు మా అమ్మ నాన్న సిద్ధపర్చి, చాల విశాలమైన బల్ల అమర్చారు. అందరూ కలిసి కూర్చునే వసతి వల్ల ఆనందంగా కాలము గడిపే ధన్యత నన్ను చాల ఆనందపర్చు చున్నది. చాల ప్రశాంతత గల ప్రకృతి అందంగా నిలిచిన స్థలము గనుక అది దేవుని కృపగా సంతోషించాము. నా బలహీన స్థితిలో నన్ను ప్రేమించే వ్యక్తులను బట్టి వసతి బట్టి దేవునికి కృతజ్ఞత చెల్లించాను. డాన్ నా ప్రియుడిగా నిలిచాడు. ఎక్కువ సమయం నాతో గడిపేవాడు. సముద్ర తీరానికి నన్ను స్వయంగా తీసికొని వెళ్ళేవాడు. అవసరమైన సమయాల్లో నన్ను మోసేవాడు. మూత్రం సంచి మార్చేవాడు. చాల నమ్మకంగా ప్రేమించుట నన్ను ఆశ్చర్యపర్చేది. నేను అంగ వైకల్యము గల వ్యక్తిగా నన్ను చూడక ఒక అందమైన అనుకూలమైన మంచి అమ్మాయిగా నన్ను చూచుకొనేవాడు. చక్కని సంభాషణలు, జోకులు నవ్వులతో కాలము సర్దాగా గడిచేది. నా అక్క డయాన నన్ను చాలసార్లు డాన్‌తో పరిచయం ఎక్కువ మంచిదికాదని హెచ్చరిస్తూనే ఉన్నారు. గతంలో ఎవ్వరూ సన్నిహితంగా ఉండనంత చనువుగా నాకు దగ్గరవుతూ వున్నాడు. క్రీస్తును బట్టి సన్నిహితులుగా కాక ప్రేమించే వ్యక్తిగా నాకు దగ్గరవుట అక్కలు భయపడేవారు. ఒకరోజు డయానా నా ప్రియమైన స్నేహితురాలు సూటిగా డాన్‌తో సంభాషణ కొనసాగించింది. "ఇదిగో డాన్, నీవు జోనీతో చాల ఎక్కువ సన్నిహితంగా మెలుగు చున్నావు. జోనీ నీతో ఎట్లుంటుంది? డయానా, నేను జోనీని ప్రేమిస్తున్నాను. అన్ని సమస్యలు నాకు తెలుసు. ఈ సంబంధం పట్ల సమస్యలు గూర్చి ఆలోచిస్తూనే ఉన్నాను. పెండ్లయితే కలిసి జీవించుట గూర్చి ఆలోచిస్తారు. నేను కూడా ఆలోచిస్తూన్నాను. నేను పెండ్లి చేసికుంటాను. ఆ సమస్యలన్నీ నేను సరిగ్గా సమర్థించ గల నేర్పు వుందని నమ్ముతున్నాను. "యీ మాటలన్నీ డాన్ చాల నమ్మకంగా చెప్పాడు. డయానా వెంటనే జోనీని చేరి డాన్ నీవంటే యిష్టపడుచున్నాడు. కానీ నాకెందుకో పూర్తి నమ్మకము రావడం లేదు జోనీ అంది.

ఒక రోజు డయానా, నా ప్రాణ స్నేహితురాలు, జోనీ, నీవు నిజంగా ప్రేమిస్తున్నావా, డాన్‌ని నమ్ముతున్నావా" అని అడిగింది. నాకు అతనంటే ప్రేమ ఉంది. అది చాల భయం కల్గించే సత్యమే" అన్నాను. డాన్ చాల స్పష్టంగా నాతో చెప్పాడు. జోనీ, మనయిద్దరము బాధ్యత గల వ్యక్తులమే మన ప్రేమను మనము జాగ్రత్తగా కాపాడగలము. "నేను నీ కన్ని సపర్యలు చేయగలను. స్నానం చేయించగలను భోజనం సర్దిపెట్టగలను. ఇల్లు శుభ్రము చేసి యింటి పనులన్నీ చేసేస్తాను" అన్నాడు.

నేను కొంచెము సంశయించాను “డాన్, నేను అందరి ఆడపిల్ల వంటి స్థితిలో లేను. ప్రతి ఆడపిల్ల చేయగల్గిన పనులేమీ చేయలేను. నేను అన్ని విధాలా సంతృప్తిని యిచ్చే స్థితిలో లేనని ఒప్పుకున్నాను. సెక్స్ కూడా ప్రాముఖ్యమైనదే కదా! నా మాటకు “నా దృష్టిలో జీవితంలో సెక్స్ ప్రాముఖ్యము కాదు జోసీ” అన్నాడు. నిజానికి నాకు ఏ రకమైన స్పర్శ అనుభూతి నాకు లేదు యింత కన్నా బలహీన పరిస్థితులున్నవారు సంతోషంగా జీవిస్తున్నారని అభయమిచ్చాడు.

ఎందుకో డాన్ నా పట్ల పూర్తి ప్రేమ చూపిస్తూ ప్రతి ప్రేమికుడి వలె ప్రవర్తిస్తూ ముద్దుపెట్టాడు. అ సంకల్పిత ప్రతీకార్య చర్యగా నేను కూడా జవాబుగా అతనికి ముద్దుపెట్ట గల్గాను. కానీ నా మనస్సులో బిడియమింకా పోలేదు. నాకు కాళ్ళు వుంటే ఎంత ఆనందంగా ఉండగలనో అదే ఆనందంగా ఉండసాగాను. దేవుడే మమ్ములను దగ్గరకు చేర్చాడని తలంచి యిద్దరము ప్రార్ధించేవారము. యిదే దేవుని చిత్తమేమోనని అక్క జేతో స్నేహితురాలు డయానాతో చెప్పాను. నా జీవితానికి ఆనందమిచ్చారు. 3 సుదీర్ఘ సంవత్సరాలు ఎన్నో శ్రమలు పడ్డాను. దేవుడు నా బాధల్లో ప్రతిఫలంగా ఈ స్నేహం నాకిచ్చారు. డాన్ నాకు ప్రార్ధనలకై జవాబుగా ప్రభువు గిఫ్ట్ అని భావిస్తున్నాను. సమయమున్న యిద్దరము వివాహం చేసికోవాలి. యిద్దరము దైవసేవ చేయాలని చాల చాల ఆశించాము తరచుగా బైబిలు వాక్యాలు ధ్యానించేదాన్ని నీతిగా నడిచేవారికి దేవుడు ప్రతిఫలము దాచి ఉంచుతారు. ప్రతి మంచి బహుమానం దేవునినుండే పొందగలము. డోనాల్డ్ నాకు మంచి గిఫ్ట్. పరిపూర్ణమైన గిఫ్ట్. యిదే మాట అక్క జేతో చెప్పాను. “యింకా నాకే మీ వాక్యాలు చెప్పవద్దు” అంది. అక్కకు స్నేహితురాలికి నా పెండ్లి పట్ల డాన్‌తో పూర్తి నమ్మకము లేదు. యిష్టత కూడా లేదు.

నేను డాన్ (Donald) కోసం ఒక మంచి పద్యాన్ని వ్రాసుకున్నాను. దాని అర్ధమేమనగా అందమైన ప్రకృతి సౌందర్యం ఉదయకాలము, సాయంకాలము నా దేవుడు సుందరంగా సృష్టించారు. అన్ని వేళలా నేను నిన్ను స్తుతిస్తాను. యీ అందమంతా నా కోసమేనా ప్రభూ మౌనంగా నిద్ర కాలంలో నిన్ను స్తుతిస్తాను. ఆనందిస్తాను. అవిరామమైన తలంపులు, కలలు గతంలో భవిష్యత్తులో యివన్నీ వాస్తవకాలంలో నిన్ను నిండుగా స్తుతించుటకే అవన్నీ నాకొరకే నా ప్రభూ. యీ ఆనందంలో నేనొక మామూలు స్త్రీని, నేను జారెడు కుర్చీలో పరిమితమైన స్త్రీని గానీ ప్రేమ పొందగల్గిన స్త్రీగా వున్నాను. అది దేవుని కృప ఆ రోజుల్లో డాన్ సమయమంతా నాతోనే ఉండాలనే స్వార్ధమైన భావాలు వుండేవి.

కొన్ని సార్లు యవ్వనంలో నున్న యువతీ యువకులు మమ్ములను దర్శించుటకు

రాగా డాన్ వారితో అతి సన్నిహితంగా మెలిగిన సమయాల్లో నాకు అసూయ కల్గేది. ఒక్కొక్కసారి దేవుని వాక్యంపై ఏకాగ్రత తగ్గేది. ఒక్కొక్కరోజు డాన్ నన్ను చూచుటకు రాలేనపుడు “నీవెందుకురాలేదు? అని విసుక్కొనే దాన్ని నా ఆలోచలన్నీ డాన్ చుట్టూ పరిభ్రమించసాగాయి. నేను బుద్ధిహీనంగా ప్రవర్తించుట కారంభించాను. డాన్ నన్ను కోప్పడేవాడు. సకారణాలు లేని భయాలు నాలో నిండివుండేవి.

“మనకోసం కొంత సమయం వెచ్చించాలి జోనీ” అన్నాడు. అంతే కాదు కొంత కాలము నేను, నీవు చాల దూరము తిరిగి వద్దామా? ఐరోపా 1972 జనవరిలో వెళ్దామని వుంది అన్నాడు. ఏదో రీతిగా నానుండి దూరంగా ఉండాలని ఈ రీతిగా ప్రణాళిక వేసాడని నేను అనుమానపడ్డాను. నా ఆలోచనలకు తగినట్లుగా డిక్కీడేన్‌తో పాటు డాన్ దూర ప్రాంతాలకు వెళ్ళిపోయాడు. మా బంధం గూర్చి నాకు చాల భయంగానే ఉంది.

నన్ను ఎంతో భక్తిగా నిబ్బరంగా నా అంగవైకల్య జీవితము తప్పదని ధైర్యంగా జీవించే రోజుల్లో నాకు లేనిపోని ఆశలు కల్గించిన డాన్ నన్ను చేయి వదిలేస్తాడా? నాతో రాజీపడలేడేమో యీ ప్రణాళిక మీకు తగదేమో! యీ ఆలోచనలతో సరిగ్గా 3 వారాలు గడిచిపోయాయి. ఈ మధ్య కాలంలో చాల ఉత్తరాలు ఫోనులు అన్ని ప్రాంతాల నుండి నాకు అందాయి. నన్ను మిస్ చేస్తున్నానని ప్రేమిస్తున్నానని ఆశావాదంగానే కన్పించాయి. నా ఆలోచనలకు విభిన్నంగా చాల ఆప్యాయంగా నన్ను గ్రీట్ చేసి నన్ను ఆనందపర్చాడు. ఎంతో ప్రేమ కనపర్చాడు. ఎందుకో దేవుని చిత్తంలో నాకు స్వస్థత దొరికితే అందరి అమ్మాయిల వలె నా స్నేహితురాలు డయానా వలె నాకు కూడా కుటుంబ జీవితముంటుంది అన్ని కోరికలు తీరగలవని ఎందుకో చిన్న ఆశ క్రొత్తగా ఆరంభమైంది. నేను అందరికంటే ఎక్కువ కష్టాలు భరించాను. యిపుడైన నాపై దయకల్గి స్వస్థత యిస్తారేమో! యిప్పటికే చాల పాఠాలు నేర్చుకున్నాను. విశ్వసించడంలో ఏమీ లోపం చేయలేదు. శారీర సంబంధంగా ఆలోచిస్తే నాకు స్వస్థతకు చాన్స్ లేదు. నా గాయము శాశ్వతమైనది కాని దేవునికి అసాధ్యమైనదేమైనా కలదా? అదే వాగ్దానం నా ముందు నిలిచింది. క్రీస్తు ఈ లోకంలో అన్ని రకాల పక్షవాత రోగులను, యింకా చనిపోయిన వారిని బ్రతికించలేదా? నేటికి ఎందరో భక్తుల ద్వారా స్వస్థతలు జరుగుచూనే వున్నాయి. శాశ్వతమైన రోగాలు కొన్ని, స్వస్థతకు చేరనివి, అసాధ్యమైన కేసులెన్నో ప్రమాదంలో గాయాలు బాగయిన సాక్ష్యాలు వింటూనే వున్నాము.

నేను డాన్‌లో ఏకాంతంగా ప్రేమ సంభాషణల సమయంలో యాకోబు (యాకోబు 5:15) 5 వ అధ్యాయంలో నీతిమంతుని ప్రార్థన బహు బలము కలది. రోగిని స్వస్థపర్చునన్న

వాగ్దానం నమ్మాలని ఎంతో ఆశ ఉదయించింది. అంతే కాదు యోహాను 14,15 అధ్యాయాలు చదువుకున్నాము. ఎంతో ధైర్యము క్రొత్త ఉత్సాహం నిరీక్షణ కల్గాయి.

దేవుని చిత్తాన్ని కనుగొనుటలో అన్ని పరిస్థితులలో, దేవుని ప్రేమపై విశ్వాసము, దైవ వాక్యాల పట్ల స్థిర నిశ్చయిత, పరిశుద్ధాత్మపై నిండుగా ఆధారపడుట ఆవశ్యకమని గ్రహించాము. ఇక మా జీవితాలు కలిసి పంచుకోగలమని చాలా నమ్మాము. యిదే భావాన్ని నా ప్రాణ మిత్రురాలైన డయానాతో చెప్పుకున్నాను. “నాకు దేవుడు స్వస్థత యిచ్చి ఆనందం కల్గిస్తాడని ఆశ కల్గుతుంది డయానా” అన్నాను. జోనీ, నీకు బాగా తెలుసు నీవు నీ అంగవైకల్యాన్ని అంగీకరిస్తూ కాలిఫోర్నియా ఆస్పత్రిలో డాక్టరు సూటిగా చెప్పిన నగ్నసత్యాన్ని నమ్మావు కదా! ఎన్నటికీ నీ జీవితం జారెడు కుర్చీకి పరిమితమై యితరులపై ఆధారపడే స్థితిలో నున్నావు. సంతోషంగానే దేవుని ప్రేమిస్తున్నావు. యిపుడు క్రొత్త ఆశలేమిటి? దేవుని చేతిని నీవు మెలి త్రిప్పుచూ విసిగిస్తున్నావనిపిస్తుంది. ఎందుకు చేయవని బెదిరించి ఖంగారు పెడ్తున్నట్లుంది సుమా! నాకు బాగా తెలుసు నీవు యీ రీతిగా ఎపుడూ మాట్లాడగలవు కాస్త చిరాగ్గ జవాబిచ్చాను. నీవు దేవుని స్వస్థతా శక్తిపై నమ్మకం పెట్టుకో అన్నాను. ఆతర్వాత డాన్‌తో మా పరిస్థితులు దేవుని నమ్మి స్థిరంగా ఉండే రీతిగా భారంతో ప్రార్థించాము. నేను నా స్నేహితులతో కూడా చెప్పేసాను. దేవుడు నాకు స్వస్థతనిస్తారనే ఆశ వుందని అతి త్వరగా స్వస్థత కావాలని యిద్దరము ప్రార్థించాము. “ప్రభువా, నీవు సమర్థుడవని స్వస్థత నిచ్చేవాడవని మాకు విశ్వాసముంది. మేము ఆరోగ్యంగా ఉంటే మరింత సమర్థతతో నీ సేవ చేయగలము” అని యిద్దరము ప్రార్థించుచుండగా నేను కూడా మాట కలిపాను. ప్రభువా, నీవు నాకిచ్చిన శ్రమల ద్వారా నమ్మకము ఓర్పు అనే పాఠాలు నేర్పినందుకు వందనాలు. నా శ్రమలోనే విలువైన పాఠాలు నేర్చుకున్నాను. నీ వాగ్దానాలను బట్టి నన్ను స్వస్థపర్చుట ద్వారా నీవే మహిమను పొందగలరు. యింతలో స్వస్థతకు ప్రాధాన్యతనిచ్చే సంఘమునకు వెళ్ళాము. ఎందరో స్నేహితులు మమ్ములను చర్చికి కారులో తీసికొని వెళ్ళారు. యాకోబు 5:15లో ప్రకారము సంఘ పెద్దలు నాపై నూనెలో చేతులుంచి వాక్య ప్రకారము వాగ్దానాలు చదివి భారంతో ప్రార్థించారు. మాకున్న పూర్ణ విశ్వాసంతో అంకిత భావంతో ఆత్మీయ నిబంధనతో మా పూర్ణ శక్తి పూర్ణాత్మతో ఆయనను ఆశ్రయించి నమ్మి ప్రార్థించాము వెంటనే జవాబు రానందుకే మాత్రం నిరాశపడలేదు. మెల్లగా స్వస్థత రావచ్చునని ఆశించాము. నాకు ప్రమాదం జరిగిన రోజు నుండి నేటి వరకు కొంత ఆరోగ్యంలో పనులలో మార్పు పొందాను. అదే కారణాలను నమ్మాను. యీ రీతిగా ఎన్నో స్వస్థత కూడికలకు హాజరయ్యాను. నేనిక ఏ మాత్రము స్వస్థతకు యోగ్యురాలను కానని గ్రహించేసాను. నేను నా పరిస్థితి అంగీకరించినమా,

కొంత ఆశ చిగురించినందున కాస్త నిరాశ చిరాకు ఆవరించాయి. ముఖ్యంగా పెండ్లి చేసి కోదలచిన డాన్ నేను నిరుత్సాహపడ్డాము. ప్రార్థనలకు జవాబు రానందున డాన్‌లో వింతైన మార్పు ఆరంభమైంది. నాతో సంతోషంగా గడుపుటకు నిరాసక్తత చూపించాడు. అంతలో దేవుని చిత్తంలో ప్రతి విశ్వాసిని కలిపెట్టి చూచుకొనే దేవుడు నా బలహీన స్థితిలో మరొక భక్తి విశ్వాసము ప్రేమ గల స్నేహితుడైన స్టీవ్‌ను నా దగ్గరకు పంపారు. గతంలో చాల నిరాశతో నుండగా ఆస్పత్రిలో నన్ను ఆత్మీయంగా ఆధ్యాత్మిక లోతుల్లోనికి పౌలు పత్రికలు పరిచయం చేసిన ప్రియమిత్రుడు. స్టీవ్ బైబిలు కాలేజీ విద్యార్థిగా నున్నాడు. సెలవులలో నన్ను దర్శించాలని వచ్చాడు. నా ప్రియ స్నేహితురాలు డయానా పరిశుద్ధాత్మ ఉనికి వలె నాతోనే ఉండేది.

మేము ముగ్గురము తీరిగ్గా చర్చలో పడ్డాము. నా ప్రార్థనలకెందుకు జవాబు రాలేదు అదే ప్రార్థన చర్చనీయాంశము. స్వస్థత దేవుడివ్వడని ఎందుకు ఆలోచిస్తున్నావు జోనీ అని డయానా ప్రశ్నించింది. నాకేమి అర్థం కావడం లేదన్నాను. వెంటనే స్టీవ్ జవాబిచ్చాడు. నేను హెబ్రీ 11 అధ్యాయాన్ని బాగా చదివాను. మీకు గుర్తుందా? అనేక విశ్వాస వీరుల జాబితా ఉందికదా! అన్నాను. యీ అనుభవంలో రెండురకాల వ్యక్తులున్నారు. కొందరి విశ్వాసమునకు ప్రతిఫలం లభించింది. కానీ  మరికొందరికి లభించలేదు. ఎన్నో అద్భుత స్వస్థతలు లభించినవారు కూడావున్నారు. ఎన్నో అద్భుత సంఘటనలు ఎదుర్కొని విజయన్ని సాధించారు. కొందరు కనబడే ప్రతిఫలము పొందలేదు. అన్న మాటలు విని స్టీవ్, నేను రెండవ కోవకు చెందినట్లా? వెంటనే స్టీవ్ తన స్వంత ధోరణిలో బైబిలు వాక్యపరంగా ఎప్పుడు మాట్లాడే సమర్థతతో జోనీ, 2కొరింధి 5వ అధ్యాయములో మన శరీరము మట్టిలో కలిసే అశాశ్వతమైనది. శాశ్వతమైన మహిమ దేహాల్ని నిత్వత్వంలో చూస్తాము. నీకే స్వస్థత. ప్రార్థించిన భక్తుడు చెప్పినదేమి? దేవుని చిత్తంలోనే స్వస్థత ఉంటుంది అన్నాడు కదా! ఒక వేళ నీకు మహిమ దేహం లభించేవరకు నీకంటూ స్వస్థత లేదని నమ్మగలవా? ఎందరికో స్వస్థత లభించింది కదా! స్టీవ్, అయితే ఆయన సార్వభౌముడు. సర్వచిత్తము దేవునిదే. ఔనా అన్నాడు. వెంటనే నా స్నేహితురాలు డయానా మాట కలిపింది. అత్యద్భుతంగా స్వస్థత లభించిందంటే దానికి సకారణాలుంటాయి. కొన్నిసార్లు వాక్యం కరువైన ప్రాంతాల్లో, అనాగరికుల మధ్య గొప్ప స్వస్థతలుంటాయి. ఒక స్వస్థత ఆ శ్రమ ప్రజలందరినీ రక్షించగలదు. సమరయ స్త్రీ జీవిత మార్పు ఆ ఊరిని రక్షించింది ఔనా? పుట్టిగ్రుడ్డి వాని స్వస్థత అనేకులలో నమ్మకం కల్గించింది. వారందరినీ క్రీస్తులో ఆకర్షించుకొనుటకై దేవుని చిత్తమని నమ్మాలి. కొన్నిసార్లు గొప్ప అద్భుతాలు ప్రెస్‌వారు ప్రచురించగా దేవునికి రావలసిన మహిమ మరొకరు పొందుతారు అది దేవుని చిత్తం

కాదు. “దేవుని చిత్తంలో అందరికీ అన్ని జరగవని నా నమ్మకం” డయానా తెల్పింది. కొన్నిసార్లు మన సమస్యలు దేవుని మహిమకు మన మంచికే జరుగుతాయి. స్టీవ్ మరలా మాట కలిపాడు. క్రీస్తు శక్తిని గూర్చి ఒక గ్రీకు మాట తెలుసా (Dunamous) డ్యూనామోస్, అనగా (Dynamic) డైనమిక్ లేదా (Dynamo) దీనికి అర్థము గొప్ప శక్తి విస్ఫోట శక్తి. ఈ శక్తులు రెండురకాలు వినాశనము కల్గించేవి ఉపయోగపడేవి వుంటాయి. నిన్ను లొపరచుకొనే శక్తి వల్లనే నీవు నీ కుర్చీలో జీవించుటకు సిద్ధపడి కొనసాగుచున్నావు. స్టీవ్ మాటలు నాకు చాల నచ్చాయి, చాల ధైర్యము వచ్చింది. అంతలో అనుకోని మరువలేని మరపురాని భయంకర సంఘటన నా జీవితంలో ఎదుర్కొన్నాను. నాకు 1967లో జరిగిన ప్రమాదములో ఎదుర్కొన్న నిరుత్సాహము వంటి గొప్ప శోధన బాధ కల్గింది. ఒక శ్రమ శారీరకమైనదైతే యీ బాధ కేవలము మానసికము నా శరీరము పనిచేయలేనిది కావచ్చు, నాకు దేవుడు ఆలోచించే విజ్ఞానము పూర్తిగా వుంచాడు. ఆ అద్భుతవరంతో నేను ప్రపంచమంతా తిరిగి మాట్లాడగల్గుచున్నాను. పుస్తకాలు వ్రాయగల్గు చున్నాను. అనేకులు నావంటి అభాగ్యులకు స్ఫూర్తి నిచ్చి జారెడు కుర్చీలనిచ్చి ధైర్యం చెప్పు సమర్థత కల్గియున్నాను. ఈ మానసిక క్షోభకూడ దేవుని ప్రణాళికలో ఒకటిగా నమ్ముచున్నాను. కాలము సవ్యంగా సాగిపోతుందని భ్రమలో నుండగా కొన్ని నెలల తర్వాత డొనాల్డ్ టూరు నుండి వచ్చేసాడు. కోటి కోరికలతో ఎదుర్కొన్నాను. ఎన్నో కబుర్లు చెప్పాడుగానీ అవన్నీ వ్యక్తిగతంగా కాదు. చివరకు ఏదో చెడు ఎదుర్కొంటానేమో నన్న భయంతో మౌనంగా డాన్ మాటలు వినసాగాను. జోనీ, నేను న్యూయార్క్‌లో (Young life camp) యవ్వనస్తుల క్యాంపుకు వెళ్ళాలి. రేపు నా ప్రయాణం ముంది. నేను నీకు వీడ్కోలు చెప్పాలని వచ్చాను అని చెప్పాడు. (Good Bye) గుడ్‌బై చెప్పాడెందుకు? అని కాస్త ఆలోచించాను. “డాన్, ఎందుకు గుడ్‌బై అన్నావు?” అని సూటిగా అడిగాను. నేనీరీతిగా చెప్పుచున్నందుకు చాల చింతిస్తున్నాను. నీలో ఆశలురేపకుండా వుండవలసినది కేవలము నేను త్వరపడి చేసిన పొరపాటు నిర్ణయమే. నిన్ను ముద్దుపెట్టుకొకుండా వుండవలసినది. నీతో చాల కబుర్లు మాట్లాడ కుండా వుండవలసినది. పెండ్లిచేసికుందాం అన్న మాటలన్నీ పొరపాటే జోనీ అని చాల మెల్లగా స్పష్టంగా చెప్పేసాడు. ఒక్కసారిగా అవాక్కయ్యాను అహ! యిది పొరపాటా డాన్? నీవేట్లు భావిస్తూన్నావు? నేను నీవు చొరవతీసికొని ముద్దాడినపుడు చాల సంకోచించగా అభయమిచ్చావు. సెక్స్ ముఖ్యంకాదు గానీ జోనీ అన్ని పనులు చేసి పెట్టి నిన్ను సుఖంగా చూచుకుంటాను. నేను మనస్సారా నిన్ను ప్రేమించుచూ పెండ్లి చేసికోవాలని నిర్ణయించుకున్నానని నాతో, నా అక్కలతో కూడా వాగ్ధానం చేసావు కదా! యీ మాటల కర్థమేమి? అన్నాను. నేను ఎవరితో చెప్పుకోలేని కబుర్లెన్నో నీతో పంచుకున్నాను. నా



కుటుంబీకులతో నిన్ను పరిచయము చేసి వారి యిష్టతతో నీతో చనువు పెంచుకోగల్గాను. నీవు నిర్ధాక్షిణ్యంగా నన్ను దూరం చేసి దూరంగా వెళ్ళదలచావా! అంతాచేసి యిప్పుడు పొరపాటు అనే చిన్న మాటతో నన్ను వదిలించుకోదలచావా? నా మాటలు తలంపులు కలిసి ఒక్కసారిగా భిన్న వదనంతో దీనంగా గొంతు తగ్గించి వివరంగా సూటిగా అడిగేసాను. నిరాకరించబడిన దు:ఖ భారంతో కన్నీరు అవిరామంగా కారాయి. తుడుచుకొనే యోగ్యత లేని అసహాయురాల్నిగా నిలిచాను. ఒక్కసారిగా డాన్‌మీద పడినా చేతులతో గుద్ది చెప్పాలని ఆశించాను. ఏమీ చేయలేక కూర్చుని ఏడుస్తూ వుండిపోయాను. జోనీ, నేను కావాలని నిన్ను మోసం చేయుటలేదు. నన్ను నమ్ము నీతో నాజీవితం అసాధ్యమని గుర్తించాను. అందుకే నిన్ను వదులుకుంటున్నాను. తలవంచి మెల్లిగా ప్రార్ధించాను. ఓ ప్రియమైన దేవా? ఎందుకీ పరిస్థితి కల్గుతుంది? డాన్ నా జీవితంలోకి ప్రవేశించి, నన్ను నేను చాల అందమైన సహజమైన స్త్రీగా భావించేరీతిగా అలరించాడు. నన్ను స్వయంగా ఎత్తుకొని, అన్ని అవసరాలు గమనించి చూచాడు. నేను అతనిని ప్రేమించినంత గొప్పగా ఎవరినీ ప్రేమించలేదు. జేసన్, డిక్ కూడా నన్ను ప్రేమించారు గానీ డాన్ అతిసున్నిహితంగా నాకు దగ్గరయ్యాడు. ఎందుకిలా జరిగింది? “డాన్, మరొక సారి ఆలోచించగలవా” అని ప్రాధేయపడి అడిగాను. లేదు జోనీ, నేను ఏంచేస్తున్నానో అది చాల ఆలోచించి చేస్తున్నాను. నేను వెనుతిరిగి నా నిర్ణయాన్ని మార్చుకొనేదే లేదు. అంతా ముగిసింది. చాలాసారీ (Sorry) చెప్తున్నాను, ఈ మాటలు చెప్తూ తలుపు వేసేస్తూ వెళ్ళుచుండగా మరలా అరిచాను “డాన్, నన్ను వదిలివెళ్ళకు ఆగు, కనిపెట్టు” “గుడ్‌బై జోనీ” ఈ మాటలు చెప్పి తలుపువేసేసి

వెళ్ళిపోయాడు. "ఓ, డాన్ ఓ మైగాడ్ ఎందుకీ పరిస్థితులు రాసిచ్చావు నన్నెందుకిలా బాధిస్తున్నావుప్రభూ".

## అధ్యాయము - 14

నా జీవితంలో మరొక అధ్యాయము ఆరంభమైయింది. చిన్నమాట గుడ్‌బై (Goodbye) నాకు మంచి పాఠం నేర్పింది. నా హృదయము మనస్సు పగతో చెలరేగింది. నాతో ఎంతో మధురమైన ఘడియల్లో శృంగారమంతా వెలగబెట్టి ఇంతటి క్రూరమైన నిర్ణయానికి సిద్ధపడ్డాడేమిటి ఈ డాన్? అది క్రూరమైన చర్య కదా. అది అతని సహజ మనస్థత్వమని నెమ్మదిగా ఆలోచించాను. అతను వేషధారి కాదు. ఏది మనస్సుకు తోస్తే అది సూటిగా చెప్పగల సమర్థతగలవాడు. అతను నా జీవితంలోనుండి దూరమగుట నా మంచికొరకేనా! నా కేమీ ఆశపెట్టలేదు. బలహీన భావాలు మిగిల్చలేదు. అతను యింత కంటే మరోరీతిలో బాధపెట్టుటచేత కాదని గ్రహించాను.

గతంలో నా రెండవ బాయ్‌ఫ్రెండ్ డిక్ పరిచయం చేసినవాడే డాన్. వారిద్దరు అన్యోన్య స్నేహితులు ప్రతి సమస్యను చెప్పుకోగల సన్నిహితుల బంధం వారి మధ్యవుంది. ఒకవేళ తనవలె ఈ స్థితి నుండి తప్పించుకోమని సలహా యిచ్చాడా! అది నా ఆలోచన మాత్రమే. ఒకసారి డిక్‌నాతో చెప్పిన మాటలన్నీ జ్ఞాపకమొచ్చాయి. జోనీ, ఒకసారి కాలిఫోర్నియా ఆస్పత్రిలో నీకు చేతులురావని జారెడు కుర్చీ తప్పదనీ డాక్టర్ చెప్పగా నీవు పెండ్లి ప్రయాత్నలన్నీ మానుకొని మంచిస్నేహితులుగా వుందాం అని చెప్పావుకదా! కానీ నీవంటే అప్పటికే చాలయిష్టత ఉండేది. నేను ఈ జారుడు కుర్చీలో జీవితాన్ని భరించలేననే అపనమ్మకంతో నన్ను వద్దన్నావని గ్రహించాను. నాకు నీతో రెండు సంవత్సరాలు అతి సన్నిహిత బంధాన్ని బట్టి నీ మనస్సు మంచిది. ప్రేమించాలని పిస్తుంది. నా స్నేహితుడు డాన్ నీతో ప్రేమలో పడ్డాడని విన్నాను. నేను చేయలేనిది నీవు నమ్మకం పెట్టుకుంటున్న డాన్ నిన్ను పెండ్లి చేసుకొని సంతోష పెట్టాలని నా కోరిక ప్రేమతో డిక్. యింత స్పష్టంగా ఆశించిన డాన్‌తో జీవితం ఏమయింది? డాన్ నాకంటె పెద్దవాడు తెలివిగలవాడు. డాన్ నాలో ఏదో అపస్మృతి గమనించినన్ను వదిలేసుకోగల్గాడని నచ్చజెప్పుకోగల్గాను.

డాన్ తన పాత విద్యార్థులతో ప్రేమ ఉత్తరాలు వ్రాయుట వారు నాకు ఆ ఉత్తరాలు ప్రేమగా, నమ్మకంగా, సంతోషంగా చూపించగా చాల అసూయ కల్గింది. డాన్‌తో కలిసి వారితో పనిచేసాము. నా ఆదరణకై బైబిలు గ్రంథం తీయగానే 1కొరింధి 13వ అధ్యాయము ధ్యానించసాగాను. ఎంత గొప్ప సత్యాలు ప్రేమ గూర్చి పౌలు చక్కగా వ్రాసారు.

ప్రేమ అన్నింటిని సహిస్తుంది. కాల్చబడుటకు నా శరీరము అప్పగించ బడిననూ ప్రేమ లేకపోతే సమస్తము వ్యర్థం. ప్రేమ బదులు (Lust) వ్యామోహము అనే మాట ఉపయోగించాను. గతంలో నాకు డాన్‌పై ఆ భావం కల్గింది. నేను నా పొరపాటును తప్పక గ్రహించాలి. నిజమైన ప్రేమ స్వార్థం కోరదు క్రమముంటుంది. ఓర్పుగలది పదేపదే అవేమాటలు ధ్యానించాను. ఒక్కొక్కసారి బయట ప్రపంచంలో పక్షుల శబ్దాలు కూడా డాన్‌తో గతంలో తీపిజ్ఞాపకాలు జ్ఞాపకం తెచ్చేవి. దేవుని సంపూర్ణ చిత్తంలోనే మా వివాహం, దేవుని సేవలో తరించాలనే ఆశించాము. ఒక్క క్షణంలో సర్వం పేకమేడల్లా కూలిపోయింది. నా జీవితంలో స్టీవ్ పాత్ర చాల గొప్పది. తను నోరు తెరిస్తే దైవ వాక్యం బోధిస్తాడు. తన శరీర రక్తంలో వాక్యం యిమిడి పోయిందనిపిస్తుంది. ఒకసారి నాతో మాట్లాడుతూ, “జోనీ దేవునికి నీపట్ల ప్రత్యేక ఉద్దేశ్యం వుందనిపిస్తుంది. యవ్వన కాలంలోనే కాడి మోయాలనివుంది. నీ జీవితం తర్వాత భవిష్యత్తులో అనుభవంలో గొప్ప విలువైన జీవితంగా దేవుడు మలచుతారని నా నమ్మకము”. నా బాధలో ప్రార్ధన చేయుటలో గొప్ప నెమ్మది పొందేదాన్ని ప్రభూ, నీ వాక్యంలో నీవందించిన అద్భుత బహుమతినేమి చేసావు. ఏం చేస్తున్నావు? పేతురు యోహానుతో యేసు సూటిగా జవాబిచ్చేవాడు. వారిని ఆత్మన్యూనతా భావాలుంచుకోరాదని క్రీస్తుతెల్పారు. మీదృష్టిని నాపై నిలుపండి అని సూటిగా తెల్పాడు. యిదే జవాబు నా జీవితానికి సరిపడిన జవాబుగా ప్రాధాన్యత నిచ్చాను. యిదే నాకు నిజమైన ఆదరణగల దయగల వాగ్దానముగా నిలిచింది. కొన్ని సార్లు క్రీస్తు ప్రేమనిండిన జవాబు కరుకుగా నిలుస్తుంది అది గ్రహించాలి.

యాకోబు కూడా ఒకే మాట తెల్పారు. శ్రమలు సంతోషంగా ఎదుర్కోవాలన్నారు. పౌలు వాక్యాలు నేను ఆస్పత్రిలో రోగిగా నుండగా స్టీవ్ ద్వారా పదేపదే హెచ్చరింపబడ్డాను. దేవుని సంకల్పము చొప్పున పిలువబడిన వారికి సమస్తము సమకూడి జరుగుతాయి. అంతేకాదు అన్ని సందర్భాల్లో ఎల్లపుడు కృతజ్ఞత తెలుపాలి. నేను దైవ వాక్య ధ్యానంలో పూర్తిగా లీనమయ్యాను. ఆత్మన్యునతా భావాలుగానీ కన్నీరుగానీ దూరమయ్యాయి. దేవుడు సూటైన సవాలు విసిరేసాడు. ఈ పరీక్ష క్రీస్తు ఆయన సత్యాలు, ప్రేమ, ప్రత్యేక ఉద్దేశ్యాలను ఎల్లపుడూ గుర్తిస్తూనే వుంటారు.

డాన్ యధావిధిగా అతని ఉత్తరాలు ఎంతో ఆత్మీయ పరిణతితో భక్తితో కొనసాగాయి. నాకు ఉత్తరాలు ఆగిపోయినా, అతను పనిచేసిన సంస్థలో పిల్లలకు అతని అనుభవాలన్నీ చెప్పేవాడు. అతను దేవుని భక్తిలో ఎంతో అభివృద్ధి పొందిన అనుభవాన్ని చెప్పేవాడు. యిలా నెలలుసాగాయి. అతనొక అందమైన అమ్మాయితో ప్రేమలో పడ్డానని తెల్పాడు. అయితే నాకేమి? నేను బాధపడుట ఎప్పుడో మానివేసాను. నేను నా హృదయాన్ని

కుమ్మరిస్తూ స్టీవ్‌తో నాభావాలన్నీ చెప్పుకోనేదాన్ని అతనెపుడూ దైవవాక్యాలతో నన్ను బలపర్చి ధైర్యపర్చేవాడు. కీర్తనాలు 40లో దేవుని దయలో దాచుకున్న భద్రత నన్ను ఆదరించింది. దేవుని దృష్టిలో గొప్ప అనుభవాలు నేర్చుకొనే సమయంలో ఆయన అపరిమితమైన ప్రేమను చూపిస్తారు. ఈ వాగ్దానాలన్నీ నన్ను అద్భుతంగా ధైర్యపర్చాయి. దేవుని చిత్తములో డాన్‌నాకు తగినవాడు కాదని అంగీకరించుట అతి క్లిష్టంగా తోచింది. దీనంగా ప్రార్థించాను. ప్రభువా, నాకు డాన్ కాకపోతే ఎవరో యింకా మంచి ప్రేమను కనపేర్చే వ్యక్తిని చూపించగలవు. నీవు నా జీవితంలో వారిని ప్రవేశ పెట్టగలవు. ఒక ప్రసంగీకుడు చెప్పిన వాక్యం నన్ను చాల బలపర్చింది. దేవుడొక తలుపును మూసినచో ఆయన ఒక కిటికీ నయినా తెరుస్తాడు. మనలనుండి ఒకటి తీసికుంటే తప్పక మంచి దేయిస్తాడు. డాన్ నా నుండి దూరమవుటలో దేవుని చిత్తముందని నమ్మాను. నేను సాధారణంగా ఆపరేషన్ జరిగిన తర్వాత డిక్, జే, డయానా వీరు నాకు విగ్రహాలుగా తోచారు. వీరి ప్రేమపై వీరి సహాయంపై పూర్తిగా ఆధారపడుట కలవాటయ్యాను. నా భావేద్వాగాలన్నీ వారితో ఎల్లపుడు పంచుకొనుటలో లీనమయ్యాను. నేనిపుడు యీ వ్యామోహములన్నిటికి దూరంగా వుంటున్నాను. ఇప్పుడు పూర్తిగా దేవుని మీద ఆధారపడుటకు నేర్చుకుంటున్నాను.

ఒకసారి ఒంటరిగా ఆరు బయట కూర్చుని గతంలో అనుభవాలన్నీ నెమరు వేసుకుంటున్నవేళలో ఎందుకో ప్రార్థించుకోవాలనే భావం కల్గింది. ప్రభువా, యీ అనుభవం నాకు గతంలో యిచ్చివుంటే ఎంత బాగుండేది? నీ కృప నాకు పూర్తిగా సరిపోయింది. నేను ఏనాడో గ్రహించివుంటే బాగుండేది. నీవు నిజముగా స్పష్టంగా నీ ఉనికి నాకు కనపర్చుకో దేవా అని ప్రార్థించాను. నా హృదయంలో చెప్పనశక్యమైన ఆనందం వింతైన శాంతి పెల్లుబికింది. ఈ ఆనందంలో ఆ క్షణంలో పైకి చూచాను. నా మనస్సులో ఒకమాటవుంది. దేవుని ప్రేమ, ఆయన ఉనికి నిశ్చయత సూచనగా అందమైన సీతాకోకచిలుక వింతైన రంగులతో నాపై ఎగురుట స్పష్టంగా చూచాను. అతి సుందర రూపంలో నా మనస్సు కూడా సీతాకోకచిలుకలా ఎగిరి పడింది. వెంటనే ప్రభూ, నీ మంచితనంకై వందనాలు. సృష్టికర్తవు గనుక నీ సృష్టిలో అందమైన కీటకాన్ని చూపి నీ ప్రేమ నిబంధన స్థిరపర్చావు. నీది సరియైన అవగాహనగల సన్నిధిగా నేను నమ్ముతున్నాను. ఎప్పుడైనా సుందరమైన సీతాకోకచిలుకను చూస్తే నీ కృపను కనుక్కొంటాను నీ సన్నిధిని అనుభవిస్తాను. అవిరామంగా నా కళ్ళునీళ్ళతో వర్షించగా దేవుని సన్నిధి గుర్తించి మనస్సారా స్తుతించాను.

ఇక నా చిత్రకళలపై ఆసక్తి పెంచుకున్నాను. గతంలో కన్నా చాల గొప్పగా

చిత్రించుటకు ప్రభువు నా కళను అభివృద్ధి చేసారు. ఇది నాకన్నా యితరులు నా కళలో నైపుణ్యాన్ని గుర్తించారు. నేనిపుడు నా మాజీ ప్రేమికుడైన డాన్‌ని క్రొత్త వెలుగులో మంచి మనస్సుతో అర్థం చేసికోగల్గుతున్నాను. మా యిద్దరినీ మా వియోగం బాధించిననూ, మాకు గొప్ప మేలు జరిగింది. మేమిద్దరము గ్రుడ్డిగా నమ్మాము. ఎవరైనా ప్రేమిస్తే అది క్రియా రూపంగా రూపొందుతుంది. నాకు నా సన్నిహితులైన అక్క జే, ప్రాణ స్నేహితురాలు డయానా క్రమంగా హెచ్చరిస్తూనే వచ్చారు. నేనే వారి మంచి సలహాలన్నీ పెడచెవిని పెట్టి వారిని నిర్లక్ష్యం చేసాను. నేను వారి సలహా పాటించక నా నిర్ణయాలనే పట్టించుకున్నాను. ఇపుడు నేను ఎంతో నెమ్మదితోనున్నాను. నేను డాన్ ద్వారా ఎన్నో ఆత్మీయ పాఠాలు కలిసి నేర్చుకోగల్గాము. దానికై దేవునికి కృతజ్ఞతలు తెల్పుకుంటాను.

ఒక రోజు నా స్నేహితుడు జిమ్మీ వచ్చాడు. నీకో క్రొత్త వార్త చెప్పనా? డాన్ మరొక అమ్మాయి ప్రేమలో పడ్డాడని తెల్పాడు. నాకు తెలిసింది జిమ్, అన్నాను. నాలో నేనే ఎంతో ఆశ్చర్యపడ్డాను. దేవుడు నాకేమీ బాధ చింత లేకుండా ఈ వార్తను ఎంతో ఓర్పుతో నా హృదయంతో స్వీకరించిన ధన్యత దేవుడిచ్చారు. ఆ తర్వాత డాన్ తను ప్రేమిస్తున్న సాండి (Sandy) అనే అందమైన విధవరాలైన యువతిని పరిచయం చేసాడు. సాండీ భర్త ఒక ప్రమాదంలో మరణించాడట. ఒక బైబిలు స్టడీ సమయంలో మేమంతా ఒకే స్థలంలో దగ్గర దగ్గరగా కూర్చున్నాము. మా సంభాషణ చాల ఆసక్తికరంగా కొనసాగింది. సాండీకి నా గూర్చి తెలుసు నేను డాన్ పెండ్లి వరకు వచ్చిన ప్రేమాయణం ఆగిపోయిందని బాగా గ్రహించింది. నేను ఆమె పొడుగ్గా అందంగా ఠీవిగా కూర్చున వైనం నన్ను ఆకర్షించగా "సాండీ, నిన్ను కలుసికొనుటకు నేను చాల ఆనందిస్తున్నాను. నీవు డాన్ భార్యవి కాగలవన్న సత్యం కూడా నాకు ఆనందంగా ఉంది" అన్నాను.

ఆమె మధురంగా నవ్వి నాకు కృతజ్ఞతలు తెల్పింది. "సాండీ, నేను మీ యిద్దరి క్షేమం కొరకు చాల ప్రార్థిస్తాను. ప్రతి దినమూ ప్రార్థిస్తున్నాను" అని ఆమెతో సౌమ్యంగా చెప్పాను. మేము ముగ్గురము ఏ భావాలు మనస్సులో నున్ననూ దేవుని సేవించ గల మన్న సత్యం నాలో వింత శాంతిని ఉత్సాహాన్ని కల్గించి ఆనందించాను. నా స్నేహితులు, స్వకీయులు నా ప్రవర్తన గుర్తించి చాల ఆశ్చర్యపడ్డారు. మేము విడిపోయి విరోధంగా వుంటామని తలంచారు. నేను లోకానుసారంగా ఆలోచిస్తే ముక్కలుగా మా స్నేహం మిగిలేదే. నా బాధలో క్రొత్త వెలుగును కనుగొన్నాను. శ్రమలను తప్పించుకొనుటకు బదులుగా అవకాశాలన్నీ వినియోగించాలని నేర్చుకున్నాను. ఎందుకనగా దేవుడు మనకు గొప్ప ప్రేమ కృప, మంచితనము మనకు మన సన్నిహితులకు సదా దయ చేయువాడు.

1972వ సంవత్సరము చివరి కాలం నాటికి నా జారెడు కుర్చీలో నా జీవితకాలం నాటికి పూర్తిగా 5 సంవత్సరాలు పూర్తయ్యాయి. డాన్ నా జీవితంలో నుండి తొలగిపోయాక నాకిక ఎవరూ లేరని గ్రహించాను. ఎవరిపై నమ్మకముంచుకోదలచలేదు. ఇక నా రక్షకుడే నాకు నిజమైన స్నేహితుడు. ఆయనే నా కోట, దుర్గము, అండ తోడుగా నమ్మాను. దేవుడు ఎల్లపుడూ నమ్మకస్తునిగా, నున్నారు. ఆయన నేను పూర్తిగా నమ్ముకొని ఆయన చిత్తానికి పూర్తిగా ఆధారపడి, ప్రతి అడుగునూ చిత్త ప్రకారం ఆయన హస్తాన్ని నా చేతితో పట్టుకొని నడిపిస్తున్న అనుభూతి పొందగా మా జీవిత యాత్ర ఆనందంగా క్రొత్త మలుపులో కొనసాగింది హల్లెలూయ.

## అధ్యాయము - 15

కాలము ప్రశాంతంగా సాగిపోయింది. 1972 అక్టోబరు నాటికి నేను ప్రశాంతంగా నా భక్తిని కొనసాగించగా ప్రభుని ప్రార్థించాను "ప్రభూ, నాకు కాలేజీ విద్య లేకపోనీ, డాన్‌తో స్నేహం లేకపోనీ, నా కొరకేమి దాచావు? అని ప్రార్థించాను.

నా నుండి డాన్ ప్రేమను తీసివేయగా దాని బదులుగా మరొకటి ఏదో యివ్వాలి అనే ఆశతో కనిపెట్టాను. నా అనుభవ పాఠము యీ రీతిగా ఆలోచింపజేసింది. నేను నమ్మిన సృష్టికర్త సార్వభౌముడు. దేవుని వాక్యం నాకు జ్ఞాపకమొచ్చింది. "దేవుని యందు ఆనందించు ఆయన మార్గాల యందు విశ్వసించు" నేను పూర్తిగా దేవునికి కృతజ్ఞత తెల్పుట కారంభించగానే ఆయన మంచిని, శ్రమను అనుమతించారు.

నాకు కల్గిన శోధన బాధలు కష్టాలు ద్వారా నాలో అవి వనరులుగా తోడ్పడి ఆధ్యాత్మిక పరిపక్వతతో, శారీరకంగా మానసికంగా ఆత్మీయంగా మంచి విశ్వాసిగా నిలిచే ధన్యత పొందాను. చాల నిబ్బరంగా స్వతంత్రంగా ప్రతి అవసరతకు దేవునిపై ఆధారపడుట నేర్చుకున్నాను.

బాధ, శ్రమకు సకారణాలుంటాయి అది మనం స్పష్టంగా చూడలేము. క్రీస్తు కొరకు పౌలు కూడా శ్రమలు అనుభవించారు. ఆయన చెరసాల అనుభవం, దెబ్బలు, రాళ్ళతో కొట్ట బడుట, ఓడ పగిలింది. శరీరంలో ముల్లు కూడా వుంది.

రోమా 5:3-5

దేవుడు నా జీవితంలో శ్రమ బాధ నిరాశ యివన్నీ అధిగమించి కృపను జ్ఞానాన్ని సృష్టించగలడు. యీ అనుభవాలన్నీ నా చిత్రలేఖనంలో గణనీయంగా నా భావాలు

కొట్టొచ్చినట్లు కన్పించేవి. కాలక్షేపానికి గీచే నా చిత్రలేఖనంలో కొన్ని సరదాగా గీచాను. చివరకు నా లోతైన భావాలన్నీ గుప్పించి అందమైన చిత్రాలు గీయసాగాను. నా చిత్ర పటాలు చాల విలువ గడించాయి. ఎందుకనగా జారెడు కుర్చీలో నుండి నోటిలో పెన్సిల్ ద్వారా గీచిన ప్రత్యేక చిత్రాలు ఎంతో శ్రమతో కూడినవే. నా చిత్రాలన్నీ స్థానిక ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ప్రదర్శనగా ప్రదర్శించారు. నా మానసిక ఆందోళనల భావాలన్నీ నా చిత్రాల్లో కన్పించేవి. అతి శ్రద్ధతో నేను అర్థవంతంగా గీచాను. అనేకులు నా చిత్రాలను విపరీతంగా అభిమానించి ఆదరించి ప్రశంసించేవారు. చిన్నారుల చిత్రాలు, అందమైన పర్వత చరియలు, పువ్వులు, అడవులు జంతువులు, సాధారణ అందాలన్నీ అంశాలుగా చిత్రించాను. నా కొరకు దేవుడు ఎన్నో గొప్ప ఆశీర్వాదాలను దాచి వుంచారని భావించాను.

1 కొరింథి 6,7 అధ్యాయాలలో ఒంటరిగా పౌలు వలె సాధించగల ఆత్మీయ శిఖరాలుంటూయని నమ్మాను. అన్ని అనుభవాలు ఆహ్లాదంగా మారాయి. నేను ప్రయాణాలు చేయుటకారంభించాను. చాల ఆలస్యంగా పనిచేసే దాన్ని చదువు కొనేదాన్ని, మాట్లాడేదాన్ని కొందరనేవారు. జోనీ నీవెంతో ఆశించిన వివాహం లేదు. ఒంటరిగా మిగిలావు. దానిలో సంతోషం వెతుక్కుంటున్నావు. అది నీకు చాల సులభంగా తోచింది. కానీ మా జీవితాలు చాల ఒంటరిగా ఒత్తిడిలతో అసంతృప్తిగా మిగిలిపోతున్నాయి అనేవారు. నాకీ ఒంటరి జీవితము అంత తేలిగ్గా లభించలేదు. ఒంటరిగా జీవించాలని నిర్ణయించిన వారికి దేవుని జ్ఞానముంటుంది.

డాన్ ప్రేమ విఫలమయినపుడు నిరాశతో కృంగిపోక నా భక్తిని క్రీస్తు వైపు మరలించాను. అది నాకు చాల సులభమయింది. నా అంగవైకల్యము దేవుని చిత్తం అని అంగీకరించగా, నా నిరంతర దుఃఖ బాధ నుండి, ఆతృతల నుండి, విచారాల నుండి, నిరాశల నుండి వెదకులాట ఆపివేయగల్గాను. బాధపడుట ద్వారా నాలో దుఃఖము, ఆవేదన, లోలోపల పగ ద్వేషం నాలో చోటు చేసికోనీయకుండా అతి జాగ్రత్త వహించాను అది పూర్తిగా వదలిపెట్టిన అనుభవాలే. నాకిక పెండ్లి ఉండదనే నిర్ణయం లేదు. దేవుడు నాకిచ్చి ధన్యత ప్రేమ నాపట్ల ఉంచగలడు.

రోమా 8:28

"దేవుని చిత్తములో సమస్తము సమకూడి జరుగుతాయి"

నా నిర్ణయాన్ని దేవునికే వదలి పెట్టేసాను. స్టీవ్ నాకిచ్చిన మొదటి వాగ్దానాన్ని పూర్తిగా నమ్మాను. ఆయన సంకల్పం ద్వారా పిలువ బడిన వారికి సర్వం సమకూడి జరుగుతాయి. మన హక్కులు అవసరాలు తెలిసికున్న దేవుడే మనకు తెలియజేయాలి.

నేను ఉన్న పాటున నా జీవితాన్ని దేవునికే అర్పించాను. ముందుగా దేవునినే మహిమ పర్చాలనే రీతిగా దేవుని సేవించుట ఒంటరి జీవితంలో నాకు సాధ్యమయింది. మన ఒంటరి తనంలో అనేక స్నేహితులనిచ్చి మన భావోద్వేగాలన్నీ పంచుకొని ఒంటరితనం దూరం చేసికొనే మంచి అవకాశాలనిస్తాడు. నాలో దేవుడిచ్చిన మంచి తలంపులను ఈవులను శోధన జయించుటలో మెళుకువలను, నిరాశలను ఎదుర్కొనే ధైర్యం దేవునిపై ఆధారపడు రీతిని విద్యార్థులతో చెప్పినపుడు వారంతా చాల ఆసక్తిగా నా జీవితపాఠాలలో అనుభవాలను వినేవారు. పౌలు చెప్పిన విధంగా దేవుని ప్రేమించిన వారికి దేవుడు దాచిన మేలు కంటికి కనబడదు. మానవ హృదయాలకు గోచరము కానేరదు. యిదే వాగ్దానము విశ్వాసులందరికీ భవిష్యత్తు గూర్చిన విలువైన వాగ్దాన సత్యము.

ఒకసారి ఒక వ్యక్తితో ప్రేమలో పడితే, ప్రేమ, సున్నితత్వము భావాలు. మన హృదయంలో మనస్సులో, కళ్ళలో, చెవులలో ఆనందం సుందరంగా నిలిచిపోతుంది. ముందేముందో అర్థం కాదు. కానీ ప్రతి సంఘటన భవిష్యత్తుకై నిర్ణయిస్తారని నేర్చుకున్నాను. నేను లోకాశలు ప్రేమ వ్యవహారాలన్నీ తుచ్ఛమైనవే. ఒక క్రీస్తుతో గడిపే జీవితం శాశ్వతమని నేను అనుభవం ద్వారా గ్రహించాను. నీవు జారెడు కుర్చీలోనున్నావు. గనుక ఈ రీతిగా సంభవించిందన్నారు. సాధారణంగా జారెడు కుర్చీలో వ్యక్తులు చిరాకు కల్గించవచ్చు. ఆనందం పంచవచ్చు కూడ. నీవిక ఎన్నడూ పెండ్లి చేసికోవా జోనీ అని ప్రశ్నించారు. చెప్పలేను. ఒక వేళ చేసికోవచ్చు లేదా మానుకోవచ్చు. అంతా దేవుని చిత్తంలోని ఉంది అన్నాను.

నేను 1967వ సంవత్సరం వరకు నా 17వ ఏట వరకు నేను జీవితాన్ని ఎంతో అనుభవించాను. పచ్చని బయళ్ళపై నా కాళ్ళతో పరుగెత్తాను. చల్లని నీటిలో ఈతలు కొట్టి కేరింతలతో స్నేహితులతో ఆనందించాను. గుఱ్ఱం స్వారీతో ఆహ్లాదం పొందాను. నా కాళ్ళు, చేతులు స్పర్శ నాకింకా గుర్తుంది. ఈ అనుభవాలన్నీ భవిష్యత్తులో దేవుని మహిమను అనుభవించినపుడు ఎన్నదగినవి కావని నేను నమ్మాను. మనము ఒకే ఒక అనుభవాన్ని పరలోకానికి తీసుకొని వెళ్ళగలము. అదే (Character) స్వభావము. ఆ స్వభావమే నిత్యత్వంలో మనమెట్లుండగలమో నిర్ణయించగలదు. అగ్నిలో కాల్చబడిన మన స్వభావము మనకు ఫలితాల్ని నిర్ణయించగలదు. క్రీస్తు స్వభావం మనలో ఏర్పడాలి అని పౌలు అన్నాడు.

పౌలు దానికై ప్రసవవేదన పడుతూ ఆ స్వభావం కోరుకుంటున్నాడని శ్రమ పడిన పౌలు చెప్పారు. నాకు దేవుడిచ్చిన అనుభవాలను బట్టి దేవునికి కృతజ్ఞత చెల్లిస్తాను. దేవుని పరిపూర్ణ పరిపక్వ చిత్తము సంపూర్ణంగా గ్రహించాక నా మనస్సు ఆనందంలో తేలియాడింది.

నేనిక చిత్ర పఠనములో లీనమయ్యాను. వేరే కాగితాలు, పెన్ను, పెన్సిళ్ళు బొగ్గు వాడి వివిధ చిత్రాలు చిత్రించాను. ఎన్నో మెళుకువలన్నీ వాడాను. ఏది సవ్యంగా ఉంటుందో గ్రహించాను. ఎంతో నిబ్బరంగా నోటిలో పెన్ను నుంచగల్గాను. నేను పెండ్లిళ్ళ సమయంలో, క్రిస్మస్ కాలాలలో బహుమతులుగా కళా ఖండాల్ని బహుక రించాను. యీ చిత్రలేఖనం నన్ను చాల బిజీగా ఉంచేది. నేను డబ్బులు కూడా నా కళాఖండాల ద్వారా సంపాదించి నా ఖర్చులు భరించగల్గుటలో ఆనందపడేదాన్ని నా తండ్రి స్నేహితుడైన (Neill Milla) నైల్ మిల్లరు గారు మంచి క్రైస్తవుడు వ్యాపారి కూడ. అందరూ చూచే కష్టాల్లో అవకాశాలను వెదికేవాడు. నా కళా ఖండాలన్నీ పరిశీలించి చూచాడు. మా నాన్నను ప్రశ్నించి యివి సహజంగా గీచినవేనా అని ఆశ్చర్యపడ్డారు. నా కుమార్తె జోనీ జారెడు కుర్చీకి పరిమితమై పోగా నోటితో గీచింది అని చెప్పారు. “అహ! ఆమె గొప్ప కళాకారిణిగా గమనిస్తున్నాను. చాల సహజంగా వున్నాయి. అసమానమైన క్రమశిక్షణతో గీచింది” అన్నారు. అవాక్కయిన మిల్లరు గారు “ఏదైనా ప్రాక్టీసు పొందిందా? అని అడిగారు. నా నుండి ఈ కళ పొందింది. ఈ భావాలన్నీ ఆమెలో ఉన్న సృజనాత్మకత తంతు మాత్రమేనని మౌనాన్ని వివరించారు. ఎప్పుడైనా ఎగ్జిబిషన్‌లో పెట్టారా? ఏదైనా ఉత్సవాల సమయంలో ఎందరో  నా వలె ఆనందించగలరు కదా! అన్నాడు. మా అమ్మాయి స్నేహితులకు బహుమతిగా యిస్తుందని తెల్పారు.

“యింత గొప్ప కళ అనామకంగా అదృశ్యంగా ఉండుట మంచిది కాదు. నేనొక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగల ఆమె తలాంతు చాల  అపురూపమైనది” అన్నారు.

ఒక రెస్టారెంటులో ఒక చిన్న ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి నేను గీచిన పటాలన్నీ బయలుపర్చారు. బాల్టిమోర్ డౌన్‌టౌన్‌లో అమర్చిన ఎగ్జిబిషన్ కొరకు మా నాన్న ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎవరైన ఒకటి రెండు కళాఖండాలు కొనుక్కుంటారని మెల్లని ఆశ నాలో ఉదయించింది. నా అక్క జే, నా ప్రియ స్నేహితురాలు డయానా నన్ను ఒక ఉదయాన్నే కారులో ఎగ్జిబిషన్ ప్రాంతానికి చేర్చారు. అప్పటికే రోడ్డంతా చాల రద్దీగా ఉంది. అప్పటికే పోలీసులు ఆ ప్రజల్ని కంట్రోలు చేయుట చూచాను. లిరికన్ పుట్టినరోజు పెరైడ్ వేడుకలా? అందుకే జనాలందరూ మూగివున్నారని భ్రమపడ్డాను. అక్కడ అత్యధిక ఆశ్చర్యాన్ని కల్గించే జండాలు వ్రేలాడుచూ బేనర్‌ను చూచాను. అరె, నా పేరుంది అహ, నాకేనా యీ స్వాగతం!

బ్యాండు మేళంతో సందడిగా నున్న ప్రాంతంలో “జోనీ ఎరిక్సన్ డే” అన్న బోర్డు వ్రాసి ఉంది. టివి కెమెరా వారి బృందం నాకై కనిపెడ్తుంది.   “ఓ! ఏం జరుగుతుంది”? ఏమీ వింత జనాలు, స్వాగతాలు అని ఆలోచించేంతలో “జే, త్వరగా రా, వెళ్దాం అన్నాను. చిన్న ఎగ్జిబిషన్ అని మిల్లరు గారి చెప్పారు కానీ యిదేమి? అనుకున్నాను. నేను మెల్లగా

దేవుని ప్రార్ధించాను. స్తుతించాను మిల్లరు గారు మెల్లగా కారు చేరి నా జారెడు కుర్చీలో నుండి నన్ను పలుకరించి కారు నుండి క్రిందికి చేర్చుటలో సహకరించారు.

"అయ్యో మిల్లరు గారు ఎంత పని చేసారండి? అన్నాను. న్యూస్ అమెరికా వారు, NBC టెలివిజన్ వారు నన్ను చేరారు. ఎన్నో ప్రశ్నలలో నన్ను ముంచేసారు. అందమైన గులాబీలతో నన్ను స్వాగతంతో సత్కరించారు. ప్రత్యేక పండుగ వేడుకలు నా పేరున జరుగుట వింతగా తోచింది. కాస్త బిడియపడి సిగ్గు పడ్డాను గానీ అత్యానంద భరితురాలనై దేవుని ఘనపర్చాను. నేను జారెడు కుర్చీకి పరిమితమైనను అసమాన ప్రజ్ఞతో గీచిన చిత్రాలు మామూలు తెలివిగల వారి కన్న మిన్నగా వున్నట్లు ప్రశంసించారు.

నా ముందున్న ప్రజలలో కొందరు వింత ప్రశ్నలతో నన్ను వేదించసాగారు. "జోనీ ఎంతో గొప్ప భావాలు చూపే యీ చిత్రకళలో నీకు ఈ ఆలోచనలెట్లు పొందావు?"

యీ చిత్రం ముగించడానికి ఎంత కాలము పట్టింది? "నీవేమయినా ప్రత్యేక తర్ఫీదు పొందావా?" యింతలో మిల్లరు ఒక ఎత్తైన అందమైన యువకుడిని పరిచయం చేసారు. అతని చేతులు ప్యాంటు జేబులో ఉన్నాయి. కొంత అసహనంగా కన్పించాడు ఆ క్రొత్త వ్యక్తి. "జోనీ, నేను నీతో మాట్లాడాలని కోరుచున్నాను" అన్నాడు. "జోనీ, మిమ్మును కలిసికొనుటను బట్టి ఆనందిస్తున్నాను. మనం కూర్చుని మాట్లాడు కుందామా?" నేను గొంతు సర్దుకుంటూ "మీరేమి పని చేస్తారండీ" అని అడిగాను.

నేను ఒక ప్రమాదానికి గురైనాను మిల్లరు గారు నాతో ఏం చెప్పారంటే బాబూ, నీవు జోనీని తప్పక కలిసికోవాలి, మాట్లాడాలి" అన్నారు. నేను నా చేతులను ఒక ప్రమాదంలో పోగొట్టుకొనగా చనిపోదామని తలంచాను. చాల నిరాశకు లోనయ్యాను నా చేతులు చూడండి అని మొండి చేతులు చూపించాడు.

"నేను మీకెలా సహాయము చేయగలనండీ" అన్నాను. ఎంతో దుఃఖంతో బాధలోనున్నాడని గ్రహించి, సరిగ్గా నేను పొందిన అనుభవాలన్నీ ఏకరవు పెట్టి చెప్పేసాను.

"మీరీ బాధలన్నీ ఎలా భరించారండి! అని ఆశ్చర్యపడ్డాడు. "జోనీ, మరింత ఆనందంగా ప్రశాంతంగా ఎలా ఉండగల్గుచున్నారు? నా రక్షకుడైన క్రీస్తు నాకు ఎంత గొప్ప ధైర్యాన్ని స్ఫూర్తిని యిస్తున్నాడో స్పష్టంగా వివరించాను. నా భయాలన్నీ తొలగించి నన్ను ఆయన వైపు ఏకాగ్రతతో ఆయన వైపు మరల్చుకున్న దుఃఖపూరిత అనుభవాలన్నీ ఆనందంగా మార్చిన రీతి వివరించాను.

దేవుడు మాత్రమే ఆనందం తృప్తి, శాంతి యివ్వగలరని తెల్పాను. నేను గతంలో స్టీవ్ స్నేహంతో, డయానాతో వెళ్ళిన యవ్వనస్తుల క్యాంపులో నేర్చుకున్న అనుభవాలన్నీ దైవ వాగ్దానాలన్నీ తెల్పాను. (Young life Club) ఆ సహవాసం నాకు ధైర్యముగా జీవించు నేర్పునిచ్చింది. చేతులు లేని వ్యక్తి నామాటలు వినగా ప్రసన్నంగా మారాడు. ఒక అరగంట మాట్లాడిన తర్వాత దేవుని నియమాలన్నీ వాగ్దానపూరితమైనవి వివరించాను. అవన్నీ క్రీస్తు అనుభవంలో నాకు కన్నీళ్ళతో నుండిగా నేర్పిన పాఠాలే. నా ముఖం వైపు ఎంతో ఆప్యాయతతో చూచి, “జోనీ, చాల వందనాలు. మిల్లరు గారు సరియైన వ్యక్తిని నాకు స్ఫూర్తిని, ధైర్యానివ్వగల అనుభవంతో నేర్పుతో బాధల్ని భరిస్తూ చిరునవ్వుతో సందేశాన్నిచ్చే నిన్ను నాకు పరిచయం చేయుట నా భాగ్యం అన్నారు.

నాకు చాల సహాయం చేసావు. తిరిగి ధైర్యంగా జీవించడం నేర్చుకుంటాను వందనాలు. నేడు ఆ వ్యక్తి మంచి బాధ్యత గల వ్యక్తిగా ఒక మంచి సంస్థలో పనిచేస్తున్నాడు.

మంచి వ్యక్తిగా మిల్లరు ఏర్పరచిన ఎగ్జిబిషన్ సమయం పూర్తయింది. ఒక్కటయినా అమ్మితే బాగుండునని తలంచిన నాకు నా చిత్ర పటాలకు (1000) వేయి డాలర్లు విలువ పొంది ఆశ్చర్య పడ్తూ ఆనందపడ్డాను. ఒక్కొక్క పటానికి 50 నుండి 75 డాలర్లు సొమ్ము చెల్లించారు. నా చిత్ర పటాల ప్రదర్శన ద్వారా ఎందరో అపరిచితులు నన్ను గూర్చి తెలిసికోగల్గారు. అంతేకాదు నేను ప్రసంగించాలని అనేక ఆహ్వానాలు కూడా వచ్చాయి.

నా చిత్ర పటాలలో PTL అనే మాట ఎలా వచ్చిందని కొందరు ప్రశ్నించగా (Praise the Lord) ప్రభునకే స్తుతి అని అర్థమని న్యూస్ వ్రాసే అధికారి (Kopf) కాఫ్ గారికి చెప్పాను. దేవుడు నన్ను సంరక్షిస్తున్నారనుటకు యిదే గుర్తు అని తెల్పాను. గతంలో నాకు 17వ సంవత్సరంలో ఏర్పడిన ప్రమాద ఫలితము ద్వారా నాకు దేవుడు అన్నీ సమకూడి జరిగించారని నా నమ్మకము. దేవుడన్నట్లు మంచినే చేశారు. క్రీస్తు స్వరూపమును నాలో నిలిపారని నమ్ముచున్నాను. ఆయన నాలో సంతోషాన్ని, శాంతాన్ని నిలిపారు. ఆయన చిత్తాన్ని నాలో నిలిపారు. తృప్తిని, శాంతిని ప్రసాదించారు. నా చిత్రపఠనము నా పరిస్థితుల నధిగమించి క్రీస్తు శక్తిని, సామర్థ్యాన్ని నాలో నిలిపి మహిమపర్చుకొనుట నా భాగ్యమని భావిస్తున్నాను.

ఆ తర్వాత వసంతకాలంలో మరొక ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి నన్ను ఆహ్వానించారు. ఈ సందర్భము ద్వారా స్త్రీల సమాజాలలో, క్లబ్‌లలో, స్కూళ్ళలో చర్చిగ్రూపువారితో సాంఘిక ప్రదర్శనలలో నేను నా భావాలు, అనుభవాలు, సాక్ష్యము, క్రీస్తుప్రేమ యివన్నీ నా మనస్సు విప్పి మాట్లాడే ధన్యతనిచ్చారు.

నేను అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌గారి సతీమణి (Pat Nixon)తోమాట్లాడే భాగ్యం లభించింది. నా చిత్రపటమొకటి ఆమెకు బహుమతిగా నిచ్చాను.

యింక నాకు ఆహ్వానాల పరంపర ఆరంభమైంది. ఎందరో నన్ను నా అనుభవాలు వినాలని పరిచయము చేసుకోవాలని ఆశించేవారు నా చిత్రపటాలు గ్రీటింగుకార్డులు (PTL) గుర్తుతో ఎన్నో అమ్మడంలో నాకు లాభాన్ని అందించగా ఆర్థికంగా నేను ఎవరికీ భారం కాకుండా వుండు ధన్యత లభించింది.

ఒక స్నేహితురాలు (Andy) అండీ అనే ఆమె నా చిత్రపటాలను షాపులో ఉంచి ఉమ్మడిగా వ్యాపారం చేయదలిచింది. మరొక మూడవ పార్టనర్ కెన్‌వేగ్నర్ ముందుకు వచ్చారు. చివరగా 1973 సెప్టెంబరులో కొన్నినెలల తర్వాత ప్రార్థన, కృషి తర్వాత మా షాపు నిలిచింది. అడ్రస్ : లోగోస్ బుక్‌ష్టోర్, 1120 నార్త్ రోలింగ్ రోడ్, బాల్టిమోర్‌లో రోలింగ్, షాపింగ్‌మాల్.

ప్రతీ వస్తువు అమ్మకానికి ముందుగా దీనంగా ప్రార్థించాము. మా షాపు అన్ని షాపులవలె కాక ఎందరో ఆత్మీయ అవసరతలు తీర్చు స్థానంగా మారింది. నేను వేసిన చిత్రలేఖనాలు ఎంతో విలువగా అమ్ముడుపోవుట ఎంతో ఆనందం కల్గింది. నాకు ఎన్నో ఆహ్వానాలు అందగా అనేకచోట్ల నేను క్రీస్తుకొరకు సాక్షిగ నిలిచాను.

నా జీవితంలో జరిగిన గొప్ప అనుభవాలను ఒక కరపత్రంలో సాక్ష్యాన్ని క్లుప్తంగా వివరిస్తూ అందరకూ పంచేవారం. ఈ రీతిగా నా సాక్ష్యానుభవం చర్చించుట కవకాశం దొరికింది. ఈ రీతిగా ఎన్నో కార్యక్రమాలు విభిన్నంగా జరిగించుటలో ప్రభువు కృప చూపించేవారు. నా కార్యక్రమాలన్ని దేవుని మహిమార్థం జయకరంగా నిలిచేలా దేవుడే కృప చూపిస్తున్నారు.

నేను స్వయంగా సమయము వెచ్చించి నోటితో కళాఖండాల నిర్మాణంలో ఎంతో ప్రయాస వున్ననూ ప్రభువిచ్చిన కృపతో స్ఫూర్తితో క్రొత్త స్నేహితుల ప్రోత్సాహంతో దేవుని ప్రేమలో సాగిపోతున్నాను. నన్ను వెన్నంటి ప్రోత్సహించే ప్రభువు, అక్క జే, నా స్నేహితురాలి ప్రేమ మరువలేనిది. దేవునికే మహిమ.

## అధ్యాయము - 16

నేను నాయింటిలో అందమైన వేసవిలో 1974లో ప్రశాంతంగా గడిపిన వేళలో ఒక ఫోను నా కొరకు వచ్చింది. “మిస్ జోనీ ఎరిక్‌సన్, నేను (Today show) “యీ రోజు

ప్రదర్శన" న్యూయార్క్ నుండి మాట్లాడుచున్నాను. నీ సాక్ష్యము తెల్పుట, నీ చిత్రలేఖనాలు ప్రదర్శించుట మా షోలో చూపించాలని ఆశిస్తున్నాము. మీరింత దూరం రాగలరా అని ప్రాధేయపడ్డారు. ఈ ఆహ్వానం వినగానే ఎంతో సంతోషించాను. వెంటనే జవాబిచ్చాను. మీరు కోరిన అభ్యర్ధనను అంగీకరించుటకెంతో ఆనందిస్తున్నాను. నా అక్క జే, వివరాలన్నీ వ్రాసుకుంది. సెప్టెంబరు 11వ తేదీ వెళ్ళుటకు నిర్ణయించాము. జే నన్ను కారులో డ్రైవు చేస్తూ నాతోటి స్నేహితులు షెర్లీ, సిండీని కూడా మాతో తీసికుని వెళ్ళాము. మేము న్యూయార్కులో ఒక హోటలు చేరాము. మొదట రాక్‌ఫెల్లరు సెంటరులో డైరెక్టరుగారిని కలిశాము. నేను చేయవలసిన కర్తవ్యాన్ని బోధించారు. ఇంటర్వ్యూలో ఏమి ప్రశ్నలను అడిగినపుడు ఏ రీతిగా జవాబు చెప్పాలో స్పష్టంగా వివరించారు. నాలో ఏమీ కంగారు లేకుండా నన్ను చాల ప్రోత్సహించారు. బార్బరా(Barbara) నన్ను ప్రశ్నించనైయుండగా నన్ను చాలా నెమ్మదిగా ప్రశాంతంగా ఎదుర్కొనే రీతిగా డైరెక్టరు నేర్పించారు.

ఒక్కసారిగా నేను ప్రదర్శన స్థలం చేరాను. మెరుగైన లైట్లు మాముందున్నాయి. బార్బరా తీయగా నవ్వి నావైపు శాంతంగా చూచి పలుకరించింది.ఆ క్షణంలో ఎన్నో మిలియన్ల ప్రజలు నేను చెప్పు జవాబులు వింటారని గ్రహించి సంసిద్ధంగానే ఉన్నాను. నేను మెల్లగా ప్రార్థించుకున్నాను. ప్రభువా, నాకవసరమైన నిబ్బరాన్ని, జ్ఞానాన్ని, అవకాశాన్ని యిచ్చి, అర్థవంతంగా ఈ షో నిర్వహణ జరిగే ధన్యత నీయండి, వెంటనే అంకెలు లెక్కించారు. రెడీ, మూడు, రెండు, ఒకటి, రెడ్‌లైట్ వెలిగింది. కెమెరాలు తెరిచారు. ఇపుడు మీరంతా చూచే అందమైన చిత్రపటాలు చేతిలో వేసినవని భావించవచ్చు. జోనీ ఎరిక్‌సన్ మేరీ ల్యాండ్, బాల్టిమోర్ నుండి వచ్చారు. ఆమె చేతిలో వేయలేని స్థితిలో నోటిలో పెన్, పెన్సిల్‌తో వేసిన చిత్రపటాలుగా గుర్తించ మనవి అన్నారు. ఆమె నన్ను గుచ్చి గుచ్చి ప్రశ్నించారు. నాకు భయం కలుగలేదు. అన్నీ చక్కగా జవాబు చెప్పాను. అన్ని స్థలాల్లో ఈ ప్రసారము వ్యాపించింది.

నేను కూడ చెప్పదలచిన విషయాలన్నీ చెప్పగల్గాను నాకు ఆమె కృతజ్ఞతలు తెల్పింది. ఆ రోజు ప్రదర్శనలో ఆ ప్రాంత సెనేటరు భార్య (Eleanor) ఎలినోర్ విచ్చేసింది. నా కర్తవ్యం పూర్తవగానే ఆమెతో చాలసేపు సంభాషించాను. నా దగ్గరున్న క్రీస్తుపటాన్ని ఆమెకిచ్చాను. అడ్రసులన్నీ మార్చుకున్నాము. కాస్త లైట్లన్నీ ఆరిపోయిన తర్వాత ఏం చెప్పానో మననం చేసికున్నాను. నా అక్క జే ఆశ్చర్యంగా నాతో చెప్పినదేమనగా, జోనీ, ఈ రోజు 25 లేదా 30 మిలియన్ల ప్రజలకు నీ జీవితసాక్ష్యాన్ని అందజేశావు తెలుసా! ఎంత గొప్ప అవకాశం లభించింది!

నా ప్రదర్శన ఎందరో ప్రముఖులు చూచారు. ఎన్నో జాతీయ ప్రదర్శనలకై ఆహ్వానాలు వచ్చాయి. చాలామంది నా చిత్రపటాలు కావాలన్నారు. ఎన్నో ఉత్తరాలు అభినందన తెల్పుతూ వ్రాశారు. కొందరు ఖరీదుకై కొంటామని ముందుకు వచ్చారు. కొందరు చాల ప్రశ్నలు అడిగారు. మరొక పెద్ద ప్రదర్శన చికాగాలో నిర్వహించబడింది. The Lee Phillipshow CBS-TV వారు నిర్వహించారు. ప్రముఖులు నాకు స్పాన్సర్ చేశారు. ఆ తర్వాత ఎన్నో వేల ఉత్తరాలు, గ్రీటింగ్‌లు వచ్చిపడ్డాయి. మరికొన్ని క్రొత్త ప్రాంతాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎన్నో టివీ రేడియో ప్రదర్శనలు చేయగల్గాను. ప్రప్రథమంగా టుడే షోతో ఆరంభమై నేటికీ ఎన్నో దేశాలలో గణనీయమైన సేవలు, దేవునికై చేయు ధన్యతనిచ్చారు.

## 2001లో జోనీ వ్రాసిన సందేశం

అది 1967 వ సంవత్సరము వేసవికాలము హాయిగా నవ్వుతూ కేరింతలుకొట్టే 17 సంవత్సరాల వయస్సులో నీటిలో ఈతకొట్టాలని వెళ్లాను ప్రమాదంలో యిరుకున్నాను. ఆనాటి నుండి నా కాళ్ళుచేతులు నిరుప యోగాలయ్యాయి. మెడ విరిగిపోయింది. ఆస్పత్రిలో చెక్కఫ్రేము (Stryken frame)కు బంధీనయ్యాను. నేను నా జీవితంలో నవ్వుతానని ఊహించలేదు. అంగవైకల్యం గల జాబితాలో చేరాను. నిరాశతో కృంగిన వారిలో ఒకదాన్నయ్యాను. మా స్నేహితులు, స్వకీయులు చర్చి బృందము, నాకు నిరీక్షణ ప్రేమలందించారు. నాలో ఆశావాదం నిలిపారు. చర్చి యూత్ బృందం వారు నన్ను వాస్తవలోకంలో నిలిపి మామూలు జీవితం అందరివలె జీవించగల ధన్యతనిచ్చారు. దురదృష్టవశాత్తు నా జీవితగాథ వింతైనది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో ప్రముఖుల స్ఫూర్తి ప్రశంసల పరంపర ఆధారంగా నేను నేడు 4 దశాబ్దాల పైగా నా స్వంత సంస్థ జోనీ మరియు స్నేహితులు ద్వారా ఎన్నో గొప్ప పనులు చేస్తూ అభాగ్యులైన నావంటివారికి అండగా నిలిచే ధన్యత ప్రభునిస్తున్నారు.

నా దృష్టిలో అన్నిరకాల అంగవైకల్యం గలవారు ధన్యులు. మీరు ధన్యులు అన్నమాట నిజము. మన సుఖజీవన స్రవంతి నుండి కొంచెము బాహ్యప్రపంచంలోకి ప్రవేశిస్తే, మనకిష్టమైనా, కష్టమైనా సేవాదృక్పథంతో సేవిస్తే మన పేదరికంలో మనము సంపన్నులమేనని గుర్తించగలము. బలహీనులమైననూ, బలవంతులమని నమ్మగలము. మనమే దేవుని అపారకృపకు అర్హులముగా గ్రహిస్తాము. మనము ఈ పరిస్థితులన్నిటిలో మరి ఎక్కువగా దేవునిపై ఆధారపడాలని ఆశిస్తాము. ఈ మా సంస్థ సంఘాలను వ్యక్తిగతంగా అనేకులను మన సమాజాన్ని అత్యంత చైతన్యవంతులుగా ఉత్సాహపూరితులను చేయగల్గుతున్నదని దృఢంగా నమ్ముచున్నాను. ఇదే నా గొప్ప ప్రభువునుండి పొందిన స్ఫూర్తితో అందుకున్న

అనుభవం మీరు కూడా మాతో చేయి కలిపి జతపనివారైతే కనీసము ప్రార్థిస్తే తప్పక ఆశీర్వాదానికి వారసులవుతారు. ఆమెన్.

**జోనీ అందుకున్న అవార్డులు, ప్రశంసలు**

1. Church Woman of the year
2. Golden word award from International Bible Society
3. Lay person of the year from National Association of Evangelicals
4. Honorary Bachelor of letters from Western Mary Land
5. Honorary Doctor of Humanilies from Gordore College
6. An honourary Doctor of Humane Letters from Columbia International University.
7. First Honorary Doctorate destoured in their 75 year old history
8. Doctor of Divinity from West minister of Theological Seminary

జోనీ ఎన్నో అవార్డులు తీసుకున్ననూ, వినయంతో చిరునవ్వుతో తన పరిచర్యలను నేటికీ విశ్వజయంగా కొనసాగిస్తున్నారు. ఆమె 29 పుస్తకాలు రచించారు. వీటికై చాల ప్రశంసలు, ప్రజాదరణ పొందారు. వీరి నివాసం కెలాబేసస్ అమెరికాలో కాలిఫోర్నియాలో, భర్త కెన్‌లో నివసిస్తున్నారు.

ఇంటికి దగ్గరలోనున్న చర్చికి వెళ్ళి ఆరాధనలలో పాల్గొంటారు.

మా పరిచర్యలలో ప్రాముఖ్యమైనవి – Employment, Prison Ministries, Financial Assistance, Spinal Cord injury, Care given and independent living, Disability Ministry resources, Parents of Children with disabilities, Invisible disabilities, Multiple Sclerosis Building Accessibility

మా అడ్రస్ : Joni and Friends, P.O.Box 3333, Agoura Hills, California 91376,


Ph :818 - 707- 5664

E-mail : Joni and friends.org

## జోనీ జారెడు కుర్చీ, ఆమె జీవితం ప్రభావితం చేసిన అనుభవాలు

నేటికి నా జీవితం జారెడు కుర్చీలో నాలుగు దశాబ్దాలు పైగా గడచింది. నా జీవిత చరిత్ర 3 మిలియన్ల కాపీలు అమెరికాలోనే పంచారు. ఎన్నో వేలమంది క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. స్వదేశ విదేశాల్లోనే ఎందరో నా పుస్తకాల్ని చదివి అభినందించారు. నా అనుభవంలో ఎందరో సాక్ష్యాలు వినేదాన్ని. ఈ మధ్య నేను సంతోషపడిన సాక్ష్యాన్ని మీకు వివరించాలని ఆశిస్తున్నాను.

చైనాప్రాంతములో బీజింగ్‌లో కళ్ళ ఆపరేషన్ చేసే డాక్టరు నివసించేవారు. ఆయన పేరు Dr.ZhengXu ఆయన ఒక రోజు నావలె నీటిలో ఈదుటలో మెడ విరుగగొట్టుకున్నారు. ఆయనకు ఎన్నో విధాల గాయాలు కల్గాయి. ఇల్లు చేరేసరికి మరణానికి దగ్గరయ్యారు. ఆయనకు పరిచయమైన జపాను ఫిజియోథెరపిస్ట్‌గా పనిచేసేవ్యక్తి జోనీ అనుభవాలు గల జీవిత చరిత్ర గల పుస్తకాన్ని అందించారు. సరిగ్గా జోనీ అనుభవంలో సరిగా నున్న అతని జీవితం నిరాశతో నిండియుండగా గుండెబాధతో నలిగిన అతనికి దేవుడు గ్రహించేవానిగానున్నాడనియు, బాధల్ని అర్థంచేసికోగలడని తెలిసింది. వెంటనే ఆ పుస్తకం తీసి కవి చైనాభాషలో మార్చుకోవాలని తీవ్రప్రయత్నం చేశాడు. ఒక స్టాండులో బిగించిన పుస్తకము చదివి చైనాభాషలోకి తర్జుమా చేయగా చిన్నదీపకాంతిలో వాళ్ళ వృద్ధురాలైన తల్లిగారు ప్రతి మాటనూ చేతితో



వ్రాయసాగింది. ఆ డాక్టరుగారు, ఆయన తల్లి ఈ వివరాలన్నీ చైనా ప్రజలు ముఖ్యంగా

గాయపడి బాధపడేవారంతా చదవాలని చాలా ఆశించారు. సుదీర్ఘశ్రమలో కొన్ని నెలలలో చేతితో వ్రాసిన పుస్తకము ఒక అడుగున్నర ఎత్తుగా నిలిచింది. సరిగ్గా ఆ తర్వాత రెండు సంవత్సరాలకు నా భర్త కెన్‌తో నేనాప్రాంతం దర్శించాను. చైనాలో ఒక ప్రముఖ మీటింగునకై ఆహ్వానించారు.

(China Rehabilitation Research Centre in Beijing) ఆ స్థలంలో డాక్టర్ ఝంగ్ గార్ని గౌరవించే సభ ఏర్పాటుచేశారు. ఎందరో అంగవైకల్యంగలవారికి చైనాభాషలో అచ్చయిన పుస్తకాల్ని పంపిణీ చేశారు.

ఈ అనుభవం ద్వారా మేము చేయు స్వచ్ఛందసేవా కార్యక్రమాల్లో జారెడుకుర్చీలు పంపిణీ చేయడానికి చైనా విచ్చేసి అనేకులు అంగవైకల్యం గలవారు మేలుపొందుటకు దేవుడు మమ్ములనుపయోగించుకున్నారు. ఒక్క పుస్తకము గొప్ప మేలు చేకూర్చింది. ఈ అనుభవం అనేక దేశాలలో నుండి సాక్ష్యాలు కోకొల్లలు.

ఆంధ్రప్రదేశ్‌లో ఒంగోలులో శాంత అనే మహిళకు కాళ్ళు లేవు. నేలపై ప్రాకుతూ తిరిగేది. ఆమె హిందూమతస్తురాలు. స్థానిక పాస్టరుగారు ఆమెకు గతంలో జోనీ పుస్తకాన్ని తెలుగులో చదువుకోమని యిచ్చారు. ఆమె క్రీస్తును రక్షకునిగా అంగీకరించగా ఆ కులస్తులంతా ఆమెను వెలివేశారు. కానీ ప్రార్థన ద్వారా ధైర్యంగా జీవిస్తూ క్రీస్తు కొరకు సాక్ష్యమిస్తు జీవించసాగింది. జోనీ ఆమెకు ఆదర్శ మహిళ సుదీర్ఘ సంవత్సరాలు గడిచాయి. ఆ ప్రాంతానికి కూడా జోనీ మరియు స్నేహితుల సంస్థ ద్వారా జారెడు కుర్చీలు అందజేసే సమయంలో అవి ఎవరో పంపారని తలంచింది. చివరకు జోనీ అందించిందని తెలియగానే ఎన్నో సంవత్సరాలుగా ఆమె జీవితాన్ని వెలిగించిన గొప్పవ్యక్తి తన జీవితాన్ని మెరుగుపర్చి జారెడు కుర్చీనందించిందని తెలిసి అవిరామంగా కన్నీరుకార్చి కృతజ్ఞతలు తెలిపింది. నేడు ఆమెకు సాక్ష్యమివ్వడానికి అవధులు లేవు. ప్రతిచోట క్రీస్తు సాక్షిగా నిలిచింది.

ఒక దేశంలో మీటింగు చేయాలని హోటలులో నుండగా ఆ హోటలులో పనిచేసే ఒక స్త్రీ చెత్తబుట్టలో దొరికిన జోనీ పుస్తకాన్ని చదివి రక్షణ పొందింది. ఆమె ఒక చీటివ్రాసి తన జీవితం ఎంతో గొప్పగా మార్చిన జోనీని అభినందిస్తూ ఆ గదిలో అందించింది. జోనీ ఆ చీటి చూడడం జరిగింది. ఆశ్చర్యంగా ఆ స్త్రీ గూర్చిన వివరాలు తెలిసుకుని జోనీ సమయం వెచ్చించి ఆమెను కనుగొని ఆలింగనం చేసుకుని అభినందించారు. ఆమెతో ప్రార్థించింది. ఈరీతిగా వేలాదిసాక్ష్యాలు జోనీ జీవితంలో పరిమితమయ్యాయి.

నేనెపుడూ స్ట్రైకర్ ఫ్రేములో అందవిహీనంగా అస్థిపంజరరూపంలో ఇరుక్కొనగా


క్రింద నేలపై నాన్న ఓర్పుతో పుస్తకాల పేజీలు త్రిప్పుట ద్వారా నా కాలాన్ని పుస్తకపఠనానికి పరిమితమయిన శోకపూరిత దినాలు ఎన్నడూ నాముందే వుంటాయి. నోటిలో కర్రతో పేజీలు త్రిప్పుటలో నేను పడిన ప్రయాస మర్చిపోలేను. నేను మొదటిగా కోరిన పుస్తకము బైబిలు. నాకు ఎన్నో లక్షల ప్రశ్నలకు జవాబులన్నీ బైబిలులోనే ఉన్నాయని నాకు తెలుసు. క్రీస్తు సిలువలో నేర్పిన పాఠాలు అన్ని ప్రశ్నలకు జవాబునిస్తాయి.

ఆయన సిలువశక్తి ద్వారా మనకున్న సిలువ భారాన్ని మోసే అనుగ్రహం కల్గుతుంది. నేనే పుస్తకాన్ని జోనీ అనే పేరున నా అనుభవాలన్నీ వ్రాసేశాను. 1976లో మొదటగా జోనీ ప్రచురించాను. గాయపడిన మిలియన్ల మంది ఆదరణ ఊరట పొందారు. నా జీవితం ఆపదలు దాటింది. లిండా నా స్నేహితురాలి మాటలు "Keep it up" నాకు స్ఫూర్తినిస్తాయి.

1982లో నన్ను ప్రేమించి నన్ను వివాహమాడిన కెన్‌తో కలిసి క్రీస్తు వెలుగును ఎన్నో దేశాలలో ప్రపంచమంతా చూపగల్గుచున్నాము. ఎందరో అంగవైకల్యము గలవారిని దర్శించి ఆదరిస్తూ Wheels for the World "ప్రపంచంకొరకు చక్రాలు" అనే కార్యక్రమము ద్వారా అన్ని దేశాలలో అంగవైకల్యం గలవారికి జారెడు కుర్చీలు, వాకర్లు అందజేస్తున్నాము. బైబిళ్ళు కూడా పంపిణీ చేస్తున్నాము.

ఎందరో మంచంపై నున్న విశ్వాసులు నిరీక్షణతో జీవిస్తూ నాలుగు గోడల గదికే పరిమితం కాకుండా ఎందరో వ్యక్తులకు నిరీక్షణ కల్పించేవారుగా మారుచున్నారు. నా వీపును ఆనించి ఎన్ని సంవత్సరాలు గతించినా నాచూపు పైకి క్రీస్తు వైపు మరల్చుకున్నాను. దేవుని నిత్యత్వం వైపే నిరీక్షిస్తూ ఎదురుచూస్తున్నాను. క్రీస్తు ప్రసన్నవదనంలోనికి లోతుగా చూడాలని సర్వదా కాంక్షిస్తూనే వున్నాను.

నేను నిత్యము చిరునవ్వుతో జీవిస్తూ ఎందరో హృదయాలను స్పందించి వారి ముఖాల్లో చి ... ుభవాలు పంచుకొను ... ు. క్రీస్తుకే మహిమ. ఆ



# విభాగము - 3

# దేవుడు దుఃఖించినప్పుడు

[When God Wept]

# జోనీ ఎరిక్సన్

# జీవిత సంగ్రహము

# అధ్యాయము - 1

## జోనీ తెల్పిన జీవిత పాఠములు

జోని తన స్నేహితులనితో శ్రమను గూర్చిన భావాలు "దేవుడు యేడ్చినపుడు When God Weeps' పుస్తకంలో వివరించారు. శ్రమలకు సృష్టమైన అర్థం క్రైస్తవ విశ్వాసి గ్రహించగలడు. దేవుడు ప్రేమామయుడు కదా, శ్రమ ఎందుకు కల్గించుచున్నాడు? ఎవరికైనా చెడు సంభవిస్తే దాని వెనుక దేవుని హస్తముందా? సైతాను చర్య ఫలితమా? యీ రీతిగా శ్రమ వల్ల ప్రశ్నలు కల్గుతాయి. 40 సంవత్సరాలకు పైగా జారెడు కుర్చీలకు పరిమితమైన జోనీ శ్రమతో అతి సన్నిహితంగా జీవిస్తున్న ఆమె దేవుని చిత్తాన్ని గ్రహించిన రీతి, బాధలో క్రీస్తు మనస్సు అద్దంలో కన్పించురీతిగా వివరించారు. ఎంతో స్థిరతతో కూడిన సత్యాలను జీవితాంతం స్నేహితుడైన స్టీవ్‌గారితో కలిసి దేవుని దయను, మన శ్రమలకర్థము చెప్పగల్గారు. జ్ఞాన యుక్తంగా మనకు శ్రమలను అనుమతిస్తారనియు, మనమూహించిన దానికంటే ఎక్కువ మంచికొరకే మన శ్రమలున్నాయని నమ్మగలము. శ్రమలు దేవునిని అభినందించనీయవు కానీ యీ పుస్తకములో భావాలు తెలిసికున్న తర్వాత దేవుని పట్ల మన దృక్పధం మారుతుంది.

జోనీ స్నేహితులు www. joniandfriends.org అను ఈ సంస్థద్వారా ప్రపంచ వ్యాప్తంగా గొప్ప సేవాకార్యక్రమములను నిర్వహిస్తున్నారు. అనేక పుస్తకాలు రచించారు. (More Precious than silver) వెండికంటె ప్రశస్థమైనది, (Heaven) పరలోకము, (Diamonds in the dust) మట్టిలో మాణిక్యాలు, (A step further) ఒక్క అడుగు ముందు, ఆమె బంగారు పథక గ్రహిత గొప్ప వక్త. 25 సంవత్సరాల క్రితము కెన్ ఆమెను వివాహమాడి సేవ సహకరిస్తూ సాగిపోతున్నారు. జోనీ స్నేహితుడు స్టీవ్ ధియాలజీ డ్రిగీ పొంది సీనియర్ పాస్టరుగా అమెరికాలో నున్నారు. వెర్నా ఆయన భార్యగా 8మంది సంతానం కల్గి యున్నారు. ఆయన అనేక పుస్తకాలు రచించారు.

జోనీ స్నేహితుడు స్టీవ్ జోనీని 1969లో చర్చి పార్కింగ్ వద్ద కలిసుకున్నానని తెల్పారు. అతని అనుభవం చెప్పారు. అది నాకు గొప్ప అనుభవం. వందలాది యవ్వనస్తుల మీటింగ్ సమయంలో నేను జోనీని దర్శించదలచాను. ఆ యవ్వనస్తుల మీటింగ్ ముగిసింది. కేరింతలు కొడుతూ యవ్వన ఉత్సాహం ఉరకలువేస్తూ అల్లరిగా నున్న సమయంలో, ఒక

తెల్లని వేన్ సమీపించింది. నా స్నేహితురాలు డయానా మద్య వయస్సు గలది. నున్న డయానా ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖురాలు. ఆమె దారికడ్డంగా నిలిచింది. ఖాళీగా నున్న జారెడు కుర్చీ కన్పించింది. డయనా కోరిక మేరకు నేను జోనీని పరిచయము చేసికోవాలని ఆశించింది. స్టీవ్ చెప్పిన అనుభవం:

సీటులో కూర్చున్న ఆమె చేతులు యినుప పట్టీలతో బందీగా ఉంది. అంతలో నా స్నేహితురాలు డయానా స్వరం విన్పించింది. స్టీవ్, నీవు జోనీని కలిసికోవాలి. వెంటనే నేను హల్లో జోనీ అని పలుకరించాను. అందమైన పొట్టి జుట్టుతో అందంగా నున్న జోనీని చూచాను. నిటారైన ముక్కు ప్రశాంతమైన ముఖంతో కాంతి వంతంగా నున్న ముఖంలో బాధపూరితమైన నవ్వు చూచాను. ఆమె జీవితంలో ఆనందాన్ని కుర్చీ దోచుకుందనే భావం కొట్టొచ్చినట్లుగా గమనించాను. జోనీ పలుకరింపు చాల ఆప్యాయంగా ఆసక్తి కరంగా తోచింది. “నిన్ను కలిసి కోనుట చాలా ఆహ్లోదకరంగా ఉంది” అంది డయానా మాటలు కలిపింది.

మరొక వారంలో ఒక యింట్లో ఎంతో ఆనందకరమైన వాతావరణంలో జోనీ నవ్వులు కోరే కొందరి స్నేహితుల సమక్షంలో మరలా కలిసాను. జోనీ నేను, మేమిద్దరము ఒంటరిగా నున్న సమయంలో సంభాషణ సాగింది. జోనీ, డయానా నీగూర్చి చాలా గొప్పగా చెప్పింది. నీకు బైబిలుతో చాల సన్నిహిత అనుబంధమున్నదని చెప్పింది. దేవుడు నిన్ను జారెడు కుర్చీలో జీవించాలనీ నీ జీవితాన్ని పరిమితం చేసారు. ఎందుకో నాకు తెలియదు. నీవు ఎదురు తిరుగ కుండా మౌనంగా నమ్మితే నీవు దేవుని చిత్తాన్ని కనుగొనగలవు. నీ మెడ విరగ గొట్టింది ఎందుకనగా నిన్ను దేవుడు చాలా ఎక్కువ ప్రేమించుచున్నారు అదే నాకు తెలిసింది అన్నాను. జోనీ మంచి వాక్యాలు చెప్పింది. జోనీ జీవితము ఒక గొప్ప దేవుని ప్రయోగశాల (Laboratory) ఈ పుస్తక సారాంశంలో దేవుని వాక్యం ద్వారా గొప్ప జీవిత సత్యాలు దేవుని హృదయాంతర్గత భావాలు అవగాహన కాగలవు. దేవుని చిత్తంతో శ్రమపడుట ఎట్టిదో గ్రహించాలి నీకా శక్తి ఉందా? నేనీ భావాలు జోనీతో కలిసి వ్రాసిన కాలము March 31 1997. జోనీ మాటల్లో స్టీవ్ తరుచుగా బైబిల్ స్టడీ అనుభవాలుండేవి.

దేవుడు ప్రేమ గలవాడయితే, శ్రమ లెందుకు? శ్రమలు ఎందుకు

దేవుడనుమతిస్తాడు? యీ రీతిగా చర్చిస్తూ పదమూడు సుదీర్ఘ సంవత్సరాలు జరిగాయి. బాధల్లో తెలివిగా జ్ఞానంతో పెద్దవాళ్ళయ్యాము. యిద్దరికీ తోడుగా వివాహముతో జతలు దొరికారు. స్టీవ్‌కి వర్నానాకు కెన్ ప్రభువు అందించిన వ్యక్తులుగా స్తుతిస్తాము. నాకయితే చాల సంవత్సరాలుగా జారెడు కుర్చీలో జీవితం గడుపుట దుర్భరంగా అనిపించేది. ఎముకలు నెప్పి కల్గించేవి. నా వలె బాధపడే వ్యక్తులను కలిసికున్న అనుభవాలు, దశాబ్ధాలుగా నేను అంగ వైకల్యంతో బాధపడుట అలవాటయిపోయింది. శ్రమల గురించిన సత్యాలు ఎక్కువగా నేర్చుకున్నాను. నేను వ్రాసిన పుస్తకాల్లో బైబిలు మాత్రమే రోడ్ మ్యాప్‌గా గమ్యం చూపించగలదన్న సత్యము నిజము. నేను జ్ఞానుల సహకారాన్ని అందుకోవాలని ఆశించి స్టీవ్‌ను సంప్రదించాను. మేము వ్రాసిన సత్యాలలో దుఃఖము ఏడ్పు కేవలము ఒక రాత్రి కాలం వుండవచ్చు ఆనందం సంతోషము ఉదయాన్నే లభిస్తుంది. శ్రమపడేవారికి ఆనందం మిగులుతుంది. అది దేవుని కొరకే, ఎందుకనగా ప్రతి కన్నీటికి అర్థం చెప్పగలవాడు దేవుడే గనుక దుఃఖము అవసరమే. ఇది నేను 1997 సంవత్సరంలో వ్రాసిన అనుభవాలు. సాధారణంగా ఆఫ్రికాలో నున్న అంగవైక్యము గలవారికి జారెడు కుర్చీలు అందించడానికి ప్రోగ్రాము సిద్ధము చేయగా నేను వారి దగ్గరకు చేరాను.

మేమొక రోజు ఆఫ్రికాలో జారుడు కుర్చీల పంపిణీకై ఆ ప్రాంతము చేరగా అంతా చీకటిగా ఉంది. కొద్ది కాంతితో దారి కనుకోగల్గాము. దగ్గరగా డజన్ల కొద్ది పల్లెటూరి ప్రజల కోలాహలం చెవుల్ని తాకింది. నా కళ్ళు మరింత పెద్దవిగా చేసికొని క్రొత్త విషయాలెన్నో నేర్చుకోగల్గు చున్నాను. ఆ సన్నని కాంతిలో ఒక యవ్వన స్త్రీ నల్లని ఆకారంలో నల్లని జుట్టు, నీడ రంగులో కన్పించింది. ఆమెకు చేతులు లేవు. చిరిగిన చాపపై సన్నని కాళ్ళతో కూలబడింది. ఆమె మాత్రమే కాదు పోలియోతో కాళ్ళు పోగొట్టుకున్న వారు, కాలు ఆపరేషన్ ద్వారా పొగొట్టు కున్నవారు. కాళ్ళు చేతులకు కొందరికి బెండేజీ కట్టులున్నాయి. వారందరికీ నివసించే గృహాలు లేవు. నా వలె అంగవైక్యలం కలిగిన వారే. ఆఫ్రికాలో ఘనా (Ghana) ప్రాంతమే కాదు ముఖ్య పట్టణమైన అక్రా (Accra) పురవీధుల్లో మూత్రము వదలిన ఛాయలు చెత్తతో నిండిన వీధులు అతి భయంకరమైన దుర్గంధముతో నిండియుండుట గమనించాను. కొద్దిపాటి వెలుగులో ప్రయాణిస్తున్న నాకు మొదటిగా కనపడిన స్త్రీ నోటినిండా పళ్ళతో నవ్వుతూ నన్ను పలుకరించింది. నాతో నున్న ఆఫ్రికా పాస్టరు గారు పురవీధులలో గ్రుడ్డి వారికి, కుంటి వారికి సహాయాన్నందిస్తారని

గ్రహించినందున ఆశగా మావైపు చూచింది.

ఇక పాస్టరుగారు తన గొంతెత్తి అమా, అని ఆరంభించాడు. నా అమెరికా స్నేహితురాల్ని మీకు పరిచయం చేస్తున్నాను. అమె పేరు జోనీ. అమా అనే స్త్రీ ఆ ప్రాంతంలో నివసించేది. చదువు నేర్చుకొని ఇంగ్లీష్ తెలిసినందున మాకు మాట్లాడుట సులభతరమైంది. మా వద్దనున్న జారెడు కుర్చీలు Wheel Chairs మా JAF జోనీ మరియు స్నేహితుల పరిచర్యల పంపిణీ బాధ్యత నిర్వహణలో మేము ఆఫ్రికా వీధుల్లో నిలిచాము. ఇంతలో యిద్దరు పడుచు అమ్మాయిలు నేలపై దేకుచువారి మెరిగిన కాళ్ళతో యీడ్చుకుంటూ మమ్ములను చేరారు. నా దృష్టి పోలియోవల్ల కాళ్ళు కోల్పోయిన వారిపై పడింది. వారు పల్లెటూరి బట్టలు ధరించారు. మరొక ఎనభైఎళ్ళ ముదుసలివ్యక్తికి కాళ్ళు లేవు. కేవలము మూడు అడుగుల ఎత్తు వున్నాడు. నన్నుచూసి ప్రశాంతంగా చిరునవ్వుతో ఆహ్వానించాడు. నేను ఆగిపోయాను మొండి చేతితో నన్ను కరచాలనము చేయదలిచాడు. అతని మొండిచేయి తాకగా వింతైనా కరచాలనముగా యిద్దరమూ నవ్వుకున్నాము. ఇంతలో దేవుని పాటలు పాడుట కారంభించారు. నియాను లైటు కాంతిలో పేద ప్రజలు, అనాధలు, నివాసంలేనివారు మాకు ఆహ్వానము పలికారు. ఆ తర్వాత ఆరాధనా స్థలమునకు చేరాము.

అమెరికా నుండి వచ్చిన కొద్ది మందికై బెంచీ ప్రత్యేకించగా మిగిలిన వారంతా చిరిగిన బట్టలతో క్రింద కూర్చున్నారు. పాస్టరుగారు గంభీరంగా ప్రసంగ మారంభించారు. "క్రైస్తవ సోదరీ సోదరులారా, మనమంతా ఘనంగా గొప్పగా అమెరికా నుండి విచ్చేసిన గొప్ప అతిధులకు స్వాగతం పలుకుదాం. వీరు మన కోసం చాలదూరము ప్రయాణం చేసి మన ప్రాంతం చేరారు. మనకై బైబిళ్ళు, జారెడు కుర్చీలు తెచ్చారు. వారందరిని చూస్తుంటే నాకు కన్నీళ్ళు ఆగలేదు. వారంతా కేరింతలు చప్పట్లు కొట్టారు. నన్ను మాట్లాడమని అడిగారు. వారికి కృతజ్ఞతలు తెల్పి ఒక్కొక్క కుర్చీ వారికి అందించగా ఎంతో ఆనందంతో చప్పట్లు కొడ్తూ ఒక్కొక్కరిగా అందుకున్నారు. రెండు కుర్చీలు చాలవనీ తెలిసి అందుకో లేనివారు కూడా అందుకున్న వారిని బట్టి ఆనందించారు. యీ పరిస్థితి గమనించి నేను చాల ఆశ్చర్యపడ్డాను. అల్ప సంతోషంతో మంచి మనస్సు చూపించారు. వారు పాడిన పాట నాకెంతో నచ్చింది. క్రీస్తు జీవిస్తున్నాడు గనుక నేను ఉదయాన్ని ఎదుర్కోగలను.

ఆయన జీవిస్తున్నాడు గనుక నా భయం పూర్తిగా తొలిగిపోయింది. ఆయన

భవిష్యత్తును స్వాధీనపర్చుకున్నారని నాకు తెలుసు. క్రీస్తు జీవిస్తున్నారు గనుక నేను జీవించుటకు అర్ధముందని నమ్ముచున్నాను హల్లెలూయ. ఎంతో దుఃఖము బాధ మధ్య ఎంత ఆనందంగా పేద ప్రజలు జీవిస్తూన్నారోనని చూచిన నేను ఆశ్చర్యపడ్డాను మేము తిరుగు ప్రయాణమునకు సన్నని వెలుగులో సంసిద్ధమయ్యాము వీరందరికీ నివాసయోగ్యమైన యిళ్ళులేవు. వర్షం వస్తే వీరెక్కడ వుంటారనీ పాస్టరిని ప్రశ్నించగా దేవుడే జాగ్రత్త వహిస్తారన్నాడు. ఎంతో విషాదపరిస్థితులలో వారి అమాయక ఆనందాన్ని చూడగా నల్లని రేగడి మట్టిలో అరవిరిసిన తాజాలిల్లీ, డెయిసీ పూల సౌందర్యం కన్పించింది. ఎంతో ఎండలో బాధపడ్తు, సంపాదన చిల్లి గవ్వలేకుండా. కొందరికి చేతులు, కొందరికి కాళ్ళు లోపమై, నిద్రించుటకు పడక లేనివారై, గచ్చులేని నేల, ఫ్యానులు లేని స్థితి. ఈ పరిస్థితుల్లో ఒక చిన్న బాలుడు చెత్త కుండీలో పెద్ద అట్టపెట్టెలో పడుకొని నాతో మాట్లాడాడు. “అమ్మగారూ, మీరంతా అమెరికాలో ఎన్నో సౌఖ్యాల తో జీవిస్తున్నారు. దేవుడు మీకిచ్చిన భాగ్యమది. మీరంతా ఆశీర్వదించబడిన జనము. చాలమంది మీలో ఆనందం లేనివారై యుంటారెందుకు?

అమెరికాలో చాలామందికి అందమైన భవనాలున్నాయి. వైద్య సదుపాయాలు, బల్లమీద విలువైన భోజన పదార్థాలు, ఎన్నో వసతులున్నాయి. ఒంటరి వాళ్ళయితే పెండ్లి కావాలంటారు. పెండ్లయితే సరైన తోడు లేకపోతే విడాకులంటారు. మంచి తోడుంటే జీవితం ఆనందించడానికి సమయం కావాలంటారు. కొన్నిసార్లు ఒక్కొక్క కుటుంబంలో ఎనిమిది ఆపరేషన్లు, 14 ఆస్పత్రి ప్రవేశాలు, భర్తకు నోరు లేకపోవడం, మనమడికి అంగవైకల్యము, బుద్ధి మాంధ్యముతో బాధలు తప్పేవి కావు. సమాధి తర్వాత భవిష్యతు ఎదుర్కొనుట ఎట్లు? అనే సమస్యలున్నాయి.

మనకు మరొకరిది కావాలని కోరుకుంటాము. మనకున్నవి మనకు వద్దనుకుంటాము. అందుకే అమెరికన్లు సంతోషం కోల్పుతున్నారని నా భావం. ఏమీలేని ఆఫ్రికన్ పేద ప్రజలలో నిర్మలమైన ఆనంద తరంగాలు నన్ను మృగ్ధురాల్ని చేసాయి. మనము నమ్మిన క్రీస్తు తాను జీవించిన కాలంలో పేదలను ప్రేమించారు. వ్యాధిగ్రస్తులను బాగు చేసారు. విమోచించారు, పాపంలో బంధీలైన వారిని విడిపించారు. ఆయన పొందిన గాయాలే స్వస్థతనిస్తాయి. శ్రమ పడుట ఎందుకనగా సంతోషానికి సిద్ధపాటు మాత్రమేనని నమ్మాలి.

నేను 1967వ సంవత్సరములో స్విమింగ్ పూల్‌లో ప్రమాదానికి గురై స్టీలు ప్రేములలో బంధీనై జారెడు కుర్చీకి పరిమితమయ్యాను. చాల దుఃఖంతో గతంలో ప్రార్థించాను. ప్రభువా, నీవు సర్వ శక్తిమంతుడవు, ప్రేమగల దేవుడవు. నా బాధలను తోలగించే సమర్థుడవు. నా పరలోకపు తండ్రి నా మంచం సమీపంలో నిలిచి ఏడుస్తున్నారని భావించాను. దేవుడు ప్రేమించే తన స్వంత ప్రజలకు హాని చేయరు.

లూకా 11:11–13

ఇహలోక తల్లిదండ్రులు తమ బిడ్డలకు మంచి ఈవులనిస్తాడు కదా! పరలోకపు తండ్రి మరెక్కువ మంచి చేయాలని ఆశిస్తారు. గతంలో నేను ఆస్పత్రిలో నుండి విడుదలైనప్పటి స్నేహితురాలు వాషింగ్‌టన్ డి.సిలో క్యాథరిన్ కౌల్‌మన్ (Kathryn Kuhlman) అమెరికాలో ప్రసిద్ధ స్వస్థతలు చేయు దేవుని పరిచారకురాలు. ఎందరో ఆమె ద్వారా ప్రభావితమయ్యారు.

ఒక రోజు నేను నా స్వస్థత నాశించి మీటింగ్ వెళ్ళాను. ఆ క్షణం దేవదూతను పోలి తెల్లని వస్త్రాలతో నా హృదయం ఉప్పోంగే రీతిగా ప్రత్యక్షమయింది. నా హృదయం నిరీక్షణతో స్వస్థతకోరి గంతులు వేసింది. మౌనంగా ప్రార్థించాను "ప్రభువా, నీవు సర్వ రోగాలు నివారించే మంచి క్రీస్తుగా బైబిలులో చదివి నమ్మాను. నేను జారెడు కుర్చీనుండి స్వస్థత పొంది లేవాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాను. దయతో నాకు నీ స్వస్థత నీయగలవా? దేవుడు స్పష్టంగా జవాబిచ్చాడు, నేను నా కుర్చీని వదలలేదు. నా ముందు ముప్పై మంది రోగులు స్వస్థతకై వేచియున్నారు. తరువాత నేను15వ రోగిగా నిలిచాను. త్వరలో స్వస్థత స్థలం చేరాలని ఆశించాము. చంకలలో కర్రలతో ఓర్పుగా కొందరున్నారు. కొందరికి స్వస్థత రానందున, చాల నిరాశతో, ఖంగారుగా సందేహాలతో ఆలోచనలో నిలిచారు. యిదే శ్రమకు సరిమైన పరిష్కారమా? యిది పూర్తిగా శ్రమను దూరము చేసికొనే తీవ్ర ప్రయత్నమా?

నేను కూడా స్వస్థత పొందకుండానే యిల్లు చేరాను. స్వస్థతా మీటింగ్ స్థలంలో నిరాశపడిన వారిలో ఒకరిగా నిలిచాను. నాలో వింత ఆలోచనలు మెదిలాయి. దేవుడు మంచివాడు, ప్రేమగలవాడు, సర్వశక్తిమంతుడు. ఈలోకంలో క్రీస్తు సంచరించిన వేళలో ప్రేమతో వంగి బాధితులను ఆదరించి రక్షించారు. శతాధిపతి సేవకుడు, 12 సంవత్సరాలుగా రక్త స్రావరోగిని బాగుచేసాడు. నా బంధువు కెర్లీకి 5 సంవత్సరాలుగ మెదడులో కేన్సరువ్యాధి

ఎందుకుంది? నా అక్క భర్త అక్కను వదలి, యిల్లు వదిలి ఎందుకని దూరమయ్యాడు? నాతండ్రి కీళ్ళ వ్యాధి నుండి స్వస్థత పొందుట లేదెందుకని? మనము ఆశించినవి పొందుకోము ఎందుకని? దేవునిలో కదలిక లేదు. సంతోషము మనలో దూరమయింది. అసంతృప్తి, అసహనము చేరింది. నిరాశతో స్వస్థత కూటాల నుండి ఇల్లు చేరినవారు తిరిగి క్రీస్తు పై నమ్మకాన్ని నిలుపుకోగల్గారా? నాకు స్వస్థత దూరమై నేటికి 30 సుదీర్ఘ సంవతర్సాలయింది. నా గుండె చాలసార్లు పగిలిపోయింది. నా జీవితంలో విలువైన పాఠాల్ని ఆఫ్రికన్ ప్రజలు నేర్పించారు. మనకు ఆఫ్రికన్లకు వున్న దృక్పధము, దేవుని నుండి కోరు సహాయములో భిన్నత్వముంది. చివరకు ఆఫ్రికా విడిచి పెట్టే సమయంలో వారిని ప్రశ్నించాను. మీలో చెరగని చిరునవ్వుకు వెనుక వున్న రహస్యమేమి?

అమ్మా, నేను నమ్మిన దేవుడున్నాడు. నాకున్న దేవుడే ఆమెకున్నాడు. నేను నమ్మిన బైబీలు ఆమె నమ్ముతుంది. శ్రమ కూడా నావలె ఎదుర్కుంటుంది. చివరకు యిద్దరము పౌలు వాక్యమును అంగీకరించాము “నాకృప నీకు చాలును. బలహీనత యందు నా శక్తి పరిపూర్ణమగు చున్నదని” పౌలుతో ప్రభువు చెప్పారు. అంతేకాదు క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము నా బలహీనతలోనే సంతోషముగా అతిశయిస్తున్నానన్నాడు. మనము బలహీనులము గానీ దేవుడు శక్తి మంతుడు. మన దేవుడు అవసరములో ఆదుకోదగిన పెద్ద దేవుడు. శ్రమ ఒక సాధనముగా మనము దేవుని మరింతగా కోరుకొనుటకు సహకరిస్తుందని నా నామ్మకం. క్రీస్తును శ్రమ ద్వారా మరింత సన్నిహితంగా ఎరిగియుండగలము.

ఒక హైస్కూలు విద్యార్థి తన జీవితంలో క్రీస్తును గూర్చి ఎక్కువ తలంచలేదు. ఆటలు పోటీలో రాణించి గొప్ప స్కాలర్‌షిప్ పొందాలనే తపన కల్గియుండేవాడు. ఆటలో ప్రమాదాన్ని ఎదుర్కున్నాడు. రెండు ఆపరేషన్లు జరిగాయి. అప్పుడే జీవితం గూర్చి ఎక్కువ ఆలోచించుట కారంభించాడు. జీవితం చాల స్వల్పం. మన ప్రాధాన్యతలెట్లున్నాయి? ఆలోచించాడు. నేడు క్రీస్తును ప్రేమిస్తూ, ప్రార్థన వాక్య ధ్యానానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాడు. అదే ఆటల్లో కోచ్‌గా రాణిస్తున్నాడు. దేవుని గూర్చి సాక్షిగా జీవిస్తున్నాడు. శ్రమలద్వారా దేవునికి అతి సన్నిహితులము కాగలము నాకు తెలిసిన యిద్దరు దంపతులుండేవారు. లోకాశలకై ప్రాధాన్యత నిచ్చేవారు. ఆ రోజుల్లో భర్తకు ఉద్యోగం పోయింది. ఆ లోటుతో బాగా ప్రార్థించుట నేర్చుకున్నారు. దేవుడు విలువైన

పాఠాలు నేర్పారు. కుటుంబ మనగా వస్తువులు సమకూర్చుకొని నిత్యావసరాలు తీర్చుకొనుట కాదు గానీ దేవునికి సంతోషము కల్గించునట్లు జీవించుట అని తెలిసికొన్న తర్వాత వారి అవసరాలన్నీ తీరిపోయాయి.

# అధ్యాయము - 2

## శ్రమలో దేవుని చిత్తము గ్రహించుట

గుండె చెదరి పగిలిన నిరాశలో దేవుని హస్తాన్ని చూడగలమా? ఒక యవనస్తుడు తన స్నేహితురాలికి ప్రేమతో ఉంగరాన్నిచ్చి పెండ్లిచేసి కోవాలని చాలా కోరుకున్నాడు. ఆమె చాల తేలికగా అతని ప్రేమను నిరాకరించింది. చాల సుదీర్ఘ రాత్రులు దుఃఖంతో నిరాశతో గడిపాడు. బాగా ఆలోచించి తన బాధను మరొక కోణంవైపు మరలించాలని తలంచి ఆలోచించ సాగాడు. అతని ప్రక్కింటిలో తండ్రిలేని చిన్న బాబును గమనించాడు. అతనితో ఆటలు ఆడుచూ, అతని కిష్టమైన గుఱ్ఱపుస్వారీ నేర్పించుటలో సమయం గడిపేవాడు అతని సమస్య అతి స్వల్పంగా తోచింది. యీ రీతిగా రెండు సంవత్సరాలు గడిచాయి. ఒక రోజు పుస్తకాల షాపులో ప్రవేశించగానే గతంలో అతనికి నిరాకరించిన అమ్మాయి తనుయిష్టపడే పుస్తకాల స్థలంలో కన్పించింది. వీరిద్దరి అభిరుచులు ఒక్కటేనని గ్రహించి, వారువెళ్ళే చర్చిలో వారు సన్నిహితులయ్యారు. చివరకు పెండ్లి చేసుకున్నారు.

మనము సహించగలిగిన దానిని మించిన శ్రమ భరించుట సాధ్యమా? నావంటి శ్రమతో నున్న జాన్ మెకాలిస్టర్ (John Mecalister) జీవితము నన్ను ప్రభావితం చేసింది. అది ప్రకృతి అందంగా నిలిచిన ఆవరణం. డెయిజీపూలు పిల్లగాలులకు చల్లగా ఊగుతున్నాయి. నా పొట్టిజుట్టు రేగుతుంది. పైన్‌చెట్టు కొమ్మలు ఊగుచూ నన్ను ఆహ్లాద పర్చుసమయంలో జాన్ సాహచర్యం లభించింది. జాన్ అందమైన ప్రకృతిని ఆనందిస్తున్న అనుభూతితో ఒక్క శిల్పంగా కూర్చుని నిశ్చేష్టుడై గమనించుట నేను చూచి పలుకరించాను. “జాన్, నేనీ దృశ్యాలను, నిన్ను చూడడానికి తరచుగా ఆశిస్తున్నాను” అన్నాను. నావలె గత మూడు దశాబ్దాలపైగా పక్షవాతంతో బాధపడ్తూ చక్రాలపై నిలిచాడు. అతనికి నరాల శక్తి హీనత వల్ల 6 అడుగుల 3 అంగులాల పొడవుగల జాన్ బలహీనతతో ఒరిగిపోతున్నాడు. నర్స్ ఒక సిరంజితో అతని ముందు నిలిచింది. ఆ నర్స్ మెల్లగా కడుపుపై నున్న చొక్కా

తొలగించి పొట్ట భాగాన్ని సిరంజితో కడుపుపై అమర్చిన (Feeding Tube) ఆహారము పంపిణీ చేసే గొట్టము ద్వారా ఏదో ఆహార పదార్థాన్ని ఎక్కించదలచింది. చాల నిలకడగా ప్రశాంతంగా జాన్ అన్నీ భరించాడు. ఆహారానికి ముందు చేసే ప్రార్ధన ఎపుడు చేయాలో నాకయితే అర్థం కాలేదు. గతంలో జాన్ చాల ఆరోగ్యంగా ఉండేవాడు. చలాకీగా తిరిగే వాడు. నర్సింగ్ హోములో సపరిచర్యలు చేసే వాంటీరుగా ఎన్నో సేవలు ఎందరికో చేసేవాడు, యీదీన స్థితి నేడు కల్గింది. కనీసం నాకు ఆహారాన్ని తీసికొనుటకు నోరుందన్న తృప్తికై దేవుని స్తుతించాను యీ రీతిగా నెలలు గడిచాయి. చలికాలము వచ్చింది. జాన్ బయట కూర్చుని ఆనందించే రోజులు దాటిపోయాయి. చాల బలహీనమయ్యాడు. పడకపై పరుండుటకే పరిమితమయ్యాడు రాత్రివేళ ఎన్నో ఆకారాలు నీడలు కన్పించేవి. ఊపిరి సరిగా పీల్చుకోలేని ఆసహాయస్థితి, గట్టిగా సహాయం కోసం పలుకరించలేని అసహాయత ఆవరించింది. ఆ చీకటి సమయంలో చీమలు చేరాయి. శబ్దం చేయకుండా చీమలు బారులుగ వేలకొలది జాన్ పడకను చేరాయి. అతని మూత్రము సంచిని చేరాయి, చివరకు పడకంతా వ్యాపించాయి. చివరకు శారీరాన్ని తాకాయి. నేను జారెడు కుర్చీల పంపిణీకై దేశవిదేశాలు సంచారం చేస్తూ ఇంగ్లాడు దేశంలో నుండగా జాన్ గూర్చిన వివరాలు ఫాక్స్ (Fax) సందేశమందింది. జాన్ భార్య మరియు ఆమె నర్స్ నాకు చెప్పిన సందేశంతో చీమలు అతనితల నోరు కళ్ళు పీకుట గూర్చి తెలిపారు. అతని శరీరం చీమలు కుట్టి మంటపుట్టింది. జాన్ స్థితిచాల నిరాశగా ఉందని తెలిపారు. నేను నా వేదికపై చేసే ప్రసంగంలో దేవుని దయ, ఆయన సంరక్షణ ఎంత గొప్పదో నేను తెలియజేయసాగాను. ముఖ్యంగా అసహాయుల పట్ల దేవుని కృప అపారము. దేవుని సహాయము తప్పక చీకటిలో నున్న జాన్ స్థితిని మార్చగలదని చాల ఆశించి దీనంగా ప్రార్థించాను. పౌలు వాక్యాలు జ్ఞాపకమొచ్చాయి.

ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుద్దానము కలుగ వలెనని ఆయన మరణ విషయమై సమానానభవము కలవాడనై ఆయనను, ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తము, ఆయన శ్రమలలో పాలివాడుగుట ఎట్టిదో ఎరుగ నిమిత్తము సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను. నేనెరిగిన దేవుడెవరు? అని తలంచాను.

శ్రమలు ఎదుర్కొనుట దేవుడు కోరుతాడా? శ్రమపడుట సైతాను పని. క్రీస్తు

సైతాను క్రియలు లయపర్చుటకై ఈ లోకానికి వేంచేసారు. దేవుడు మంచివాడు. మన శ్రమలను మంచిగా మార్చగలవాడు. దేవుడెల్లపుడు మనలను దీవించాలని ఆశిస్తారు. దేవుని వాగ్దానాలన్నీ అందరూ నమ్మాలని దేవుడు కోరుకుంటారు. సైతాను మన చుట్టూ వలయంగా శ్రమలద్వారా బందీలను చేసినప్పుడు విడుదలనిచ్చే ఆయనను మహిమ పర్చాలనీ ఆశిస్తారు. సద్భక్తితో బ్రతుగ గోరువారు హింస పొందుదురు. కొన్నిసార్లు అధిక శ్రమలు వస్తాయి. కానీ దేవుడు తగిన ప్రోత్సాహాన్నిస్తారు. మన జీవిత పుస్తకంలో గొప్ప అనుభవాలు దేవుడే లిఖిస్తారు. కొన్నిసార్లు కన్నీరు తెచ్చే సంఘటనలుంటాయి. కొన్ని సార్లు ఈ సీనులన్నీ ఇట్టే ముగిసిపోవచ్చు. కొన్ని సార్లు చాకా కాలం పట్టొచ్చు. ప్రతి జీవితంలో వర్షపు జల్లులు తప్పవు. సునామీలు, ప్రకృతి వైపరిత్యాలు అన్నీ ఆయన పరిశీలిస్తాడు పరికిస్తాడు. ప్రతి శ్రమను దేవుడు ఆశీర్వాదకరంగా మార్చగలరు. మనం దుఃఖించుట చూచి సంతోషించే దేవుడు కాదు.

దేవుని జ్ఞానము, ప్రేమ దృక్పధములో ప్రతి శ్రమ నిత్యత్వంలో నిర్దేశించినవే. విశ్వాసి సంక్షేమార్ధమే శ్రమలన్నీ నిర్ధేశించబడ్డాయి. ఏదీ ప్రమాదవశాత్తూ జరిగేదికాదు. విశాదం కూడా అంతే. దేవుని ప్రాధమిక ఉద్దేశ్యమేమనగా మన పాపాల నుండి సంరక్షించుటయే. మన బాధ, పేదరికము, విచ్చిన్నమైన హృదయబాధలు దేవుని గురి కాదు. దేవుడు సంరక్షకుడు తలంచగలడు. మనము సుఖంగా ఉండాలని దేవుడు కోరుకుంటారు. పాపాన్ని ద్వేషించుట ద్వారా మనము ఆత్మీయంగా పరిపక్వతకు చేరగలము. మరింత దేవుని ప్రేమించగలము. బాధల ద్వారా, కొన్ని సంఘటనల ద్వారా రక్షణ భాగ్యాన్నిచ్చి ఆత్మీయంగా బలపర్చుట దేవుని సంకల్పం. పరలోక యాత్రలో సైతాను గ్రుచ్చిన బాధాపూరిత సంఘటనలు తప్పవు. దేవుని హస్తం మనలను తప్పక సంరక్షిస్తుంది. దేవుని జ్ఞానంలో సైతాను తంత్రాలన్నీ జయించే కృప పొందగలము. ఈ లోకంలో అనుభవించిన శ్రమలన్నిటిని బట్టి పరలోకంలో దేవునికి స్తుతి.

దేవుని చిత్తంలో శ్రమదాగి వుంటుంది. ద్రానికి క్రీస్తు జీవితమే సాక్షము. ఆయన ఆకలి గొన్నవారిని తృప్తిపర్చారు. పేదలకు వస్త్రాలిచ్చారు. ఎందరో అభాగ్యులను దర్శించారు. అంగవైకల్యం గల గ్రుడ్డి కుంటి వారిని, వ్యాధి గ్రస్తులను స్వస్థపర్చారు. అసహాయలందరి పట్ల దయ కల్గియున్నారు. డాక్టరు ఆశ్చర్యపడే అద్భుతాలు చేసి చనిపోయిన వారిని బ్రతికించారు. బిడ్డలు లేని వారికి సంతానమిచ్చారు. ఆర్థిక యిబ్బందులలో సహాయపడ్డారు.

మతిలేని వారిని ఆదరించారు. బాధలు తొలగించి ఆనంద పర్చారు.

మరణము నొందువాడు మరణము నొందుటను బట్టి సంతోషించు వాడను కాను. కావున మీరు మనస్సు త్రిప్పుకొనుడి అప్పుడు మీరు బ్రతుకుదురు. ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. ఏదేను వనంలో శ్రమశాపము సమసిపోతుంది. కన్నీళ్ళన్నీ తుడిచి వేయబడ్డాయి. నరకము నుండి తప్పించుట కొరకే క్రీస్తు సిలువలో చనిపోయారు. పౌలు అనుభవంలో వాక్యాలు చాల విలువైనవి.

అపో 9:16

పౌలు రక్షణ పొందిన వెంటనే భవిష్యత్తులో శ్రమలు దేవుని నామంలో పొందాలని దేవుడు ఏర్పరచుకున్న సాధనము. ఎన్ని శ్రమలో చూపిస్తానన్నారు.

ఫిలిప్పీ 1:29

దేవుని పక్షమున శ్రమ పడుట ఆయన అనుగ్రహించారని పౌలు తెల్పారు.

2కొంధి 1:5

శ్రమలు విస్తరించినను ఆదరణ కూడ మాకు విస్తరిస్తుంది పౌలు తెల్పాడు

అపొ.కార్య 14:22

హృదయాను సారుడు గనుక అతడు దేవుని ఉద్దేశములన్ని నేరవేర్చునవి సాక్షమిచ్చారు.

రోమ 8:17

ఆయన శ్రమలలో పౌలి భాగస్తులము అని పౌలు తెల్పారు. దేవుని చిత్తంలో శ్రమపడుట గూర్చివాక్యంలో సూటిగా వివరించారు.

1 పేతురు 4:19

దేవుని చిత్త ప్రకారము బాధపడువారు సత్ ప్రవర్తన గలవారై నమ్మికమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకోవాలి.

1 థెస్స 3:2-3

మనము నియమించ బడ్డామని పౌలు తెల్పారు. లోకం దేవు ప్రేమించే వారిని ద్వేషిస్తుందని క్రీస్తు తెల్పారు. ప్రథమ క్రైస్తవులు సింహల కెరగా  వేయబడగా, సంతోషంగా వెళ్ళారు. వీర మరణం పొందారు. 18 సంవత్సరాలుగా బాధపడిన సైతాను శక్తులచే పీడించబడిన స్త్రీని క్రీస్తు స్వస్థపర్చారు. ఆదాము హవ్వలు పొందిన శాపాలను విముక్తి చేయుటకే క్రీస్తు మరణించారు.

# 3 అధ్యాయము

## మంచి వారికి శ్రమలా? కారణము చెప్పగలమా?

నా జీవితంలో పరిచయమైన స్త్రీలలో ఒకరు కార్లా. ఆమె వయస్సు అరవై ఉంటుంది. ఆమెకు బాల్యంలోనె మధుమేహ వ్యాధి (Diabetis) వల్ల రెండుకాళ్ళు తీసివేసారు. గుండె జబ్బు వచ్చింది. మూత్రపిండాల మార్పిడీ జరిగింది. నరాల బలహీనత ఉంది. కళ్ళు చాల వరకు కన్పించని గ్రుడ్డి తనం వచ్చింది. జోనీ, స్నేహితుల రిట్రీటు సమయంలో ఆమె పరిచయమయింది. నీ జీవితంలో ఎన్నో అవయవలోపాలు, కల్గిననూ అనారోగ్యంతో ఏ రీతిగా జీవిస్తున్నావో నాకు చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. చిరునవ్వుతో ఆమె నాకు జవాబు తెల్పింది. మరికొన్ని అవయవాలు పూర్తిగా పోకముందే నిన్ను కలిసికో గల్గినందుకు సంతోషిస్తున్నానంది. చాల హాస్యంగా మాట్లాడగలదు. మరోకసారి కలిసినపుడు కార్లా మరింత బలహీనంగా ఉంది. ఆమె అందరిలో మాట్లాడడం కన్నా ఒంటరిగా నాతో మాట్లాడాలని ఆశించింది. ఆమె నాతో మాట్లాడిన మాటాల్లో “నిజమే జోనీ, శ్రమపడుట నిజంగా బాధపూరితమే”. పూర్తిగా శ్రమపడడం సహించలేని స్థితి రాకూడదని ఆలోచించా. శోధనకు గురి కారాదని తలంచా. తన మోకాలు చిప్ప ఆపరేషన్ తర్వాత పెట్టబడిన కుత్రిమ అవయవాలు చూపించి, వ్రేళ్ళలో ఒకటి అప్పుడే ఆపరేషన్ ద్వారా తొలగించిన స్థితి చూపించింది. చూడు జోనీ, యిన్ని శ్రమలలో కూడా నేనొక క్రైస్తవ విశ్వాసినని మర్చిపోలేను. నాకు శ్రమలు తప్పవు. నావంతు శ్రమ భరించాను కద! నాకయితే నేను కోరే పరలోకం త్వరలో చేరుకోవాలనే ఆశ వుంది. జవాబుగా, నీకు నా జవాబు కావాలా? అని అడిగాను. తల వూపింది. నీవు యిక్కడే పరలోకంలో వున్నట్లు భావించు. కార్లా, కోపం ఆవేదన అధికమయ్యాయి. బైబిలు తీసి చూద్దాం అని చెప్పింది.

ఫిలిప్పీ 1.21

“బ్రతుకుట క్రీస్తు చావైతే లాభము” పౌలు మాటలు నిజమయ్యేయి.

చూచావా జోనీ, పౌలు కూడా నా కోరికకు అంగీకరించినట్లే కద! మరలా చదువు అని కోరింది. నాతో మాట్లాడిన తర్వాత నీవీ లోకంలో జీవించుట చాల అవసరము, నీ కుటుంబీకులు, స్నేహితులు నీ శరీరంలో లోపముగా నున్న భాగాలలో నీ శ్రమలో నీకున్న నిరీక్షణ, క్రీస్తు పట్ల నీ విశ్వాసము, ప్రేమను చూడాలి. వారు నిత్యత్వం గూర్చి నీ

నుండి నేర్చుకొని ధ్యానించాలి. అది చాల ప్రాముఖ్యమని గ్రహించు అన్నాను. నిజమే కార్లా తనతో నున్న నర్సు క్రిష్టీ (Christie) క్రీస్తు గూర్చి ఆలోచన లేనిదై జీవిస్తుంది. తనతో పని చేసిన గతంలో సహ ఉద్యోగులు, తన యింటి ప్రక్కవారు సరుకులిచ్చే షాపు వారంతా క్రీస్తు ప్రేమ గ్రహించాలని కార్లా ఆలోచనలో పడింది. నిజమే జోనీ, నేను ఈ బలహీనస్థితిలో నుండి క్రీస్తు కొరకు నా వారందరికీ సాక్షమిచ్చుట మేలని గ్రహించాను.

జోనీ అనే నేను నా అంగవైకల్యముతో జారెడు కుర్చీలో నిలిచి అసహాయస్థితిలో చేతులు కాళ్ళు కట్టి పడినట్లున్నను నా మెదడు నోరు దేవుని కొరకుపయోగించుట నాకెంతో యిష్టంగా ఉంటుంది. నా జీవితమే ఉదాహరణగా శక్తివంతమైనదిగా నమ్మాను. ఓక్ల హోమా సిటీలో (Oklahoma) బాంబులు వల్ల 168 మంది మరణించుట తప్పి తప్పింపబడిన నాకు తెలిసిన పాస్టరు స్నేహితుడు ఫస్ట్ బాప్టిస్టు చర్చికి నన్ను ఆహ్వానించాడు. అదే క్షణము ఎందరో స్వకీయులను కోల్పోయిన బంధువులంతా వారి వివరాలు తెలిసికొనుటకై వేచియున్నారు. నా పరిస్థితి చూచి నాకు ప్రత్యేకంగా ఆహ్వానం పలికి దారిచ్చారు. ఫ్యామిలీ సెంటరులో ప్రవేశించాను. అమెరికా రెడ్‌క్రాస్ వారిని చేరాలని నా సంకల్పము. వారి ఆహ్వానముంది. ఆ క్షణంలో తెల్లని కోటు ధరించిన ఆఫీసరుగా నున్న ప్రముఖ వ్యక్తి ఒక్కసారిగా అరిచింది. “మై గాడ్! నిన్ను చూడడం చాలా ఆనందంగా ఉంది”. నన్నేనా కాదా? నన్ను ఏ రీతిగా గుర్తు పట్టింది? ఏదైనా ఇంటర్వ్యూలో నన్ను చూచిందా? ఆ తర్వాత వివరాలు సేకరించగా ఆమె నాకు అపరిచితురాలు, కౌన్సిలింగ్ గ్రూపు ఆఫీసరుగా ఉంది. ఆమె సాదర స్వాగతానికి కారణం గ్రహించాను. ప్రియమైన స్నేహితురాలా, నీ వంటి జారెడు కుర్చీలో కూర్చుని ఆదరించగలిగిన వ్యక్తులు ఈ అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో దుఃఖములో నున్నవారికి అత్యవసరము. నీ పరిస్థితిలో నీవిచ్చే ప్రోత్సాహం వారికి నిరీక్షణ కల్గిస్తుంది. నీవే ఒక శక్తివంతమైన స్ఫూర్తివి కాగలవు. వారెదుర్కుంటున్న విశాదాన్ని నిన్ను చూచి ఉపశమనము ఓదార్పు పొందుతారమ్మా. యీ క్లిష్ట పరిస్థితులలో నీవంటివారు అరుదుగా వుంటారు. నీ వంటి అసహాయస్థితిలో నున్న వారికి నీవు ధైర్యంనిస్తావు. “మీరు మందులు కాక విశ్వాసము చేతను, ఓర్పు చేతను వాగ్దానములను స్వతంత్రించుకొను వారిని పోలి నడుచుకొనునట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిది వరకు కనపరిచిన ఆసక్తిని తదమట్టుకు కనపరచవలెనని అపేక్షిస్తున్నాను.. ఈ శ్రమకాలమందు విశ్వాసులు సోమరులుగా నిలిచి ఉండరాదు.

దేవుని పనికి శక్తి వంతమైన సాధనాలుగా నిలవాలి. క్రియాత్మకంగా పనుల ద్వారా ప్రేమ కనపర్చాలి. పాఠాలు వల్లించుటలో పరిమితము కారాదు. యీ పరిస్థితుల్లో నాతోపాటు తరచుగా కార్లా కూడా ప్రభావితము చేయగల విశ్వాసులముగా నిలిచినందున ప్రభువునందు ఆనందిస్తున్నాను. ఒక సారి కార్లాతో సంభాషిస్తూ బైబిలు వచనాన్ని ధ్యానము చేసికోగల్గాము.

కొలస్సి 1 : 24

"ఇపుడు మీ కొరకు నేను అనుభవించుచున్న శ్రమ యందు సంతోషించుచు, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడిన పాట్లలో కొదువైన వాటి యందు నా వంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను. నేను, కార్లా పడిన శ్రమలు క్రీస్తు సిలువ పై బడిన శ్రమలు జ్ఞాపకము చేసికో గల్గితే చాల తక్కువ. శ్రమలు గూర్చి యాకోబు స్పష్టంగా తెలిపారు. యిపుడు ఏడ్చుచున్న మీరు ధన్యులు. గోల పెట్టి ఏడ్చుట, దుఃఖించుట. విచారించుట యివన్నీ సంతోషముగా మారును కొన్నిసార్లు పాపము ద్వారా యీ పరిస్థితులు లభిస్తాయి.

యెషను 53:4

మన రోగాలను క్రీస్తు భరించారు. క్రీస్తు సిలువ పరలోకానికి తీసికొని వెళ్ళే ఓడ వంటిది. ఈ అద్భుత కార్యాలన్నీ పరలోక మహిమకు నిదర్శనాలు. తిమోతికి కడుపులో రోగమని ఎపఫ్రొదితు రోగియాయెనని వ్రాసి వుంది. పౌలుకు ముల్లుందన్నాడు. కొందరికి విశ్వాసము తక్కువైతే కొందరికి వినయము లోపిస్తుంది.

కీర్తనలు 103 : 3

మన రోగములన్నీ బాగుచేస్తాను అనే వాగ్దానముంది. దేవుడు తన బిడ్డలను శ్రమానుభవమునకై పిలుస్తున్నారు. నేనెరిగిన ఒక కుటుంబములోని సంఘటన వివరించాలని తలస్తున్నాను. అది 1978 ఆగష్టు. ఒక స్త్రీ తన భర్తకు విడాకులివ్వాలనుకుంది. ఆవేశంతో వర్షంరోజు కారులో ప్రయాణం చేసినప్పుడు ప్రమాదానికి గురై ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. 77 రోజుల తర్వాత పాల్ అనే కుర్రాడు బ్రతుకడన్నారు. అప్పటి కతని వయస్సు 19 సంవత్సరాలు. ఎమర్జన్సీ గది నుండి యిల్లు చేరాడు. అతని మెడ కూడా నావలె గాయపడి క్రింది శరీర భాగాలలో చలనం లేదు. అతను తన గెడ్డం

సహాయంతో కదిలే జారెడు కుర్చీలో జీవించుట కారంభించాడు. నిపుణతతో తన పనులు నిర్వహించసాగాడు. వాళ్ళ నాన్నతో చేపల వేటకు వెళ్ళేవాడు. అతని సోదరుల సహాయంతో కాలేజీలో ప్రవేశించాడు. విశ్వాసిగా మారాడు. కన్నీటితో నవ్వులతో క్రీస్తు అనుచరుడయ్యాడు. యీ రీతిగా 5 సంవత్సరాలు మంచి విశ్వాసిగా జీవించాక తన పక్షవాతము స్థితిలో ఎన్నో ప్రయత్నాలు చేయగా ఒక ఆటో కంపెనీ సహాయము ద్వారా చాల మిలియన్లు సంపాదించాడు. నేను స్వతంత్రంగా జీవించాలని తల్లిదండ్రులకు చెప్పాడు. ఆ తర్వాత నార్త్ కారోలీనా చేరాడు. ఒక నర్స్ కావాలని పేపర్లలో ప్రకటించాడు. క్రైస్తవ విశ్వాసి అని ఒక నర్స్‌ను స్నేహితుడు పరిచయము చేయగా పనిలో నియమించాడు. వారి సన్నిహిత సంబంధము చెక్కు పుస్తకం వరకు చేరింది. జానెట్ పాల్‌కు సన్నిహితురాలైంది. పాల్ జానెట్ వారి నివాసం ఫ్లొరిడాకు మార్చారు. వారిద్దరూ వివాహం చేసికున్నారు. వారింటికే పరిమితమయ్యారు. బాహ్య ప్రపంచంతో సంబంధాలు లేకుండా కాలం గడిపేవారు.

ఒక రోజు పాల్ తన తల్లి దండ్రులతో ఫోన్ ద్వారా పిలిచి మాట్లాడాడు "అమ్మా, నేను దేవుని సన్నిధి నుండి చాల దూరమయ్యాను. దేవుని వాక్యం చదివి క్రీస్తుతో దగ్గర సంబంధం కల్గి జీవించాలని ఆశిస్తున్నానని తెలిపాడు. ఆ తర్వాత వారంతా పాల్ జీవితంలో మార్పు గమనించారు. అతనింటికి వచ్చిన వారిలో చాల మంది క్రైస్తవ విశ్వాసులయ్యే రీతిగా పాల్ పరిశుద్ధ జీవితం చాల మందిని ప్రభావితం చేసింది.

1990 సెప్టెంబరు 9 తారీఖున జానెట్ వాళ్ళ తల్లిదండ్రుల సహాయం కోరింది. పాల్‌కు గుండె నొప్పి వచ్చిందనియు ఊపిరి తీసికోలేని స్థితికి చేరాడని తెల్పింది. 911 పోలీస్ సహాయం కోరారు. అతని గదంతా భయంకర వాసన ఉంది పెరిగిన గోళ్ళు, క్షవరం లేని జుట్టు, వింతైన వాసనలు గది నిండాయి. జానెట్ గది చాల శుభ్రంగా ఉంచుకుంది. అతని శరీరం ఎముకల గూడులా వుంది. కొన్ని గంటలకు పాల్ మరణించాడు. అతని జీవితం విషాదంగా ముగిసింది. జానెట్ నిర్లక్ష్యంగా పౌలు జీవితాన్ని నాశనం చేసినట్లు పరిశోధనలు తెల్పాయి. 15 సంవత్సరాలుగా బంధీగా ఉంచి మత్తు పదార్థాలకు బానిసగా మార్చింది. ఒక సంవత్సరంలో 15 వేల డాలర్ల కొకైన్ (Cocaine) వాడినట్లు తెల్పింది. మిలియన్ల సొమ్ము వ్యర్థపర్చినట్లు ఒప్పుకుంది.

పాల్ విశ్వాసిగా జీవించినను క్రైస్తవ విశ్వాసినని చేరిన జానెట్ డబ్బు వ్యామోహంతో

అతని జీవితాన్ని నాశనానికి గురి చేసింది.

అపొ 2 : 42

సహవాసం, ప్రార్థన వాక్యం, రొట్టె విరచుట ప్రతి విశ్వాసికి అత్యవసరమైనవని తెలుస్తుంది.

ఈ రీతిగా కష్టాలు శ్రమలు ఎదురొన్న నేను, నా స్నేహితురాలు కార్లాను బట్టి నన్నుబట్టి ప్రభువు నందు గర్విస్తాను. థియాలజీలో డాక్టరేటు డిగ్రీ పొందినట్లు పరిణతి నిండిన క్రీస్తు విశ్వాసులుగా బలహీనతలో అతిశయించ నిజ క్రైస్తవులుగా వారిని బట్టి ఆనందిస్తాను. వారు శ్రమ లెదుర్కుంటున్న రీతిలో ఎన్నో విలువైన సత్యాలు బయలుపడతాయి. దేవుని అపార శక్తిని గూర్చి వారు నేర్చుకొనిన ప్రజ్ఞగలవారు. నేనొక పద్యాన్ని యిటీవల చదివాను. ఆ భావం నా కెంతో నచ్చింది.

నేను ఒక స్త్రీని జారెడు కుర్చీలో కూర్చుని యుండగా చూచాను. ఎవరో చెప్పగా విన్నదేమనగా వారిల్లు అమ్మేసారట. అయ్యో, యిది చాల బాధకరమైనది. యీ బాధలన్నీ భరిస్తూ ప్రతిదినము ఏ రీతిగా ఈ శ్రమలు భరించగల్గుచున్నదో తెలిసి కోవాలని ఉంది. శరీరారోగ్యము క్షీణించగా ఆనందంగా ముఖంపై చిరునవ్వు వెలుగెందుచున్న రీతి ఆశ్చర్యం కల్గిస్తుంది. శాపగ్రస్థమైన జీవితాన్ని జీవిస్తూ దేవునిపై నిత్యమూ ఆధారపడువిధమేమి? తాను కూర్చున్న జారెడు కుర్చీ క్రీస్తులో సన్నిహిత సంబంధాన్ని ఏ నాటికీ దూరం చేయలేదు. ఆమె శరీర స్థితి క్షీణించుచున్నదని ఆమెకు తెలుసు. యింత నిబ్బరంగా ఎలా జీవించగల్గుచున్నది? ప్రియ స్నేహితుడా, నీవు చెప్పగలవా? ఎదురుగా శత్రువు కత్తి ఎత్తి నిన్ను కబళించాలని యత్నించే సమయంలో నీవు ప్రశాంతత కాపాడు కొనగల్గే నిబ్బరం దేవుడు నీకెట్లిచ్చారు? నీ అనుభవమే నేను నీ నుండి నేర్చుకోగల గొప్ప విలువైన వాగ్దానము అనే పాఠము కాగా, శ్రమ మద్యలో దేవుని సాన్నిహిత్యాన్ని నమ్మకత్వాన్ని గ్రహించి దేవుని నిత్యత్వం చేరగలననే నిరీక్షణ పొందగల్గాను.

హల్లెలూయ.

ఏ వ్యక్తి జీవితము ద్వీపం కాదు ప్రతి ఒక్కరము మరొకరిపై ఆధారపడగలము.

రోమా 14 : 7

"మనలో ఎవడును తనకోసరమే బ్రతుకడు. ఎవడును తన కోసరమే చనిపోడు.

I కొరింథి 1 : 27

"జ్ఞానులను సిగ్గు పరచుటకు లోకములో నుండు వెఱ్ఱి వారిని దేవుడు ఏర్పరచుకున్నాడు. బలవంతులైన వారిని సిగ్గుపరచుటకు లోకములో నుండు బలహీనులైన వారిని ఏర్పరచు కొనియున్నాడు.

నా స్నేహితురాలు కార్లా జీవితము అట్టిదే. దేవుని గూర్చి అతిశయించే తల బిరుసు క్రైస్తవులను సిగ్గుపర్చు రీతిగా కార్లా తన అంగవైకల్యతలో ఎల్లపుడు ఆనందంగా క్రీస్తును ఘనపర్చుట ఎంతో ఆశ్చర్యకరము. ఆమె శక్తి హీనతలో దేవుని శక్తి ఆమెలో దాగినట్లుగా భావిస్తుంది.

## అధ్యాయము - 4

## మన జీవితములు యితరులను ఆదరించుటకే

2 కొరింథి 1: 3-6

మన జీవితాలు యితరులకు ఆదరణ కల్పించడానికే. కార్లా జీవితం యితరులను ఆదరించేది కొన్ని సార్లు వివిధ ప్రాంతాలను నుండి నాకు ఉత్తరాలు వస్తూ వుంటాయి.

ప్రియమైన జోసీ, నేను టీనాను ఈ ఉత్తరాన్ని వ్రాస్తున్నాను. నిన్న మా అమ్మమ్మ చాల దిగులుగా ఉంది. తన జీవితం చాలా వ్యర్థమని తలపోస్తుంది. జీవితంలో నేనేమీ సాధించలేక పోతున్నానంది. చాలసార్లు శారీరక బలహీనత బట్టి వ్యర్థురాలిగా తలంచవచ్చు గానీ ఆత్మీయ జీవితాన్ని గూర్చి ఆలోచించలేరు. నేను మా అమ్మమ్మను ప్రోత్సాహపర్చాను. నీవు నీ అంతరంగంలో క్రీస్తు పెట్టిన ఆత్మను పోషిస్తూ ఆత్మీయ విషయాల్ని మనస్కరించాలి. ఎల్లపుడు దేవుని మహిమ పర్చుట కొరకే ఆలోచించాలని చెప్పాను. నా జీవితం యితరులను ప్రోత్సహించాలని నా పట్ల ప్రత్యేక పరిచర్య దేవుడే యిచ్చారని నేను నమ్మి అమ్మమ్మను హెచ్చరించి ప్రభువు తలంపులలో ఆనందించాలని ప్రోత్సహించి నేను కూడా ఆయన సేవలో తరిస్తున్నాను. జోసీ, నీ జీవితం నాకెంతో ప్రోత్సాహాన్నిస్తుంది. ఎంతో కృతజ్ఞత తెల్పుచున్నాను. నేను కార్లాతో మాట్లాడడంలో చాలా ఆనందిస్తాను. నావలె శ్రమ పడే స్త్రీగా ఆమె సాహచర్యంలో నవ్వులలో వెచ్చదనముతో పాటు మా కన్నీటిలో వాస్తవం దాగి వుంది. బైబిలు వాక్యాలు ధ్యానించడంలో ఆత్మీయంగా శక్తిని పొందుతాము.

యెహోను 15 : 5,8

"నేను నిజమైన ద్రాక్షవల్లిని. తీగెలు మీరు. నాలో నిలస్తే మరింతగా ఫలిస్తారు" యీ వాగ్దానం మా స్నేహ బలము క్రీస్తులో శ్రమలలో పాలివారముగా గుర్తించి, దేవుని గొప్ప మహిమను పంచుకో గల్గుచున్నాము. శారీరకంగా బలహీనులమైనపుడు పరలోక ధ్యానము చాల క్లిష్టమైన పని. కానీ దేవుని తలస్తూ వుంటే యితరులకు ఆశీర్వాదముగా ఉంటూ ధన్యత అనుభవిస్తావు.

గలతి 6 : 9-10

"అందరికీ మేలు చేద్దాం" అనే పౌలు మాట సత్యము. ఒంటరితనంలో శ్రమ అనుభవించుట విషపూరిత అనుభవం తన బాధ యితరులు గుర్తించకపోతే మరింత నిరాశా బాధితులము కాగలము.

గతంలో నేను చెప్పిన జాన్ జీవితంలో ఒంటరిగా మంచంలో చీమలు శరీరంపై దాడి చేస్తే అసహాయంగా కదలలేని కాళ్ళు చేతులతో బాధలో నున్నాడు. అతను యితరులు దర్శించినపుడు కరచాలన చేయలేడు. అతను వ్యాధి ఆరంభంలో జారెడు కుర్చీలో చర్చికి వెళ్ళేవాడు. షాపులు దర్శించేవాడు. తన వలె వ్యాధిగ్రస్తులకు బైబిలు స్టడీ నిర్వహించేవాడు అందరూ చేతులు ఊపి అతనిని ఆప్యాయంగా పలుకరించేవారు .క్రమంగా అతను మంచమునకు పరిమితమైనపుడు పలుకరించేవారు కరువయ్యారు. అతని స్నేహితులెవరనగా శరీరమంతా చలనం లేని స్థితిలో ఉండగా అతడు కిటికీ గుండా పక్షులను చూడగలిగేవాడు. జాన్ శరీర స్థితి క్షీణించినను అతని ఆత్మ దేవుని దూతల సన్నిదిలో ఎంతో ఆత్మీయంగా ఆనందిస్తున్నాడు.

లూకా 15 : 10

"ఒక్క పాపి క్రీస్తును నమ్మినపుడు దూతలు చెప్పనశక్యమైన ఆనందంలో దైవ సన్నిధిలో స్తుతించగలరు. జాన్ వంటి జీవితాలు, దేవుడు నల్లబోర్డుపై వ్రాసే జీవిత సత్యాలు. అవి మానవులకు దేవదూతలకు విలువైన హస్తాలు బలపర్చు రీతి వర్ణిస్తారు. పట్టుదల గల విశ్వాసాన్ని బట్టి జాన్ జీవితం వ్యర్థము కాదు. ఎందరో అతని ఆదర్శాలను, అతని దైవభక్తిని గుర్తించగలిగారు. అతని ప్రకాశవంతమైన విశ్వాసం చూస్తూ సైతాను

సిగ్గుపడతాడు. యాబువలె నా విమోచకుడు సజీవుడని సాక్షమిస్తాడు.

యోబు 13 : 15

జాన్ జీవితం ముగించే సమయంలో దేవ దూతలు నిరారుగా నిలిచి దైవసన్నిధిలో గౌరవంతో ఆహ్వానం పల్కుతారు. అతని జీవితం యింపైన సుగంధ భరితంగా నిలుస్తుంది.

హెబ్రీ 13:15-6

స్తుతుల యాగము దేవుని కిష్టం. నేను నాభర్త కెన్ చర్చ్‌కి వెళ్ళే సమయంలో యితర విశ్వాసులను గమనిస్తాము. నా జారెడు కుర్చీ ప్రక్క నా భర్త కెన్ ఉంటారు. నా ప్రక్కనే ఒక చిన్న కుటుంబం, భార్య భర్త యిద్దరు కుమారులు ఒక కుమార్తె కూర్చుంటారు. ఆపాప పేరు విరోనిక ఆమెకు ఊపిరితిత్తులలో వ్యాధి వుంది. ఆమె 11సంవత్సరాల వయస్సు గలది. ఆ స్థితిలో ఆమె తన స్నేహితుల సహాయంతో ఎన్నో బొమ్మలు సేకరించి క్రిస్మస్ కాలంలో విదేశాలకు బోస్నియా (Bosnia) పంపి అనేకులను ఆనంద పర్చుతుంది. ఆమె ఆరాధన సమయంలో చక్కని పాట పాడుతుంది.

ఓ దేవా, నీ ఊపిరి నాపై ఊదండి. నా జీవితాన్ని నిత్య నూతనంగా మార్చండి. అపుడే నేను నీలా ప్రేమించగలను. నీవు చేసినట్లు గొప్పకార్యాలు తలపెట్టగలను. ఆమెకు పాట మధ్యలో చాల దగ్గు వస్తుంది. ఆమె పాట విని దేవుడెట్లు స్పందిస్తాడో గ్రహించవచ్చు. అసహాయస్థితిలో పాడలేని శక్తిలో విరోనికా పాటను బట్టి నా గొంతెత్తి దేవుని మరింత శక్తితో ఆరాధించడానికి సాహసించాను.

ప్రకటన 5:12-13

ఇట్టి విరోనికా స్తుతి ఆరాధన అర్థవంతమైనది. "వధించబడిన గొర్రెపిల్ల శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు స్తోత్రమును పొంద అర్హుడని గొప్ప స్వరములో చెప్పుచుండిరి. యింతలో కార్లా నుండి ఉత్తరం అందింది.

ప్రియమైన జోనీ, నీతో మాట్లాడిన తర్వాత నా అవిటి జీవితాన్ని ఆనందంగా కొనసాగించగలను నా పరుగు తుద ముట్టిస్తాను. నేను మంచి పోరాటము పోరాడితిని నన్ను ఆస్పత్రిలో ఉంచవలసిన అవసరత లేదు. ఆపరేషన్లు చేయుటకు భయపడుచున్నారు. నా స్వకీయులు స్నేహితులు నా జీవితం పట్ల భయం కల్గియున్నారు. దేవుని నమ్మకత్వము,

దయ కృప నాపై ఉంది. నా గుండె ఆపరేషన్ జరగవలసి ఉంటే సంసిద్ధంగా ఉన్నాను. నా కోసం ప్రార్థించు ప్రేమతో కార్లా.

ఇపుడే అందిన వార్త నాకు కాన్సర్ వ్యాధి మూత్రంలో ఉందన్నారు. కార్లాను నన్ను గమనించే దేవుడు నాకున్నాడు. ఎందుకీ శ్రమలు? అన్న ప్రశ్న కార్లాకు అవసరము లేదు. కేవలము దేవునికే తెలుసు. ఒక శిల్పాన్ని చూస్తున్నపుడు ఒక శిల్పకారుడు చెప్పిన జవాబేమనగా "ఒక బండరాయిని తాకి చూచినపుడు దానిలోని అందాల్ని గ్రహిస్తాను. ఆ అందమైన శిల్పం బయటకు రావాలంటే నేను స్తుతిలో దానిని పూర్తిగా చెక్కాలి.

మనలో కూడా అందమైన శిల్పాన్ని గ్రహిస్తారు. శ్రమలనే స్తుతిని వాడి శిల్పాన్ని కొట్టి ఆయన స్వరూపంలోని మలచుకుంటారు.

2కొరింధి 4:7,8-10

2కొరింధి 12:7

దేవుడుపని విశిష్టమైనది. ఆయన మలచిన శిల్పము విధేయతలో ఎన్నో తుఫానులను, శ్రమలను తట్టుకుంటుంది.

రోమా 5:3

దేవుడు ఒక్కొక్కరి జీవితంలో సుత్తితో శ్రమరూపంగా కొడ్తూనే ఉంటాడు.

కీర్తనలు 119:67,71

కీర్తనాకారుడైన దావీదు ఆయన కట్టడలు నేర్చుకొనుటకు శ్రమ నొందుట మేలాయనన్నారు. నాకు ప్రమాదము సంభవించక ముందు నా చేతులు కాళ్ళు పాపమునకు బానిసగా నిలిచాయి. నా కాళ్ళు చేతులు కదలకుండా దేవుడు నిలిపాడు. ఎందుకనగా నేనెంత మాత్రము పాపము చేయుటకు అవి సిద్ధంగా లేదు.

శ్రమలు పాపము నుండి మనల్ని విముక్తులను చేసి దేవుని పట్ల మనము చేసికున్న నిర్ణయాలను దృఢపరుస్తాయి. యితర విశ్వాసులతో బంధం కలిగిస్తాయి, అవగాహన శక్తిని పెంపొందిస్తాయి, సున్నితమైన మనస్సాక్షిని క్రమ పరుస్తుంది. శ్రమ మన మనస్సులను

క్రమ శిక్షణలోనికి నడిపిస్తుంది. మన సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసే కృపనిస్తుంది. నిరీక్షణను పెంపొందిస్తుంది. క్రీస్తును గూర్చిన సదవగాహన కల్గిస్తుంది. సత్యమును తెలిసికోవాలనే తపన రగిలిస్తుంది. మన పొరపాట్లను బట్టి పాపములను ఒప్పుకొను కృపనిస్తుంది శ్రమ కృతజ్ఞతాభావాన్నిస్తుంది. విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. మన స్వభావాన్ని క్రీస్తు స్వరూపంలోకి క్రమంగా రూపొందిస్తుంది. హల్లెలూయ.
అపుడే క్రీస్తు మలిచిన అందమైన శిల్పంగా నిలుస్తాము. యీ అనుభవం కావాలంటే చాల ఓర్పుకావాలి, ఆత్మ నిగ్రహం అవసరం. ఆత్మీయ ఫలం అవసరము. గలతీ 5:22

దేవుని ఉలి దెబ్బలకు సిద్ధపడినపుడు మనం శ్రమను ఓర్చుకుంటాము. మన పరిస్థితులేమీ మారవు. మన దృక్పథము మారిపోతుంది. మహిమ గల క్రీస్తు స్వరూపంలోకి క్రీస్తు మనలను మార్చుటకై మన శిల్పాన్ని చెక్కుట గ్రహిస్తాము.

2 కొరింథి 3:16-18

నేనిక ఎంత మాత్రము చెక్కుచున్న ఉలి, సుత్తి గూర్చి ఆలోచించను. నేనిపుడు నా జారెడు కుర్చీని బట్టి నేను ఎవరినో తెలుపగలను. నేను చెడ్డ వ్యక్తిగా మారను నాలో ఆత్మీయత లేని రోజుల్లో నిరాశతో నిస్పృహలో గడిపాను. రోజులు గడిచే కొలది దుఃఖం హెచ్చుగా పెరిగిపోయేది. మూల్గుచూ దుఃఖంలో గడిపేదాన్ని కోపం నాలో చెలరేగేది. నా బంధువు అంకుల్ నా భాధలో చెప్పిన మాట నాకు చాల యిష్టము. “పాపా జోనీ, నీ ముఖం పైకెత్తు. నీవు దేనికి ఏడ్చుటకు సంసిద్ధంగా ఉండరాదు చిన్న బాధలు ఎపుడూ గొప్పగా సహాయమిస్తాయి. శ్రమను నమ్ముకొనుట అనగా అంతము అందుకొనుటయే. దేవుని హస్తక్రియలను నమ్ముట సజీవ నిరీక్షణ దేవుడు లోతుగా మనలను గాయపర్చడని నమ్మాలి.

పుట్టుకతో వ్యాధితో నున్న పసిబాబును గమనిస్తే, ఆర్థిక బాధలున్న వ్యక్తిని చూస్తే, అంగవైకల్యంతో నున్న వ్యక్తిని చూడగా, వీటి వెనుక దేవుని ఉద్దేశ్యమేదో ఉందని నమ్మాలి ఈ వాక్యం నమ్మాలి.

1కొరింథీ 10:13

మన శ్రమలన్నీ సహించదగ్గినవే దేవుడు మనలో అనుమతిస్తారని నమ్మాలి.

నేను నా 17వ యేట నీళ్ళలో యీతకొట్టాలని సర్దాగా వెళ్ళి నా మెడ విరుగగొట్టుకున్నాను. నా వెన్ను చిట్లింది. యీ పరిస్థితులన్నీ నాలో క్రీస్తు ప్రతిబింబం ఏర్పడుటకేనని దృఢంగా నమ్మాను. పౌలు కూడా తన బలహీనతలో దేవుని ప్రార్థించాడు. క్రీస్తు జవాబు నేనే నమ్మాను.

2 కొరింథి 12:8-9

నేను పూర్తిగా దేవుడు కోరిన శిల్పంగా పూర్తి కాలేదు. నాలో పాలిష్ కావాలి యింకా తుది మెరుగులు దిద్దడం దేవుని చిత్తమని నమ్మాను. అది దేవుని కృప, ఆయన చిత్తం, ఆయన శక్తిని బట్టి జరుగుతుంది.

హెబ్రీ 12:12

నాలో ఆరోగ్యం, సంపూర్ణత పరిపక్వత ఒక రోజు పరిపూర్ణత సంతరించుకుంటాయి.

యాకోబు 1:2-4

నా ప్రార్థన ఏదనగా, ప్రభూ, నాలో నీకిష్టంలేని దుష్టత్వాన్ని తీసివేయండి. నీకు ప్రాముఖ్యత కానివన్నీ తొలగించండి. నీలో సన్నిహిత బంధాన్ని పొంది నీ సాహచర్యంలో ఆనందించే కృప నియ్యండి. నీలో పరిశుద్ధతలో పాలుపొందే ధన్యత నీయండి. నేను నిత్యత్వముకై నిరీక్షిస్తున్నాను.

నీలో నున్న శ్రమ కన్నా నీలో నున్న క్రీస్తు గూర్చి తలంచండి.

రోమా 5 : 5

దేవుని శక్తి నాతో నున్నపుడు క్రీస్తు సుత్తిలో శిల్పాన్ని చెక్కుచున్నాడంటే, మనలను నేర్పరులుగా తీర్చిదిద్దుటకు (Skill full) సిద్ధపరుస్తున్నారని నమ్మాలి.

నీలో ధైర్యం నింపుటకు ఉన్నతమైన వ్యక్తిగా రూపాన్నిస్తారని గ్రహించాలి. దేవుని పద్ధతులను గమనించాలి. ఆయన మార్గాలు గ్రహించాలి. ఆయన కుమ్మరి మనము మట్టిగానున్నాము. ఆయన ఎన్నుకొన్న వారిలోనే పని జరిగిస్తాడు. ఆయన మనస్సులో ఆలోచనలను బట్టి ఆయన చిత్త రూపంలోకి మార్చగలరని నమ్మాలి. నేను నా జారెడు కుర్చీలో జీవించుట కారంభించిన మొదటి రోజుల్లో అనగా 10 సంవత్సరాలలో నేను

నేర్చుకుంటున్న జీవిత పాఠాలకై కృతజ్ఞత కల్గియున్నాను. క్రీస్తు స్వారూప్యం నాలో క్రమంగా ఏర్పడుట కారంభించింది. క్రీస్తులో నున్న దయ కరుణ, పాపము పట్ల అసహ్యత మెల్లగా నాలో చోటు చేసికున్నాయి. క్రీస్తు, ఆయన చిత్తాన్ని మెల్లగా నాకు నేర్పించుట కారంభించారు. ఆ దినాలు నాకు పునాదిగా నిలిచాయి. నా స్థాయిని హెచ్చుగా ఉంచాలని ఆయన కోరుకున్నారని తెలిసింది.

హెబ్రీ 6:1

నేను వెనుక నున్న అద్దం ద్వారా గమనించిన రీతిగా నేను క్రీస్తు మనస్సు గ్రహించాను.

1. అన్ని అనుభవాలు దేవుని చిత్తంలో సమకూడి జరుగవచ్చు కానీ నేను ఒక గొప్ప స్పీకరుగా లేదా ప్రసిద్ధిగాంచిన పుస్తక రచయితగా గొప్ప ప్రాధాన్యత కల్గియుండగలను. అయితే క్రీస్తు వలె ఉండుటయే అన్నిటి కన్న మిన్నయైన అనుభవం.

2. నాకు కల్గిన కష్టాలు శారీరక బాధలు దేవుని గూర్చి కొన్ని నిర్ణయాలు తీసికొనే రీతిగా సహకరిస్తాయి. విశ్వాసాన్ని బలపరుస్తాయి.

3. నా స్వభావంలో శ్రమ గణనీయమైన మార్పు తెచ్చింది. సంబంధాల ఎడల గమనిక నేర్పింది. వాగ్దానాలన్నీ స్థిరంగా నమ్మాలని నేర్పించింది. మరెక్కువ ఓర్పుతో నుండాలని నేర్పింది.

4. నేను పక్షవాత రోగంతో బాధ పడుచున్న స్థితిని బట్టి పరలోక ధ్యానాలన్నీ వాస్తవమయ్యాయి. నేటి వాస్తవ జీవితం కన్న ఎదుర్కోనబోవు పరలోకానుభవం కోసం ఎదురు చూచుటకు నేర్పింది.

5. నాకు చేతులు కాళ్ళు పనిచేయని స్థితిలో శోధనలో పాల్గొనకుండా పవిత్రంగా జీవించుటకు సహాయపడింది. యిహలోక వాంఛల పట్ల నా ఆలోచనా విధానం తల్లక్రిందులుగా మారిపోయింది.

6. నా శక్తి హీనత వల్ల యితరులు బాధలోనున్నపుడు జాలిపడుటయే కాక వారి గూర్చి సున్నితంగా ఆలోచించుట నేర్పింది. ఎందుకు దేవుడీ కష్టాలన్నీ అనుభవించాలని నిర్ణయించారు? సుఖమయ జీవితం నుండి దూరంగా శ్రమలనే సుత్తి, ఉలి ద్వారా నాలో క్రీస్తు స్వరూపం తీసికొని రావాలని దేవుని చిత్తంగా నేను స్పష్టంగా గ్రహించాను. దేవుని కృపలో మనలో అంతర్లీనంగా నిలిచే గొప్ప గుణాలను గణనలోనికి తీసి కుంటారనియు,

పైకి కనబడే వాటితో క్రీస్తుకు పనిలేదు. యిహలోక సంఘటనలకు సంబంధం లేదు. ఈ అనుభవాలన్నీ నా శ్రమల ద్వారా నా విశ్వాసాన్ని పదును పెట్టుకోగల్గాను. నా హృదయంలో తగ్గింపు నేర్చుకున్నాను. నా ఆలోచనా విధానాన్ని శుభ్రపరుచుకోగల్గాను. నా స్వభావాన్ని మరింత ఉత్తమంగా నిలుపుకోగల్గాను. కొన్ని సార్లు మంచి జవాబులు అన్ని సార్లు సరికావు.

## అధ్యాయము - 5

## బాల్య స్నేహితులతో జోనీ ఆనందించుట

నా చిన్న నాటి స్నేహితురాలు కోనీ (Conni) కి ఫోను ద్వారా నా ఆనందం వ్యకం చేసాను. కోనీ, నేను మనం బాల్యంలో గడిపిన బాల్టిమోర్ (Mary Land) ప్రాంతం మీటింగు పనిమీద వస్తున్నారు కొందరు. నన్ను ఆహ్వానించారు. కొన్ని మింటింగులలో స్వీకరుగా నున్నాను. నాకయితే మన తోటి స్నేహితులంతా ఒకసారి కలుసికొని బాల్యంలో మన ఫోటోలు, మధుర స్మృతులన్నీ తలంచుకొని ఆనందించాలని సంబరపడుచున్నాను.

1967లో మన గ్రేద్యుయేషన్ ఫోటోలో ఉన్న అందరినీ చూడాలని ఉంది. ప్రేమతో జోనీ నేను ఆశించినట్టే 3వారాలలో నా స్నేహితురాలు కోనీ యిల్లు చేరాను. నేను నా జారెడు కుర్చీలోనే యింటి గుమ్మంలో నుండి పలుకరించాను. ఆప్యాయంగా ఆహ్వానించింది. అన్ని కబుర్లు, పలహారాలు పూర్తియిన వెంటనే కోనీ తాను తెచ్చిన పాతకీర్తన పుస్తకాలు చూపింది. నా పాత స్నేహితులు కొందరు వచ్చారు. వారి ఆలింగనాలు, నవ్వులు, కేరింతలతో గదిమారుమ్రోగింది. కోనీ మమ్ములను భోజనాల గదికి ఆహ్వానించింది. లినెన్ (Linen) చైనా (China) గిన్నెల నిండా పండ్లు తాజా పుష్పాలు ఆహ్వానించాయి. ఇక మేమంతా భోజనాల తర్వాత పాటలు పాడి ప్రార్థన చేసికోవాలనియు, ఒక్కొక్కరి జీవిత అనుభవాలన్నీ చెప్పుకోవాలని తలంచాము.

1). మిల్లి అనే నాస్నేహితురాలు చేయి విరిగిన కట్టుతో మాటలు కలిపింది. మా స్నేహితులంతా ఆమె చేతి పిండికట్టుపై పెన్నుతో మా పేర్లు వ్రాయాలని నిర్ణయించుకున్నారు. నాకు చేతులు లేవుగనుక నేను నోటితో సంతకము పెడ్తానన్నాను.

2) రెండవ వ్యక్తి నాకు అతిప్రియమైన స్నేహితురాలు జాక్వి. నేను ఆమెతో నా బోయ్‌ఫ్రండ్స్ (Boy Friends) కబుర్లు, హోటల్లో తిన్న తినుబండారాలలో ఎవరికేది యిష్టమో తరుచుగా

చెప్పుకోనేవారం. హాకీ గ్రౌండ్‌లో జరిగిన సంఘటలన్నీ ఆనందపర్చేవి. జాక్వి చెప్పిన దేమనగా "మీ అందరికీ తెలుసు నాకు పెండ్లయిప్పటి నుండీ నేను నా భర్త సరియైన అవగాహనతో లేము" నా కుమారుడు మత్తు పదార్ధాలకు బానిసయ్యాడు. యీ కబుర్లన్నీ చాల దిగులుగా చెప్పుకుంది. ఫిల్‌బర్ట్ (Felbert) గారి భార్య మాతోనే ఉంది. ఆమె అబ్బాయి నా స్నేహితుడిగా ఉండేవాడు. చెడు స్నేహల వల్ల పతనమై అతని పిల్లలను వృద్ధురాలిపై వదిలేసాడట. భర్త రోగిగా ఉంటే సపర్యలు చేస్తే తన కుమారుడు భార్య బిడ్డలను వదిలివేయగా పిల్లలు మాత్రం ఆమె పాలనలోనున్నారంది. గతంలో ఆమె యింట్లో వాళ్ళబ్బాయితో ప్రతి శుక్రవారం పియానో పాటలు, ఆటలతో ఆనందంగా గడిపిన రోజులు జ్ఞాపకం వచ్చాయి. ఎంతో ఆందంగా ఆనందంగా చక్కని క్రమంలో కొనసాగిన ఆ గృహం విచ్ఛినమైనందుకు చాల దు:ఖపడ్డాను. క్రైస్తవ స్త్రీల కబ్‌లో మాట్లాడమని అందరూ నన్ను ప్రోత్సహించారు. అందరిలో చివరగా నా స్నేహితురాలు డయానా మాట్లాడింది. మేమంతా మాట్లాడే తరుణంలో చాలమౌనంగా నిలిచింది. ఆమె వంతు సమయంలో డయానా మాట్లాడింది.

నా జీవితమంతా బాధలతో కష్టాలతో దు:ఖంతో నిలిచింది. తిరుగుబాటు, త్రాగుడు, బాల్యంలో ఎంతో భక్తిగా నాజీవితాన్ని గడిపాను. మీ అందరికంటే మంచి విశ్వాసిగానుండుట మీకు తెలుసుకద! నా కుమారుడు నేడు డ్రగ్స్ మానాడు. రిహాబ్ సెంటర్ నుండి వస్తున్నాడు. నాకంతా అయోమయంగా వుంటుంది. మేమంతా మౌనంగా వింటూనె వున్నాము. శ్రమలు విశ్వాసాన్ని బలపరుస్తాయి ఓర్పునిస్తాయి. అందరము భారంగా ఒకరికొకరం సంక్షేమార్ధం ప్రార్దనలు చేసికున్నాము. అంతా గతంలో మేము యిష్టంగా పాడే పాట పాడుకున్నాము. గిలాదులో ఆయింట్‌మెంట్ అనే మందుంది. అది గాయాలకు స్వస్థతనిస్తుంది. గిలాదులోని ఔషదము పాపం తొలగించి ఆత్మలను సంరక్షిస్తుంది. గతంలో చర్చి ఆవరణంలో యవ్వనంతో కేరింత కొడుతూ ఆడిపాడే వయస్సు నిత్య నూతనంగా మా గుండెల్లో వెల్లివిరిసింది. యిర్మియా ప్రవక్త రచనలో బాబిలోనులో చెరలోనున్న ఐశ్రాయేలీయులంతా అడిగిన ప్రశ్న. "మా గాయాలకు స్వస్థత లేదా? మా దు:ఖానికి జవాబులేదా? యీ పాట మాఅందరి అనుభవాల్లో, విడాకుల అనుభవాలు, నా వలె పక్షవాతంతో కదలికలేని అవయావాలతో, వ్యాధుల మధ్య, మారకద్రవ్యాల మత్తులో గిలగిలలాడే సంతానంతో బాధలో నున్న తల్లుల మధ్య పాడుకున్నాం. మేమంతా పాటలు పాడిన తర్వాత యింటిలో

తీపి తినడానికేమయినా ఉందా అని వెదికాము. నా స్నేహితుని తల్లి దానిని ఇచ్చి కాఫీ యిచ్చింది. మా జీవితాల్లో ఎదుర్కుంటున్న యీ చేదు అనుభవాలకు జవాబులు వెదికాము.

2 పేతురు 1:8

నా స్నేహితుల సంతానం వారిని సూటిగా ఈ శ్రమలకు కారణాలు అడిగితే ఏం చెప్పగలరు? నా తండ్రి ఏడి? మా భుజాలు తట్టి మాతో ఆటలాడి మాట్లాడే వాడెక్కడ? దేవుడు యీ శ్రమ మద్యలో నిలిచిఉన్నారని నమ్మాలి అంతే దేవుడే తండ్రి. తన పిల్లలకు తండ్రిగా ఆదరణ అందిస్తారనే నిరీక్షణ ఉంది.

యెష 54:5 విధవరాలి పక్షంలో భర్తగా ఉంటారు.

కీర్తన 103 :122 తండ్రి వలె జాలిపడగలడు

యెష 66:3 గొర్రాలికి అండగా నుండగలడు

కీర్తన 10:14 అనాధులకు తండ్రికాగలడు

నిర్గ 15 :26 స్వస్థత నిచ్చే దేవుడు. అమోమంగా, నిరాశతో నున్న వారికి నిరీక్షణ నివ్వగలడు.

దేవుని వాక్యం, వాగ్దానాలే మన శ్రమలకు జవాబునిస్తాయి. నమ్మాలి.

## అధ్యాయము - 6

## బాధలోనున్న వారికి ఊరటనిచ్చుట

కారణాలన్నీ తలంపులకే పరిమితముకాగా సత్సంబంధాలన్నీ ఆత్మను సంధిస్తాయి. దేవునితో అతిసన్నిహిత స్నేహము మాత్రమే మన శ్రమలన్నీ మనం భరించే బాధల్ని చేరుకుంటాయి. శ్రమకు అర్ధం తెలిసికోవాలంటే ఒక తల్లి వెనుక బరువును మోస్తూ పెద్దరహదారి దాటుచు రెండు అడ్డరోడ్లు మెలిక తిరిగిన దార్లు దాటుచు, ఎంతో వేగంగా వచ్చే కార్లను అధిగమించి పరిగెత్తుట చూడగలము. ఆ పరిగెత్తే స్త్రీ వెనుక బరువు ఏదని చూస్తే గాయపబడిన తన స్వంత బిడ్డను వేగంగా ఆస్పత్రి చేర్చే ప్రయత్నంతో ప్రయాసను చూస్తాము. ఆమెలో వింత శక్తి ఎంతో వేగంగా ప్రయాణిం చేయుటకు దోహదం చేయగా ఆపెద్ద బరువు భారం ఆమెకు తన బిడ్డపైగల బంధము సూచిస్తుంది.

ఈ ప్రయాస వ్యర్థం కాదు. ఆమెకొక గురివుంది. ఆస్పత్రి చేరాక ఆమెకు స్వస్థత లభిస్తుందనే నిరీక్షణ ఉంది. ప్రతి శ్రమకు అర్థముంది శ్రమ బాధకరమైనది. రిస్క్‌తో కూడినది కాని ఆ శ్రమ దేవుని దగ్గరకు చేర్చు అనుగ్రహాన్నిస్తుంది. అది దేవుని హృదయానికి మనల్ని దగ్గరకు చేర్చగలదు. దేవునితో పాటు మనుష్యులను కూడా దగ్గరకు చేర్చగలదు. కేన్సర్ వ్యాధినుండి స్వస్థత, విమాన ప్రమాదంలో రక్షింపబడుట యివన్నీ అర్థవంతమైన శ్రమలుగా నేను గ్రహించాను. శ్రమల్లో చాలసార్లు బాధపంచుకొని ధైర్యపడగలము.

నా స్నేహితుడు పేరు (Skip)స్కిప్. నావలె వెన్నెముక వద్ద అతనికి గాయమయింది. అదే సంవత్సరము అదే రోజు ప్రమాదంలో గాయపడ్డాడు. మేము యిద్దరము కలిసికొన్నప్పుడు జారెడు కుర్చీలలో నుండి పలుకరించుకుంటాము. జారెడు కుర్చీలో బాధలకు అలవాటు పడిన మేమిద్దరము హాయిగా నవ్వుకొని ఆనందించాము. శ్రమలో ఆనందముంది.

ఒకసారి రిట్రీటులో ప్రసంగించి కొందరు కాళ్ళులేని పిల్లలకు జారెడు కుర్చీలు పంచుచున్నపుడు 5 సంవత్సరాల మాత్యు అతని అన్న స్టీవెన్ మాకు వాలంటీర్లుగా సహాయపడేవారు. ఎందరికో చంకలో కర్రలు వాకర్లు, జారెడు కుర్చీలు అందజేసాము. జిమ్ అనే కుర్రాడు నాతో చెప్పిన మాటలకు చాల నవ్వు వచ్చింది. మాత్యూ ఆరోగ్యంగల కుర్రాడు సర్దాగా జారెడు కుర్చీ ఎప్పుడు కొంటావునాన్నా? అని అడిగాడట మాత్యూకు కోరిక ఉందని ఆ క్రిస్మస్ నాటికి ఒకటి అందించాలని తలంచాను. కొందరికి చక్రాల కుర్చీ ఒక సరదా వస్తువు కావచ్చు. అతనికి నిజంగా చచ్చుబడిన చేతులు కాళ్ళు ఉంటే ఎంత బాధవుంటుందో మాత్యూకి తెలియదు. అతని స్నేహితులంతా కాళ్ళులేని వారు. వారి ప్రయాణము జారెడు కుర్చీలే, మాత్యూ కూడా స్నేహితులతో ఆనందించాలనే కోరిక వ్యక్తం చేసాడు. నేను జారెడు కుర్చీలో కూర్చొని పిల్లలందరితో ఆనందంగా కలిసి మాట్లాడినపుడు వారితో ఒకనిగా నాతో మాట్లాడాలని మాత్యూ ఆశించాడు. నాకెంతో నచ్చింది. పౌలు మాట గుర్తుకువచ్చింది.

ఫిలిప్పీ 3:8-10

దేవుని తెలిసికోవాలనే ఆశ గొప్పది. తెలిసికొనుట అంటే సన్నిహిత బంధము. లోతైన కలియిక. క్రీస్తు శిరస్సు అయితే మిగిలిన అవవయాలు శిరస్సు గూర్చి తెలిసికోవాలి క్రీస్తు తెలియాలి. ఆయన దయ ఆయనందించే శాంతి శ్రమల సమయంలో అర్థము

కాగలదు. గాయ పడిన వారి పట్ల దేవుని కృప దయపూర్తిగా అవగాహం కాగలదు. నా స్నేహితురాలు గ్లోరియా పాపకు తీవ్ర వ్యాధి సోకింది. ఆమె పేరు లారా (Lawra) ఆమె పుట్టికతోనే మెదడులో లోపంతో ఉంది. చాల శ్రమ పడుతుందని చివరకు మరణిస్తుందని డాక్టర్లు తెలిపారు. ఆ తల్లి రాత్రి పగలు ఆమెను కనిపెట్టు కొని చూచుకొనేది. ఒకరాత్రి ప్రభుని ప్రార్థించింది.

“దేవా, యిది సరికాదు నీవిచ్చిన బిడ్డ మరణించుట నీవు చూస్తూ సహించగలవా? ఆ మాట ఆమె నోటి నుండి వచ్చిన వెంటనే ఆ పాప మరణించింది ఆమె దర్శనంలో సిలువలో క్రీస్తు అసహాయంగా చేతులు కాళ్ళు కదలలేని స్థితిలో మరణించినపుడు దేవుడే అనుమతించుట చూచింది. ఆమెకు ఆదరణ లభించింది. శ్రమ గణనీయమైన మార్పు జీవితములో కల్గించగలదు. సిలువ కేవలము మరణమునకు గుర్తుగా నిలువదు. సిలువ జీవానికి గుర్తుగా వుంటుంది. అదే విజయవంతమైన జీవితంగా మారుతుంది.

2కొరింథి 5:14

దేవుని ప్రేమ మనలో తొందర కల్గిస్తుంది. మనలో సమాధానం నది వలె ప్రవహిస్తుంది. మనము సిలువను సమీపించుటకు కాదు. మనము దాని దగ్గరకు యిష్టతతో ఆకర్షింపబడగలము. సిలువలోనే పునరుద్ధాన శక్తి ఉంటుంది. అది పరిశుభ్రపర్చు శక్తి గలది. ఆయనలో మరణిస్తే ఆయనలో జీవించగలము. ఆయనతో శ్రమలననుభవిస్తే ఆయనలో విజేతలుగా నిలుస్తాము.

శ్రమలలో ఆయనతో పొందిన శక్తిని బట్టి పరిశుద్ధజీవితము జీవించాలనే తీవ్రవాంఛ కలిగియుంటాం.

# అధ్యాయము - 7

## జోనీ ఆమె స్నేహితులు శ్రమలద్వారా నేర్చుకున్న పాఠములు

శ్రమల ద్వారా జీవితాన్ని మార్చుకున్న యువతితో నాకు పరిచయముంది (Shawna Leavell) శావ్నా అనే అందమైన యువతి పారిస్‌లో ఫాషన్ మోడల్‌గా విలాసవంత జీవితము జీవించేది. బాల్యంలో అందరూ ఆమెను కొనియాడేవారు. ఆర్ట్ స్కూల్లో తర్ఫీదు పొంది సినిమా నటనపై ఆసక్తితో క్రొత్త జీవితము భద్రత లేని జీవితానికి అలవాటు పడింది. ఆ తర్వాత అమెరికాలో కాలిఫోర్నియాలో లాస్ ఏంజెల్స్‌లో ఒంటరిగా ఖరీదైన భవనంలో జీవించేది. చాల నిరాశతో చీకటి జీవితాని కలవాటైంది ఒక శుక్రవారం రాత్రి ఒంటరిగా చాల చీకటిగా మంచు మబ్బులా కమ్మిన వేళ కారులో ప్రవేశించింది. రహదారిలో కారులో హాలీవుడ్ ప్రాంతానికి ప్రయాణం కొనసాగించింది. తన కారు వెనుక హార్న్ శబ్దాలేమీ పట్టించుకోలేని స్థితిలో కారు ప్రమాదానికి గురైంది. రెండు కార్లు భయంకంగా గ్రుద్దుకున్నాయి. పోలీస్ కారులు చేరాయి. టి.వి న్యూస్‌లో వచ్చింది హెలీకాప్టర్లు గాయపడిన వారి రక్షణార్థం చేరాయి. కేవలము నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తున్నందున ఒక వ్యక్తి మరణించాడు. మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఒక స్త్రీ భర్తను కోల్పోగా ముగ్గురు బిడ్డలు తండ్రి లేని వారయ్యారు. కొన్ని రోజులు గడిచాయి. శావ్నా ఆస్పత్రిలో గాయాలకు చికిత్స పొందు సమయంలో నేను ఈ ప్రమాదం గూర్చి విని ఆస్పత్రిలో శావ్నాను దర్శించాను. జారెడు కుర్చీలో నేను ఆమెను మెల్లగా సమీపించగా భయంకరంగా వాచిన పెదవులతో బాధతో ఏడ్చింది. నేను చాల దుఃఖపడుతున్నానని తెల్పింది. అందమైన ఆకారం చాల వికారంగా మారింది. చివరకు ఆమెను చెరసాలలో బందీగా ఉంచారు. నేను ఆదరించగలననే ఆశతో నాకు ఉత్తరాలు వ్రాసేది. రెండు సుదీర్ఘ సంవత్సరాలు చెరసాలలో వున్నత తర్వాత తల్లి కష్టపడి ఆమె సహాయంతో అనుమతి పొంది విడుదల పొందింది. పాస్టర్ జాక్ హేఫోర్ట్ (Jack Hay ford) గారి చర్చికి ప్రతిరోజు వెళ్ళేది ఆదివారం తల్లితో ఆమె వెళ్ళు చర్చికి వెళ్ళేది. బైబీలు సడ్డీ ప్రార్ధనలు యివన్నీ ఆమె క్రమంగా యిష్టతతో అవలంభించసాగింది. తన పాపాలకు పశ్చాత్తాపంతో కుమిలి పోయింది. ఆమె అజాగ్రత్త కారణంగా విధవగా మారిన స్త్రీ, తండ్రిలేని పిల్లలను బట్టి చాల దు:ఖించింది. ఆమె శిక్షకు చేతులు సంకెళ్ళుతో నుండగా న్యాయము కొరకు ఎదురు చూచింది. తన తోటి జైలులో నున్న స్త్రీలకు తన అనుభవాలు చెప్పి తన పాప జీవితం, స్వార్ధ పూరిత జీవితం

వ్యక్తులను చంపుటకు దారితీసిందని పశ్చాత్తాపంతో కన్నీటితో ఒప్పుకుంటూ క్రీస్తు తనను క్షమించి రక్షణ నిచ్చారు. సాక్షమిచ్చుట కారంభించింది.

మరణ శాసనమైనను ధైర్యంగా ఎదుర్కొనుటకు సిద్ధపడింది. బైబిలు తన జీవితాన్ని ప్రభావితం చేస్తుందని తెల్పింది. ఒకవారం నేను ఆమెను సంప్రతించగా ఆమెను ఒక సెల్‌లో బందీగా వుంచారు. ఆమెతో 7మంది కూడా జైలులో వున్నారు. వారంతా నల్లవారు. వారిమధ్య సేవ చేయుట ఎంతో నెమ్మదిపొందింది. వారు ఎన్నడూ తల్లులతో ఆద్యాత్మిక సందేశాలు పొందలేదు. ఆర్ట్ స్కూలు పరిచయాలు లేదు. తనవలె గుర్రం స్వారీ చేయుట తెలియని అమాయకులు. ఈ తేడాలన్నీ ఆకర్షణకు సహాయపడ్డాయి. శార్నాలో క్రీస్తు వింతకాంతి, నిజమైన ఒప్పుకొలు ఆమె చెప్పబోధలకు సాక్షముకు సలహాలకు ఆధారపడే పరిస్థితి వల్ల ఆమె ఉత్సాహంతో క్రీస్తు సాక్షిగా నిలిచే భాగ్యం కల్గింది శార్నా, మా అందరి కంటే నీవుచాల ఉత్తమమైన స్త్రీవి. చాల విషయాల్లో నేర్పరిగానున్నావు అని ప్రశంసించగా ఆమె చెప్పినా దేమనగా “మీ అభిప్రాయం తప్పు. నేను నీచురాలను నాకెన్నో మంచి అవకాశాన్నీ దేవుడిచ్చాడు. అవి నేను సరిగ్గా వినియోగించుకోలేదు. దేవుని చేరి క్షమాపణ కోరాను. నా తప్పులు మన్నించారు. పాపులలో ప్రధాన పాపిని నేను. మిమ్ములను కూడా ఆయన ప్రేమించగలరని నమ్మాలి” అని ధైర్యం చెప్పింది. శార్నా చివరకు చెరలో నుండి విడుదల పొందింది. ఆమె ద్వారా నష్టపడిన కుటంబాలను దర్శించి రక్తంచిందించిన పాపాలకు ప్రక్షాళన చేసికోదలచింది. తన పాపాన్ని గుర్తుచేసికొనుటకై తనలో అమర్చిన ఇనుప కడ్డీలు ఆమె వెనుక భాగంలో, ముంగాలు భాగంలో నొప్పివల్ల తన తప్పు జ్ఞాపకం చేసికుంటుంది. పాపము వల్ల వచ్చే పరిమణాలను భరించడము ఎదురాడే పాప జీవితం కన్న మిన్న అని గ్రహించింది. శార్నా “నీ వెవరవు?” అని ప్రశ్నించగా పాపమునకు జీతం మరణము నా మరణ శిక్ష క్రీస్తు భరించి నాకు విముక్తి నిచ్చారు. శార్నా మంచి విశ్వాసిగా శ్రమద్వారా క్రీస్తును రక్షకునిగా గ్రహించ గల్గింది హల్లెలూయ. అనేది శార్నా అనుభవంలో చెప్పిన మాటల్లో కన్నీళ్ళు ఎంత తీయనవో నాకు శ్రమలు ద్వారా తెలిసింది. అవి క్రీస్తు ప్రేమలో విలువైనవని గ్రహించాను. నశించిన ఆత్మలగూర్చి, గాయపడిన ప్రపంచం గూర్చి నేను ఏడ్వలేదు. ఒంటరిగా ఉండుట కూడా తృప్తిగా లేదు. నా తల్లి ఎప్పుడూ కుటుంబీకులతో స్నేహితులలో, చుట్టు ప్రక్కవారితో సన్నిహితంగా మెలిగేది. నా తల్లికిపుడు 83 సంవత్సరాలు. భర్త లేడు. యిల్లు అమ్మేసారు. ఈ లోటులన్నీ దేవుడు తీర్చాడు.

నరులెల్లరు విడిచినను, ఆస్తి కోల్పోయినను యేసు చాలును. నాతో ఆమె చెప్పిన మాట ఏమనగా "జోనీ, నన్ను ఈ శ్రమల ద్వారా చాల మార్చారు. నేను నేనుగా బ్రతుకుట మానివేసాను. నాలో క్రీస్తు జీవిస్తున్నాడు. నిరీక్షణలో మహిమ కొరకు ఎదురు చూస్తున్నాను. ఈ శ్రమలన్నీ నాలో గర్వాన్ని తొలగించాయి. నా ఆత్మ దేవునితో సుందరంగా జీవిస్తూ లోకాశలన్నిటికీ స్వస్థి చెప్పేసాను. క్రీస్తులో పయనం ఎంతో ఆహ్లాదాన్నిస్తుందిసుమా". నిజమే దేవునికి దూరమై మన మేమి సాధించలేము.

నాకు తెలిసిన మీరొక స్నేహితురాలు జూలియా బీచ్ (Jule Beach) ఆమె అనారోగ్యంతో పడకపై నిలిచింది. ఒక్కొక్క రోజు ఎదుర్కొనుట దుర్భరంగా ఉంటుంది. ఉదయాన్నే ఆమె కళ్ళు తెరవక ముందే ఒక దీన ప్రార్థన చేసికుంటుంది. "ప్రభూ, యీ దినము నీకిష్టమైన సాక్షిగా నను నడిపించు".

ఫిలిపి 4:13

నన్ను బలపరచువానిని బట్టి నేను సమస్తము చేయగలను. ఆమెలో నున్న సమస్త భయాల్ని, ఆందోళన కల్గించే భావాల్ని, పాపము గూర్చిన తలంపులన్నింటినీ దూరం చేసుకుంటుంది. వింతైన శక్తి ఆమెను ఆవరించే అనుభవం కేవలము ఉదయాన్నే సమర్పించుకొను ప్రార్థనా ప్రభావము వలననే. ఆమె ప్రార్థన బలమైనది. "ప్రభువా, నా ప్రియమైన యేసూ, నా శక్తి చాలదు. నీవు సర్వ శక్తి మంతుడవు ఒక్క అడుగు వేయగలిగానంటే కేవలము నీవు నాకందించే శక్తి ద్వారానే గనుక నా నిండు కృతజ్ఞత తెలుపుకుంటున్నాను. నీ పునరురుత్థాన శక్తి ద్వారా నేనును అనుదినము బలాన్ని పొందుచున్నాను. అన్ని పరిస్థితులలో చాలిన దేవుడవు. నీకసాధ్యమేదైనా కలదా? నీకే ఘనత స్తుతి మహిమ కృతజ్ఞతలు ఆమెన్" నా పరిచయంలో ఎక్కువ ఆశ్చర్య పర్చిన వ్యక్తి గ్రెగ్ ఎరిక్స్ (Grag Ericks) నా ఆఫీసులో పనిచేసే మంచి విశ్వాసి. నేను నా జారెడు కుర్చీలో కూర్చోని అతనిని గమనిస్తూ ఉంటాను. అతను చాల అందగాడు. చాల శ్రద్ధగా వస్త్రధారణ చేసికుంటాడు. డచ్ దేశస్తుడు అందమైన కళ్ళు కల్గి పొడవుగా ఉంటాడు. అతని భార్య అతనికి విడాకులిచ్చి వెళ్ళిపోయింది. అతనికి యిద్దరు బిడ్డలున్నారు. ఒకరోజు ఒక చేతితో డ్రయివ్ చేస్తూ అంగవైకల్యంగల అతని 10 సంవత్సరాల వయస్సు గల రేయాన్‌కు అరటి పండు ఒలిచి పెడ్తున్నాడు. ఆ బాలుని అందమైన చిరునవ్వు చూస్తే సమస్తాన్ని మర్చి

పోగలనని చెప్పాడు. గ్రెగ్ ఆరోగ్యవంతుడేమీకాదు. డయాబిటీస్ వ్యాధి బాధిస్తుంది. ఇన్సులిన్ ఇంజక్షన్సు చేసికుంటాడు. అతనికి 12 సంవత్సరాల కుమార్తె కెల్సీ ఉంది. ఆమెకు తండ్రి ప్రేమచాల ఇష్టం. ఆదివారాలు వారికి చాలకష్టంగా ఉంటుంది. విడాకులు తీసికున్న భార్య భర్తలు పిల్లలను కొన్ని రోజులు విభాగించి చూచుకుంటారు. ఆదివారం డ్రనోస్పోరులో తల్లికి బిడ్డలను అప్పగించుటలో గ్రెగ్ బాధ్యత వహిస్తాడు, కొన్ని సార్లు అరుపులు వింటూ వుంటారు. గ్రెగ్‌కి తనయిద్దరు పిల్లలంటే ప్రాణం. నేను గ్రెగ్ భార్యను కలిసాను వారు మళ్ళీ పెండ్లి చేసికోగల్గితే పిల్లలు గ్రెగ్ సంతోషంగా వుంటారు కదా! అని ఆలోచించేదాన్ని. గ్రెగ్ నన్ను నా స్నేహితులను యింటికి చేర్చాక తన పిల్లలను చేరి వారిని తల్లినుండి తిరిగి యింటికి తీసుకొని వెళ్ళేదారిలో అతని కుమారుడు నిద్రపోతే ప్రశాంతంగా ఉండేవాడు.

గ్రెగ్ అతని భార్య గతంలో చాలగొడవలు మానసిక గాయాలు సరిచేయలేనివిగా ఉండేవి. ఎన్నో అపజయాలు, ఎదుర్కొన్నారు. సరిచేసికొని సంప్రదింపులు లేకుండా నిలిచిపోయేవి. రేయాన్ అనారోగ్యం వారికి మరింత బాధకల్గించింది. ప్రతి భార్య భర్త మధ్య విడాకులకు దారి తీసే భయంకర కారణము కోపం, అసహనము 88వ కీర్తన అర్ధవంతమైనది. గ్రెగ్ ఏనాడూ "ప్రభూవా? నా బిడ్డ అంగవైకల్యం గూర్చి జాగ్రత్త లేదా? నా కెందుకీ శ్రమలు?" అని కోపం తెచ్చుకోలేదు. కొన్నిసార్లు ఫిట్స్ వచ్చినపుడు రేయాన్ నోరు కొరుక్కుంటాడు. క్రిందపడి కొట్టుకుంటాడు. ఎన్నో బాధల్లో కూడా గ్రెగ్ తన సాకులన్నీ దేవుని దగ్గరనే చెప్పుకుంటాడు. నిస్సహాయత, అతని గుండెకోత కల్గించే గాయాలు, అన్నీ దేవుతోనే ప్రార్ధన ద్వారా విన్నవించుకుంటాడు. గ్రెగ్ ఓర్పునాకు ఓర్పును నేర్పింది. నేను నా ప్రమాదం జరిగిన మొదటి సంవత్సరమలో ఆస్పత్రిలో మంచం పైనుండగా నిరీక్షణ లేని అసహాయ స్థితిలో నిరాశ నిస్పృహలో పట్టరాని కోపం ఆవరించేది. ఫిజికల్‌థెరపీకి వెళ్ళాలంటే చిరాకు కల్గి నిరాకరించేదాన్ని. స్నేహితులకు నాముఖాన్ని చూపించక త్రిప్పి పంపివేసేదాన్ని.

నాకు పరిచర్య చేసే నర్స్ నా బాధ గమనించింది. ఆమె పేరు (Hogel) హోగెల్. ఒక కుర్చీ దగ్గరలో వేసికుని నాకు ఊరటనిచ్చే మాటలు చేప్తూ వుండేది. ఒకసారి నాకు భోజనం తినిపించగా ఉసేసాను. కోపంతో అరచింది. "ఏం చేస్తున్నావు జోనీ?" అంటూ విసరేసిన స్పూన్లు ప్లేట్లు అన్నీ సర్ధింది. నా మూతి తుడిచింది. ఈ రీతిగా నీవు ప్రవర్తిస్తే ఆస్పత్రి నుండి యింటికి వెళ్ళలేవు జాగ్రత్త! ఈ మాటలు నన్ను గాయపర్చాయి కన్నీరు

కార్చాను. నీవు పెట్టిన ఆహారము రుచి లేదు. ఎలాగో తిన్నాను. ఒక్కమాటైనా ఎదురు చెప్పలేదు. నేను ఏడ్చేందుకు కూడా స్వేచ్ఛలేని దాన్ని. అసహాయతతో చేతులు లేని నేను కన్నీళ్ళను కారేముక్కు తుడుచుకొనే యోగ్యత లేదు. నేనీస్థితి భరించలేను. సహాయం చేయండి అంటూ మౌనంగా ఆక్రోషించాను. వెంటనే వింత ధైర్యముకల్గింది మౌనంగా ప్రార్థించాను. "దేవా నేను మరణానికి సిద్ధంగా లేనిచో కనీసం బ్రతకడానికి ఏదైనా దారి చూపండి అని ప్రార్థించేదాన్ని.

కీర్తనలు 34:18

ఎందుకో చిన్నప్పటి కంఠతావాక్యం గుర్తుకు వచ్చి గొప్ప ఆదరణ లభించగా బైబిలు చదవాలని ఆసక్తి కల్గింది. నా శరీరమంతా మిషనులతో ప్రేములతో బంధీగా ఉంది. నేను పైనుండి నోటితో బైబీలు పేజీలు త్రిప్పుకోగలను. నా కిష్టమైన 88వ దావీదు కీర్తన, 149వ కీర్తన నిరీక్షణ కల్గించేవి. దైవ వాక్యంలో ప్రశ్నలు నన్ను తాకాయి. కీర్తనా కారుని నిరాశ దైవం వైపు మరలింది. దేవుని వైపు చూస్తే క్రొత్త ఉత్సాహం నిరీక్షణ పొంగుకుని వస్తుందని గ్రహించాను.

హెబ్రీ 4:12

నిజముగా దేవుని వెదుకుటకు ఆరంభిస్తే తప్పక ఆయన సన్నిధి లభిస్తుంది. దేవుడు స్పష్టంగా ప్రత్యక్షము కాలేదు గానీ ఆయన సన్నిధిని అనుభవించాను. దేవుడు నన్ను సంరక్షించగలడని నమ్మాను. నా నిరాశ నిరీక్షణగా మారింది. దేవుని కౌగిలిలో నున్నా నన్న భావం నాకెంతో ఊరటనిచ్చింది.

నాకు జిమ్ అనే స్నేహితుడుండేవాడు .అతను వ్యాపారి. ముగ్గురు పిల్లలను వదిలి ఊర్లు తిరిగేవాడు. 7 సంవతరాల కుమార్తె, నాన్న లేనపుడు అమ్మకు ఏరీతిగా సహాయం చేయగలను? అని ఆలోచించింది. 5 సంవత్సరాల కుమార్తె నాన్న గెడ్డం పట్టి ఊపుతూ నేను కూడా సహాయ పడతానంది. చిన్నబాబు అందంగా నవ్వి బై అని చెప్పాడు. ఇంటికి దూరమవుచున్నానని ఏడ్చాడు. యీ అనుభవం జిమ్‌ను మార్చేసింది, ప్రయాణం మానేసాడు. పిల్లలను హత్తుకొని, ఈ ఆనందం చాలు అని తలంచాడు. ఆ చిన్నబాబు దుఃఖము తండ్రి హృదయాన్ని తాకి కదిలించగా మన పరలోకపు తండ్రి మన దుఃఖాల పట్ల ఎంతగా ప్రతి స్పందించగలరో చెప్పగలరా? కీర్తనలు 18లో దావీదు ఆవేదన వివరించాడు. మన

ప్రశ్నలు,  మన కేకలు దేవున్ని తప్పక కదిలిస్తాడు.

కీర్తన 21:1

నా దేవా, నా దేవా, నా చేయి విడిచావెందుకు అని ఆక్రోషించాడు.

హెబ్రీ 13:5

నిన్ను విడువకు ఎడబాయను అన్న వాగ్దానం కూడా మనకొరకే ఎంతో దూరంలో నున్ననూ మన దు:ఖం గుర్తించగలడు. మన ఆక్రందన వినగలడు.

కీర్తన 13:1–2

కీర్తన 27:13–14

ఎంత గొప్ప ఆదరణ గల వాగ్దానము! శ్రమలో దేవుని ఆదరణ గుర్తించావా?

కీర్తన 51:1–4,6

నాకు తెలిసిన మరొక వ్యక్తి అనుభవంలో 1981లో ఒక త్రాగుబోతు తల్లికి పాపకల్గింది. ఆ పాపకు తండ్రి ఎవరో తెలియదు. మిలటరీలో నున్న ఎవరైనా అనామకుడా? ఆ తల్లి కోపంగా అరచుచే త్రాగిన సీసాలు పగులగొట్టుట చేసేవాడు. ప్రస్తుతం తల్లి అసభ్య జీవితంలోని వ్యక్తిని తండ్రి అని పిలిస్తుంది. ఆ పాప పేరు గ్లెండా (Glenda) ఆమె అంకుల్ బాబ్, ఎడిత్ ఆంటీ మంచి ప్రేమగల విశ్వాసులు.

ఆ గ్లెండాకు 8 సంవత్సరాల వయస్సులో వాళ్ళ నాన్నతో అంకులు బాబ్ ఘర్షణ పడుట చూచింది. పెద్దమ్మాయికొక చోటు నిర్ణయించి, చిన్న పాపను నాన్నవద్ద నిద్రపోవాలని తల్లి శాసించింది. బయట వర్షము పడుట చూచింది. అది విచారం కల్గించింది. తండ్రి కాని తండ్రి ఆ పసిపాపతో అసభ్య ప్రవర్తన ఆమెను తీవ్రంగా బాధించింది. అర్థం చేసికోని దయలేని తల్లితో ఏం చెప్పగలదు? మౌనంగా దేవుని ప్రార్థించింది. ప్రభువా నా మంచి ప్రవర్తనను బట్టి నన్ను దయగా చూచి మంచి భవిష్యత్తు నీయండని ప్రార్థించేది.  ఆమెకు సరిగ్గా 12 సంవత్సరాల వయస్సు కల్గింది. ఆమె ఒంటరిగా పండుకోగల్గుతుంది. గత గాయాలు ఆమెను తీవ్రంగా బాధించేయి. తన స్నేహితుల్ని ఎన్నడు యింటికి పిలిచేదికాదు. త్రాగుడు అరుపులు అసహ్యతమధ్య జీవించింది. ఎంతో మంచి తల్లిదండ్రుతో, మంచి

గృహంలో జీవించాలనిపించేది. ఏ తల్లి అయినా నన్ను ప్రేమగా చూస్తే ఎంత బాగుంటుంది? అని తలంచేది.

చివరకు నర్సింగులో చేరింది. పని పూర్తికాగానే ఒంటరితనం చుట్టు ముట్టేది. ఒక రోజు నాలుగు వాక్యాలతో రక్షణ లభిస్తుందనే కరపత్రం దొరికింది. పర్సులో పెట్టుకుంది. ఒంటరి తనంలో మరణించాలని, నిద్రమాత్రలు వేసికోదలసి పర్సుతీస్తే, మాత్రలకు బదులు కరపత్రం దొరికింది. అది చదివి, తన మనస్సు తన జీవితాన్ని క్రీస్తువైపు మరలుకొని మోకరించి ప్రార్థించింది. తన పాత వస్త్రాలకు బదులు నీతివస్త్రాలిచ్చిన దేవునికి స్తుతి.

మంచి బైబిలు కొనాలని ఒక ఆదివారము బజారుకు బయలు దేరింది. ప్రతివాక్యం సజీవమై ఎగిరి దూకి తనముందునిల్చిన సంబరం కల్గింది. సజీవమైన సత్సంబంధం క్రీస్తుతో కల్గింది. పరమానంద భరితురాలైంది. తనకు వివాహమైంది. బిడ్డలతో చాల కాలము గడిపినను గత చేదు జ్ఞాపకాలు తనను వెన్నంటివుండేవి. స్వంత అమ్మ తనను కొట్టి, శపించి కేకలు వేస్తున్న అసహాయస్థితిలో కొంచెము ప్రేమకూడ యివ్వని గత బాల్యదిశ క్షమించరానిదిగా గ్రహించింది. అహా! దేవుడేనా బాధను తీసివేయగలడు కద! ఈ జవాబు ఆమెకు ఊరట నిచ్చింది. ఒక్క చిన్న దైవ వాక్యము అమ్యూలమైన ముత్యమువంటిది.

“ప్రభూ, నీవు సిలువలో పల్కిన మాటలు నాకు అర్థమవుతున్నాయి. వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు వీరిని క్షమించు. నేను కూడా క్రీస్తును అనుకరిస్తూ నన్ను బాధించిన వార్ని క్షమించగలనా? సహాయం చేయండి” అని ప్రార్థించగా నెమ్మది కల్గింది. పసిపిల్లగా తల్లికొట్టి దూషించినపుడు ఎదురుతిరగలేక పోయింది. చెడుపనులు చేసిన వారికి శిక్ష తప్పదుగాని ఎప్పుడు? ఈ పశ్నకు జవాబు క్లిష్టమైంది. ఆమె చివరకు క్రీస్తు ద్వారా తృప్తిపడిన జవాబుతో నెమ్మది గలహృదయంతో సరియైన దారిలో ప్రయాణం చేయగల్గింది. ప్రతి పశ్నకు జవాబు యేసేనని పూర్తిగా నమ్మింది. అదే ప్రతి విశ్వాసి చేయగలపని.

# అధ్యాయము - 8

## శ్రమలలో దేవుని ప్రముఖ సంకల్పము

"ఒక్కపుడు నేను చెప్పులులేవని చాల సణుగుకొని ఏడ్చాను, కానీ కాళ్ళు లేని వ్యక్తిని చూచాక నాకు కనువిప్పుకల్గి అడుగుట మానివేసాను". ఈ మాట ఒక భక్తుడు తన అనుభవంతో తృప్తిపడుట గూర్చి చెప్పారు. నా స్నేహితురాలు మేరీజీన్ నాకు సన్నిహితంగా ఉండేది. తనకు నా జీవితము, నా మాటలు నాసేవ పట్ల చాల యిష్టత ఉండేది. నా వలె అన్ని దేశాలు ప్రయాణము చేస్తూనే ఉండేది. విరామము లేకుండా విశ్రమించకుండా క్రైస్తవ విశ్వాసిగా మిషనరీగా జీవించేది.

ఒకసారి ఒక దేశంలో ఒక చల్లని వేళ కాఫీ త్రాగుతూ ప్రశాంతంగా కూర్చున్నాము. ప్రక్కన పసిపిల్లలు స్ట్రోలరులో, కొందరూ కేరింతలు కొడ్తూ ఆనందిస్తున్న పార్కును వినోదంగా గమనించసాగాము. నా మాటల్లో మరొక స్నేహితురాలు గూర్చి చెప్పసాగాను. ఆమె పేరు బోనియంగ్ (Boniue Young) ఆమె నివాసం మంగోలియా గార్డెన్‌లో ఒక చిన్న నర్సింగ్ హోములో ఒకలోయ ప్రాంతంలో వుండేది. ఆమెకు భయంకరమైన నరాల బలహీనత వల్ల రోజంతా పడకపై వుండేది. మేమిద్దరము అసహాయసిత్థిలో నున్న బోనీని కలిసి నిరాశగా వున్న ఆమె ప్రాణానికి నెమ్మది నివ్వాలని వెళ్ళడానికి నిర్ణయించుకున్నాము.

వెంటనే ఫోను చేసి ఆమె నర్సింగ్‌హోమ్ చేరాము. ప్రయాణంలో మంచి పాటలు హాయిగా పాడుచూ బయలుదేరాము. మా జారెడు కుర్చీలు మూలనున్న ఆమె మంచం చేరుటకు సమయం పట్టింది. ఆమె మాయిద్దరిని చూడగానే కళ్ళు వింత కాంతితో ఆనందంతో మెరిసాయి. ఆప్యాయంగా ఆహ్వానం పల్కింది. ఊపిరి చాల కష్టంగా ఉండగా మాట స్పష్టత లేదు. ఆలస్యంగా ఒక్కొక్క మాట పల్కేది. చక్కని పాట మెల్లగా పాడింది. ఆమె మంచం ప్రక్కన కిటికీ గుండా చూచే చెట్లపై పక్షులు ఆమెకు స్నేహితులని తెల్పింది. ముగ్గురము కలిసి పరలోక ప్రార్థన చెప్పుకున్నాము.

క్రైస్తవ విశ్వాసులముగా మేము సర్దాగా షాపు వద్ద పార్కు వద్ద విలాసంగా గడపిన సమయం కన్నా దీన స్థితిలో స్నేహితురాన్ని దర్శించుటకు శ్రమపడుటలోని దివ్య శాంతి, వింత ఆనందం తృప్తి కల్గించిందని యిద్దరమూ సంతోషించాము. పౌలు ఫిలిప్పీ పత్రికలో తెల్పిన మాట చాల అపురూపమైన భావం గలది మాత్రమే కాదు గాని విధిగా

విశ్వాసి అనుసరించ యోగ్యమైనది. చాలసార్లు నేను నా పరిచర్య జోని అండ్ ఫ్రండ్స్ (JAF) లో జారెడు కుర్చీలు పంపిణీ సమయంలో కాళ్ళులేనివారు నిస్సహాయస్థితిలో నుండగా నా మాటలు నా కుర్చీలు అందుకున్న తర్వాత వారి కళ్ళల్లో కృతజ్ఞత, వారి ప్రేమగల చూపుల్లో నేను పొందిన ఆనందం నేను మాటలలో వర్ణించలేను.

"ప్రభూ నన్ను 40 సుదీర్ఘ సంవత్సరాలు కాళ్ళు చేతులులేని నాదీన జీవితం వేలాది అసహాయుల ఆనందం కొరకు పరిమితం చేసినందుకు వందనాలని చెప్తాను. నాకెన్నో ఉత్తరాలు వస్తూ వుంటాయి. తృప్తి అనే పదానికి జవాబు జెర్రి జీవితమే. క్రైస్తవ జీవితంలో ఫిలాసఫీ భావం ఒకటుంది. "స్వస్థత చేకూరని స్థితిలో ఆనందిచడమే చేయగల్గినది" నా జీవితంలో అదేమాట నెరవేరింది. నాకు అందిన ఉత్తరము చదివి నేను దేవునిస్తుతించాను. ప్రియమైన జోనీ, నా జీవితంలో దేవుడు చేసిన ప్రతి అనుభవాన్ని బట్టి అత్యధికంగా అవాక్కయి స్తుతిస్తాను. ఎన్నో పాపాలు చేసి వ్యభిచార కూపంలో కూరిన నా జీవితాన్ని నిరాశపూరిత అభద్రతా జీవితాన్ని జిగట ఊబిలో నుండి తీసి బండపై నా అడుగులను స్థిరపరిచారు. క్రొత్త గీతాన్ని నానోటనుంచారు. కీర్తనలు 40లో చెప్పినట్లు అనేకులు యీ అనుభవాల్ని చూస్తూ భయపడి దేవుని విశ్వసించగలరు. నేనెంతో గొప్ప గుర్తించగల వ్యక్తి నేమికాదు. కానీ నేను సేవించేది గొప్పదేవుడను, నన్ను ఉద్ధరించిన స్థితిని నేను జ్ఞాపకం చేసికోగలను నేను అయోగ్యురాలను. దేవుడు నమ్మకస్తుడైనందుకు ఆయనకే కృతజ్ఞత తెల్పుకుంటున్నాను. నీకు తెలుసు కద నా జీవితం సరిచేసికొని పెండ్లియ్యాక పుట్టిన కుమారుడు జెకర్య కేవలము 4 సంవత్సరాల బాలుడే గానీ, గుండె బబ్బుతో వాల్వు సరిలేక వెంటిలేటర్ల సహాయంతో జీవిస్తున్నాడు. మరొక ఆపరేషను కొరకై సంసిద్ధమవుతున్నాడు. ఒక తల్లిగా నేను వాడు పడుతున్న బాధ ఎదుర్కొనుటను బట్టి నీ పరిస్థితిలో నీ తల్లిదండ్రులు ఎంతటి బాధకు గురయ్యారో తెలిసికొని చాల దు:ఖిస్తాను. యిది అతనికి దుర్భర పరిస్థితియైనను దేవుని ప్రేమ, ఆయన జ్ఞానాన్ని బట్టి ఆయన చిత్తానికి నన్ను నేను సమర్పించుకుంటున్నాను. ఆయన నమ్మకత్వాన్ని బట్టి నేను ధైర్యంగా ఈ శ్రమను ఎదుర్కుంటున్నాను. అతడు 26 సార్లు ఆస్పత్రిలో జాయిన్ అయ్యాడు. అతనికిది 15వ ఆపరేషను. ఎంతో బాధ ఎదుర్కోవాలి ఎన్నో ప్రశ్నలు వస్తాయి, ఎన్నో కన్నీళ్ళు, దేవుడు కనిపెట్టి చూస్తూనే వుంటున్నాడని నాకు తెలుసు. ఒక్కొక్క సారి సర్కస్‌లో త్రాడు బ్యాలెన్సు చేస్తూ నడుస్తున్నానన్నట్లుండేది. దేవుడు క్షేమంగా గమ్యం చేర్చుటకు నేర్పుగల శక్తిమంతుడని

నమ్మలేను. నాకోసం నాబిడ్డ జాక్ కోసము తప్పక ప్రార్థించు జోనీ. నీ ప్రార్ధనపై నాకు నమ్మకముంది. ప్రేమలో ప్రభువునందు నీ సోదరి జెర్రీ.

సంతోషానికి నిర్వచనముందా? డ్యూటీ ద్వారా త్యాగం ద్వారా, నమ్మకం వల్ల, అంకిత భావంతో కూడిన పనులవల్ల లభించేదే ఆనందం. మంచి సఖ్యతగల వివాహ జీవితంలో శ్రమ భరిస్తే గౌరవం లభిస్తుంది. కృతజ్ఞత లేని బిడ్డలయెడల శరతులులేని ప్రేమ చూపగల్గితే అది త్యాగమగును. ప్రమోషన్ కనుచూపు దూరంలో ఉన్ననూ అతి శ్రద్ధగా కర్తవ్యాలను నిర్వహిస్తే అది నమ్మకత్వమే. అంకిత భావంతో యితరులకు చేయుసేవ చెప్ప శక్యముగాని సంతోషాన్ని సమకూర్చగలదు. తృప్తి, ఆనందము ప్రక్క ప్రక్కనే వుంటాయి. అందుకే పౌలు మరలా చెప్పుదును ఆనందించండి అన్నారు. జైలు జీవితంలో పౌలు చాల ఆనందంగా శ్రమలో పాటలు పాడాడు. లోకాశలన్నీ వదులుకొని నిస్వార్థంగా యేసువైపు చుస్తూ ఆనందించడమే అసలైన తృప్తిగల జీవితమని పౌలు అనుభవంగా చెప్పాడు. మోషే కూడా ఐగుప్తు ఐశ్వర్యాలన్నీ వదలుకొని తన ప్రజలతో శ్రమ అనుభవించుటయే తృప్తిగల జీవితమని గ్రహించాడు.

నా శరీర అంగవైకల్యంతో అసహాయస్థితిలో జీవనం గడిపుతూ నేను యీ తృప్తి గూర్చి నేర్చుకుంటూనే ఉన్నాను. దేవుడే నేర్పిసున్నాడు.

కీర్తనలు 16:11 నీ సన్నిధిలో సంపూర్ణ సుఖములుగలవు

కీర్తనలు 73:25 తృప్తికి సంపూర్ణ భావం అంటే యింకేమీ అవసరములేదని

మత్తయి 5:6 దేవుని వాక్యము విశ్వాసంలో క్రీస్తు కొరకు ఆకలిగొనుట మాత్రమేనని నమ్మాలి. నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు వారు తృప్తి పరచబడుదురని క్రీస్తు తెల్పారు.

నా స్నేహితురాలు (Joice) జోయిస్ చాలగొప్ప వ్యాపారవేత్త, ఎన్నో మిలియన్ల డాలర్లతో వ్యాపారం చేసేది. ఆమె పెండ్లిచేసుకోలేదు. ఒంటరిగా వుండుట ఆమెకిష్టము. ప్రయాణం చేసేందుకు అనేక అవకాశాలు ఆమెకున్నాయి. ఎందరో ఆమె సహాయం కోరేవారున్నారు. నాతో మాట్లాడే సమయంలో ఆమె నాతో చెప్పిన దేమనగా నాజీవితం బాధలకు అతీతము. అపుడపుడు ఫ్లూ జ్వరం నన్ను బాధిస్తుంది. ఎందరో ఎన్నో కష్టాలుపడి

క్రీస్తు కు సాక్షులుగా జీవించు చుండగా నేను అంతమంచి విశ్వాసిగా ఉన్నానా లేదా? ప్రతి విశ్వాసి తనను తాను ఉపేక్షించుకొని సిలువ నెత్తుకొని సాగిపోవాలి – సిలువ మోయుచున్నప్పుడు ఆ భాద తెలియకుండా ప్రభుని కృప ఉంటుంది. సేవ చేసే వారంతా దేవుని హృదయానికి దగ్గరగా నున్నారా?

వీరంతా తప్పిపోయిన కుమారుని కథలో పెద్దకుమారుడు తండ్రి చెప్పినట్ల విధేయతతో తన పని నమ్మకంగా చేసేవాడు. చిన్న కుమారుని తండ్రి ప్రేమించుటను బట్టి అసూయతో కుమిలి పోయాడు. అయితే అతని తండ్రి చెప్పిన మాటలు నీవు ఎప్పుడూ నాతోనే ఉన్నావు నాకున్నదంతా నీదే కద బాబూ అని ఎంతో ప్రేమతో తెల్పాడు. పెద్దకుమారుడు తండ్రితో అన్ని సంపదలూ అనుభవిస్తూనే ఉన్నాడు అది మర్చిపోయాడు. జోయిస్ అనుభవం పెద్దకుమారుని జీవితం పోలివుంది.

దేవుని కొరకు శ్రమపడే వారికొరకు, శ్రమపడని జాయిస్ వంటి వారికొరకు ప్రతి ఫలము ఎప్పుడూ దేవుడు దాచి వుంచాడు.

తిమోతి 4:7–8 : గతంలో కార్నా లార్సెస్ జీవితం గమనిస్తే, ఆమెకు కాళ్ళులేవు, కళ్ళు సరిగా కన్పించవు. ఈమెను చూస్తూ జోయిస్ లాంటి వారు ఆశీర్వాదం గ్రహించగలరు.

యాకోబు 5:10–11 అనుదినాహారాన్ని ప్రభువు అందరికీ అందించేవాడు ప్రేమించేవాడని అందరూ నమ్మాలి.

విలాప 3:22–23

గతంలో నేను వివరించిన శావ్నా జీవితంలో గొప్ప సినిమా స్టార్ అతిచిన్న వయస్సులో నిర్లక్షంగా కారు నడిపి మరొకవ్యక్తి చావుకు కారకురాలై జైలు పాలయింది. యిటీవల ఆమె నాకు ఉత్తరం వ్రాసింది. నాకు యీ స్థితిలో వారిని ఆదరించాలంటే చాల యిష్టంగా వుంటుంది. ప్రియమైన జోనీ, ప్రభువు ప్రేమలో సంతోషంగా శ్రమను భరిస్తూ సాగిపోతున్నాను. నన్ను క్రొత్త సెల్‌కి మార్చారు. యావజ్జీవ శిక్ష పడిన యిద్దరి ఖైదీల మధ్య నన్నుంచారు. నేను వారితో బైబిలు స్టడీ చేయదలిచాను. అతిక్లిష్టమైన శ్రమలలో ఎలా స్పందించాలో దానికాధారమైన బైబిలును ధ్యానిస్తున్నాము. నేను ఏడ్చి నేలతడి అయేంతగా దు:ఖించి ప్రార్థిస్తున్నాను.

దేవుడు తగిన జావాబిస్తున్నారు. అన్ని శ్రమలు బాధలు దేవుని పాదాలపై పెట్టి ఆయనే సమస్తాన్ని ఆయన ఆధీనపర్చుకొని నడిపించగలరని నిరీక్షణతో జీవిస్తున్నాము. యీ అనుభవం అద్భుతమైనది. క్రీస్తు సిలువ ప్రక్కనున్న దొంగ వలె నా పాపాలకు శిక్ష అనుభవిస్తున్నాను. ఒక వ్యక్తిని చంపిన పాపభారం నాపై ఉంది. అమాయకుడ్ని చంపాను. నా పాత రోత జీవితాన్ని బట్టి యిద్దరి మరణాన్ని ఎదుర్కొన్న పాపభారం నన్ను బాధిస్తూనె ఉంది. క్రీస్తు నా కొరకు చేసిన త్యాగం గూర్చి గతంలో గుర్తించనందుకై చాల దు:ఖిస్తూ ఉంటాను. కానీ క్రీస్తు క్షమించే దేవుడని గ్రహించి, నా పాప శిక్ష జైలులో భరిస్తూ అనేకుల రక్షణకై నా జీవితాన్ని అంకితం చేస్తున్నాను. నా కొరకు ప్రార్థించు జోనీ, ప్రేమతో శ్వార్నా. యిపుడామె క్రీస్తు సిలువత్యాగాన్ని గ్రహించింది. క్రీస్తుతో సమృద్ధిని తెలిసికోగల్గింది. ప్రతి దినము ఆయన కృపలను తలపోసుకుంటుంది. ఈ శ్రమలన్నీ ప్రతి దినమూ గణన చేస్తూ శ్రద్దగా క్రీస్తుతో నడకను క్రమపరుచుకుంటుంది.

తృప్తి అనే అనుభవం నిరీక్షగలవారంగా జేస్తుంది. తృప్తి ఎన్నో చిన్న చిన్న అనుభవాల ద్వారా క్రీస్తును అంగీకరించుటను గ్రహింపజేస్తుంది. యిపుడు జీవించే జీవితము నీవుయిష్టపడని ధైనను, ఒక్కొక్కరోజును అనుభవించునపుడు నీవు నిజముగా ఆశీర్వాదం పొందినావు  అని గ్రహిస్తావు. బైబిలు గ్రంథము చెప్తున్న సత్యమేదనగా శ్రమలో ఆనందించాలని. శ్రమలను గొప్ప భక్తులు ఆహ్వానించేవారు. దేవుడు వాస్తవంలోకి ప్రవేశించాలని ఆశిస్తున్నాము. మనకై నిర్ధేశించిన పరలోకం చేరాలనేదే దేవుని ఆకాంక్షని గ్రహించాలి. క్రొత్త జీవితమే నీ వాస్తవ జీవితము. ఆయనే మన జీవము. మనమందు కొనే నిత్య జీవానికి ఆధారము.

రోమా 8:17-18

దేవుడు మనలనుండి ఏమి ఆశిస్తున్నారనగా మండే గుండెలు నిరీక్షణకాంక్షతో భవిష్యత్తులో దైవరాజ్యం కొరకు కనిపెట్టాలనియే. నిరీక్షణ తప్పక కావాలి. శ్రమ అనేది పరలోక భావాలతో నిరీక్షణ అనే కొలిమిని మండించేది. అయితే మన నిరీక్షణ ఏమిటి? ఈలోక శ్రమలు, మన పాదాలు ఉబ్బిపోజేస్తాయి.

యెష 40 :6,8లో భక్తుడు నిరీక్షణలోని మంచి భావాలు సూచించారు.

యెష 35 :3,6,10లోని యిదేమాట ఫిలిప్పీ 3:21లో పౌలు కూడా చెప్పారు

నిజముగా క్రీస్తు రాకడ కోరేవారు ప్రభువైన యేసు రమ్ము అని పలుకుతారు. వ్యవసాయకుడు పంటకై ఎదురు చూచునట్లు, సైనికుడు వాచ్‌టవర్‌కై వేచియున్నట్లు, ఆటగాళ్ళు చివరగా చేరవలసిన గమ్యం చూడగల్గునట్లు, మంచి బుద్ధిగల కన్యకలు పెండ్లి కుమారునికై చూచినట్లు దీపములు నూనెతో సరి చేసికొని, గుండెల్లో నిరీక్షణ అనే మంట మండగా కళ్ళు ఆశతో ఎదురు చూచినట్లు రాకడపై ఎదురుచూడాలి. పరలోకమనేది చూడడానికి కాదు. యేసుకొరకు ఎదురుచూచే స్థలము. ఆయన కొరకే యిహలోక శ్రమలన్నీ ఓర్చుకున్నాను. అన్ని దేశాల కొరకే యీ నిరీక్షణ, ఆ క్రీస్తు విరిగిన హృదయాలు బాగు చేసేవాడు. పాపులను ప్రేమించే రక్షకుడు. మనల్ని ప్రేమించే క్రీస్తు మనకు కావాలి. క్రీస్తు వైపు చూస్తూ శ్రమలు భరించే క్లారాకు కాళ్ళు లేవు, ఒక కిడ్నీ, వ్రేళ్ళు కూడా లేవు. భూమిపై ఆమె ఆకారము చాల వికృతంగా ఉండవచ్చు. అయితేనేమి? మహిమగల అందమైన దేహం ప్రభువిస్తారు. జాన్ జీవితం దుర్భరమై చీమలు తినే దుస్థితిలో పడకలో నశించాడు. అతనికి గొప్ప ప్రతిఫలం ముందుంటుంది. గ్రెగ్ భార్య తన పిల్లలను వదిలి భర్తను వదిలిపోగా ఓర్పుతో భరించి అంగవైకల్యంగల బిడ్డను ఆ చిరునవ్వును చూస్తూ ఆహ్లాదపడే అతనికి మంచి జీవితం క్రీస్తు దాచారు. ఎందరో హింసలు క్రీస్తుకై భరించి సాక్షులయ్యారు. ఆ శ్రమలకు దేవుని దృష్టిలో అర్థముంది. క్రీస్తు లాజరు సమాధిప్రక్క నిలిచి దుఃఖించారు, గెత్సెమనెలో దుఃఖించారు గనుక మన శ్రమల పట్ల అవగాహన కల్గివున్నారని నమ్మాలి. ప్రతివ్యక్తి క్రీస్తురాకడతో ఎలుగెత్తి పాడగలరు.

క్రీస్తు పాపులను సంరక్షించగలడు బాధలలో నున్న వారికి ఉపశమనమిస్తారు. ఎదురు తిరిగే తిరుగుబాటుదార్లను అణచివేయగలడు, సమస్తము తిరిగి పొందగల ధన్యతనిస్తాడు.

ప్రకట 5:12

మనము మన మోకాళ్ళపై నిలిచి మన కృతజ్ఞత వెలిబుచ్చాలి. ధవళ సింహాసనాసీనుడు యూదాగోత్ర కొదమ సింహం మన మధ్యకు వస్తారు. గాయపడిన క్రీస్తు హస్తాలు మన చేతిని స్పందిస్తాయి. ఆయన గాయాలు. నీవు పొందిన గాయాల బాధను తగ్గిస్తాయి. నీవు పొందిన నిరాదరణ బాధలు, క్రీస్తు నిన్ను ఆయన రక్తము ద్వారా కొన్నాడని జ్ఞాపకం చేస్తాయి. నీ బాధలన్నీ క్రీస్తును ఆశతో ఎదుర్కొనుటకు సహకరిస్తాయి.

భయములేని స్థితిలో ఆనందిస్తావు. దు:ఖము రాత్రి కాలానికే పరిమితము. ఉషోదయము వస్తుంది. ఆనందం వెల్లివిరుస్తుంది. సంతోషగానాలతో క్రీస్తును సంధిస్తాము హల్లెలూయ.

చాలసార్లు దేవుని హస్తము ఆయన మంచి పనులపై నున్నట్లు గ్రహిస్తాము. దేవుని హస్తము శ్రమలపై ఎట్లు ప్రభావం చూపగలదో యీ పుస్తకము బోధిస్తుంది. దేవుని సున్నిత భావాలు ఈ పుస్తకంలో గోచరిస్తాయి. తీయని అనుభూతి దేవుని ప్రేమలో, ఆయన సహవాసంలో ఆయన అపరిమిత జ్ఞానంలో వుందని నమ్ముతాము. చాల విషయాలు శ్రమలకు దోహదమవుతాయి.

శ్రమలెందుకు వస్తాయి?

1. యితరుల నిర్లక్ష్య వైఖరి వలన.

2. సాతాను అతని అనుచరుల చర్యలు ఫలితంగా లభిస్తాయి.

3. విషక్రిముల వల్ల లభిస్తాయి.

4. భూకంపాలు, సునామిల ప్రభావం వల్ల పొందుతాము.

5. ప్రజలు తయారు చేసుకున్న మిషన్లు, పరికరాలు కొన్నిసార్లు అనేక విస్ఫోటన సంఘటనలకు దోహతమవుతాయి.

6. శారీరక రోగాలు, వంశపారంపర్యంగా లభించే అస్వస్థతలు (డయబిటీస్, రక్తపోటు) ఫలితంగా అనుభవిస్తాము.

7. మానసిక రోగాలు, నిరాశ, నిస్పృహ, భయము, విచారము నేర భావము మొదలగు విషయాలవల్ల కూడా శ్రమలుంటాయి. వీటన్నింటిని ఆధీనములో నుంచుకోగల సమర్థుడే మన సృష్టికర్త.

# బైబిలు పరంగా శ్రమలో దేవుని ప్రాముఖ్య ఉద్దేశములు

1. దేవుని ప్రత్యేక ఉద్దేశ్యములో శ్రమలెందుకు? అని కనుగొనగల్గితే మానవుని పట్ల దేవుని అపారశక్తిని అవగాహన చేసికొనుటకు శ్రమలు దోహదపడతాయి అని దేవుని వాక్యములోనుండి సూటిగా గ్రహింపవచ్చును.

2. అది మనము శ్రమలతో నలిగిపోకుండా పరిశుద్ధపరచి, విమోచించి, బలపరచి పడిపోకుండా నిలబెడతాయి.

   కీర్తనలు 66:8, హెబ్రీ 2 :10

3. నశించే పోయే ఈ మట్టి శరీరము క్రీస్తు జీవితమును గూర్చిన సద్భావాన్ని గ్రహించుటకు శ్రమ అవసరము. 2కొరింథీ 4:7-14

4. శ్రమలు దేవునిపై ఆధారపడు ధన్యతనిస్తాయి. 2కొరింథీ 12 : 9

5. శ్రమలు మనల్ని విధేయుల్ని చేస్తాయి. 2కొరింథీ 12 : 7

6. శ్రమలు  క్రీస్తు స్వరూపంలోనికి మనల్ని మలుస్తాయి. ఫిలిప్పీ 2 : 1-11

7. క్రీస్తు తన స్వభావాన్ని కల్గి యుండాలని కోరుటకే ఆసక్తి కల్గి యున్నాడని, మనం సుఖజీవనం గడుపుటకు కాదని తెలుసు కోవాలి.

   రోమా 5:3,4, హెబ్రీ 12 : 10-11

8. క్రైస్తవ జీవితంలో క్రీస్తు నేర్పించే విలువైన పాఠము శ్రమల నుండి దూరమగుట కాదు గాని క్రీస్తు వలె నుండుటకే.

   2కొరింథీ 4 : 8-10, రోమా 8:28-29

9. కీర్తన 107:17

10. విధేయత, ఆత్మ నిగ్రహము శ్రమల ద్వారా నేర్పుకోగలము.

    యిష్టముతో దేవుడిచ్చిన శ్రమను ఎదుర్కొనుట క్రీస్తు పట్ల ప్రేమకు గుర్తు .

    హెబ్రీ 5 : 8, కీర్తన 119 : 67, రోమా 5:1-5, యాకోబు 1:2-8

11. యిష్టముతో దేవుడిచ్చిన శ్రమను భరించుట దేవుని ప్రేమించుటకైన గుర్తు.

2కొరింథీ 8:1-2,9

12. శ్రమ అనేది పాపమునకు పొందు శిక్ష.

హెబ్రీ 12:4-13

13. శ్రమ అనేది దుష్ట వ్యక్తుల వల్ల కల్గిన పరిణామములో కొంత భాగమైయున్నది.

కీర్తన 27:12, కీర్తన 37:14-15

14. క్రీస్తు రాజ్యము సంపాదించుటలో శ్రమ పడుట అవసరము.

2 థెస్స 1-5

15. క్రీస్తు సువార్త నిమిత్తము ఎదుర్కొను శ్రమలు క్రీస్తు కొరకే

2 తిమోతి 2:8-9

16. న్యాయము కోసం పోరాడుటను బట్టి శ్రమపడతాము.

1పేతురు 2:19

17. యేసు నామము నిమిత్తము శ్రమ పడతాం.

అపొ.కార్య 5 : 41, 1పేతురు 4 : 14

18. నీతి మంతులు క్రీస్తు కొరకు శ్రమలలో పాలి వారవుతారని గ్రహించాలి.

2 కొరింధి 1:5, 1పేతురు 4:12-13

19. శ్రమలలో పాలివారగుట బహుమానము పొందుటకే

2కొరింథీ 4:17, 2 తిమోతి 2:12

20. శ్రమలు మీ సమాజాన్ని ప్రభావితం చేయు రీతిగా మీ తలాంతులు మంచి కారణం కోసం వుపయోగపడుటకు సహకరిస్తాయి.

ఫిలిప్పీ 4:12-13

21. శ్రమ సహ క్రైస్తవ విశ్వాసులను సమైక్య పరుస్తుంది. ఒకే గమ్యము కొరకై శ్రమ పడుటకు సహకరిస్తాయి.

ప్రకటన 1:9

22. శ్రమల ద్వారా సదవగాహన, జ్ఞానము కల్గుతుంది గనుక అవి దేవుని కట్టడలను నేర్పిస్తాయి.

కీర్తన 119:66-67

23. శ్రమల ద్వారా దేవుడు విరిగి నలిగిన ఆత్మను ఆయన కోరిన విధంగా అనుగ్రహిస్తారు.

కీర్తన 51:1-16-17

24. క్రీస్తు ప్రత్యక్షతలో మన నిరీక్షణపై ఏకాగ్రత చూపించి, మన మనస్సులను క్రమశిక్షణ గావించుటకు శ్రమలు అవసరము.

1 పేతురు 1:6,13

25. నేటి శ్రమలను తగిన కాలంలో ఘనత కల్గుటకు దేవుడు నిర్దేశిస్తాడు

1 పేతురు 5:6-7

26. జ్ఞాన హృదయంతో దేవుని చిత్తంలో మన దినములు లెక్కించుటకు శ్రమ అనుమతించబడుతుంది.

కీర్తన 90:7-12

27. నశించు ఆత్మలను సంపాదించుటకై శ్రమలను దేవుడు అనుమతిస్తాడు.

2తిమోతి 2:8-10, 2తిమోతి 4:5-6

28. శ్రమలు యితరులను ఆదరించుటకు బలహీనులను ఉద్ధరించుటకు ప్రయోజనకారిగా వుంటాయి. 2కొరింథీ 1:3-11

29. శ్రమలనేవి క్రీస్తు విలువను గ్రహించుటకు అవి స్వల్పముగా నున్నవని తెలిసికోగలము.